యోబిరంత కీర్తన పుస్తకము

Lutheran Hymn Book

లూతెరన్ కీర్తన పుస్తకము



ఇది

ఇవాంజెలికల్ లూతెరను సంఘములకొరకు నుద్దేశింపబడి

జెనరల్ కౌన్సిల్ లూతెరను సంఘములచే

ముద్రింపబడి ప్రచురింపబడియెను.

రాజమహేంద్రవరము.

లాసన్ ఇంగ్లీషు ప్రెస్ ముద్రాక్షరశాల.

1916

FOREWORD.

THE original intention, when this work was undertaken several years ago, was to publish in one volume all that our Church uses in her public worship: the first part was to contain the liturgical parts and the Orders for Ministerial Acts, and the second, hymns: and brief reference was then made, in the preface, to the hymns which it was intended to publish. But the size of both parts grew beyond our expectations and it has therefore become desirable to issue two volumes instead of one. This affords opportunity to say an additional word about the hymns. The credits on the following pages will show that, while a considerable number have been translated elsewhere, not a few have been rendered into Telugu by members of our own Mission. As for the character of the hymns chosen for translation, an examination will disclose the fact that the disposition of those responsible for the selection was to choose from all times what is commonly regarded as standard rather than the generally less excellent productions of more recent years: and hymns of an objective rather than of a subjective character. The hope is cherished that a contribution of at least a little value has been made to Telugu Hymnody; and hearty thanks are rendered not only to those of other missions who have permitted us to make use of the fruit of their labors, but also to our own faithful Indian collaborators, for their invaluable help, without which this collection would not have been possible. May God, Who seeth in secret, reward them openly!

Credits for Translations.

(Credits for orginal compositions are given after each hymn)

Aberly, Rev. Dr. J., 38, 123, 238, 306.

Alexander, B., 333, 366, 378.

Chamberlain, Rev. Dr. J., 183, 451.

Composite, 1, 83, 89, 140, 288, 290, 432.

David, R., 119, 149, 242, 245, 249, 268, 298.

Devadas, M., 5, 9, 32, 105, 142, 143, 154, 160, 169, 236, 251, 254, 291, 292, 303, 327, 343, 345, 362, 376, 395, 396, 402, 418, 419, 425, 441, 452

Devasahayam, N., 4, 250.

Gabriel, K., 8, 17, 20, 26, 28, 29, 33, 42, 51, 52, 90, 100, 104, 120, 137, 145, 146, 150, 156, 159, 180, 184, 203, 204, 206, 243, 252, 259, 269, 287, 289, 293, 322, 324, 325, 326, 352, 353, 367, 369, 370, 380, 386, 387, 413, 416, 442.

Groenning, Rev. W., 39, 67, 68, 69, 70, 75, 79, 80, 87, 88, 98, 103, 118, 127, 185, 237, 244, 329, 405

Hay, Rev Dr. J., 221, 453

Hermannsburg Mission, 3, 7, 53, 55, 74, 76, 78, 101, 102, 107, 108, 110, 111, 126, 172, 179, 188, 207, 223, 239, 258, 260, 272, 284, 286, 294, 319, 328, 356, 368, 372, 379, 382, 383, 391, 417, 433, 438.

Isaac, K., 334.

James, S., 34, 35, 109, 201.

Jesudas, M., 49.

Johann, M., 21, 57.

John, B., 171.

Kamalamma, K. V., 392.

ARRANGEMENT OF THE HYMNS.



HYMNS AND LYRICS.

కీర్తనలు

స్తోత్రమును కృతజ్ఞత.

1 *Before Jehovah's awful throne.* L. M.

100 వ [illegible] కీర్తన.

రాగం: *Herr' Gott, Dich loben alle wir,* [illegible]

ఓ యేసు! రక్షు చింతకు.

1. యెహోవా గద్దె ముందుగా
జనంబులార, మ్రొక్కుడీ;
యెహోవా సత్య దేవుడు,
సృజింప జంప శక్తుడు.

2. స్వశక్తి చేత నాయనే
ప్రజన్ సృజించె మట్టిచే;
భ్రమించు గొఱ్ఱెపోలెను
దొలంగ మళ్ళి చేర్చెను.

3. మే మాయన ప్రజలమే,
మా దేహాత్మ లాయననే;
మా స్రష్ట, సర్వశక్తుడా,
నీ కేమి యియ్య నేర్తుము?

4. సుఖించి గుంపు గూడుచు,
సు దేవు వెల్లడింతము;
జగత్తు వేయి నోళ్ళతో
స్తుతించు దేవుని న్యెహోవా!

5. ప్రభుత్వమంత నీ దయా,
సుప్రేమ నీకు నుండగా,
నిజంబు నీ మహత్త్వము
చెలంగు నెల్ల కాలము. ఆమేన్.

Isaac Watts.

2 *It is He that hath made us.*

దావీదు కీర్తన 100

[illegible] స్తుతి.

రా—కాంభోజి. తా—ఝంపె.

ఘనుడైన యెహోవా— దు ముందట మీరు—[illegible] చేయుఁ
డి ॥ నో జనులారా—ఘనుడైన ॥ [illegible] నిర్మలానంద [illegible]—
మన మనం[illegible]చుండ॥ నో జనులారా—ఘనుడైన ॥

1\. ఒక్కఁడే మన [illegible] యుండు [illegible]నియున్—[illegible]
యించు—సంహరించు[illegible]నియున్—[illegible] దెలిసికొండీ మన—సహా
యమే—మక్కర లేకుండ మనల—మిక్కుటము పరిపాలన [illegible] బలముచే
[illegible]—మృత్తుచే మానవులగ—[illegible] దిరుగు [illegible] మనము
[illegible]—దిరుగ దన దొడ్డి [illegible] ॥ నో జనులా—ఘనుడైన ॥

2\. మేమం[illegible]రము [illegible] పాటలతో [illegible]—[illegible] నీ గుమ్మములలో—
మామా స్వరము [illegible] [illegible] [illegible]—[illegible]
[illegible]—భూమియున్ [illegible]
[illegible] [illegible] ॥ [illegible]
[illegible] జనులారా—ఘనుడైన ॥

3\. [illegible] యున్న [illegible]
[illegible] యున్న [illegible] పోవుచును
[illegible] పోయినప్పటికిని నీ[illegible] నిలిచి యుం
[illegible] పర్వతములు [illegible]
[illegible]యున్ ॥ ఓ జనులారా—ఘనుడైన ॥

Dawson

---

[1] [illegible]=[illegible]. [illegible] [illegible] [illegible]=[illegible] [illegible]=[illegible] [illegible]=అతిశయించు. [7] [illegible]=[illegible] [illegible] [illegible]=[illegible]. [10] [illegible]=[illegible] [11] [illegible]=పాటలయొక్కయు స్తోత్రములయొక్కయు [illegible] నిండియుండినది. [12] [illegible]=అదియు అంతములేని. [14] [illegible]=[illegible]

3 *Now thank we all our God.* *Iambic* 6. 7. D.

1. సర్వాద్భుతంబులన్
చాలంగ జేయు కర్తన్
సర్వత్ర యుండఁగను
శ్లాఘింప గూడుకొండి.
పూర్వంబునుండియు
పోషించి మిమ్ముల,
సర్వంబు మేలులు
సౌఖ్యంబు నిచ్చె.

2. మహాదయాళుడై
మన జీవ ముండుదాక
సహాయతన్ సదా
సంతోష మిచ్చు గాక.
సహించి మనలను
సత్ప్రీమతోడను,
ఇహాన నెన్నడు
నింపార బ్రోచును.

3. ప్రపంచ పాలకా!
ప్రసిద్ధ కల్గు తండ్రి!
సుపుత్ర దేవుడా!
సుజీవ మిచ్చు నాత్మ!
సుపూర్ణ[1] త్రైకుడా!
ప్రకీర్తి కల్గగా
అపారస్తోత్రమున్
అర్పింతు మెన్నడున్. ఆమేన్.

Martin Rinkart

4 *Now thank we all our God.*

[illegible]

రా — కాంభోజి. తా — ఆది.

ఎంతయున్న — మరియెంతు [illegible] — [illegible] మనకు = సంతరించె[1]
[illegible] — [illegible] యొం[illegible] — [illegible] — [illegible] మొప్ప ॥ఎంత॥

1. మిన్ను మన్ను లోకముల్ [illegible] — [illegible]తింపగా — చిన్ననాట [illegible]
నన్ను — నెన్నో [illegible] — నన్ను [illegible] — సన్నుతిను ॥ఎంత॥

[1] [illegible] = [illegible]. [illegible] = [illegible]
[1] [illegible] = కల్గించె. [illegible] = [illegible]
[illegible]. [illegible] = [illegible]

2. గాసి మోసములు దొల్పి—జేసి తుష్టులన్[4]—బాసటన్[5] గృప నూపి మమ్ము—యేసు దేవు డాసదీర—వాసిగాను డాసి మన్ను ॥నెంత॥

3. ఏత డొందు—బ్రతి యుగమున—వినుతి గౌరవముల్—ఆత్రి డాది యంతులేక—సతతమేతడు లోక—తతి[6] గాచు సతని గొల్తు ॥మెంత॥

Martin Rinkart.

---

5 *When all Thy mercies, O my God.* C. M.

రాగ: శ్రీయుతులారు నిచ్చిన శేళ, పైలోకమందు దూతలు.

నా దేవ! నీ కృపాళిని
నా యాత్మ చూడగా
ఆనంద మగ్నమై[1] నిర్ఘాం
త మొంది[2] కీర్తించున్.

2. అనేక శ్రేష్ఠదానముల్;
స్తుతింతు నందుచే
సంతుష్టి నొందు నాత్మము
అనల్ప దానము.

3. నా జీవ కాలమంతటన్
ధ్యానింతు నీ కృపన్
రాబోవు లోకమందును
ఇదే పఠింతును.

4. మృతుండనై హరింపని
పగల్ [illegible] నా
కృతజ్ఞ తాత్మ నీదు సత్
కృపన్ భజించును.

5. నీమీద హర్షగీతముల్
నే పాడెదన్ సదా
నినున్ నుతింప స్వల్పము
అనంత కాలము. ఆమేన్.

Joseph Addison.

[4]తుష్టులు=తృప్తినొందినవారు. [5]బాసటన్=సహాయముతో. [6]లోకతతి=లోకసమూహము.
[1]ఆనందమగ్నము=ఆనందములో మునిగినది. [2]నిర్ఘాంతమొంది=అధికాశ్చర్యము నొంది.

6 *Praise to the Lord, the Almighty.* P. M.

1. ప్రియమైనట్టి నా యాత్మ! స్తో
త్రంబు చెల్లింపు.
మహిమశక్తులు గల నా దేని మ
హాదుడిట [స్తోత్రిం]పు.
వీణాలగానమున
సన్నుతు లొసగ రండి.

2. సర్వము వింతగ పాలన చేయు
చు నిన్ను
గరుడ విహంగ పక్షములం[1] దిడి
మిన్ను
నొరయగా[2]
నడిపి సుఖముగా
గాచిన ప్రభు నుతింపు.

3. ఎంతో చమత్కృతిగా నా యా
త్మ! నిన్ సృజించి
క్షేమ మారోగ్యము లొసగగా[3]
నడిపించి
కష్టములో
బాధివి[4] చిక్కులలో
బ్రోచిన ప్రభు నుతింపు

4. అందఱు గాంచెదు లాగు నీ
స్థితి దీవించి
యాకసమందున నుండి కృపం
గురియించి
ప్రేమముతో
జూచు నతం డెవ్వడో
శక్తు నా ప్రభు నుతింపు.

5. సకలాంతఃకరణంబులతోడ ను
తింపు
మాయన నామప్రసిద్ధి కీర్తులు
గద్దింపు.
వెలుగులో
నా బ్రాహాము సంతతితో
ప్రభు నుతింపుము ఆమేన్.

Joachim Neander

---

7 *Nun danket all' und bringet Ehr.'* C. M.

1. పైలోకమందు దూతలు
ప్రార్థించు దేవుని
భూలోకులారా, మీరును
పూజించి పాడుడి.

[1] గరుడవిహంగపక్షములందు = పక్షిరాజు రెక్కలందు [2] ఒరయుగా = చేరునట్లు. [3] ఒసగగా = అనుగ్రహించగా. [4] బాధివి = కష్ట

2. మహాద్భుతంబు లాతడు
మాకెన్నో చేసెను
ఇహార్థ చింత వీడుడు
ఈ దేవు బాడుడు.

3. మీ జన్మ కాలమాదిగా
మిమ్మున్ ధరించెను
మీ జీవనంబు మెండుగా
మీ కిచ్చి పెంచును.

4. దురంత పాప మాతని
దుఃఖింప జేసినన్
నిరంతరంబు ప్రీతిని
నిన్నాదరించు దాన్.

5. ఆనంద మొందు నాత్మను
మావాంఛ నియ్యనే
లోనుండు భీతి దుఃఖము
మానంగ జేయనే.

6. మా దేశ సౌఖ్య మిచ్చుచున్
మమ్మెల్ల బ్రోవుమా
ఓ దేవ మాదు చేతమున్
నీ దీవ నిమ్మయా.

7. నీ ధర్మమున్ గటాక్షమున్
నీవుంచు మాయెడన్
మాదౌ భయంబు దీర్చుచున్
మాచర్య దింపుమా.

8. మా శ్వాస ముందుదాకను
మా కాపు నీవెగా
మా జీవనంబు పోగను
మా భాగ మీవెగా.

9. మా ప్రాణ మేగునప్పుడు
మా కన్ను మూయుమా
మా పాలకా! ముఖంబును
మా కిప్డు చూపుమా.

Paul Gerhart

8 *Lord, with glowing heart I'd praise Thee.* 8. 7. D

1. దేవ, దీప్తమానసాన[1]
నీ దయా ఘనాళికై
నిన్ నుతింతు, నన్ను బ్రోచి
శాంతి నిచ్చు ప్రేమకై;
హీన యత్నమేను చేయ
సాయ మిమ్ము; మందిమా
నాదు నాత్మ రేపకున్న
నిన్ నుతింప జాలను.

[1] దీప్తమానసాన = వెలుగుచున్న మనసుతో

2. ఆత్మ, నీవు తప్పిపోయి
చావు దారి నుండగా
నిన్ను మళ్ళ జేసినట్టి
దేవు బాడుమా సదా.
పాప భీతి నిన్ను జేర,
జూచి ధైర్య మిచ్చుచు
జూపె రక్త సిక్త* సిల్వ
దేవు ప్రేమ బాడుమా.

3. దేవ, నా హృది స్వరించు
ప్రేమ కోరు తెల్పునా!
నేల మోకరించు నాదు
ప్రార్థ నాలకింపుమా.
నా నిధానమా* నీ కృప
నాదు ప్రేమ రేప నీ;
మాటచే నుతింప జాల
గాన శుద్ధ జీవమా.

Francis Scott Key

9 *Lord, with glowing heart I'd praise Thee.*

[illegible]

రా—శంకరాభరణము. తా—రూపకమ్.

స్తుతులర్పించెదను నీకు—ప్రభువా! నే—స్తుతులర్పించెదను నీకు = స్తుతు లా కృతజ్ఞతతో నిండు హృదయమున—హీనత సొమ్ములను నాకు—నిచ్చె నీ ప్రేమంబు—జూపితివి నీదు కుమారుని ప్రాణము—బ్రతుకుటకు రక్షణ నొసం గి—నాలోని శాంతి నొసంగి యిచ్చి సుస్థిరతను దయచేసెను నాకు నే ॥స్తుతు॥

1. నందనవనంబు—చేరుటకై యెప్పటికిని—పనికిమ్ము నీ సాయంబు=నుండవలె మతికి నానందమౌ నీ హెమ్ము—పొందిక గా నీ వైభ్రోత్సాహోగ్ని నా—యందు గాజ వేయవలయును—అట్లు కాని యెడల నీకు—నందనము చేకుడి చుకుకు నీ—యందు గల నా ప్రేమ కవ్వుచు ॥స్తు॥

2. దూరంబునకు బోతివి—ఆత్మా! చెడి సంచారంబు చేసితివి = పేరి మితో ప్రభువునిన్—వెదకి కనుగొని చావు—దారిన్ దప్పించి తిన్నని దరి

* రక్తసిక్త=రక్తముచే తడిసిన. *నిధానమా=ధననిధియైన.

చేర్చి నుతియింపుము—నేరమున బుట్టిన భయంబున—నీకు ధైర్యంబిచ్చి
నక్త—ధారమయమగు సిల్వ జూపెను—దారుణ[1] ప్రేమగ స్తుతింపుము
॥స్తుతు॥

8. దైవపుత్ర నాదు మనంబు—నందలి గూఢ—ప్రేమన్ దెల్పుట కష్టం
బు—పదిలముగ ప్రభువా నీ—పాదపీఠము నెదుట—నొదిగి మ్రొక్కరించు—
చున్న నా ప్రార్థనల్—సదయతను దీవింప దిగుము—హృదయ ధననిధియౌ
ర నీ కృప—మదిని ప్రేమను వృద్ధిచేయుత[2]—మాట చాలమి[3] బ్రతుకె స్తుతి
యౌ ॥స్తుతు॥

Francis Scott Key.

10 *Praise of the Creator.*

సృష్టికర్తకు కృతజ్ఞతాస్తుతి.

రా.—కాంభోజి. తా.—ఆట.

అన్ని కాలంబులయున్న యెహోవా ని—న్నెన్న తరంబా ఓ—కన్న
తండ్రీ—నన్నె కన్న మోక్ష—వాసాధి పత్తు—లున్నతమై యుండె—
మున్నె నీకు ॥ అన్ని కాలంబు ॥

1. నిన్ను ప్రకటన జేయు—నిఖిల లోకములను—సన్నుతి[1] జేసిన వాడు
నీవె—యున్న లోకంబులయందున కిరుణాసం—పన్నతతో నేలు ప్ర
భుడు నీవె—యన్ని జీవుల కెరిగి—యాహారమిచ్చుచు—నున్న సర్వజ్ఞుండవు
నీవే—యెన్న శక్యము గాక—యున్న లక్షణములు—సన్నుతించుటకు నే—
జాలుదునా ॥ అన్ని కాలంబుల ॥

---

[1] దారుణ=గొప్ప. [2] వృద్ధిచేయుత=వృద్ధిచేయుటకు. [3] చాలమి=చాలదు గనుక.

[1] సన్నుగ=శోధింపగ.

2. పుట్టింప నీవంచు—పోషింప నీవంచు—గిట్టింప నీవంచు కీర్తింతును= నట్టి పనికి మాలి—నట్టి మానవులచే—పట్టి రక్షింప బాధ్యుండవంచు—దట్ట మైన కృపను దరి జేర్చ నాకిచ్చి—పట్టయి నిల్చి యుండు - ప్రభుడ వంచు=కట్టడచే కడ—ముట్టు దనుక నా—పట్టు కొలదిని నిన్ను—బ్రస్తుతింతు ॥ అన్ని కాలంబుల ॥

3. కారుణ్యనిధి నీవు—కఠినాత్ముడను నేను—భూరి శుద్ధుడ నీవు పాపి నేను=సార భాగ్యుడ నీవు—జగతిలో నాకన్న—దారిద్ర్యుడే లేడు—తరచి చూడ—సార సద్గుణముల—సంపన్నుడవు నీవు—ఘోర దుర్గుణ సం—చారి నేను=నే రీతి స్తుతియింతు—నే రీతి సేవింతు—నేర మెన్నక బ్రోవ—నెర నమ్మితి ॥ అన్ని కాలంబుల ॥

B. John.

11 *The Lord is....greatly to be praised.*

145 దావీదు కీర్తన.

దేవుడు సర్వస్తోత్రపాత్రుడైనవాడు.

రా—ముఖారి. తా—త్రిపుట.

గానము జేయుడు సుకీర్తనను=యెహోవాను గూరిచి క్రొత్త—గాను రక్తిగను[1] ॥ గానము ॥

1. తన్నామము నుతియించి యతని—రక్షణ[2]—జెన్నుగ సారె[3] ప్రసిద్ధము జేసి—పన్నుగ నన్యులలో దన్మహిమ—యుం—దున్నత విచిత్రములను చాటుండీ ॥ గానము ॥

[1]రక్తిగను=ప్రేమతో. [2]రక్ష=రక్షణ. [3]సారె=పలుమారు. [4]ఉన్నత విచిత్రములు=వానియంతటి గొప్ప అద్భుతములు.

2. ఎందుకనిన ఆ యెహోవా—శ్రేష్ఠు—డీడ్యుడున్[5] మిగుల నుతింపబడ దగును—డెందాన[6] సకల దేవ—తల—కంటెను భయంకరతం[7] దగునెపుడు ॥ గానము ॥

3. ఎందుకనిన అన్యజనుల—సాము—లందరును విగ్రహములే యైనన్—వందితుడైన[8] యెహోవా—నభో—మండలమ్ము[9] నిర్మాణము జేసె ॥ గానము ॥

4. ఘనతయు మాహాత్మ్యమును—శు—ద్ధునని యెదుట నుండు ఘనబలమును—వినుతవహా[10]— సౌందర్యమును—ఆ—తనివి నిర్మల స్థలమున విలసిల్లు ॥ గానము ॥

5. జనసంతతులారా యెహోవాకు—మహి—మను బలమును సమర్పణము జేయుండీ—వినయముతో గానుకలను— దీసి—కొని తత్ప్రాకారమందున[11] వసియించుండీ ॥ గానము ॥

6. పరిశుద్ధాలంకారముతో—నా—పరమాత్మారాధన పరులై యుండుండీ—ధరణ్[12] సకల జనులార—లోక—గురుని యెదుట భీతి గొనుచునుండుండీ ॥ గానము ॥

7. పరిపాలించుచున్నాడనుచు—నన్య—నరులతో జెప్పుడి ధ్రరకదలకుండ—స్థిరముగ జేయు సత్యముగా—జనుల—కరిమురిగా[13] న్యాయము విమర్శించు ॥ గానము ॥

8. ఏమనిన నా మహాత్ముండు—వచ్చు—నీ మహికి[14] న్యాయము తేర్పరుచుటకు—భూమి జనులకు నీతి సత్య—ములతో మించు న్యాయమెంతో విమర్శించు ॥ గానము ॥

Dawson

[5]ఈడ్యుడు=స్తుతింపబడదగినవాడు. [6]డెందాన=మనస్సునందు [7]భయంకరతం=భయంకరత్వము చేత. [8]వందితుడు = నమస్కరింపబడదగినవాడు. [9]నభోమండలమ్ము = ఆకాశగోళము. [10]వినుతవహా = మిగుల కొనియాడదగిన. [11]తత్ప్రాకారమందున=ఆయన ఆవరణములందు. [12]ధరణి= భూమి. [13]అరిమురిగా=బాగుగ. [14]మహి=భూమికి.

దైవ స్తుతి.

గాయ: యేసునాథ కథాసుధా.

రా—నవరోజు. తా—త్రిపుట

నీతి గల యెహోవా స్తుతి మీ—యాత్మతో సల్పుడి—యాత్మతో
సేవించుడి = ఖ్యాతిగా మన క్రీస్తు నీతిని — దాల్చుకొని సేవించుడీ
॥ నీతిగల ॥

1. దివలు[1] భువమిని[2] రవిని[3] జలధిని[4]—నదులగిరులను ఒక్కటిగా—పదము
లంబగు[5] దైవనామము—సర్వదా నుతిజేయనీ ॥ నీతిగల ॥

2. సర్వశక్తుని కార్యములకీ—సర్వ ప్రాణులన్నియూ = సర్వములు పాడీ
తెలలు పంచుచు—నుర్విలో నుతిజేయనీ ॥ నీతిగల ॥

8. గీత తాండవ[6] వాద్యములచే—ప్రీతిపరచెను సేవతో = పాతకంబులు[7]
పరిహరించెడు—దాసునే సేవించుడీ ॥ నీతిగల ॥

4. పరమ దూతలు నరులు పుడమిని—మొగలు జెట్టుచు దేవుని = పరము
నందున్నట్టి యేసుని—పాదములు సేవింపనీ ॥ నీతిగల ॥

5. ఇలను భక్తులు నూడుకొనుచును—బలము గల్గిన దేవుని = వేలయు
స్తుతులను నోళ్ళతో—నిసుకరుండా జేయనీ ॥ నీతిగల ॥

P. David.

[1] దవలు=ఆకాశము. [2] భువము=భూమి [3] రవి=సూర్యుడు. [4] జలధి=సముద్రము.
[5] పదములను=పరిశుద్ధము. [6] తాండవము=నాట్యము. [7] పాతకంబులు=పాపములు.

13 *All glory be to God on high*

మింటనున్న దేవునికి స్తవము.

రాగ:—వినరమ్మ యేసునాథుని - అను కీర్తనయొక్క రెండవ రాగము.

ఘనదేవ! మింట నుండెడు నీ - కనయము స్తవము[1] - నీ కనయము స్తవము - నీ కనయము స్తవము = వినుతియును గల్గు - వేవిధముల - మింటిని[2] భువిని ॥ ఘనదేవ ॥

1. మానవ[3] వాళితోడ సమా - ధానపడితివి - సంధాన పడితివి—సంధానపడితివి = ఏ - హాని కలుగ - దణగె వైర - మంతయు శుభము ॥ ఘనదేవ ॥

2. నీ పాలనంబు జ్ఞాన న్యాయ - నియత మెప్పుడున్ - న్యాయ నియత మెప్పుడున్—న్యాయ నియత మెప్పుడున్ = భూపాల![4] తండ్రి! నిన్నే గొలుతు - మేము విరాగ ॥ ఘనదేవ ॥

3. మాకు పరమ జనకునకును - మధ్యవర్తివై - నీవు మధ్యవర్తివై - నీవు మధ్యవర్తివై = ఓ - శ్రీకర! జని - తైక పుత్ర! - శ్రేయ[5] మొసగితి ॥ ఘనదేవ ॥

4. యేసు! దేవు గొర్రెపిల్ల - దోసరహితుడ! - ఓ దోసరహితుడ! - ఓ దోసరహితుడ = ఆసుగతికి - దీసి మమ్ము - నాదరింపుము ॥ఘనదేవ॥

5. దైవాత్మ! శ్రేష్ఠవరమవు శ్రీ - దేవ పావన - శ్రీ దేవ పావన - శ్రీ దేవపావన = మావాది[6] గెలిచి - మనగ నిమ్ము - మాకు బలమును ॥ఘనదేవ॥

6. శ్రీరక్షకుండు మాకయి తన - రక్త మొసగెను - తన రక్త మొసగెను - తన రక్త మొసగెను = ఆ - రక్షణమను - రక్తి[7] గొనగ - శక్తి నీయుము ॥ ఘనదేవ ॥

---

[1] స్తవము=స్తోత్రము. [2] మింటిని=ఆకాశమందు. [3] మానవాళి=నరులు. [4] భూపాల=రాజా. [5] శ్రేయము=మోక్షము. [6] మావాది=మా శత్రువు (సాతాను). [7] అనురక్తిన్=ప్రేమతో.

14 *I'll praise my Maker whilst I've breath.*

146 వ దావీదు కీర్తన.

చాయ: మన జాలిలిని దేవుని.

రా—పంతువరాళి. తా—ఝాప్.

నుతులర్పింపుడు కర్తకు—సతతము ధరలో—స్తుతులం జేయుడు
స్రష్టను=బ్రతుకు కాలమంత—నుతియింతు నాత్మలో—నతిసంతోషము
తోడ—బ్రతిదినమును గొలుతు ॥ నుతు ॥

1. ధరపతుల నమ్మకుండు—నిరతము మీరు—పరమేశునే వేడుండు=నరు
లచే రక్షణ—వరములు గొనలేము—త్వరలోనె గతియించు—నరుల కార్య
ములన్ని ॥ నుతు ॥

2. ఆకసంబును సర్వమున్—లోకాబ్ధులు[1]—ప్రాకటంబుగ జేసినట్టియా
లోకు దేవుని—వీకతో[2] నమ్మిన—జేకూరునన్నియు—వాకు దప్పని వాడు
॥ నుతు ॥

3. న్యాయంబిచ్చి బాధితున్—గాయును బ్రభువు—కోయు బంధముల
న్నియున్—ఆయనే క్షుద్బాధ[3]—తీయు నీయిలలోన—జేయు సాయమె
వ్వు—బాయు నంధత్వంబు ॥ నుతు ॥

4. లేవనెత్తును గ్రుంగినన్—భావము నీతి—తో వెలింగిన బ్రేమించు=నే
విదేశియైన — గావ లక్షించును—దేవుడ నాథల[4]—బ్రోవ నేగుచు నుండు
॥ నుతు ॥

5. దురిత మార్గములన్నియు—వరదుడు ద్రుంచి—చిరకాలమును నిల్చు
ను=దరతరమును రాజ్య—పరిపాలనము జేయు—పరమ పవిత్రుని—వరము
సేవింపుండు ॥ నుతు ॥

Isaac Watts.

---

[1]లోకాబ్ధులు=భూమి సముద్రము. [2]వీకతో=ధైర్యముతో. [3]క్షుద్బాధ=ఆకలిబాధ. [4]అనాథలు=దిక్కులేనివారు.

15 *Praise ye the Lord.*

147 వ దావీదు కీర్తన.

రా—ఖరహరప్రియ. తా—ఆది.

వినుతి సేయవే—మనసా—విభు గొనియాడవే ॥ (అనుపల్లవి) ఘన బలమ—
హత్త్వంబుల—ననుదినంబు దలచి తలచి వినుతి సేయవే ॥

1. సర్వమండలముల సృజించి—నిర్వహించు నీశుమహిమ బ్ర—కృతి
స్తుతియించు గదే యోమనసా!—సర్వరాష్ట్రముల గూర్చి—సదయత దీను
ల జేర్చి—గర్విత మతుల ఘర గూల్చెడు—కరుణాలవాలుడని[1] యొప్పెడు
॥ వినుతి ॥

2. తన్నాశ్రయించు భక్తాళి—విన్నపము లాలించి వారి—మన్నన జేయు
గదె—యోమనసా—ఎన్నడు నీకు భయమిచ్చి—సన్నుతిమహా నిరీక్షణ నొ
సగి—యున్నతి ప్రేమ శాసనం—పన్నతతో పాలించెడు ప్రభువని
॥ వినుతి ॥

3. కోరి యెరూషలేము ప్రా—కారముల్ గట్టి తన వారి ను—దారత గాచు
గద యోమనసా!—ఘోర నాశన పథికుల[2]—భూరి దయ మన్నించి పిలిచి—
సారమతి రక్షించు నాతని—కారుణ్యం బపారంబని భువి ॥ వినుతి ॥

4. నీతిన్యాయ విధు లెల్లప్పుడు—పాతకుల కెల్లరకు జూపి—నూతన జీవ
మిడు—యోమనసా!—ఆతని సహాపరముల పరిశుద్ధులు—దూత గణంబులు[3]
నేతగ గొల్వగ—ఖ్యాతిగ నొప్పును కరుణాస్పదుడా—దాత నుతింపుము
ఘన గీతంబుల ॥ వినుతి ॥

[1] కరుణాలవాలుడు = కరుణకు స్థానమైనవాడు. [2] పథికులు = బాటసారులు. [3] గణ
ములు=సమూహములు.

16 *God our Redeemer.*

దేవుడు విమోచకుడు.

రా—కేదారగౌళ. తా—ఆది.

దేవా—దివ్యానంత ప్ర—భావ[1]—మాంపాహి[2] ఘనయె—హోవా=స్థా
వర జంగమ—సహిత[3] నిఖిలభువ[4]—నావన పావన—భావ నిరంతర[5]॥ దేవా॥

1. పార—కారుణ్యపారా—వారా[6]—సర్వజ్ఞ[7] నిర్వి—కారా[8]—యేసు నా
మావ—తారా—దీన జనోప కారా=ఘోరమైన సం—సారాటవి[9] బడి—
దారిగానని నను—జేర బిలిచితివి ॥ దేవా ॥

2. అక్షీ—ణావిభవానంద[10]—మోక్ష—రాజ మహిమా—ధ్యక్ష[11]—సంత
త[12] సుజన—రక్షా[13]—కపట ధర్మనుజ—శిక్షా=పక్ష విపక్షవి—లక్షణాగ
హితక—టాక్షము[14] నా దెస[15]—దిక్షును నిలుపవె ॥ దేవా ॥

3. సుంద—రైశ్వర్యగుణ—బృందా[16]—మధుర నిత్యా—నందా[17]—సాధు
స్వజన—వంద్యా[18]—ఖండిత కలుష—బృందా[19]=మందమతిని నా—డెందము
కడు తెలి—వొంద జేసి నీ—యందు నిలుపగదె ॥ దేవా ॥

---

[1] దివ్యానంత ప్రభావ=మిగిలిన దివ్యమహిమగలవాడా. [2]మాంపాహి=నన్ను రక్షింపుము. [3]స్థావరజంగమ సహిత=చలింపనివాటితోను చలించువాటితోను కూడుకొనిన. [4]నిఖిల భువన=సమస్తలోకములు. [5]అవనపావన భావనిరంతర=రక్షింపవలెనను పరిశుద్ధభావము నిరంతరము కలవాడా. [6]పారకారుణ్య పారావారా=పారమైన కరుణా సముద్రుడా. [7]సర్వజ్ఞ=సమస్తము తెలిసినవాడా. [8]నిర్వికార=వికారము లేనివాడా. [9]సంసారాటవి=సంసారమనెడు అడవి. [10]అక్షీణావిభవానంద=తగ్గని భాగ్యమును ఆనందమును గలవాడా. [11]మహిమాధ్యక్ష=మహిమకు నధికారి. [12]సంతత=ఎల్లప్పుడు. [13]సుజనరక్షా=మంచి వారిని రక్షించువాడా. [14]పక్షవిపక్ష విలక్షణాగ్రహితకటాక్షము=శత్రుమిత్రుల భావములందు విరుద్ధ గుణములులేని కటాక్షము కలవాడా. [15]దెస=దిక్కు. [16]గుణబృందా=గుణసమూహము కలవాడా. [17]మధుర నిత్యానంద=మధురమైన నిత్యానందము కలవాడా. [18]వంద్యా=నమస్కరింపబడదగినవాడా. [19]ఖండిత కలుషబృందా=ఎంతమాత్రము పాపము లేనివాడా.

4\. నీవు—నన్ను సృష్టించి—నావు—నా గురురాడ్దేవు—డవు[20]—క్రీస్తు యేసు
ని—చావు—వలన నన్మనిపి—నావు[21]=పావన జనక సు—తాత్మల[22] తోడ
నా—సేవల మొక్కుడ—వై వెలిగెడి ప్రభు ॥ దేవా ॥

5\. ప్రేమ—స్వరూప నిత్య—క్షేమ—ఫలిత పావన—నామా[23]—దాసలో
కాబ్ధి—సోమా[24] — సర్వేశ పరమ—ధామ[25]=నేను మెరుంగని[26]—నీచుఁడ
నఘముఁడ[27]—నో మహాత్మ దయ—తో మన్నింపవె ॥ దేవా ॥

Ch. Purushottam.

విన్నపము.

17 ***Come, my soul, thy suit prepare.*** **7s.**

1\. రమ్ము ఆత్మ! ప్రార్థనల్
తెమ్ము క్రీస్తు వినును:
తానె చెప్పె వేడను
గాన విసకుండఁడు.

2\. ఓనిజాడవస్తువే;
చాలమేళ్ళ గోరుము;
తత్ప్రభావ ప్రేమలన్,
దృప్తి పర్చ నెల్లరన్.

3\. వత్తు పాపభర్యునోన్
దేవ దానిదీయుము!
పాపికైన నల్లను
గడ్గుమా నాయుల్లమున్.

4\. వత్తు నే విశ్రాంతికై;
నాలోఁజొచ్చి, యప్పటన్
(నీవు నన్నుగొంటిగా)
పాటి లేక నేలుమా.

[20]నాగురురాడ్దేవుడవు=నాగురువవు రాజవు దేవుడవు. [21]మనిపినావు=రక్షించినావు. [22]జనకసుతాత్మలు=తండ్రి కుమార పరిశుద్ధాత్మలు. [23]ఫలితపావన నామా=పాపులను పవిత్రపరచువాఁడను పేరుగలవాఁడా [24]దాసలోకాబ్ధిసోమా=దాస సమూహమను సముద్రమునకు చంద్రునివంటి వాఁడా. [25]పరమధామ=శ్రేష్ఠమైన నివాసస్థానము గలవాఁడా. [26]నేను మెరుంగని=క్రమము ఎరుగని, [27]అఘముఁడ=పాపాత్ముఁడను.

5. యాత్రయందు నిశ్చలున్
నాకు ప్రేయు జూపుమా;
నాదు క్రీస్త! మార్గమా!
తుద దాక నడుపుమా!

6. ఏమి చేతు జూపుము.
నూత్న పర్చు సారకున్;
సత్యస్తోత్ర మున్ని నీ
వారి చావు నీయుమీ.

John Newton.

18 *Prayer for Help.*

సహాయముకొరకు ప్రార్థన.

తా—అట.

నా యేసునాథా—నను జూడవే—నా జీవ నాథా=నా యేసు నాథా మా—నక పాప మోహక—నీ యనుగ్రహముచే నిరతంబు భువి లోన ॥ నా యేసునాథా

1. కంటిని నేను—నా హృదయంబు—కంతి బొందగను=మింటనుండి నీవు—మేదిని కరుదెంచి—యొంటి నర్పించితి—వౌనరంగ నా కొరకు ॥ నా యేసునాథా ॥

2. నీ యాతనలను[1]—నిజముగ మీద—నే నంటి మున్ను=నా యెడను గాంచుచు—నా పాపముల కొరకు—నీ యొద్ద జేరద—నిజ రక్షకుడ వనుచు ॥ నా యేసునాథా ॥

3. ఏను నీ సేవను—కని జూచితి—నిక యింకో తరలు[2]=దీనుడనగు నేను—దృష్టి క్రీస్తు ప్రేమంచ్—గానుపంపగ నీ—కడకు వత్తును దేవ ॥ నా యేసునాథా ॥

[1]యాతనలను=అర్థము. [2]తరలుట=ప్రవర్తించుట.

4. నే నశక్తుడను—నిను సేవింప—నిత్యంబు ధరను=గాన ప్రార్థన బూని—ఘనుడవని నమ్మిచు—నానందమున వత్తు — ననిశంబు[3] నీ దరికి
॥ నా యేసునాథా ॥

5. దయ చేయవయ్యా—సత్యాత్మను—దాసుని కిపుడు=దయచేసి శుద్ధాత్మ—ద్వారగా గల్గింపుము—ప్రియముగ నీ సేవ— పెంపు సేయగ శక్తి
॥ నా యేసునాథా ॥

6. నీవు నాతోడ—నెప్పుడు నుండు—నిజముగగూడ=నీవు నాతో నుండ—నిర్భయముగ నేను—ప్రోవ బోవుదు నిన్ను—స్తోత్రంబు చేయుచు
॥ నా యేసునాథా ॥

P Jagannadham.

19 *Ask, and it shall be given you.*

అడుగుడి, మీకు ఇయ్యబడును.

రా—పంతువరాళి. తా—ఆది.

దాసుల ప్రార్థన దప్పక—యొసగెడు[1]—యేసు నాయకుడే మా వేల్పు=దోసములు సేయు—దుర్జనుడైనను—దొసిలొగ్గ వర—వాసి[2] జేయునట
॥ దాసుల ప్రార్థన ॥

1. జన రహిత[3] స్థలమున జని[4] వేడెడి—మనుజుల ప్రార్థన వినుచుండున్=దన పాదము న—మ్మిన సాధూత్తమ[5]—జనులను జూచిన—సంతసమిడునట ॥ దాసుల ప్రార్థన ॥

[3]అనిశంబు=ఎల్లప్పుడు.

[1]ఒసగెడు=దయచేయు. [2]వరవాసి=వరమందుండువానిగా. [3]జనరహిత=జనశూన్యమైన. [4]జని=వెళ్లి. [5]సాధూత్తమ=[illegible]

2. మది విశ్వాసము గూడిన ప్రార్థన—సదయత[6] వినుటకు, జీవులొగ్గ న్=హృదయము గనుగొని—యొలమి సమయమున—గుదురగ భక్తుల— కోర్కెలిచ్చునట ॥ దాసుల ప్రార్థన ॥

3. ముదమున నిద్దరు ముగ్గురు నొకచో—బదిలముగా దను బ్రార్థింపన్= వదలక దానట—వచ్చి యుందునని—మృదువుగ బలికెన్—కృతరక్షుం డట[7] ॥ దాసుల ప్రార్థన ॥

Ch Purushottam.

20 *I need Thee, precious Jesus.* 7. 6. D.

1. శ్రీ యేసు, నాకు నీవు
కావలె; పాపిని
నా యాత్మ దోషరాశి
చే జచ్చియున్నది.
నే నెప్పుడండ జేర
పాపాత్ము వ్యాజమా
యేసు సురక్తధార
నాకెప్డు గావలెన్.

2. శ్రీ యేసు, నాకు నీవు
కావలె; పేదను
విదేశ యాత్రికుండ
నిర్భాగ్య నీ ధరన్.
మార్గాన హెచ్చరించి
నా కాళ్ళ నిల్పను
నా శక్తి నాదు ప్రాప్తి
నీ ప్రేమ కావలెన్.

3. శ్రీ యేసు, నాకు నీవు
కావలె; నీవలె
నోదార్చి జాలి జూపి
నన్ జ్ఞప్తినుంచెడు
మిత్రుం డన్యు మెప్డు.
నా కష్ట దుఃఖముల్
నా చింత దీర్చు యేసు
మనస్సు కావలెన్.

---

[6] సదయత=ఎల్లప్పుడు. [7] కృతరక్షుండు=రక్షణ నెరవేర్చినవాడు.

4. శ్రీ యేసు, నాకు నీవు
కావలె; వేగమే
ధనుస్సు చుట్టగద్దె
పై నిన్ను జూతునా!
నీవల్ల నీవు కొన్న
భక్తాళి[1] గూడియు
నిం జూడ బాడ నాకే
నా కెప్డు యేసువా..

F Whitfield.

---

21 *Here behold me, as I cast me.* 8. 7. 8. 7. 4. 7.

1. నాదు దుఃఖరాశితోను
పెద్ద వంటి యాశతో,
నీదు గద్దె నేను డాయ,
చూడుమో మహాప్రభూ!
పాపి నేను
నిన్ను జూడ నీయుమా.

2. నీదు నాత్మ నాకు నిమ్ము
దేవ నన్ను జూడుమా;
నిన్ను గూర్చి తెల్పు నాకు
కోరి నన్ను గొంటివే,
నాదు నాత్మ
నీది గాను యుంచుమా.

3. నీదు గొప్పప్రేమ తప్ప
ఏమి నాకు వద్దుగా,
నిన్ను హత్తి యుండువాడు
దాని నొందు తప్పక.
నిన్ను గొల్చు
వాని కంత కల్గుగా.

4. భూపీఠంబులెల్ల కిల్ల,
గొప్ప పేరు సంపదల్
నిన్ను గోరునట్టి నాకు
అన్ని వట్టి యాశలే.
గొప్ప వేల్పు
నేను నీదు వాడనే.

Joachim Neander.

[1] భక్తాళి=భక్తుల సమూహము.

22 The Lord's Prayer.

ప్రభువు నేర్పిన ప్రార్థన.

రా—ఆనందభైరవి. తా—ఆది.

ఓ మా తండ్రి నీదు నామము—నిత్య మెన్న—చుండు గాక—సకల
లోకము=క్షేమముగను విమలముగను—జెన్నుమీరగ[1] బరలోక—ధాము
డవై[2] వెలయునట్టి—ధన్య[3] సౌజన్యమాన్య[4] ॥ యో మా తండ్రి ॥

1. నీ రాజ్యంబు రానిమ్ము—నీదు చిత్తము—నేటుగ[5]—బరలోకమందు=
నే రీతిగను జేయబడునో—యీ భూలోకమందు నట్టి—దాని బొంద
జేయగ లేను—ధర్మమార్గ సత్కరి । యో మా తండ్రి ॥

2. నేటి యాహారంబు మాకు—దయ జేసి—నేటికిచ్చి—ఘోటి పర
చుమి[6]=మేటి[7] మా విరోధ జనుల—మేమెట్టుల క్షమింతుమట్టుల—
మాటికిని క్షమింప నీవె—మాకు దేవ లేవ సుమ్ము । ఓ మా తండ్రి ॥

3. మమ్ము శోధనమునకు దేకుము—కీడునుండి—మరల జేయుము—మమ్ము
నేమనగ=ఇమ్ముగ[8] నెల మహిమ రాజ్యమ్ములున్ సార్వ కాలమ్ము
నీవె నాదు ప్రార్థన—నమ్ము జేకొమ్ము ఆమెన్ ॥ ఓ మా తండ్రి ॥

Dawson

[1] చెన్నుమీరగ=బాగుగా. [2] ధాముడవు=నివసించువాడవు. [3] ధన్య=భాగ్యవంతుడా. [4] సౌజన్యమాన్య=మంచితనమునుబట్టి మన్నింపబడదగినవాడా. [5] నేటుగ=శ్రేష్ఠముగ. [6] ఘోటిపరచుమి=చక్కబరచుము. [7] మేటి=గొప్ప. [8] ఇమ్ముగ=శ్రేష్ఠముగ.

23 *Prayer for Divine Help.*

దైవ సహాయము వేడుకొనుట.

రా—నాధనామక్రియ. తా—అట.

దేవా సహాయము నిమ్మా—నిత్య—జీవంపుటూటలు ద్రావుట కిమ్మా ॥ దేవా ॥

1. గడియ గడియకు నెగసె నమ్ము[1]—లెంతో—వడిగా నాపై వచ్చె నరక మార్గణము[2]—లెడ తెగని శోధనములు—నీవు—పడగొట్టి వేగమె దృఢ భక్తి నిమ్మా ॥ దేవా ॥

2. కోటాన కోటి కష్టములు—నాకు—మాటి మాటికి వచ్చె మరి యుత్కృష్టములు[3]—సాతాను సాధనములు—నేను—దాటి నీ రెక్కల చాటున నుండ ॥ దేవా ॥

3. యెహోవా నీ హస్తములు—మమ్ము—బహుగా శ్రమలు పెట్టె పగచె గాయములు—కథవలె మా దివసములు—మేము—గడిపెడి ఈ భీతి కాలంబులోన ॥ దేవా ॥

4. దార[4] పుత్రుల వైని శ్రమలు—నన్ను—సారె సారెకు నీడ్చె తా కశ్య భాగ్యములు—ఘోరమగు నాత్మికములు—న—న్నీరీతి శ్రమ పెట్టె ధారుణిలోన ॥ దేవా ॥

5. మా యాయువు దివసములు—చెట్టు—చాయవలె దరిగి మంటి కవు పాలు—చాలు నీ లోకంబు మేలు—మేము—పరలోక రాజ్యము చేరనది మేలు ॥ దేవా ॥

[1]అమ్ములు=బాణములు. [2]మార్గణములు=బాణములు. [3]ఉత్కృష్టములు=గొప్పవైనవి. [4]దార=భార్య.

6. మంచి మరణం బిమ్ము దేవా - మమ్ము - వంచించు సైతాను వలనుండి గావ - నెంచి దూతల నంపినావా - మాకై - యేసు[5] గాయము లొంద యేసు నిచ్చితివే ॥ దేవా ॥

M. Devasahayam.

---

24 . *Prayer for Grace.*

కృప కొరకు ప్రార్థన.

రా—శ్రీ. తా—అట.

ఆలింపు దేవా - నా మనవుల - నాలింపు దేవా - ఆలింపు నా దేవ - యన్ని సమయంబుల జాల గనపరచుచు - జక్కని నీ దయ ॥ నాలింపు దేవా ॥

1. సకల సత్య భాగ్య - సంపద నీ యందు - వికలంబు[1] గాకుండ - వెలయ నెల్లప్పుడు ॥ నాలింపు దేవా ॥

2. పలుమారు నీవొసగ - బరమ భాగ్యంబులు - పొలిసి పోను నీదు - కలిమి కాసంబైన ॥ నాలింపు దేవా ॥

3. నా యఘములన్నియు - నా తండ్రి క్షమియింపు - నీ యనుగ్రహముచే - నీ సుతుని కృతమున ॥ నాలింపు దేవా ॥

4. నీ యాజ్ఞలన్నియు - నేను జక్కగ నల్ప - నీ యందు నమ్మిక - నొసగింపు[2] మనిశంబు[3] ॥ నాలింపు దేవా ॥

---

[5] [illegible]

[1] [illegible] [2] [illegible] [3] [illegible]

5. నీ సేవ యొనరింప - నిండుగ నిలలోన - నీ సేవకుని కిమ్ము - నీ శు
ద్ధాత్మను గృపచే ॥ నాలింపు దేవా ॥

P. Jagannadham.

25 Prayer to Christ.

పూర్ణాధారియైన క్రీస్తునకు ప్రార్థన.

రా—జంఝూటి. తా—ఏక.

విన రమ్ము యేసునాథుడ - నా మనవిని నిపుడు=ఘన - మైన నీదు
నెనరుచే[1] నను - గావుమి యెపుడు ॥ విన రమ్ము ॥

1. ఎక్కడ ఇద్దరు ముగ్గురు నీ - యొక్క పేరిటన్=జేరు - రెక్కడో
నే నక్కడ - నే కెంతు[2] నంటివి ॥ విన రమ్ము ॥

2. మరి యెవరు దక్క ధరణిలోన - వేరు లేరు=ద - క్షగుల కెల్ల
త్రోవవు[3] దేవ - నావు నీవే ॥ విన రమ్ము ॥

3. మరణమైతి వహహా నా - కొరకు సిల్వపై=ని - కరుణ నిట్టి గొంటి
యీ - మహాత్మ్యమని నాపై ॥ విన రమ్ము ॥

4. సకలంబు నీవటంచు మనని - సంతసించెద=నే - లోకట్టె లేదు యీ
ప్రపంచ - కంబు మీద ॥ విన రమ్ము ॥

5. కోరితి నిను దారిగ నను - దూర పర్చకు=నీ - కూరిమి[4] నా కొసగి
నడుపు - మరణావధికిన్[5] ॥ విన రమ్ము ॥

---

[1] నెనరుచే=ప్రేమచేత. [2] ఏకాంతుడను=కర్తను. [3] త్రోవ=దారి, [4] కూరిమి=దయ, [5] మరణావధికి=చావువచ్చునరకు.

6. వినయంబు సద్గుణంబు చిత్త - మునను గూర్పవే[1]=ఘన - మైన నీతి యనుభవంబు - గలుగ జేయవే ॥ విన రమ్ము ॥

7. దేవ దేవ రావె నిన్ను - సేవ జేతును=నను - బావనునిగ జేయ వే - పాపి నరుడను ॥ విన రము ॥

J. Burder.

26 *Love divine, all love excelling.* 8. 7. D.

1. దైవ ప్రేమ! సర్వ ప్రేమన్
మించు నింగి హర్షమా!
భూమి మీద కీవు డిగ్గి
మాలో నివసింపుమా.
ఓ కృపామయుండ! యేసు!
స్వచ్ఛాపార[2] ప్రేమమా!
చొచ్చు మిషు నీ సురక్ష
ను మా హృదయాన్.

2. చింతలున్న వారి కిమ్ము
నీదు ప్రేమ యాత్మను;
మేము నిన్ను బొంది నీ వి
శ్రాంతి నొంద నీయుము.
అల్ఫయున్నో మేగ దేవ!
పాప ప్రేమ బాపుము;
నమ్మకాన కంత మాది
నీవె; స్వేచ్ఛ నీయుము.

3. సర్వశక్తుడా! రక్షింప
రమ్ము, మేమందరము
నీదు జీవ మొందనిమ్ము,
ప్రేమతోడ వేగము.
నీ కృపాలయమైన మమ్ము
నెప్డు బాయ కుండుము;
మింట నీదు సైన్యమట్లు
నిన్నదా వలింతుము.

4. మేము నీకు మానకుండ
సేవ చేయుచుందుము.
నీకు స్తోత్రంబు నుతి
నెప్డు సల్పుచుందుము.
నీ యమూల్య ప్రేమయందు
సంతసించుచుందుము.
మమ్ము శుద్ధ నిష్కళంక
నూత్న సృష్టి జేయుము.

[1]గూర్పవే=ఉంచుము. [2]స్వచ్ఛాపార=శుద్ధమైన, మితిలేని.

5. నిన్ను పూర్తిగాను నమ్మి
నీ సుగతు జూడ నీ;
నాకమందు[1] జేరి, యింత
ప్రేమ స్తుతి తోడను
మా కిరీటముల నీదు
ముందు పెట్టుదాకను
మమ్ము నడ్పుచుండు దేవ
కాంతినుండి కాంతికి.

C. Wesley.

ప్రభువు వారము.

27 ***Blest day of God, most calm, most bright.*** C. M.

1. సబ్బాతూ! శుద్ధదినమా!
శ్రేష్ఠమైనదానా!
హర్ష[2] విశ్రాంతులచోటా!
ప్రార్థన కాలమా!

2. ప్రభువు వెల్గిచ్చె నిన్నిట.
తా లేచి నిన్ లేప,
దినాలనెల్ల నందుచే
పవిత్రమైతివి.

3. దేవుని కిచ్చు తొల్పంట
దీపించు శేషము.
నిన్ను ప్రేమించువారల
దినాలు బాగుగ.

4. ప్రభూ! సబ్బాతు నీదని
నీ చెంత జేరితి;
భయానబుద్ధి[3] దీనిని
గడించుకొందుము.

John Mason

[1] నాకమందు=ఆకాశమందు. [2] హర్షము=సంతోషము. [3] భయానబుద్ధి=భయముతో గడిపి.

28 *O Day of rest and gladness.* **7. 6. 7. 6. D.**

1. విశ్రాంతి హర్ష దాయి![1]
ప్రకాశ దినమా!
విచార చింతల్ దీయు
సౌందర్య దినమా!
నీయందు ఘనుల్ దీనుల్
ఏక గ్రీవంబుగ
మహాందు త్రైక దేవు
శుద్ధిన్ భజింతురు.

2. నీయందు సృష్టి యొద్ద
వెలుంగు పుట్టెను;
నీయందు మాదు రక్షకు
శ్రీ క్రీస్తు లేచెను;
నీయందు మా ప్రభుండు
శుద్ధాత్మ నంపెను;
ఇట్లో దినంబ! నీకు
త్రిగుణ వెల్లయౌన్.

3. ఈ రోజు డస్సియున్న
జనాళి పై దివి
మన్నా పడున్; సువార్త
దీప్తుల్[2] జ్వలించుచు,
డెందాల సేవ దీర్చు
జీవాబ్బుల్[3] పారెడు
సుకూటములకు వెం
డి బూర పిల్చును.

4. మే మొందు నీ విశ్రాంతి
నాడాదిగ కృపల్
శేషించు రోజులందు
సుశక్తి నందుము;
పిత్రాత్మ జాత్మల కా
స్తోత్రం బటించును
త్రైకుండ! ధన్యుడా! నిన్
సంఘంబు పాడును.

W. Wordsworth

29 *Light of light, enlighten me.*

దాయు: యెహోవ నా మొర లాలించెను

రా.—శంకరాభరణము. తా.— ఆది.

అనూన[4] ప్రభ[5]గల—దయారవీ[6]—నీ—ఘనంపు కాంతిని—నా సంగుమీ= వినూతనంబుగ – దినంబుగలైను — జనెంగ చీకటి—సబ్బాతు దొరలెను
|| అనూన ||

---

[1]హర్షదాయి=సంతోషము ఇచ్చునది [2]దీప్తుల్=కాంతులు [3]జీవాబ్బుల్=జీవజలము.. [4]అనూన=సాటిలేని. [5]ప్రభ=కాంతి. [6]రవి=సూర్యుడు.

1. విశుద్ధ దినమగు—నీ వేళను—నే—విశేషముగ నిను—భజించుచు=త్రిశుద్ధముగ[1] నీ—దినంబు గడపగ—ప్రశాంతి[2] నీయుము—ప్రహర్ష[3] మీయుము ॥ అనూన ॥

2. ప్రశాంతముదముల—ప్రదాత[4] నీ—జీ—వశాంతి జలముల నొసంగుమీ= విశాల కృపచే—విముక్తి నిడి నీ—వశం బొనర్చుము—మదాత్మ నెన్నడు ॥అ॥

3. ప్రసంగితంబగు—నీ వాక్యము—నే — దేసంగ[5] వినియెడి—మనంబు అన్=వసుంధరను[6] నీ—దు సంగతంబుగ[7]—నొసంగ వర[8] ఫల—ము నేయు ప్రభువా ॥ అనూన ॥

4. మదీయ[9] పెదవులు—స్తుతింప నీ—నా—మ నిత్యక్తిగ మనంతము[10]=మదీయ నయనము[11]—ల నీదు మహిమయే—సదా గ్రోలింపను—ప్రభుండ యొసగుము ॥ అనూన ॥

5. ప్రపంచమును విడి—పరంబును — నే—దు పారజూచియు సుగీతముల్ = త్రిపావనుడ నీ—దు పాడి దివి నీ—దుపాసనము[12] జరు—గురీతి నేర్పుము ॥ అనూన ॥

6. వసింపు నాలో—వర ప్రభూ—నే—వసింతు నవ్వశ—నీయందున = ప్రసన్నముగ[13] వరదైను నాలో—పొసంగ నిట్టుమ—యొసంగ నీయు ॥అ॥

7. ప్రియుండనను గొన—నొసంగితి—నీ—ప్రియాంపు జీవము—దయాంబు[14] నన్=జయుండ నీ కృప—రుచి[15] గొనిన హృ—దయంబు ప్రేమయే—తిలంచుచుండును ॥ అనూన ॥

8. విచారమంతయు—వృథాయగున్—నే—దు నాల్గు శుద్ధము ప్రభువునకు=ప్రచండ[16] ప్రభువా—వసింపు మీగుడి—వసింతు చిరము—వరముగు నీ కృప ॥ అనూన ॥

Benjamin Schmolk

[1]త్రిశుద్ధముగ=తలంపులయందును మాటలయందును క్రియలయందును శుద్ధముగ. [2]ప్రశాంతి=నెమ్మది. [3]ప్రహర్షము=సంతోషము. [4]ప్రదాత=ఇచ్చువాడు. [5][illegible]. [6]వసుంధరము=భూమియందు. [7]సంగతము=ఇష్టము. [8]వర=శ్రేష్ఠమైన. [9][illegible]. [10]అనంతము=ఎల్లప్పుడు. [11]నయనములు=కన్నులు. [12]ఉపాసనము=సేవ. [13]ప్రసన్నము=సమీపము. [14]దయము=ప్రేమము. [15]రుచి=రుచి. [16]ప్రచండ=బలమైన.

30 *The Lord's Day.*

ప్రభువుయొక్క దినము.

రా—యదుకులకాంభోజి. తా—ఆది.

ఇది యెహోవా కలిగించిన దినము—ఇది యెహోవా సుదినసంబు గనుక—జొప్పడు[1] గడియలు—కొదువలేని దయగల్గుడు[2] వానిపై ॥ ఇది యెహోవా ॥

1. మోక్షము[3] భూమియు సమ్మోదమంది నుతు[4]లక్షరు[5]నైన దై
మెట్టు—నాకళింతురు గాక ॥ ఇది యెహోవా ॥

2. అతడీ దినమందంత మొందు సకల సంతతి[6] నుండి లేచి వచ్చెను
॥ ఇది యెహోవా ॥

3. ఆ పిశాచ రాజ్యంబు కూలినది యా పరేశుడు[7] జయము తొం
దు నిండ ॥ ఇది యెహోవా ॥

4. సేవకులు వాని విలసింపగ[8] కేళి యా హోసన్నాప్రతి—ముల్లె ప్ర
మరము చేతురు ॥ ఇది యెహోవా ॥

5. దావీదుని సంతతియుడై యభిషేకింపఁబడు నా రాజాగ్రణికి[9]
హోసన్నా[10] ॥ ఇది యెహోవా ॥

6. ఇమ్ము మాకు సౌభాగ్యమిల లోన నా దేవ—యిమ్ము నీ నిద్ర
నుండి—దిగి సంరక్షణ ॥ నిది యెహోవా ॥

7. మనుజులయొద్దకు యేసు—ఘనవాగ్గళ తోడ—దినము గను దంపతి—ఫరణి
కేతెంచెను ॥ ఇది యెహోవా ॥

8. మన పాపపు జాలిని రక్షించుటకు—దివి విడిచి క్రీస్తు సన్నుతు
డౌ[11] గాక ॥ ఇది యెహోవా ॥

---

[1] జొప్పడు=కలిగిన [2] దయగల్గుడు=దయచేతవొప్పు. [3] మోక్షము=మోక్షస్థానము. [4] నుతులు=నుతించువారు. [5] అక్షరు=నిత్యుని. [6] సంతతి=సమూహము [7] పరేశుడు=శ్రేష్ఠుడైన ప్రభువు. [8] విలసింపగ=ప్రకాశించునట్లు. [9] రాజాగ్రణికి=రాజశ్రేష్ఠునికి. [10] హోసన్నా=ఇప్పుడు రక్షించుము. [11] సన్నుతుడు=చక్కగా స్తోత్రము చేయబడినవాడు.

9. భూమి మీది దేవుని సభ దాని యుద్ధామ శక్త్యాను సార-
తెన్ బలుకు హోసన్నా ॥ ఇది యెహోవా ॥

10. తా నేరెడి యున్న-తంబగు మోక్షము-దీనికంటె మేటా నుతి
నర్పించును ॥ ఇది యెహోవా ॥

W Dawson

---

31 *Christian Worship.*

క్రీస్తవారాధన.

రా—నాధనామక్రియ. తా—అట.

యెహోవా భజన[1] చేయండి--పాప-హీతులారా-ఈ రీతి మరచి
పోకుండి ॥ యెహోవా భజన ॥

1. యేసు పేరిట ప్రాణంబు-మన-దోసములను-పోగొట్టను వెరవు[2]-
భాసుర పరలోక సుఖము-కోటి-బాధలు మనకున్న-సంతోషకరము
॥ యెహోవా భజన ॥

2 యేసు క్రీస్తును గొలువుండి-యేసు-దాసులతో వాదము లాడ
కుండి-మోసపు దారి విడువుండి-దోష-రాసుల నుర్విలో[3]-జేసికొన
కుండి ॥ యెహోవా భజన ॥

3. జీవ రక్షకుని నమ్ముండి-నిత్య-సేవలో మెలగక-చెడిపోకకుండి-
భావించి యాత్మన్ వేడుండి-దేవ-దేవుని యెడబాసి-తెరవు విడకుండి
॥ యెహోవా భజన ॥

4. మాయలోకపు భ్రాంతు ల్విడచి-మన-ప్యాయువు భువిలోన-జెల్లు
టె దలచి-మాయా మార్గములెల్ల మరచి-మోక్ష-మార్గము మనమున-
మరువక దలచి ॥ యెహోవా భజన ॥

5. కాయము[4] నొసగిన ప్రభుని-యెదు-గాయంబు లాత్మలో-గానంగ
రాదా-ఆయు వస్థిరమని తెలిసి-మీరు-కాయ మాత్మయు-నిప్పుడు
కర్తకు నిచ్చి ॥ యెహోవా భజన ॥

Narsiah

---

[1]భజన=సేవ. [2]వెరవు=ఉపాయము. [3]ఉర్విలో=భూమియందు. [4]కాయము=శరీరము.

32. *Safely thro' another week.* 7s. 6 lines.

1. దేవమందిరంబున
వేచి జీవవాళి[1]కై,
వారమంత గాచిన
దేవు వేడుకొందము;
శ్రేష్ఠమౌ దినంబిది;
నిత్య సౌఖ్య చిహ్నము.[2]

2. మేలు పొంది మారక
పాపమెంత చేసిన
గంట గంట కెంతయు
ప్రేమ జూపి శక్తితో
గాచి చేత బెంచుచు
నడ్పినావు; స్తోత్రము.

3. ఇష్టగతుకున్ గని
పాపముల్ క్షమించుమన
ప్రార్థనంబు చేయగా
శాంతి మోము చూపుము;
తప్పు సిగ్గు చింతను
బాపి శాంతి నీయుము.

4. నిన్ నుతింప వచ్చిన
మాకు గానుపించుము;
నీ గృహాన నుండగా
నీ మహత్వ దెల్పుము;
నిత్య భోజ్యమున్ రుచి
చూపు మాకు నిచ్చట.

5. సత్యవార్త నాదము
గెల్చుగాక పాపులన్
ఆదరించు భక్తులన్
సత్కృపా ఫలంబిడున్
బాధ దీర్చు; నిత్యము
నిమ్ము హర్ష సబ్బాతు.

John Newton.

33. *This is the day the Lord hath made.*

118 వ దావీదు కీర్తన.

[illegible]

రా — యదుకులకాంభోజి. తా — ఆది.

ఈ సుదినము — శ్రీ యెహోవయే — చేసె నిశ్చయము — (అ) — యేసు విభునివె — నేటి గడియలు — వారి భూమ్యా — కాశములు — చేసెడి సం — తోషస్తుతుల్ ॥ ఈ ॥

---

[1]జీవవాళి=జీవులసమూహము. [2]చిహ్నము=గురుతు.

1. నేడు లేచెను యేసు విల గిగ—నాడి మృతజనులన్ — [హే!] నేడుకూలె పి—శాచి రాజ్యము—కూడి ప్రభుని—బాడుదురు—నేడు భక్తు—లాయన వింతల్ ॥ ఈ ॥

2 వాసిగా నభి—షిక్తప్రభునకు—వందనీయునకు=[శ్రీ] యేసునకు దా—వీదు సుతునకు—హోసన్నాలు—చేసి దేవ—నీ సుగత్నుణా—నొసగుమనెరె॥ ఈ॥

3. పాప జనులను-బ్రోవ కృపగల—వార్తతో ప్రభువు=[మన] దాపు చేరె ను—తండ్రి పేరిని—నా పరమ—కాపరికి—నా ప్రుషమి—ప్రాపు వినుతి ॥ ఈ॥

4. పొందుగా దివి—యందు సంఘము—భూమి సంఘమును=[మహా] సుందరుండగు—యేసు ప్రభునకు—డెందము లా—నందమొంద—వందనా లు—చేయు సదా ॥ ఈ ॥

Isaac Watts.

ప్రారంభము.

34 *Lord Jesus Christ, be present now.* L. M.

1. ఓ యేసు! రమ్ము వెంటను.
సువా వింటకంటకు
విశన్ పరాత్మ నీయుమీ;
సుమార్గమందు గావుమీ.

2. నిన్నున్ నుతించు నోరము
సుభక్తిగల్గు డెందము
నొసంగి నీదు నామము
స్మరింప జేయుమా మము.

3. యెహోవ నిర్మలుండని
స్మరించు దూత రాజిని
కెరూబు సెరాపు సద్రిము
వినున్ మదీయ స్తోత్రము.

4. పితా, సుతా, పరాత్మక!
త్రియేక దేవ నాయక!
నిరంతరంబు స్తోత్రము
ఘనంబు నీకు ప్రాప్తము.

Duke W. August.

35. Blessed Jesus, at Thy word. 7. 8. 8. 8.

1. యేసువా! నీ వాక్యము
ఆలకింప జేరినాము.
మంటినుండి యాత్మలు
మింటి కేగునట్లు నీవు
మాకు నేర్పు ముక్తిబోధ
మాలో వృద్ధి జేయు నిండ.

2. నీదు నాత్మ మమ్ముల
నింపకుండ బోవునెడ
అంధకార మంతగ
బుద్ధులెల్ల గప్పుగాన
మాకు వెల్గు నిచ్చి బ్రోచు
నీదు నాత్మం గుమ్మరింపు.

3. మహిమా ప్రకాశత
తేజరిల్లుచున్న యేసు!
మమ్ము సిద్ధపర్చుమా.
జిహ్వా[1] శ్రోత్రము[2]లన్ విప్పు.
మా సంగీత ప్రార్థనంబు
లెల్ల నంగీకార మౌను.

T. Clausnitzer.

36 Thut mir auf die schoene Pforte. 8. 7. 8. 7. 7. 7.

1. మంచి ద్వారమీవు దెర్చి
సీయోనింటి కంపుము.
నాదు నాత్మ యందు జేరి
ఎంతో సంతోషించును.
కర్త ముఖ కాంతియె
ఇందు వెల్గుచుండునె.

2. కర్తా! నేను వచ్చినాను;
నన్ను గౌగిలింపుము.
నీవు వాసముండుచోటు
ఎంతో యాత్మ క్షేమము!
కర్తా! నాలో నిప్పుడు
నీవు ప్రవేశింపుము.

---

[1] జిహ్వ=నాలుక. [2] శ్రోత్రము=చెవి.

3. కర్తా! భయ భక్తితోను
నన్నీయందు నిల్వనీ.
నా శరీర మాత్మ స్నిపు
ఆత్మా! శుద్ధి పర్చుమీ.
అప్డు నాదు పాటయు
నీకు నిండ నిష్టము.

4. నా మనస్సు మంచి నేల
గాను నుండ జేయుము.
అందు నీదు విత్తనంబు
బాగ నాట నియ్యుము.
నిన్న వాక్కు ఫలము
ఇచ్చునట్లు జేయుము.

5. కర్తా! నా విశ్వాస మీవు
దృఢపర్చి, రత్నము
నాదు డెందమందు నెప్డు
నుండునట్లు చేయుము.
నీ సువాక్కు చే సదా
నన్ను నడ్పుచుండుమా.

6. కర్తా! చెప్పు, నేను విందు
నీదు చిత్తమానుగ
జీవ జలమందు నాకు
దాహముండ జేయుమా!
జీవ మన్నా చేతను
నన్ను దృప్తిబర్చుము.

Benjamin Schmolk.

37 *Christian Worship.*

క్రీస్తవారాధన ప్రారంభము.

రా—సురటు. తా—ఆది.

కూడికొని యున్నాము—సంఘ ప్రభో—కూడికొని యున్నాము—తోడ నుండెద వనుమ నమ్మిచు—దొడ్డదగు నీ పాద సన్నిధి ॥ కూడికొని ॥

1. ఎచట నా ప్రియ భక్తు—లెలమి[1] గూడియున్న—నచటికి నే తెంతు—నని బల్కితి—విచట నుండు మమ్ము—నీక్షించి కృపచేత—నిపుడు దీవిం పుమీ—యేసు క్రీస్తునాథ ॥ కూడికొని ॥

[1] ఎలమిన్=స్నేహముతో.

2. గత కాలమందున—గాని చేతలచే దు—ర్గతి నొంది యుండగా—
గనుగొంటివి—శత సంఖ్య గల పాప—చయ[1] మీవు క్షమియించి—యతి
శాంతి నిడితివి—యాత్మ స్వరూప ॥ కూడికొని ॥

3. నిరతము నీ ప్రేమ—నెనరున ధ్యానించి—పర్వ ధర్మములందు—బరత[2]
గల్గి—యరులకు శుభములు—నిరతంబు జేయగ—దిరత[3] మా కొసగుము—
దేవుని ప్రియ తనయా ॥ కూడికొని ॥

4 అన్ని శోధనముల—నన్ని విపత్తుల—నన్ని కాలములందు—నాదరించి—
నిన్ను నమ్మిన జనుల—నీ సందిటను జేర్చి—పన్నుగ గాపాడు—ప్రభు
యేసు క్రీస్తు ॥ కూడికొని ॥

5. అమలుడ[4]నగు న—న్ననుకరింపుడనుచు — నానతిచ్చినాడ—వాత్మజు
లకు—నమల మార్గము నందు—నరుగంగ మా కీవు—విమలాత్మ[5] దయసే
యుమా—వేగంబు మా తండ్రి ॥ కూడికొని ॥

P Jagannadham.

ముగింపు.

38 *Lord, dismiss us with Thy blessing.* 8. 7. D.

1. కర్త, సంతసంబు శాంతు
లిచ్చి మమ్ము పంపుమీ.
లోకమందు మేము కష్ట
యాత్ర జేయుచుండగా
జీవవాక్య మీ వొసంగి
మమ్ము నాదరించుమీ,
నీదు ప్రేమ కృపచేత
మేము గెల్పు నొందనీ.

[1]పాపచయము=పాపముల సమూహము [2]పరత=శ్రద్ధ. [3]తిరత=స్థిరత [4]అమలుడు=పరిశుద్ధుడు. [5]విమలాత్మ=పరిశుద్ధాత్మ.

2. నీ సువార్త వార్త వించు
నిన్నుతించుచుండుము;
ఆ సువార్త బోధయందు
మమ్ము వృద్ధిపర్చుమీ.
మేము చక్కగా నటింప
మమ్ము మార్చు దానిచే
సత్యమందు నమ్మకంబు
నెల్లకాల ముంచనీ.

3. లోకమందు నీదు సేవ
యొప్పుగాను చేయనీ,
జీవయాత్ర పూర్తిచేసి
మేము చచ్చు వేళను
మమ్ము నాదరించి నీదు
మోక్షమందు చేర్చుము.
అందు క్రీస్తుతోడ మేము
నిత్య మేలుచుండనీ.

John Fawcett

39 *Abide with us, our Saviour.* 7. 6.

1. చీకటోధి మాయు మాకు
విపత్తు లేకుండ,
నీ కృపతోను యేసూ!
మాయొద్ద నుండుము.

2. ఇహపరాలయందు
సుఖంబు గలుగ,
సువార్తతోను యేసూ!
మాయొద్ద నుండుము.

3. విధంబు తప్పనట్లు
నీ సత్య మేలగా,
నీ కాంతితోను యేసూ!
మాయొద్ద నుండుము.

4. నీ కృపా పాలనంబు
మాయందు వర్ధిల,
నీ దీవెనతో యేసూ!
మాయొద్ద నుండుము.

5. లోకంబు తాను మమ్ము
నైతా నీడ్వకుండ,
నీ శక్తితోను యేసూ!
మాయొద్ద నుండుము.

6. దృఢత్వ మిచ్చి మాకు
మా బాధ మాన్పగ
నీ ప్రేమతోను యేసూ!
మాయొద్ద నుండుము.

Joshua Stegman.

40 *Saviour, again to Thy dear Name we raise.* 10s.

1. ఓ రక్షకా, నీ దివ్యనామము
ఐక్యంబుతోను స్తుతియింతుము.
ఆరాధనాంత మొందువేళయం
దనుగ్రహింపు నీదు దీవెనల్.

2. గృహంబు జేర నాత్మశాంతిని
ననుగ్రహించి మాతో నుండుము;
ఇచ్చట సేవ జేయు మమ్మును
పాపంబు జేయకుండ గాయుము.

3. మా చుట్టునుండు మబ్బునప్రభో,
నీదివ్యకాంతిల్ మాకు నియ్యుమీ;
పాపాంధకార బాధనుండియు
నీ పిల్లలమౌ మమ్ము బ్రోవుమీ.

4. మా జీవకాలమంత ప్రభువా!
నీ యాత్మశాంతి దయచేయుమీ;
దుఃఖంబు దీర్చి యాదరించుమీ,
పాపంబు గెల్వ శక్తి నియ్యుమీ.

5. ఓ రక్షకా, నీ సమ్ముఖంబున
నాత్మీయ క్షేమ మెప్పుడుండును.
తాపత్రయంబులన్ని తీరగా,
నీ స్వర్గలోకమందు జేర్చుమీ.

John Ellerton.

41 *O Saviour, bless us ere we go.* L. M.

సాయంకాల ఆరాధన ముగింపు.

1. యేసూ! దీవించు మమ్మిటన్,
సువార్తద్వార మా హృదిన్
విశ్వాసవాంఛ, దీనప్రే
మలన్ వెలుంగ నీయవే.

2. పగల్ గతించె వేగమే,
నీచే గణంబు నొందెగా;
భవత్కృపావరంబుచే
మా తాప మంతరించెగా.

3. ప్రభుండ! మాదు పాపమున్
విమోచనమ్ము సేయుమీ;
శుద్ధాంతరంగ మెమ్మదిన్
విశేషముం గల్గింపుమీ.

4. నీ యందు హర్షమున్, సుఖీ
తి శాంతిస్వేచ్ఛను, నిం బో
ధియుండగోరు నిష్కళం
క ప్రేమ హృద్వి నీయుమి.

5. నీ కష్టిమున్ గనన్ మాది
రొంతో యింకా; నీ చింత జూ
డ మాది తేలికా; గర్వం
బు మాపనీకు మా పనిన్.

6. దుఃఖాత్ములన్ ప్రేమింతువు,
పాపాత్ములన్ రక్షింతువు:
ఆనంద మిమ్ము నీ కృపన్
సర్వంబు నీవె యేసువా.

F. W. Faber

42 O Saviour, bless us ere we go.

వాయు: శిలువ సైనికులారా, సిలువ్రంది నడిచేది.

రా—శహానా. తా—ఆది.

ప్రభువా దీవనలచే—పరితృప్తి చేయుము—సభ వీడి మే మింట్లు—చను[1]
టకు ముందే—విభుడా నింపుము నీ వా—క్యముచే మా హృదయముల్—
శుభములతో బంపు—సుఖ మిచ్చి మము నిపుడు ॥ ప్రభువా ॥

1. నులి వెచ్చనను గల్గి—కళ[2]లేని మా మన—ములు దీన ప్రేమను—వెలు
గంగ నిమ్ము—మలినంబు నొందియు—మాంద్యంబు గాంచియు—సొలసిన
మా డెంద—ముల కిమ్ము తీవ్రత ॥ ప్రభువా ॥

2. దిన మంత మారెను—జనె దాని గడియలు—ఘనుడా మా దినచర్య—
లను నెరుగు దీవు—నిను వీడి పడుటయు—నియమంబు[3] దప్పుటయు—నీ
కృపచే నల్ప—జయము లొందుటయును ॥ ప్రభువా ॥

3. నిజ పాప హరణంబు[4]—నిజ ముక్తి దయ నిమ్ము—నిపుణుండ[5] ప్రియ
దేవ—నిను వేడు మాకు—భజన పాత్రుడ[6] మాకు—మరియెక్కువగు నీతి[7]—
సుజనత్వమును శాంతి—శుభ మొప్ప నొసగుము ॥ ప్రభువా ॥

4. క్షమియించుటయె గాక—భయ భక్తులును స్వేచ్ఛ—కడుసంతసం

[1] చను=వెళ్లు. [2] నియమంబు=ఏర్పాటు, వ్రతము [3] కళ = కాంతి. [4] హరణంబు= పరిహారము. [5] నిపుణుండు=శక్తిగలవాడు. [6] భజనపాత్రుడు=సేవనొంద దగినవాడు. [7] నీతి= పరిశుద్ధత.

బున్న—బడయంగ[1] నిమ్మ—అమలుండ[2] నిను బోలి—యవనిం[3]బ్రదుకు
నట్లు—విమల డెండములను—వెలయంగ మా కిడుము ॥ ప్రభువా ॥

5. కడు కష్టముల నీవు—పడసినాడవు[4]గాన—పుడమి నిడుములు[5] నాకు—
గడు[6]ప్రీతి యౌను—ఒడయుడ[7] చింతల—నొందిన నిను జూడ—పుడమి
నా చింతలు—కడుస్వల్పముగ నెంతు ॥ ప్రభువా ॥

6. వసుధ మే మొనరించు—పనులెన్నడును స్వార్థ—పరబుద్ధి[8]తో జేయ—
బడకుండునట్లు—నసితంపు[9] మోసంబు—లను నుచ్చు[10] దగులక—యొసగు
నట్టులు సేయు—మేకాలమును దేవా ॥ ప్రభువా ॥

7. పతితుల[11] కొరకును — బహుదుఃఖితులకొరకు—హీనుల[12] కొరకును
నిన్ను—బ్రతిమాలుదుము—క్షితి[13] మాకు కృప నిచ్చి—యతుల[14] సంతోష
మిమ్ము—ప్రతిమానవున కీవు—ప్రభుడవు సర్వమున్ ॥ ప్రభువా ॥

F W. Faber.

43 *Adoration of Christ.*

క్రీస్తుకు మంగళార్చన.

రా—పంతువరాళి. తా—త్రిపుట.

మంగళము[15] బాడరె—క్రీస్తుని జయ—మంగళము బాడరె—హో ప్ర
యులారా—మంగళము బాడరె=మంగళము బాడి దు—స్సంగతిని[16] వీడి
ప్రభు—సంగులను[17] గూడి మది—పొంగుచు జెలంగుచును[18] ॥ మంగళము ॥

[1]పడయు=పొందు. [2]అమలుండు=పరిశుద్ధుడు. [3]అవని=భూమి. [4]పడసినావు=పొందినావు. [5]నిడుములు=కష్టములు. [6]కడు=మిక్కిలి. [7]ఒడయుడ=ప్రభువా. [8]స్వార్థపరబుద్ధి=స్వలాభమును కోరు బుద్ధి. [9]అసితంపు=నల్లని. [10]ఉచ్చు=ఉరి. [11]పతితులు=పాపులు. [12]హీనులు=క్షీణులు. [13]క్షితి=భూమి. [14]అతుల=సాటిలేని. [15]మంగళము=శుభము. [16]దుస్సంగతిని=దుష్ట పొందికను. [17]ప్రభుసంగులను=ప్రభునితో గూడినవారిని. [18]చెలంగుచు=సంతోషించుచు.

1. రాజులకు రాజని–దూతలచేత–బూజగొనువాడని= తేజమున సూర్యునికి–దీప్తి యిడు సద్గుణ వి–రాజితుని[1] సాధు జన–రక్షకుని పక్షముగ ॥ మంగళము ॥

2. కరుణ గలవాడని–పాపుల బ్రోచు–బిరుదుగొనినాడని= మరణమను దాని బరి–మార్చు[2] ఘన శక్తిగల–పరమ గురుడితడె మన–పాలివాడని శుభ ॥ మంగళము ॥

3. సంగీతము బాడుచు–సువార్త ప్రసంగముల గూడుచు=నింగికిని[3] భూమికిని–నిత్యముగ నేలదగు–శృంగారపు రాజునకు–క్షేమమగు నా మేనని ॥ మంగళము ॥

Ch. Purushottam.

44 *The end of our faith.*

రా—రేగుప్తి. తా—ఆది.

స్తోత్రము సేయరే–సోదరులార మ–నాత్మలతో తండ్రిన్=ధాత్రిని మన పర–మాత్ముని వాక్యాలు–స్తోత్రములో గలిపి ॥ స్తోత్రము ॥

1. మరల యిచ్చట కూడుదుమో లేదో–మనమందరము=త్వరలో మన పర–లోకపు తండ్రి–తోడ నుందుమేమో ॥ స్తోత్రము ॥

2. ఇచ్చట ప్రేమల–కడరయే కడవరి–వచ్చియున్నదేమో=అచ్చట మన మం–దరము గలిసికొని–ఆనందింతుముగా ॥ స్తోత్రము ॥

3. ఎక్కువ ప్రేమలు–ఎక్కని స్తోత్రము–లక్కడ మనమంతా=మిక్కిలి ప్రియుడగు–దేవుని కిత్తుము–ఒక్క మనసుతోను ॥ స్తోత్రము ॥

4. ఈ లోకములో–నేలే బలహీన–ములు మనకు నుండున్–ఆ లోకములో–నందర మొకటే–సుందర మైయుందున్ ॥ స్తోత్రము ॥

[1] విరాజితుని=ప్రకాశించువానిని. [2] పరిమార్చు=నశింపజేయు. [3] నింగి=ఆకాశము.

5. కన్నీరుండదు—చావుకష్టములు — ఎన్నటికుండవుగా = క్రీస్తునమన క్రైస్తవ—గారవప్రబలుకులు—ఎన్నతరముగాదే ॥ స్తోత్రము ॥

6. వాగును వీణెలు—సాగును పాటలు—సతతముగా నచట—రాగములెం తో—రమ్యమై యుండును—బాగింతనలేము ॥ స్తోత్రము ॥

7. గొర్రెపిల్ల రక్తము—విలువచ్చుట—గొప్పది కందుముగా—గొర్రెల పిత యగు—దేవుని ప్రేమను—గొప్పగ జూతుముగా ॥ స్తోత్రము ॥

8. పరమతండ్రితో—ప్రభుయేసునితో—పరిశుద్ధాత్మునితో— స్థిరముగనుం దుము—మరిదూతలతో—పరలోకమునందున్ ॥ స్తోత్రము ॥

Godavari Delta Mission.

45

దేవా! నీ దీవన మాకు కలుగు గాక.

రా—పంతువరాళి. తా—ఆట.

కలుగు గాక—దేవా—కలుగు గాక — కలుగు గాక—మా—కిలలో నిప్పుడు—విలువ లేని దయ—గల నీ దీవన ॥ కలుగు గాక ॥

1. తనయుని కరుణయు—తండ్రి దేవు దయ—తనరు నాత్మకృప—తప్పక మాకు ॥ కలుగు గాక ॥

2. మనమున శక్తులు—మరువక యైక్యము—ఘనముగ పెంపగ—ఘన సహా యము ॥ కలుగు గాక ॥

3. ఇట్టి యైక్యమును—యేసునితో మరి—గట్టిగ పెంచిన—ఘన సౌఖ్యం బు ॥ కలుగు గాక ॥

P. Jagannadham.

46 *Fang' dein Werk mit Jesu an.* 7. 6.

యేసుతో నీ పనులు
ప్రతి దినమందు
నారంభించి ముగింపు.
మేలు దటస్థించు

నే ప్రొద్దును యేసుతో
లేచి, రాత్రియును
నిద్రపోయి, తుదకు
యేసుతో తరించు.

Ebeling.

47 *Unsern Ausgang segne Gott.* 7.8 8.8.

మా రాక పోకలను
మా దినాహారంబును, మా
పని, నడవడియు

ప్రభువా! యాశీర్వదించు;
నిత్యజీవ మొందునట్లు
మంచి చావుతో దీవించు!

H Schenk

దేవుడును, ఆయన కార్యములును.

దే వు డు .

48 *Holy and reverend is the name.* C. M.

1. త్రిశుద్ధుడా! త్రిశుద్ధుడా!
యటంచు దూతలు;
మా నిత్యుడైన రాజు పే
ర్ఘనంబు శుద్ధము.

2. స్వకృత్య శుద్ధు డాయన
పవిత్రపూర్ణుడు;
తదీయ దృష్టిదూరులై
నశింత్రు దుష్టులు!

3\. ఓ యాత్మ! స్రష్టనన్మనో
గభీర గౌరవం
బర్పించి తద్గ్రహంబున
కెక్కింపు నీ హృది.

4\. కాపాడు పావనంబుగా
మదాత్మ నిర్మలా!
నీకుం బవిత్రు లిష్టులు
నిన్వారు చూతురు.

John Needham.

49 God is Love: His mercy brightens. 8. 7.

1\. దేవు డెంత ప్రేమ! మన
మెందు నున్న కాంతి సౌఖ్య
మిచ్చి వంత దీర్చుచుండు;
జ్ఞాన ప్రేమ లాయనే.

2\. ఎల్ల చోట్ల మార్పు కల్గు
నేగు మర్త్య కాలముల్!
దేవు ప్రేమ పాయ దెప్డు
జ్ఞాన ప్రేమ లాయనే.

3\. ఘోర రాత్రి బోలు కాల
మైన గెల్పు దత్కృపన్;
ఇర్ల[1] దోచు వాని వెల్గు
జ్ఞాన ప్రేమ లాయనే.

4\. చింత తోడ స్థైర్య శాంతు
లిచ్చి బ్రోచు నెప్పుడు!
దేవ తేజ మొప్పు నెందు
జ్ఞాన ప్రేమ లాయనే.

Sir John Bowring.

50 God's Love and Help.

దేవుని ప్రేమా సహాయములు.

రా—పంతువరాళి. తా—ఝాప్.

చూచుచున్నాము — నీవైపు — చూచుచున్నాము మా ప్రియ జనక!—చూచుచున్నాము—చూచుచు నీ ప్రేమ—సొంపు సువార్తను—జాచుచు గరములు—చక్కగా నీవైపు ॥ చూచుచు ॥

---

[1] ఇర్ల=చీకటిని.

1. మేమరులమై[1] యుంటిమి—మార్గము వీడి—మేమందరము పోతిమి—ప్రేమచే నప్పుడు—ప్రియ తనయు నంపించి—క్షేమమార్గము మాకు—ప్రేమను జేసితివి. ॥ చూచుచు ॥

2. నిను నమ్ము పాపులకు—వారెవరైన—నిను శరణ జొచ్చువారలకు—నినుడవు[2] కేడెంబు[3]—నీ జగతిలో నగుచు—కనుపరచుచుందువు—ఘనమైన నీ కృప ॥ చూచుచు ॥

3. నీ భయము మా యెదలను—నిలుపుము నీదు—ప్రార్థన మొనరంగను—నీ భయముచే మేము—వైభవ మొందుచు—నే భయము లేకుండ—నీ భువిని గొన్నాళ్ళు ॥ చూచుచు ॥

4. దయ జూచి మము నెప్పుడు—మంచివియన్ని—దయచేయు మెల్లప్పుడు—దయచేయుమని కోర—దయచేయరానిది—దయచేయగ వలదు—దయగల మా తండ్రి ॥ చూచుచు ॥

P Jagannadham.

51 *Lord, Thou hast searched a d seen me through.*

139 దావీదు కీర్తన. L. M.

1. ప్రభుండ, నన్ను బూర్తిగా
పరీక్ష చేసినాడవు;
నా లేచుటల్ కూర్చుండుటల్
నీ కెప్పుడెంతో స్పష్టము.

2. సర్వంబు జూచు నీ కనుల్
నా బుద్ధి, నా శరీరము
తదీయ శక్తు లన్నిటి
వీక్షించు నన్ని వేళలన్.

[1]అరులము=శత్రువులము. [2]ఇనుడవు=సూర్యుడవు. [3]కేడెంబు=డాలు అనగా రక్షణ.

3. నీ శక్తి నన్ను జుట్టును
నీ హావరింతువే ననున్!
నే నింటి బైట నున్నను
మేల్కొన్న నిద్రపోయినన్.

4. నే భక్తి దప్పి మూర్ఖునై
నీ సేవ ప్రేమ నా మదిన్
త్యజింప నీదు సన్నిధిన్
నీ శక్తి యెట్లు తప్పను?

5. గాఢాంధకారమైనను
నీ దివ్యదృష్టి కడ్డమా?
నీ చేయి పట్టు శత్రులన్
మధ్యాహ్న మర్ధరాత్రమున్

6. నే నెరదు సంచరించినన్
విశ్రాంతి నొందుచున్నను
నా హృద్వి నీ తలంపులు
వసింప నెప్డు జేయుమా.

7. నా కెన్నడైన శోధనల్
కలుంగ నేను లొంగక
నీవుందు వచ్చుటంచు నా
పాపంబు రోయ జేయుమా.

Isaac Watts.

52 *Sweet is the memory of Thy grace.*

145 దావీదు కీర్తన.

నా దేవా దివి రాజా—నీ ప్రేమ తలపేయా—నందమయ్యె—నరులు—
నీ దివ్య నీతిని—నుతియించుచుందురు—నిత్యమును ॥ నా దేవా ॥

1. పరమండలంబున—వసియించుచున్నను—ప్రభువు తాను—కృపను—
ధరపై కుమ్మరించి—ప్రతి జీవి యాకార—తనివి జేయు ॥ నా దేవా ॥

2. దినభుక్తికై జీవుల్—కనులార గని వెట్టు—గాంచి నీదు—చేయి—ఘన
ముగా విప్పి భోజన మిచ్చి యొసగుదువు—కలుము లెల్ల ॥ నా దేవా ॥

3. నీ కరుణ నీ జాలి—నిశ్చలమై యుండు—నిరతముకు=ప్రభువా—నీ
కోపమది క్షణమే—నిలిచిపోవును పిదప—నిజముగాను ॥ నా దేవా ॥

4. నీవు ప్రేమించెడి—నీ భక్తులకు ముదము—నిత్యముండ—త్వరలో—నీ
వీయుదువు పాప—క్షమ నిచ్చు వాక్యము—నెనరుతోడ ॥ నా దేవా ॥

5. సకల జీవులు నీదు—శక్తి కీర్తుల నెపుడు—చాటుచుంద్రు—భక్తుల్—
ప్రకటించగా నీ కృప—రుచి చూచి నీ పేరు—పాడుచుంద్రు ॥ నా. దేవా ॥

Isaac Watts.

53 *Gott ist die Liebe.*

1. దేవుండు ప్రేమ
రక్షించె నన్ను
దేవుండు ప్రేమ
ప్రేమించె నన్.

(పల్లవి:) రెట్టించి పాడుదున్
దేవుండు ప్రేమ
ప్రేమించె నన్ను
నటందును

2. నన్నొందె జావు
సైతాను భీతి
నన్నొందె జావు
నా జీతము.

3. నాకై సుయేసు
నాయప్పు దీర్ప
నాకై సుయేసు
చావొందెను.

4. నన్పిల్చువాడు
వాక్యంబుచేత
నన్పిల్చువాడు
శుద్ధాత్మచే.

5. ఈ ప్రీతివాక్కు
నాయాత్మభుక్తి
ఈ ప్రీతి వాక్కు
నా పానమున్.

6. ఓ దివ్యప్రేమ!
నా ముక్తిధార!
ఓ దివ్యప్రేమ!
ఓదార్పు నన్.

7. నిన్నే స్తుతింతు
నో నిత్యప్రేమ!
నిన్నే స్తుతింతు
నెల్లప్పుడున్.

Aug Rische.



54

103 వ దావీదు కీర్తన.

రా—ఆనందభైరవి. తా—త్రిపుట.

దేవ సంస్తుతి చేయవే మనసా—శ్రీమంతుడగు యెహోవ సంస్తుతి చేయవే మనసా = దేవ సంస్తుతి చేయుమా నా—జీవమా యెహోవా దేవుని—పావన నామము నుతింపుమా—నా యంతరంగము—లో వసించు నో సమస్తమా ॥ దేవ ॥

1. జీవమా యెహోవా నీకు—జేసిన మేళ్ళన్ మరువకు—నీవు చేసిన పాతకంబులను—మన్నించి జబ్బు—లేపియున్ లేకుండ జేయును—ఆ కారణముచే ॥ దేవ ॥

2. చావు గోతినుండి నిన్ను—లేవనెత్తి దయను కృపను—జీవ కిరీటముగ వేయును—నీ శిరసుమీద—జీవ కిరీటముగ వేయును—ఆ కారణముచే ॥ దేవ ॥

3. యౌవనంబు పక్షిరాజు—యౌవనంబువలెనె క్రొత్తై—యౌవనంబై తెలియునట్లుగ—మే లిచ్చి నీదు—భావమును సంతుష్టి పరచునుగ—ఆ కారణముచే ॥ దేవ ॥

4. ప్రభువునీతి—పనులు చేయున్—బాధితులకు న్యాయమీయున్—విభు
డు మార్గము తెలిపె మోషేకు—తన కార్యములను—విశ్వ నిశ్రాయేలు
జనములకు—ఆ కారణముచే ॥ దేవ ॥

5. అత్యధిక ప్రేమ స్వరూపి—యైన దీర్ఘశాంతపరుడు—నిత్యము వ్యా
జ్యంబు చేయడు—ఆ కృపాసన్నుడు—నీ పయి సదా కోపముంచడు—ఆ
కారణముచే ॥ దేవ ॥

6. పామరులమని—ప్రత్యుపకార—ప్రతి ఫలంబుల్ పంపలేదు—భూమి
కన్న నాకసంబున్న—యెత్తుండు దైవ—ప్రేమ భక్తజనులయందున—ఆ
కారణముచే ॥ దేవ ॥

7. పడమటికి తూర్పెంత యెడమో—పాపములకున్ మనకు నంత—యె
డము కలుగజేసి యున్నాడు—మన పాపములను—నెడముగా నె చేసి
యున్నాడు—ఆ కారణముచే ॥ దేవ ॥

8. కొడుకులపై తండ్రి జాలి—పడు విధముగా భక్తిపరుల—యెడల జా
లిపడును దేవుండు—తన భక్తిపరుల—యెడల జాలి పడును దేవుండు—ఆ
కారణముచే ॥ దేవ ॥

9. మనము నిర్మితమయిన రీతి—ఎనకు తెలిసియున్న సంగతి—మనము
మంటి వారమంచును—జ్ఞాపకము చేసి—కొనుచు స్మరణ చేయుచుండును—
ఆ కారణముచే ॥ దేవ ॥

10. పూసి గాలి వీవ నెగిరి—పోయి బసకు తెలియని వన—వాస పుష్పము
వలెనె నరుడుండు—నరు నాయువు తృణ—ప్రాయము శ్రీ దేవ కృప
మెండు—ఆ కారణముచే ॥ దేవ ॥

11. పరమ దేవ నిబంధ నాజ్ఞల్—భక్తితో గైకొను జనులకు—నిరతమును
కృప నిలిచి యుండును—యెహోవా నీతి—తరముల పిల్లలకు నుండును—
ఆ కారణముచే ॥ దేవ ॥

12. దేవు డాకాశమున గద్దె–స్థిరపరచుకొనెను; సర్వ మేలున్–దేవ
దూతలార దైవాజ్ఞ–విని వాక్యము నడుపు–దిట్టమైన శూరులారా–
స్తోత్రంబు చేయుడి ॥ దేవ ॥

13. దేవ సైన్యములార యాయన–దివ్యచిత్తము నడపునట్టి–సేవకావళు
లార దేవుని–పరిపాలన చోట్ల–లో వసించు కార్యములార–వందనము
చేయుడి ॥ దేవ

సృష్టి

55 *Creation Hymn.* **L. M.**

1. లోకాదియందు దేవుడు
స్వశక్తి వాక్కు చేతను
ఏదేని లేని యప్పుడు
సర్వంబు గల్గజేసెను.

2. యెహోవ యాదివారము
వెలుంగు గల్గజేసెను
వెలుంగు కల్గగా కనన్
వెలుంగు కల్గె నింపుగన్.

3. దేవుండు సోమవారము
ఆకాశమున్ సృజించెను
అదేను గాకసం బళా
అదాయె నెంతో బాగుగా.

4. సంద్రంబు నేల మంగళ
వారంబు నందు దేవర
వేరౌ నటంచు జెప్పగా
అట్లాయె నెంతో చక్కగా.

5. యెహోవ బుధవారము
నక్షత్ర సూర్య చంద్రులు
జనించు గాక సంతను
జనించె గాల భేదము.

6. సముద్ర మత్స్యపక్షులు
దేవుండు గురువారము
స్వశక్తితో సృజించెను
దీవించె వృద్ధి పొందను.

7. యెహోవ శుక్రవారము
మృగాది జంతుజాలము
స్వకీయ రూప మట్టును
ఆదామునున్ సృజించెను.

8. సృజించి యిట్లు లోకము
సబ్బాతు నందు దేవుడు
తా విశ్రమించి దానిని
శుద్ధీకరించె జాడుమి.

Hermannsburg Mission.

56 *The spacious firmament on high.* L. M.

19 వ దావీదు కీర్తన.

1. పైనున్న యంతరిక్షము
విశాల నీలాకాశము
వెలుంగు జ్యోతులన్నియు
వర్ణించు వాని కర్తను.

2. విశ్రాంతి లేక సూర్యుడు
చరించు చే దినంబును
యెహోవ శక్తి కార్యముల్
సర్వత్ర చాటుచుండును.

3. వ్యాపింప పంజచీకటుల్
చంద్రుండు చెప్పు నా కథన్;
ధరిత్రి యాలకింపగ
వచించు దాని పుట్టుకన్.

4. జ్వలించు తార లెన్నడున్
గ్రహాలు సంచరించుచున్
దిగంత మీ సువార్తను
వ్యాపింప జేయు సత్యమున్.

5. గంభీర మౌన వృత్తిని
నివన్ని భూమి చుట్టును
పోనేమి? వాని త్రోవలన్
లేకున్న నేమి శబ్దముల్?

6. హర్షించు నవ్వి బుద్ధిలో
ఘోషించు దివ్య వాక్యాలన్
"మా సృష్టికర్త దేవుడు"
అటంచు పాడుచుండును.

Joseph Addison.

దేవ సంరక్షణము.

57 *Guide me, O Thou great Jehovah.* 8.7.4.7.

1. ఓ యెహోవ నడ్పు నన్ను
యాత్రికుండ నెడారిన్
శక్తిహీను నీదు శక్తి
తోడ నన్ను గాయుమో
నింగి రొట్టె!
ప్రాణిగా నన్ పెంచుమా.

2. శుద్ధి నీటి బుగ్గ విప్పు
శుద్ధిజేయు నీరు రాన్
అగ్ని మేఘ కంభమున్ ప్ర
యాణమంత నడ్పు నీ
రక్షకుండ!
శక్తి డాలై యుండుమా.

3. నేను యొర్దన్ దాయ నా భ
యంబు పోవ జేయుమా
మృత్యు బాధ సంహరకా
జేర్చు కానన్ దేశము
స్తోత్ర పాటల్
నీకు పాడుదున్ సదా.

Peter Williams.

58 *The Lord my pasture shall prepare.*

23 వ దావీదు కీర్తన.

రాగం—అసావేరి. తాళం—త్రిపుట.

నా కేమి కొదవ—నాథు డుండ, ఇక—త్రికరుండగు దేవుడే నా—
శ్రేష్ఠ పాలకుడు—నా—యేక రక్షకుడు గనుక ॥ నా కేమి ॥

1. ఎన్నటికైన—ఎండనట్టి—సన్న పచ్చిక వంటి తరుగని—సదుపా
యంబున్—నా—కెన్నో చేయున్ గనుక ॥ నా కేమి ॥

2. తనివి దీరన్ మేళ్ళనుభవింప=నను సదా మేళ్ళనెడి పచ్చిక-నదిమి మృదువుగ-పండు-కొన జేయును గనుక ॥ నా క్షేమి ॥

3. ఎంత శోధన-యుండ యున్న=ఎంతయు నన్నొ-రిగర ఒప్పుడు-శాంత జలములు-నా-చెంతనే యుండున్ గనుక ॥ నా క్షేమి॥

4. తప్పి పోయిన నన్-దారిం బెట్టి=తెప్పరిల్ల జేసి నాకు-తీర్పు నల నటను-నా-తప్పు మన్నించున్ గనుక ॥ నా క్షేమి ॥

5. నీతి మార్గమునన్-నిల్పున్ నన్ను=నీతిలేని నాకు తన సు-నీతి దయ చేయున్-స్వ-నీతినిన్ త్రుంచున్ గనుక ॥ నా క్షేమి ॥

6. చావు చీకట్ల-శక్తి యుండు=లోయలో బడి పోవలసి నను-నే వెర వకుండ-నా-దేవుడే తోడు గనుక ॥ నా క్షేమి ॥

7. కష్టంబులను చీ-కటి లోయలో=స్పష్టముగ ఘన-సౌఖ్యమును నా-దృష్టికిం జూపి-నా-నష్టముల్ దీర్చున్ గనుక ॥ నా క్షేమి ॥

8. మీద పడునట్టి-శోధకులన్=నా దరికి రానీక దండము-నన్ను లాగుచును-నా-కాదరణ యౌను గనుక ॥ నా క్షేమి ॥

9. పగవారల్ సిగ్గు-పడునట్లుగ=జగతి యందు ని సౌఖ్యభోజన-ముగు పరచును-హో-తగినదే పెట్టున్ గనుక ॥ నా క్షేమి ॥

10. తన యాత్మానంద-తైలంబుతో=అనుగనము గలు-యంటి నసుగు-కొనక తుడుచును-నా-కను నీళ్ళన్ని గనుక ॥ నా క్షేమి ॥

11. పలువిధములైన-భాగ్యములతో=వెలుపలికి దిగ-వెడలునట్టి-వెల గల గిన్నె-నా-కలిమిగా జేయున్ గనుక ॥ నా క్షేమి ॥

12. బ్రదుకంతటన్ కృ-పా క్షేమములు వదలకుండగ వచ్చు నాతో-సుదినములు గల్గ-నా-పదలు సంపదలౌ గనుక ॥ నా క్షేమి ॥

13. దురితంబు లుండు—ధరణి నాకు=ఇరవు కాదిక—నెప్పటికి నా—పరమ దేవుని—మం—దిరమే నా యిల్లు గనుక ॥ నా క్షేమి ॥

14. జనక సుతాత్మ—లను దేవుడు—ఘనముగా యీ—యములు నన్నిట— వినుతు లొందుచు—నే నా—యన గోరెనే గనుక ॥ నా క్షేమి ॥

59 *Thou art my help alway.*

నీవే నా సహాయకుడవు.

రా—శంకరాభరణము. తా—అట.

నా కాలగతు లెక్క—నా చేతులను లేవు—వాదు దేవ—యేసుప్రభు—నీకే వానిమీద—నిశాధికారము నిండియుండు ॥ నా కాలగతు ॥

1. తల్లిగర్భంబున—దేవర సృజించితివి—నీవు నన్ను—నీవు— తల్లికన్న మిగుల—దయచేత జూచితివి తండ్రి నన్ను ॥ నా కాలగతు ॥

2. పాపశాపమందు[1]—బడియుండగా నన్ను—బార జూచి—చెయ్యి— జాపి యేసునిద్వారా—దక్కగా దెచ్చితివి చాలు దేవ ॥ నా కాలగతు ॥

3. సుఖదుఃఖ కాలములు—శోధింప బంపుదవు—శోభాయుక్త[2]—నాకు— సుఖము కల్ల జేయ—సొంపుగ వానిచే స్థూల[3]శక్తి ॥ నా కాలగతు ॥

4. సకల కాలంబుల—జక్కగ లోబడి—సన్నుతింతు—నన్ను—సకలంబు గా[4] జేయ—నుననుచు వేడుచున్నదు నధికారశక్తి ॥ నా కాలగతు ॥

P Jagannadham

[1]శాపము=మయ్యి. [2]శోభాయుక్త=కాంతిగల వాడు. [3]స్థూల = గొప్ప. [4]అగలంతుగా=నిర్దోషినిగా.

విమోచనము.

60 *Grace! 'tis a charming sound.* S. M.

1. కృపా ధ్వనిన్ వినన్
మహా మనోజ్ఞము
ఆకాశముల్ ధ్వనింపగా
వినున్, ప్రపంచముల్.

2. తృణీకరించు మా
నవున్ రక్షింప త్రో
వ జేయ పన్నె నింతగు
ఉపాయమున్ కృప.

3. చలించు నాదు పా
దమున్ కృప స్వర్గం
పు దారి బోవ నేర్పి; వే
డ నన్నియున్, ఈయున్.

4. సదా యలంకరిం
చు నన్నిటన్ ధరన్
ముగించు మింటిపై కృప
నుతింప నగ్గము.

Doddridge.

61 *O that I had an angel's tongue.* C. M.

1. ప్రభుండ గంజ నీ రక్ష
ణ ప్రేమ కార్యముల్
నుతింప దూత కంఠ ము
న్న నెంత మేలగున్.

2. నుతింపనిమ్ము గాత్ర మె
త్తి నిన్ విమోచకుల్
కెరూబులే నుతింప మే
మె ట్లూరకుందుము.

3. నుతింపు శబ్ద మెత్తుచున్
విమోచనంబుకై
విమోచి తాల్మి పాడుమా
విమోచకా ప్రేమన్.

4. నీ యేక పుత్రు నీయకుం
డ లేదు గాన నీ
కు నిత్య స్తోత్రముల్ ప్రభూ!
నీ ప్రేమ యెట్టిది.

5. ప్రభూ నుతింతు నీ ప్రతా
శ యోచనల్ స్తుతిన్
స్తుతుల్ త్రయంబగున్ ప్రభూ!
నిరంతర స్తుతుల్.

John Mason.

62 *Lord, I believe were sinners more.* L. M.

1. ప్రభూ, సముద్ర రేణువు
ల మించు పాపులైన నీ
వు శాంత జీవ సౌఖ్యముల్
గడించి వారి కిచ్చితి.

2. ప్రభుండ పాపహార మ
రెవ్వ రెల్లవారికిన్, నిరం
తరంబు ప్రేమ నొందిన
ట్టి యాత్మ జూపు నీ కృపన్.

3. అనంతమౌ కటాక్షము
వి ముక్తి నిచ్చినందునన్
తదీయ హస్తమంత జే
సినందునన్ స్తుతుల్ ప్రభూ!

4. నీ పుండ్ల జేరి పాపులు
అనంత జీవ మొందను
ప్రసంగ శక్తి నిమ్ము నీ
సువార్త బోధకాళికిన్.

5. ప్రతాప సేన; ప్రేమ దే
వ; భూమి ప్రేమన్ శ్లాఘించున్
సర్వత్ర వార్త వ్యాపించున్
మృత్యుగ్నులన్ జయించుము.

Count Zinzendorf.

63

136 వ దావీదు కీర్తన.

ధాటు: యేసు క్రీస్తుని గొల్వరన్న యీ జగతిలోను.

రాగము—ఆహిరి. తాళము—ఆది.

మన దేవుడైన యెహోవాకు—యుగ యుగములు నిత్యము—ఘన శక్తి మహిమలుండుగాక = తన కృపతో మా—నవ సంరక్షణ—మునకై దివిభువు—లను సృజించెను ॥ మన ॥

1. సర్వజ్ఞు డద్భుతంబుగాను—నాశ్చర్యముగను—సర్వలోకములను నిర్మించె=సర్వము శూన్యము—గా నున్నప్పుడు—సర్వశక్తు డొక-మాటతో జేసెను ॥ మన ॥

2. భూఖండములను సంద్రములను – వానియందుండెడి – పూర్ణ జీవాది జీవములను=నఖిలము ప్రాజ్ఞుడు – ప్రభు తన యాజ్ఞతో – నలరగ జేసెను నన్ని లోకముల ॥ మన ॥

3. సూర్య చంద్రాది నక్షత్రముల – నాకాశమునందలి – కార్యంబులెల్ల సంకల్పించెన్=స్థైర్యముతో నవి—సంచారంబులు—సలిపెడి మార్గము—చాల విచిత్రము ॥ మన ॥

4. అలనా డైగుప్తు దాస్యము నుండి—తన గోత్రము నిశ్రా—యేలీయులను దా విడిపించి=బలమగు బాహువు—బలముతో నెరుపు—జలధిని దాటిం—చియు గప్పించెను ॥ మన ॥

5. అరణ్య బాధలన్నిటినుండి—ప్రభువు తప్పించె—నఖిలశత్రుల చేతుల నుండి=పరిపీడ వాశనముల దప్పించెను—కరుణతో దన ప్రజ—లను రక్షించెను ॥ మన ॥

6. సత్యంబుగాను తన జనములను—నిత్యంబు చీకటి—శత్రులనుండి దప్పించుచును—అత్యంతంబుగ—నాత్మ శత్రులను—నల మరణ భయములను నోడించును ॥ మన ॥

7. వినుడీ శరీరమున కాత్మకును—వ్యాధులనుండి—యనుదిన ప్రాణగండములు=నెనువుగ బాపుచు—నరక బాధయును—మన నిత్యపు చావును దప్పించెను ॥ మన ॥

8. లోకాంత మపుడు భూలోకమును — నాశనము జేయగ—లోకరక్షకుడు తానే మనకు=సౌకర్యంబగు—త్రోవను నడుపుచు—నాకసమున దన—సన్నిధి జేర్చును ॥ మన ॥

64 *Jehovah's Love.*

యెహోవాయొక్క ప్రేమ.

రా—శంకరాభరణము. తా—ఆది.

యెహోవా నా మొరలాలించెను-దన-మహోదయను నను గణించెను[1]= అహర్నిశలు[2] ధైర్యహీనుడగు నా—దు హోయనెడు[3] ధ్వని గ్రహించి మనిపెను[4] ॥యెహోవా॥

1. పిశాచి కడిమి[5] బడగొట్టెను—దన—వశాన నను నిలువబెట్టెను=ప్రశాంత[6] మధుర సువిశేష వాక్ఫల[7]—నిశాంతమున[8] జేర్చి సేద[9] దీర్చెను ॥యెహోవా॥

1గణించెను=సంపాదించెను. 2అహర్నిశలు=రాత్రియందు పగటియందు. 3హోయనెడు=దుఃఖముచేత కలిగిన. 4మనిపెను=రక్షించెను. 5కడిమి=శక్తి. 6ప్రశాంత=మిగుల నెమ్మదిగల. 7వాక్ఫల=వాక్కుయొక్క ఫలమైన. 8నిశాంతమున=గృహమున. 9సేద=బడలిక.

2. మదావళము[1] బోలు నా మతిన్—దన—ప్రదీప్త[2] వాక్యాంకుశాహతిన్[3]=దదభిముఖముగ[4] మరల్చి పాపపు—మొదల్ తుదల్ నరికి దరికి జేర్చెను ॥యెహోవా॥

3. అనీతి వస్త్రి మెడలించెను[5]—యేసు నాథు రక్తమున ముంచెను= వినూత్న[6] యత్న మెదనూని యున్నడు—గనన్ వినన్ ప్రేమ నాకు జూపెను ॥యెహోవా॥

4. విలాపములకు[7] జెవి నిచ్చెను—శ్రమ — కలాపములకు[8] సెలవిచ్చెను= శిలానగము[9] పైకి లాగినను సుఖ—విలాసముల్ మనసులోన నిలిపెను॥ యెహోవా॥

5. అగణ్య[10]పాపి యని త్రోయక—న—న్ను గూర్చి తన సుతుని దాచక= తెగించి మృతి కొప్పగించి పాపపు—నెగుల్[11] దిగుల్ సొగసుగా నణంచెను ॥యెహోవా॥

Ch. Purushottam.

65 *The Saviour's Love.*

రక్షకుని ప్రేమ.

రా—అసావేరి. తా—జంపె.

నా రక్షకుని ప్రేమ—నా మదిని వెన్నవలె—కరగించు చుండునరయ= భారమయి యుండు నా—పాపంబు మోయుచు—ధార పోసె స్వ రక్తము—తన స్వేచ్ఛ మీగ ॥నా రక్షకుని॥

---

[1]మదావళము=మదించిన యేనుగు. [2]ప్రదీప్త=ప్రకాశమైన. [3]అంకుశాహతిన్=అంకుశపు దెబ్బచేత. [4]తదభిముఖముగ=తన వైపుగా. [5]ఎడలించెను=పోగొట్టెను. [6]వినూత్న=క్రొత్త. [7]విలాపము=ఏడ్పుట. [8]కలాపము=సమూహము. [9]శిలానగము=రాతికొండ. [10]అగణ్య=ఎంచశక్యముగాని. [11]నెగులు=బాధ.

1. దివమందు ధనికుడౌ-దేవుని కుమారుడు-దివి మహిమ చాల్ల విడిచి=
భువిలోన దీనుడై-బుట్టె నరరూపమున-భువి జనులనెల్ల బ్రోవన్-బొం
దిక మీరం॥నా రక్షకుని॥

2. ఆకసంబున నుండు-నందమగు గద్దెపై-నేక రీతిని వెలుంగుచుండు
యేసు=పాపికటంబుగ సిలువ-పరుల బ్రోవగ నెక్కె=భీకరముగ రక్త
ము-బిందించుచుండ ॥నా రక్షకుని॥

8. తన ప్రక్క నొక పాపి-తను వేడ నాలించి-తనతోడ నుండ నొసగె=
దన బాధ దలపక-తన కరుణ జూపెను-ఘనుడైన దేవ సుతుడు-జనులుం
డు మెచ్చ ॥నా రక్షకుని॥

4. మనకున్న వన్నియు-మన యేసునకు నిచ్చి-మనుటయే బ్రతుకు సుం
దు=మన రక్షకుని యాత్మ-మన మడుగగా నిచ్చు-మనమందు సంతసించి-
తన ఘనత కొరకు ॥నా రక్షకుని॥

P. Jagannadham.

---

66 *I was a wandering sheep.*

ధాయ: విజయంబు విజయంబు.

నే దప్పి పోయిన-నీచంపు గొఱ్ఱనై-నా దొడ్డి నా యింటి-మోదంబు
విడిచి=నాదు కాపరి తండ్రి-నయమొప్ప[1] ప్రేమించి-యాదరింపగ నే లో-
నయి యుండకను చెడితి ॥నే దప్పి॥

1. తనదు గొఱ్ఱెను వెదకె-ఘనుడైన కాపరి-దనరు బిడ్డనుగాంచె-ధనికుం
డు తండ్రి=వనములందున లోయ-లను మెట్టలను దిరిగి-వెనుబాములను
జెంది-నను వెదకి పట్టెరి ॥నే దప్పి॥

[1] నయమొప్ప=బాగుగ.

2. ఒఢ తెరుంగక త్రుళ్ళి-పడి చెడి క్షీణించి-కడు వెతలను[1] గుంది-మడియు[2] తరుణమున-తడయక తమ ప్రేమ-త్రాళ్లతో నను కట్టి-యిడుమ లన్ని టి నుండి-యెడబాపి తెచ్చిరి ॥నే దప్పి॥

3. నా యాత్మన్ బ్రేమించి-స్వీయ రక్తము చేత-నన్పవిత్రుని జేసి-నది ప్రభు క్రీస్తే=నా యాత్మ కాపరి-హేయుడ[3] నని వెనుక-తీయక నను దెచ్చి-తిరిగి దొడ్డిని జేర్చె ॥నే దప్పి॥

4. నేను మూర్ఖము చేత-నిజ మార్గమును నేలు-వాని ధిక్కరించి[4] వరకున బడితి-గాని యిప్పుడు తండ్రి-కరుణ జేర బిల్వ-నే నా శబ్దము విన్న-నిత్యంబు హర్షింతు ॥నే దప్పి॥

Horatius Bonar.

సంఘ సంవత్సరము.

అడ్వెంటు.

67 *O how shall I receive Thee.* **7. 6. D.**

1. నిన్నెట్లు చేర్చుకొందు?
జనాళి కోరిక!
ఏలాగున నైకొందు!
నా యాత్మ యందమా!
యేసూ! నా దోష భేది![5]
నన్ను వెలిగింపుము
ఇష్టంబు నీకు నేది?
నా కెఱిగింపుము.

2. నీ త్రోవలో సియోను
మట్టలు వేయును.

[1]కడు వెతలను=అతిదుఃఖమును. [2]మడియు=చనిపోవు. [3]హేయుడను=అసహ్యుడను. [4]ధిక్కరించి=ఎదిరించి. [5]దోషభేది=దోషము భేదించువాడు.

నా హృదయంబులోను
నీ స్తుతి గల్గును.
నీ నామమే నుతింప
నా శక్తి కొలది,
నా మది పల్లవింప[1]
నెంతో సౌఖ్య మది.

3. నా యాదరణ కొఱ
కీ వంత చేసితి
నాశంబునందు జొర
ని, జీవ మిచ్చితి.
సమాధాన రాజ్యంబు
దూరమైనప్పుడు
నీ కృపచే మోక్షంబు
నాకు దొరకెను.

4. నా బంధములనుండి
విముక్తి గల్గును.
అవమానంబునుండి
మానంబు[2] వచ్చును.
పువ్వట్లు చిగురాకు
వలె నశింపని
గొప్ప దానంబు నాకు
క్రీస్తూ! ఇచ్చితివి.

5. ఎవ్వారు చెప్పరాని
మహా కష్టంబులో
భూలోక ముండె గాని
నీ గొప్ప ప్రేమతో
నీవున్ నీ దివ్య మైన
ప్రఖ్యాతి విడిచి
తప్పిన పాపినైన
నా చెట్టు వచ్చితి.

6. దుఃఖించు వారలార!
సువార్త వినుడి
రక్షణ జనులార!
మఱచి పోకుడి.
సహాయము సిద్ధించె
నిర్భీతులగుడు.
విముక్తి సమీపించె
నుల్లాస మొందుడు.

7. మీరందఱు నేలాగు
మీ స్వంత బుద్ధితో
నాయనను మీ బాగు
కై వేడవలెనో
యేమి చింతింప వద్దు
తానే స్వయంబుగా
వచ్చి విరోధి వద్దు[4]

[1]పల్లవింప=సంతోష మొంద. [2]మానంబు=కీర్తి. [3]నిర్భీతులు = భయములేనివారు. [4]వద్దు=తొందర.

8. ఋణంబును గుఱించి
నిరాశ యెందుకు?
యేసు మిమ్ము ప్రేమించి
యదంత తీర్చును.
ఆయన చాల వేళ
యుపకారంబులు
మీ నిత్యమైన మేళ్ళ
కమర్చి వచ్చును.

9. విరోధుల భయంబు
మీ కేమి? ఇదిగో
వారందఱు క్షణంబు
లో నాగ్రహంబుతో
రాజైన యేసు తాను
నశింప జేయును.
ఆయనపై సైతాను
తంత్రంబు[1] వ్యర్థము.

10. రాజంత్య దినమందు
దన శత్రులను
శపించి తనయందు
నమ్మిన వాండ్రను
దీవించు యేసూ! రమ్ము
మా నీతి సూర్యుడా!
మోక్షంబునకు మమ్ము
నీతోడ నడ్పుమా.

Paul Gerhardt.

68 *Lift up your heads, ye mighty gates.* P.M.8.6.6.

1. రాజాధి రాజు శ్రేష్ఠుడు
సర్వాధికార యుక్తుడు
నైనట్టి రక్షకునికి
గవంకులార! తెర్వుడి.
సురక్షణంబు జీవము
పైనుండి తెచ్చు కర్తకు
నుత్సాహ గానము
నమూల్య స్తోత్రము.

2. ధర్మాధికారి శాంతుడు,
విశుద్ధ శక్తి కిరీటము,
తద్రాజదండ మోరుపు,[2]
రథం బగుం గటాక్షము,

[1]తంత్రంబు=మాయోపాయము. [2]తద్రాజదండ మోరుపు=ఆ రాజుయొక్క దండము ఓర్పు.

జగచ్ఛ్రమాపనోదిని[1]
నుత్సాహము తెచ్చు బాడుడి,
యుగ యుగాలకు
రాజు స్తుతింపుడు.

3. ఈ రాజు వచ్చు దేశము,
ప్రవేశమైన పట్నము,
వహించి యుండు డెందము,
ననంత సౌఖ్య సద్మము[2]
ఆనంద చంద్రు డాయన
ముదంబు దెచ్చు బూర్తిగ
నోదార్పు నా దేవ!
స్తుత్యుండవు నీవ.

4. వెడల్పు చేసి తల్పులు,
స్తుతి ప్రపత్తులం[3] గదు
నలంకరించి, డెందము
దదాలయంబు, చేయుడు
సురక్షణంబు జీవము
నా రాజు మీకు నిచ్చును
కృపా సముద్రుడు
స్తుతింపబడును.

5. కృపా విభూతితోడను
నీ దివ్య సన్నిధానము
నో యేసూ! విప్పి యుంచిన
నా డెందమందు జేయుము.
జయంబు కల్గునంతకు
నీ యాత్మ దోడు బంపుము
నీ దివ్య నామము
సదా స్తుత్యర్హము.

George Weissel.

69 *Nun komm der Heiden Heiland.* L. M.

1. జనాంగముల రక్షకా!
యాకాశ శ్రేష్ఠవరమా!
శ్రీ కన్యపుత్ర! ప్రభువా!
పాలింప రమ్ము త్వరగా.

2. పాపంపు మచ్చ లేకయె
శుద్ధాత్మచేత గలిగి
వాక్యంబు దేహి[4] యాయెను
బవిత్రత పుష్పించెను.

[1]జగచ్ఛ్రమాపనోదిని=లోక కష్టములను పోగొట్టువాడు. [2]సద్మము=గృహము. [3]ప్రపత్తులన్=భక్తిచే. [4]దేహి=దేహము కలవాడు.

3. శ్రీ కన్యాద్భుత పుత్రుడ!
లోకంబు నిన్ దొలంగిన
పరంబునందు గద్దియు
మహానుభావ! నీదియు.

4. నీ తండ్రినుండి వచ్చితి
వాచోటి కేగు చుంటివి.
బల్ మృత్యు నారకంబుల
జయించి బంది గొంటివి.

5. ధరించినావు పాపమే
నీ తండ్రితో సముండవే.
నీ రాజ్య మెల్ల లేనిది
మా కిట్లు చూపె నౌనది.

6. నీ తొట్లు కాంతికరము
పాపంబు దాని గ్రమ్మదు.
మా విశ్వాసంబు నెప్పుడు
నటు వెలుంగ జేయుము.

Ambrose-Luther.

70 *Let the earth now praise the Lord.* 7s.

1. తన మాట దప్పక
రక్షకుని బంపిన
దయగల తండ్రికి
లోక మంతటు స్తుతి.

2. పూర్వకాల పితలు
దీర్ఘదర్శు లందఱు
చేసికొన్న మనవి
యెంతో నిజమైనది.

3. పాపి గొప్ప నెమ్మది
యబ్రాహాము సంతతి
సర్వమును బంనెడు
దేవ జన్మ వీరుడు.

4. ఇశ్రాయేలు రక్షణ
నమ్మువారి యూఱట,
యెష్షైని వృక్ష మూలము,
కన్నెయందు బుట్టెను.

5. నీకు స్తుతి ధనమా!
రక్షకుడ! హోసన్నా!
హృదయంపు ద్రోవను
నాలో నీకు దెర్వుము.

6. నీదు రాకయందలి
ప్రేమగల నెమ్మది
నీదు సాత్వికత్వము
నాకు దయచేయుము.

7. లోకము నా శక్తికి
మించినది కాబట్టి
యేసూ! నీవు వచ్చి నా
యాత్మ నాదరింపుమా

8. నిశ్చయత్వ మొందీ నే
విశ్వాసంబు వల్ల నే
నీతో నుండు నట్టుగా
సర్వమును ద్రొక్కుమా

9. క్రీస్తూ! నీవు నీతిగా
దీర్పు నేగుదేరగా
నేను నీతో నిత్యము
మోక్షమందు నుందను.

Henry Held

71 *Come, Thou long-expected Jesus* 8 7. D

1. దీర్ఘకాల వాంఛితుండ![1]
లోక పాప మోచక!
రమ్ము పాపభీతు లుడ్పి[2]
మమ్ము నిన్ను జేర్పుము.
భూనివాసులందు, నిత్య
మేలు శక్తి యూతయు
ఆశ, సర్వ ప్రమోద[3]మై
వారి కోర్కె నీవెగా.

2. దేవుడైన లోకకర్త
కీవు పుట్టినావు మా
లోక నేల, నీ కృపాబ్ధి[4]
సత్య మిప్డు చూపుము.
ఎల్ల యుల్లముల్ నిజాత్మ
నొంటి నేలు మంత్రితుండ
జాలు నీ గుణాల మమ్ము
నుంచు నీదు గద్దెపై.

C Wesley

72 *Wake awake, for night is flying.* P M.

1. మేలుకో యెరూషలేమ!
జాగరంబు రాత్రి గాడు ప్రేమ
వరుండు దాపు వచ్చెను
ఓ వివేక కన్యకారత్నము!

[1]వాంఛితుండ=కోరినవాడ [2]ఉడ్పి=తొలగించి [3]ఉత్కంఠత ప్రమోదము=గొప్ప సంతోషము [4]కృపాబ్ధివర్యము=కృపారాజ్యము

పదండి దివ్విటీల నాలి
నీకుండి రాండు రేగుడు.
విజ్ఞాన విందుకు
దయారుపడుడు.
హాల్లెలూయా!
యటంచును
వచింతురు
కాపున్న కోటవారలు.

2. ఆ రొలంగు నాలకించి
సీయోను చాల సంతసించి
హాకాత్తు మేలు కాంచును.
తత్ప్రియుండు సత్యశక్తి
కృపాబలుండు; కాంతి శక్తి
మహాత్త్వ యుక్తి డిగ్గను
యేసూ! కిరీటమా!
రావయ్య నా దేవా!
హాల్లెలూయా!
ఉత్సాహపు
గృహానకు
నీతో భుజింప వత్తుము.

3. దూతలేమ గూడి వీణ
స్వనంబు గాన మింపు లీన
స్తవంబు నిన్నొనర్తుము.
తత్పురంపు ద్వారములు
పండ్రెండు ముత్తియంబులును.
నీ గద్దె గొల్చి యుండుము.
అదృష్ట పూర్వము,[1]
ప్రశ్రుత పూర్వము[2]
తత్సౌఖ్యము
హర్షించుచు
నెల్లప్పుడు
హోసన్న నీ కటందుము.

Philip Nicolai.

---

73 *Long the nations waited.* **6. 5. 12 lines.**

1. ఘోరరాత్రి వంటి
దీర్ఘకాలము
దివ్య కాంతి గోరి
ప్రజల్ వేచిరి.
ప్రవక్తల కాయు
వర్యో దూరము,
గాయకుల్[3] లా వచ్చు
టేం ల్పాగడిరి.

[1]అదృష్టపూర్వము=ఇదివరకు చూడనిది. [2]అశ్రుతపూర్వము=ఇదివరకు వినినది. [3]గాయకులు=పాలకాండ్రు.

శుద్ధానందు డంత
రాజకీవితో
శాశ్వతంపు వెల్గు
నందు బాలించె.

2\. నూత్నజన్మరాజు
రాక శోభిత,
నిరీక్షకుల్ విని
రభ్రగానము.[1]
మధ్యాహ్న పిర్లంత్య[2]
యుద్ధమున్ గ్రమ్మన్,
ద జ్జీవ సాయము[3]
ముగిసె జాలిన్,
శుద్ధానందు డంత
రాజకీవితో
శాశ్వతంపు వెల్గు
నందు బాలించె.

3\. మేఘ కాంతి గ్రమ్మ
మహిమ నిత్య
న్యాయాధిపతిగ
మరల వచ్చు
నప్డు రాష్ట్రిలు, త
దంఘ్రి[4] జేరును.
భూమ్యాబ్ధి[5] లర్పించు
సామ్మ్రల్ మృతుల
ననంతశుద్ధకా!
కాహాళధ్వని
పర్యంత మేలుము
నిత్యకాంతిలో.

4\. యజమానా! యేసూ!
యాజక ప్రభూ!
నీ జయాంఘ్రులకు
స్తోత్రార్పణంబు.
బాధ నెగుల్ నీవే
జయంబు నీదె.
స్తోత్రమహిమ రా
గాక ప్రభువా!
పరిశుద్ధ రాజా!
ఉన్నతంబున
నిత్యమైన వెల్గు
లోన నేలుము.

John Julian.

[1] అభ్రగానము=ఆకాశపు కీర్తన. [2] మధ్యాహ్న పిర్లు=మధ్యాహ్న చీకటి. [3] సాయము=సాయంకాలము. [4] తదంఘ్రి=అతని పాదము. [5] భూమ్యాబ్ధులు=నేల, నీరు.

74 *Hail to the Lord's Anointed.* 7.6. D.

1. రా తండ్రి ప్రేమకుమారుగాను
రాజాధిరాజును
శ్రీ యేసు క్రీస్తు త్రాత
ఏతెంచె నేలను.
న్యాయంబు భూమి నుండ
స్థాపించి నిత్యము
అన్యాయమ్ముండకుండ
జేయంగ వచ్చెను.

2. దుఃఖించు వారి దాము
శుష్కించు వేళను
వర్షంబు రీతిగాను
సంతోషపర్చును.
తద్రాజ్యమందు ప్రీతి
శ్రీ యేసు భక్తులు
ఖర్జూరవృక్షరీతి
వర్ధిల్లుచుందురు.

8. దిగంతరంబుల్లోన
వసించు రాజులు
అత్యంతభక్తితోను
శ్రీ యేసు గొల్తురు.
ఈ భూమి నుండుసత్రి
మ గ్యౌళియంతయు
శ్రీ యేసు నండబెట్టి
జీవింతు రెప్పుడు.

4. వైరంబు కల్గియుండు
వారిన్ జయింపను.
తా గద్దెపై ఘనుండు
కూర్చుండి యుండును.
అత్యంత ప్రేమ మూర్తి
శ్రీ యేసు నాథుడు
తద్దివ్య నామకీర్తి
భూమిన్ వెలుంగును.

James Montgomery.

75 *Auf auf ihr Reichsgenossen.* 7.6.7.6.6.7.7.6.

1. ఓ భక్తులార! రండి
ఏతెంచు మీ ప్రభు
దగ్గట్టుగాను మీర
లంగీకరింపుడు.
సంతుష్టాత్మ నొంది
నోరార బాట బాడి

హోసన్న యంచు బాడి
యుల్లాస మొందుడి.

2. ఓ దుఃఖమగ్నులార![1]
మీ ప్రభు వుండగా
మీ కొఱకయుండు కర్త
మీ కింక దుఃఖమా?
సంస్కార వాక్యము
లున్నట్టి చోట్లయందు
వే వే స్థలంబులందు
మీ రాజు వచ్చును.

3. ఓ దుఃఖితాత్మలార!
దుఃఖం బెంచకుడి.
స్ఫురించె[2] వేగ జాక్ర-
తలెత్తి చూడుడి.
ఓదార్చి మిమ్ము మీ
కష్టంబు లెల్ల బాపి
దురంత తాప మాపి
సుఖంబు నిచ్చును.

4. ఈ మేలు చూడ మాని
దుర్మార్గమందుఁ
జరింప వచ్చు గాని
సర్వజ్ఞు డాయన
సమస్త పాపము
పరాకు లేక చూచి
యంత్యాన మిమ్ము దూచి
న్యాయంబు తీర్చును.

5. యెహోవ న్యాయకర్త
ఈ క్రైస్తవులార!
సంకోచ మింక నేల?
చేయుండు తిన్నగా
మీ త్రోవ లన్నియు.
కృపాధీను డాయన
సురక్షకుండు గాన
విపత్తు లోర్వుడి.

6. యుద్ధాగ్ని చేత మీకు
నష్టంబు గల్గిన
మీ యేసు చేత నది
లాభించును గద.
స్వకీయ బంధులు
కాలంబు చేసిరేని
యెన్నండు హాని లేని
మోక్షంబు గాంతురు.

7. మీ రాజు జూడ రండి
యత్యాశన్ వెడలి
సౌందర్య శక్తి శాలి
ప్రేమంపు గడలి[3]

[1]దుఃఖమగ్నులార=దుఃఖములో మునిగినవారలార. [2]స్ఫురించె=ప్రకాశించెను. [3]కడలి=సముద్రము.

మీ రెల్ల నమ్ముఁడి.
శ్రమంబులన్ హరించు
మిమ్మెల్లను రక్షించు
స్తోత్రంబు చేయుఁడి.

Johann Rist.

76 ***Mit Ernst, O Menschenkinder.*** **7.6.7.6.6.7.7.6.**

1. ఓ మర్త్యపుత్రులార,
మీకైన రక్షణన్
దేవుండు ప్రేమ మార
సిద్ధంబుచేయగన్
శూరుండు యేసుని
ముం దెల్పబడ్డ రీతి
నీ భూమి కంపె బ్రీతి
కాబట్టి చేర్పుడి.

2. ఈ కర్తకోస మీరు
యత్నించి మార్గమున్
సిద్ధంబుచేసి, వీరు
నింటింట జేర్పుచున్,
అశుద్ధవృత్తులన్
మీ రెల్ల మానుకొండి,
విశుద్ధులై మనుండి
మీ కర్త ముందరన్.

3. దీనాత్మ కర్త ముందు
జా వెంతో గొప్పది,
గర్వాత్మ గుంటయందు
గూలంగ నా నది.
సద్దేవు చిత్తము
ప్రేమించి వేచియుండు
డెందాన నీ ప్రభుండు
తా జేరు నిక్కము.

4. ఇ ట్లంచు బల్కునాడు
యోహాను కావున,
ఈ బోధ త్రోయు వాడు
శిక్షార్హు డౌ, సుమా!
నీ పుత్రు తొట్టిగా
దేవా, యమర్పు నన్ను,
అటైన భాగుగాను
కీర్తింతు సర్వదా.

Valentin Thilo.

క్రిస్మస్

77 *Hark! the herald-angels sing.* 7 s.

1. దూతపాట పాడుడీ,
రక్షకున్ స్తుతించుడీ;
ఆ ప్రభుండు పుట్టెను
బెత్లెహేమునందునన్.
భూజనంబు లెల్లర
కారో సౌఖ్యసంభ్రముల్
ఆకసంబునందున
మ్రోగుపాట చాటుడీ.
దూతపాట పాడుడీ,
రక్షకున్ స్తుతించుడీ.

2. ఊర్ధ్వలోకమందున[1]
గొల్వగాను శుద్ధులౌ
అంత్యకాలమందున
కన్యగర్భమందున
పుట్టినట్టి రక్షకా!
ఓ యిమ్మానుయేల్ ప్రభో!
ఓ నరావతారుడా!
నిన్ను నెన్న శక్యమా?
దూతపాట పాడుడీ,
రక్షకున్ స్తుతించుడీ.

3. రావె, నీతిసూర్యుడా!
రావె, దేవపుత్రుడా!
నీదు రాకవల్లను
లోక సౌఖ్యమాయెను;
భూనివాసు లెవ్వరు
మృత్యుభీతి నొందరు.
నిన్ను నమ్మువారికి
నాత్మశుద్ధి కల్గును.
దూతపాట పాడుడీ,
రక్షకున్ స్తుతించుడీ.

C. Wesley.

78 *Good news from heaven the angels bring.* L. M.

1. పరంబునుండి వచ్చితి
ప్రమోదవార్త[2] దెచ్చితి.
ఈ క్రొత్తయింపు వార్తను
నే గీరితించి తెల్పుదు.

[1]ఊర్ధ్వలోకమందు=పరలోకమందు. [2]ప్రమోద వార్త=సంతోష సమాచారము.

2. మీ కొఱకు బిడ్డ నేడిదో
ఆ కన్నెనుండి పుట్టెను.
ఈ దీనుడైన బాలుడు
మీ దిక్కు సంతసంబగు.

3. ఈ బిడ్డ క్రీస్తు నాథుడు
మీ రక్షకుండు దేవుడు.
మీ కష్టమంత తీర్చును,
మీ పాపమున్ హరించును.

4. మోక్షో బరాన మీరలు
నిత్యంబు నుండునట్టులు
యెహోవ పూర్ణరక్షణన్
ఈ పాప తెచ్చె మీకుగన్.

5. అజ్ఞాన గుర్తు: గుడ్డలో
ఆ బిడ్డ జుట్టి, తొట్టిలో
పరుండ జూతు, రీతడే
ప్రపంచకర్త చూడరే.

6. తేరెండు గొల్లవారితో
మే లెంచి కర్త ప్రీతితో
ఒసంగి[1]నట్టి దానము
నోహో పదండి చూతము!

7. అదో ప్రియాత్మ! చూడుమి
ఆ తొట్టినున్న దేమది?
ఈ ముద్దు పాప యెవ్వరు?
ఇమ్మానుయేలు, చూడుము!

8. ఓ శ్రేష్ఠమిత్ర! రమ్మయా,
ఓ గొందు పాపినైన నా
యాపత్తి[2] జూచియే కదా
హా! వచ్చినావు నాకుగా.

9. పశ్వాళి[3] మేయు గడ్డి నీ
పాన్పాట కొప్పుకొంటివి,
హా! కర్త! సృష్టి కారకా!
నీ కింత లేమి కల్గెనా!

10. ప్రపంచ మింక హెచ్చెనా
బంగారమే యదాయెనా
నీ పాన్పు తొట్టి కోటకు
ఏపాటిదౌ నదంతయు.

11. ఓ యేసు! ముద్దు బాలుడా,
నా యాత్మ నీదు పాన్పుగా
వేశేసి పండుకొమ్మయా,
నే నెప్డు కౌగిలింపగన్.

12. అట్లైన గంతు వేయుచున్
ఆనంద మొంది త్రుళ్ళుచున్
నీ ప్రేమమున్ స్మరింపుచున్
నీ జోలపాట పాడుదున్.

[1] ఒసంగి=ఇచ్చి. [2] ఆపత్తి=ఆపద. [3] పశ్వాళి=పశువుల గుంపు.

18. సత్పుత్రు నిచ్చు కర్తకున్
సర్వోన్నతిన్ స్తవం బగున్,
సమూత సేనలన్నియున్.
చాటించు స్తోత్రకాలమున్.

Martin Luther.

79 *All praise, Lord Jesus Christ, to Thee.* L. M.

1. మరియయందు బుట్టిన
యేసూ! నీకు మహిమ.
నీ జన్మమును దూతలు
సహితము నుతింతురు.
హాల్లెలూయా.

2. అనాది దేవ పుత్రుని
దొట్టిలోను జూడుడీ.
ఆకాశ నిత్యదానము
నరావతార మెత్తెను.
హాల్లెలూయా.

3. పవిత్ర కన్య యొడిలో
సృష్టికర్త యిడిగో!
ప్రపంచ మేలు ప్రభువు
దరిద్రశిశు వాయెను.
హాల్లెలూయా.

4. అనంత కాంతి భూమికి
వెలుం గొసంగు జామిమ్మ.
ఈ కాంతివల్ల నందఱు
సుజ్ఞానవంతు లౌదురు.
హాల్లెలూయా.

5. మహాధిపతి మనకై
భూమియం దతిథియై[1]
యీ లోకమందు మనకు
నిత్యనివాస మిచ్చును.
హాల్లెలూయా.

6. ఈ భూమియందు నాయన
బీదవాఁ డైనందున
నాకాశమందు మనకు
ధనంబు దయచేయును.
హాల్లెలూయా.

[1] అతిథియై = విందుకు పిలువబడినవాడై.

7. ఆ దంత మనకొఱకు
ప్రేమచేత జేసెను.
సంతోషపడి దేవుని
నెల్లప్పుడు స్తుతింపుడీ.
హల్లెలూయా.

Martin Luther.

---

80 *Lobt gott ihr Christen.* C. M.

1. ప్రియకుమారు నిచ్చిన
యనాది దేవుని
యద్భుతమైన మహిమ
స్తుతించి పాడుడి.

2. భూలోక మేలు రాజరో!
దరిద్ర శిశువై
యా పశువుల తొట్టిలో
బరుండె మనకై.

3. నిజాధికార ముడిగి
ప్రపంచ ప్రభువు
స్వపితృమైత్రి[1] విడిచి
దాసత్వ మొందెను

4. సుదూత లానందించిన
దావీ దంకూరము[2]
మరీయయొక్క శ్రమ్మన
దగం బరుండెను.

5. క్రైస్తవ సభ మనలో
నీ యంత్య వేళను
స్థాపించునట్టివా డోహో!
మెస్సీయ పుట్టెను.

6. ప్రభుండు తాను మర్త్యుడై
మహామరత్వము[3]
స్వరాజ్యమును మనకై
యనుగ్రహించెను.

7. విభుండు దాసుడగుచు
నన్నేలికనుగా
నొనర్చె నింతకంటెను
గటాక్షమున్నదా?

8. ఆ పరదైసు వెండియు
వివృత[4] మైనది.
ఖెరూబునందు నుండదు,
స్తవంబు చేయుడి.

Nicholas Hermann.

[1] స్వపితృమైత్రి=తన తండ్రి చెలిమి. [2] అంకురము=చిగురు. [3] మహామరత్వము=నిత్య జీవము. [4] వివృతము=తెరువబడినది.

81 *The Happy Christmas comes once more.* .8.8.8.8.

1. క్రిస్మసు షరల వచ్చెన్.
అతిథి ద్వారస్థుడయ్యెన్.
సమాధాన మన్నప్పుడు
గొల్లలు కంపించినారు.

2. దూతల పాట వింటకు[1]
దావీదు నూరు పోదము.
అన్నిచోట్ల నుండువారు
దైవవార్త విన రండు.

3. గొల్లల్ చూచు శిశువును
దావీదు గోత్రఫలము
స్వర్గ్య సంతోషకర్తను
నెమ్మదిం జూడ బోదము.

4. వీడి[2] దివ్యమహిమను
రక్షకుడు పరుండును.
తలం గిరీట ముండదు.
హారాది భూష లుండవు.

Danish Hymn.

82 *The new-born King who comes to-day.* C.M:D.

1. నేడుద్భవించిన[3] రాజు
సువార్త దెచ్చెను.
సైతాను, చావు దానిని
నశింప జేయవు.
రాష్ట్రంబులు చెలంగుడి.
నే డీరు[4] పాడుడి.
దీవాళికిం గిరీట మా
దేవుండు వచ్చెను.

2. భూరాజ దంభ[5] గర్వము
లా రాజు గోరడు
పాపంపు మచ్చలేక తా
దరిద్రుడై పుట్టె,
రాష్ట్రంబులు చెలంగుడి.
గానంబు చేయుడి
మీ రాజు లోచనకర
యేతెంచె వింతగా.

[1]వింటకు=వినుటకు. [2]విడి=విడచి. [3]ఉద్భవించిన=పుట్టిన. [4]ఈరు=మీరు. [5]దంభము=డంబము.

3. నీలంపు దండ్రి గద్దెను
ద్యజించి[1] భూమిపై
వసింప నొంటి, పాపికై
మృతిం గనన్ వచ్చెన్;
రాష్ట్రింబులార! మెస్సీయ
పుట్టెన్ నుతింపుడి
యేతెంచె ప్రేమ రూపుడు
భూమిక్కిరీటము.

4. ఓ దివ్య గాయకులారా!
మీతోడ బాడుచు
సమాధానంపు గర్తతో
శుభం బటరిదుము.
రాష్ట్రా లిమ్మానుయేలుద
యమున్ స్తుతింపుడి
దీనాళికిం గిరీటము
నొసంగ బుట్టెను.

Moravian Hymn.

83 *Stille Nacht, heilg'e Nacht.*

1. సద్దులేని శుద్ధరాత్రి!
అందఱు నిద్రపోవ
శుద్ధదంపతుల్ మేల్కొనగా
కురుల్ ప్రేలు సుబాలకుడా!
॥ దివ్యనిద్రపొమ్మా! ॥

2. సద్దులేని శుద్ధరాత్రి!
గొల్లలు విన్న వార్త
యేసు నాధుని జన్మ వార్త
దూతసేనల హల్లెలూయ
॥ చాటె నెల్ల చోట్ల ॥

3. సద్దులేని శుద్ధరాత్రి!
దేవుని కొమరుడ!
నీదు మోమున ప్రేమ లొల్కు,
నేడు రక్షణ గల్గె మాకు,
॥ నీదు పుట్టుకతో ॥

Jos. Mohr.

[1]త్యజించి=విడచి.

84 *Unto you is born this day a Saviour.*

నేడు మీకై రక్షకుడు పుట్టియున్నాడు.

రా—సురటు. తా—త్రిపుట.

ఉదయించినాడు–క్రీస్తుడు నేడు–ఉదయించినాడు[1] = విదితయా[2]
మరియా–నందనుడై[3] యిమ్మానుయేల్ = సదయుడై[4] చెడియున్న పృథి
వికి[5]–నొదవ[6] సమ్మదమల[7] పిశాచికి–మదమణంగను[8] సాధు జనముల–
హృదయముల ముదమెదుగునట్లుగ[9] ॥ నుదయించినాడు ॥

1. ఏ విభుని[10]వలన–నీ జగములయ్యె–నా విభుడీ యిలను = దైవత్వమగు
మను–ష్యావతారము దాల్చె–జీవులకు జీవనమునై తగ–దేవుడును దా
నొక్కడై చిర–జీవియగు ప్రభు పాపిజీవుల–గావ[11]దను చావునకు నొడ
బడి[12] ॥ యుదయించినాడు ॥

2. యూదుల నడుమన్–బెక్కగు భేదా–భేదముల్ బోడమన్ = నా
దించి ప్రభు రాక–గాదంచు మదినెంచి = మీదు జూడని వారిచేత న–
నాదృతుండై[13] స్వీయ[14] జనులకు–మోద మిగురొత్తంగ[15] మద్ఘను[16]–
డౌ దయాళుడు[17] ప్రాణమిడుటకు ॥ నుదయించినాడు ॥

Ch. Purushottam.

[1]ఉదయించినాడు=పుట్టినాడు. [2]విదితయా=తెలియబడినది. [3]నందనుడు=కుమారుడు. [4]సదయుడు=కృపగలవాడు. [5]పృథివి=భూమి. [6]ఒదవ=కలుగునట్లు. [7]సమ్మదము=సంతోషము. [8]మదమణంగను=గర్వము అణగులాగున. [9]ముదమెదుగునట్లుగ=సంతోషము పెరుగునట్లు. [10]విభుని=ప్రభువును. [11]గావ=రక్షించుటకు. [12]ఒడబడి=ఒప్పుకొని. [13]అనాదృతుండు=ఆదరింపబడనివాడు. [14]స్వీయ=స్వంతమైన. [15]ఇగురొత్తంగ=కలుగునట్లు. [16]మత్=నా. [17]దయాళుడు=దయగలవాడు.

85 A Hymn of the Nativity.

క్రీస్తు జన్మ కీర్తన.

రా—మధ్యమావతి. తా—అట.

రక్షకుడుదయించినాడట—మనకొరకు పరమ—రక్షకుడుదయించినాడట=రక్షకుడుదయించినాడు — రారె గొల్లబోయలార — తక్షణమున బోయి మన ని—రీక్షణ ఫలమొందుదాము ॥ రక్షకుడు ॥

1. దావీదు వంశమందు—ధన్యుడు—జన్మించినాడు—దేవుడగు యెహోవా మన—దిక్కు తేరి చూచినాడు ॥ రక్షకుడు ॥

2. గగనమునుండి డిగ్గి—ఘనుడు గాబ్రియేలు దూత—తగినట్లు చెప్పె వారికి—మిగుల పరితోషవార్త ॥ రక్షకుడు ॥

3. వర్తమానము జెప్పి దూత—వైభవమున బోవుచున్నాడు—కర్తను జూచిన వెనుక మనము—కాంతుము విశ్రమంబప్పుడు ॥ రక్షకుడు ॥

4. పశువుల తొట్టిలోన—భాసిల్లు వస్త్రముల జుట్టి—శిశువును గనుగొందురని—శీఘ్రముగను దూత దెల్పె ॥ రక్షకుడు ॥

5. అనుచు గొల్లలొకరికొక—రానవాలు జెప్పుకొనుచు—ననుమతించి కడను క్రీస్తు—నందరికిని దెల్పినారు ॥ రక్షకుడు ॥

M. Raghaviah.

---

86 Christ's coming to save.

క్రీస్తు రక్షింప వచ్చుట.

రా—మారువా. తా—మిశ్రఛాప్.

గీతములు పాడుడీ—యేసునికి సం—గీతములు పాడుడీ=పాతకులమగు మనల దారుణ—పాతకము తన విమల రక్త—స్నాతులనుగా జేసి పాప ను—బాతకులలో నవతరించెను ॥ గీతములు పాడుడీ ॥

1. అల్పాయువును నోకుంగ—యా దివిభువి—శిల్పి యిల నిమ్నంగ=నల్పుఁడై
పుట్టె తనదగు — నల్ప భాగ్యముచేత మనలను—నల్పులను మోక్షమున
నిత్యము—నిల్పుటకు దయ బూని పుట్టెను ॥ గీతములు పాడుఁడీ ॥

2. రాజులకు రాజుగ—నేలుచు మోక్ష—రాజ్యమున గర్తగా=బూజలం
ధుచు దూత పరిగణ—పూజితుండౌ ఘనుడు తనదగు—తేజమెల్లను విడిచి
యీ యిల—దేజహీనులలోన బుట్టెను ॥ గీతములు పాడుఁడీ ।

3. దాసులగు వారలన్—దమ పటు దోష—త్రాస[1] విముక్తులన్=జేసి
వారలనెల్ల మోక్ష ని—వాసులుగ జేయంగ రక్తము—బోసి కృపదే గావ
వచ్చెను—యేసు నాథుడు దీన వృత్తిని ॥ గీతములు పాడుఁడీ ॥

4. మానవులకెల్లను—దేవుని ప్రేమ—మానుగా జూపగ=మ్రానుపై దన
రక్త మొసగగ—మానవుండై పుట్టె యూదుల—లోన యేసను పేరుచే
దా—దీనుడై యిమ్మానుయేలు ॥ గీతములు పాడుఁడీ ॥

5. ఆది దన వాక్యము—నందున యేసు—మోదమున నిట్లనెన్=మేది నిం
దా మనుజుఁడై యిక—నాదరమ్మున బ్రోవ మనుజుల—నా దయాళుడు
తనదు దేహము—సాధుగా నర్పింతు ననుచును ॥ గీతములు పాడుఁడీ ॥

6. పాపమును రోయుచు—ప్రాకటముగా—పాపమును వీడుచు=బ్రాపు
గోరుచు వచ్చువారల—పాపమును దన కరుణచేతను—బాపుచును శుద్ధా
త్మ వారికి—బ్రాపుగా నుండుట కొసంగును ॥ గీతములు పాడుఁడీ ॥

M. David.

87 *Es ist ein Ros' entsprungen.*

1. స్తోత్రావళి వచించు
రోస్సయి మూలము,
సొంపార నంకురించు
భాగ్యంబు గల్గెను.

[1] త్రాసము=భయము,

నిశీథ[1]మందును
దదింపురాన గల్గె
సుగంధ పుష్పము
తేజోధికంబు గాన
దూలించు నిరుల.
దేవుం డౌ నరుడు
పాపంబు చావు హాని
లేకుండ బ్రోచును.

2. యెషాయ చెప్పినట్లు
లా పుష్ప మనకు,
శుద్ధాంగదాసురాలు
మరియ యిచ్చెను,
దైవానాధ్యాహ చే
గుమారు నామె గాంచె
నిశీథమందునే.

3. ఆ పుష్ప చిన్న దైన,
సుగంధ మెక్కువ.

4. ఈ శ్రమలోవనుండి
యుత్సాహకాలకు
మే మేగ దోడ నుండి
రా యేసూ! నడ్పుము
నీ రాజ్యమందును
స్తుతింతు మేము నిన్ను
దేవా! యదీయుము.

—1490—

88 *O du fröhliche, o du selige.* 8. 7. 4.

1. సౌఖ్యానందము
లిచ్చుకందము[2]
క్రిస్మస్ కాలము వచ్చెను.
పాపలోకమందున
క్రీస్తు పుట్టె నందున
క్రైస్తవ సంఘంబ!
సంతసింపుము.

2. సౌఖ్యానందము
లిచ్చుకందము
క్రిస్మస్ కాలము వచ్చెను.
యుగయుగములకు
ముక్తి గల్గె మనకు
క్రైస్తవ సంఘంబ!
సంతసింపుము.

3. సౌఖ్యానందము
లిచ్చుకందము
క్రిస్మస్ కాలము వచ్చెను.
దూత సైన్యగోత్రము

[1] నిశీథము=నడురేయి, [2] [illegible]

సల్పు దేవు స్తోత్రము. | సంతసింపుము.
క్రైస్తవ సంఘుంబ!

Joh. Falk.

89 *Come hither, ye faithful.* **11s.**

1. భక్తులార! పాడుడీ జయంబుతో
గొప్పరాతరాజున్
దొట్టిన్ జూడుడి
రండు బెత్లెహేము
వేగ గూర్మితో
॥ రండు మీరు రండు ॥
మ్రొక్క నా ప్రభున్.

2. మింటనుండి తండ్రి నైజ పుత్రుడు
వచ్చెన్ పుట్ట గన్యన్
నీచ మెంచక
రండు బెత్లెహేము
వేగ గూర్మితో
॥ రండు మీరు రండు ॥
మ్రొక్క నా ప్రభున్.

3. "దేవుడొందు కీర్తి సర్వోన్నతమౌ
వాని" నంచు దూతల్
పాడ వినుడి.
రండు బెత్లెహేము
వేగ గూర్మితో
॥ రండు మీరు రండు ॥
మ్రొక్క నా ప్రభున్.

4. యేసు! యీ నీ జన్మవాసరంబున
నీకే భూ నభాల
కీర్తి గౌరవాల్.
దేవుడే నరుండాయె,
శ్రీ వాక్యమే!
॥ వెల్పుడము వేగ ॥
మ్రొక్క నా ప్రభున్.

1849.

---

90 *Immanuel, we sing Thy praise.* L. M.

1. ఇమ్మానుయేల్! జీవాధిపా!
కృపానిధీ! భక్తాళితో
నిం బాడి, స్తోత్రగౌరవా
లు వందనాలు నెత్తుము.

2. సృష్ట్యాదినుండి నిం గనన్
వాంఛించె నెన్నో డెందముల్!
ఓ, దీర్ఘకాల వాంఛితా
తిథీ! రక్షింప వచ్చితే!

3. ఉన్నావు నీవు నేడిట!
ఆ నీచమైన తొట్టిని
బరుండియుండగా నినున్
గండ్లార మేము చూతుము.

4. నీ వున్న జన్న బిడ్డగా
ఘనంబు నీకు వన్నిటిన్:
నీ వున్న బీదలాగున
ధరిత్రి నీకు దుస్తగున్.

5. నా పాప చింత లన్నిటిన్
దొలంచి తీవు; కావున
నా దేవ! యిప్డు గాంతును
నిన్ భీతి యేమి లేకయు.

6. సహింతు నీవు కోపమున్
జయింతు నీవు చావును.
నీ దృష్టినొంది యున్నచో
ఖేదంబు గాను మోదముల్.

7. నా దివ్య నాథ! నా కిలన్
శిరస్సు నీవె, నేను నీ
యవయవంబునై నిండ
నీ వాడనై జీవింతును.

8. నీ యాత్మసాయ మొందుచు
నీ చిత్త మెట్టులట్టులు
నే నెల్లకాలమందును
నీ సేవ సల్పుచుందును.

9. ఇట్లేను రక్తితో నిలన్
నేనేట సల్ప నీ స్తుతి
కాలంబు సంఖ్య లేనిచో
నీ గద్దెముందు మ్రోగును.

Paul Gerhardt.

91 *The Birth of the Messiah.*

మెస్సీయ యొక్క జన్మము.

రా—ఆనంద భైరవి. తా—త్రిపుట.

రేడు[1] మెస్సీయ జన్మించెను—శిరి దావీదు పురమున నుద్భవించె

[1] రేడు=రాజు.

ను = వేడుకతోడను — బాడుండి పాటలు — రూఢిగ సైతాను — కాడిని
దొలగిరిప ॥ రేడు మెస్సీయ ॥

1. మనకొరకై శిశువు పుట్టెను—అతడు—మన దోషములను బోగొట్టెను=
అనయంబు నతనిమీ—దను రాజ్యపుం. భా ర—మునుంచబడె నీమా—చ
నకర్త యితడౌను ॥ రేడు మెస్సీయ ॥

2. పరలోక సైన్యంబు గూడెను—మన—పర శిశువును గూర్చి పాడెను=
నరులయందున గరుణా—ధర సమాధానంబు—చిర దేవునికి బహు—శ్రీ
యంబటించును ॥ రేడు మెస్సీయ ॥

3. కొమ్మ యెష్షైనుండి పుట్టెను — చిగురు—క్రమ్మర వేరున బుట్టెను=
కమ్మను దేవుని యా—త్మమ్మును గలిసి జ్ఞా—నమ్ములోచన మహా—త్వ
మ్ముగ్ర—మ్మడి నాతని ॥ రేడు మెస్సీయ ॥

4. సర్వశక్తిగల దేవుడు—మరియు—నుర్వియందు దయా స్వభావుడు =
సర్వ మహిమము గల్గు—స్వర్గ లోకము వదలి—సర్వంబులో నిండిన—
సర్వంసహా[1] స్థలిసై ॥ రేడు మెస్సీయ ॥

5. వింతైనవాడుగ నుండెను — కోటి—సంత సుందరత లేకుండెను—చింత
తోడను మాయా — సంతతులగు వారి—యంతము లేనట్టి—యాపదను వీ
క్షించి ॥ రేడు మెస్సీయ ॥

6. చెదరిన గొఱ్ఱెల వెదుకను — వాని — ముదమున మందలో జేర్చను=
సదయత యేసుండు—జనినైక సుతుడు భా — స్వదోధిక శుభ దాలో—
చన కర్త జన్మించె ॥ రేడు మెస్సీయ ॥

7. అక్షయుండగు యేసు వచ్చెను — మన—రక్షణమ్మును సిద్ధపర్చెను=
మోక్షమ్ము గరుణా క — టాక్షమ్ముతో నియ్య — నీ క్షితియందున —
హెబ్రీవంశమునందు ॥ రేడు మెస్సీయ ॥

1 సర్వంసహా=భూమి. 2 భాస్వత్=ప్రకాశించు.

8. దిక్కులేని స్థితి నీక్షించి – మసల – మక్కువతోడను రక్షించి =
మిక్కిలి కూర్మిచే – బెక్కు బాధల నొంది – చక్కని భాగ్యంబు–గ్ర
క్కున దయచేయు॥ రేడు మెస్సీయ ॥

C. James.

NEW YEAR AND THE NAME OF JESUS.

సంవత్సరాది, యేసు నామము.

92 *While with ceaseless course the Sun.* **7 s D.**

1. సూర్యుడీ గతాబ్దము
తా ముగించు నంతలో
దేహయాత్ర నెందరో
పూర్తిజేసి రీ భువి
నింక వారి జూడము.
కొన్ని నాళ్ళనన్ బర
మందు నందు మైనను
గాన మెన్ని నాళ్ళకో.

2. ఏగు నెట్లు రెక్కల[1]
యమ్ము తాక లక్ష్యము,[2]
జూడ దేర కెట్టులు
మింటమించు[3] వారునో
యట్టు లాయువన్ ఝురిన్[4]
మమ్ము గొంచుబో దినా
లస్మదాత్మలం[5] బ్రభూ
రొత్తు; స్వప్న మీ భువి.

3. కొమ్ము[6] వంద నాల్నిరు
డీవు చేయు మేళ్ళకు.
పాపముల్ క్షమింపుము.
నేర్పు మోక్ష జీవన
మూర్ జేయు రక్షక
ప్రేమ మా మనంబుల
జీవనాంతమందు నీ
తోడ మింట నుందుము.

John Newton.

[1] రెక్కలయమ్ము=రెక్కలుగల బాణము. [2] లక్ష్యము=గురి. [3] మించు=మెరుము. [4] ఝురి=ప్రవాహము. [5] అస్మదాత్మలు=మా యాత్మలు. [6] కొమ్ము=అంగీకరించుము.

93 *The name of Jesus precious.*

యేసు నామమే పావనము.

రా—ఆనందభైరవి. తా—ఆట.

యేసు నామమే పావనము — మాకు — యేసు గద నిత్య జీవనము = దాస జన హృద్వి—కాస[1] మయ్యెల్ల—దోసములకు వి—నాశ కరమైన ॥ యేసు నామమే ।

1. సాధు[2] మాన[3] సోల్లాసములు[4]—యేసు—నాథు గుణ సద్విలాసములు[5] = బోధ గొను వారి—బాధ వెడలించి—మాధుర్యమగు ముక్తి — సాధనము లిచ్చు ॥ యేసు నామమే ॥

2. భక్త జన లోక పూజ్యములు[6]—రక్త—సిక్త పాద పయోజములు[7] = ముక్తి రాజ్యాభి—షిక్తుడై[8] సర్వ—శక్తి యుతుడైన[9] — స్వామియగు క్రీస్తు ॥ యేసు నామమే ॥

3. దీన జన నిత్య తోషణము[10]—సిల్వ—మాని ప్రభు మృత్యు ఘోషణము[11] = పానకము జుంటి — తేనియల[12] స్వాదు[13]—వీనులను గ్రోలు[14]—మానవుల కెల్ల । యేసు నామమే ॥

4. పాపులకు మంచి పక్షములు[15] ముక్తి — జూపు క్రీస్తు కటాక్షములు = పాప సందోహ — కూపమున[16] గూలు—కాపురుషు నన్ను[17]—గాచుకొని బ్రోచు ॥ యేసు నామమే ॥

Ch Purushottam.

[1]హృద్వికాసము=మనస్సును వికసింపజేయునది. [2]సాధు=సజ్జను". [3]మానస=మనస్సు. [4]ఉల్లాసములు=సంతోషములు. [5]సద్విలాసములు=యోగ్యమైన వేడుకలు. [6]భక్తజనలోక పూజ్యములు=భక్తజనుల సమూహముచేత పూజింపబడ తగినవి. [7]రక్తసిక్త పాదపయోజములు=రక్తముచేత తడుపబడిన పాదపద్మములు. [8]ముక్తి రాజ్యాభిషిక్తుడు=ముక్తిరాజ్యమునకు రాజుగా నభిషేకింపబడినవాడు. [9]సర్వశక్తియుతుడు=సర్వశక్తితో గూడుకొనినవాడు. [10]తోషణము=సంతోషము. [11]మృత్యు ఘోషణము=మరణమైనప్పుడు చేసినధ్వని. [12]పానకము జుంటి తేనియల=పానకము యొక్క పూదేనె యొక్క. [13]స్వాదు=మధురము. [14]గ్రోలు=త్రాగు. [15]పక్షములు=సహాయములు. [16]సందోహకూపమున=సమూహమనెడు నూతిలో. [17]కాపురుషు నన్ను=చెడ్డవాడనైన నన్ను.

94 *Sweetness of Jesu's name.*

యేసు నామము ఎంతో రుచి.

రా—కాంభోజి. తా—ఆది.

యేసు నీ నామామృతము మా—కెంతో రుచియయ్యె = దేవ—మా—
దోసములన్ని హరించి మోక్ష - వాసులుగ జేయుటకు—భాసుర[1] ప్రకాశ
మైన॥ యేసు నీ నామా ॥

1. వేదు కలరగ[2] గూడి నిను గొని—యాడు వారికి = దేవ—యెంతో—
కీడు జేసిన పాడు వైరుల[3] — గోడు[4] గోడనంగ వారి—తాడనము[5] జేసితివి
॥ యేసు నీ నామా ॥

2. పాపములు హ—రింప నీవే—ప్రాపు మాకయ్యా—దేవ — నీ—దాపు
జేరిన వారి కందరి — కాపదలు బాపి నిత్య—కాపు గతి జూపినావు
॥ యేసు నీ నామా ॥

3. అందముగ నీ మందిరమున—పొందుగ మేము—దేవ—నీ—సుందర కరు
ణామృతము మా—డెందముల యందు వెలు—గొంద ప్రార్థింతుము
॥ యేసు నీ నామా ॥

D Joseph

95 *There is none other name.*

వేరొక నామముచేత రక్షణ లేదు.

రా—యమునకళ్యాణి. తా—త్రిపుట.

యేసు నామామృతము కన్న—వేరె మాకిక లేదుగా = దోసముల[6]
నెడబాపి పరమ ని—వాస పదవికి జేర్చగా ॥ యేసు ॥

---

[1]భాసుర=శ్రేష్ఠతర. [2]అలరగ=ఒప్పునట్లు. [3]వైరుల=విరోధుల. [4]గోడు=విచారము.
[5]తాడనము=కొట్టుట. [6]దోసముల=పాపముల.

1. నిత్య రక్షణ నిత్య జీవము—నిజముగా మాకిచ్చెను=సత్య శుభవార్త సారము—సతము[2] గ్రోలుట కొసగెను ॥ యేసు ॥

2. దురిత భవమను నంధకారము—దూరముగ బోద్రోలెగా=నరయ తన విమలాత్మ వరమున—మరల మము వెలిగించెగా ॥ యేసు ॥

3. గొప్ప కుల గర్వముల మెప్పను—మబ్బుల న్విడ గొట్టెను[3]=జెప్ప శక్యము గాని రక్షణ—సృష్టిలో మము నిల్పెను ॥ యేసు ॥

4. అడ్డు పరచు పిశాచి కట్టుపు—జిడ్డులను ఛేదించెను=దొడ్డ రాజగు యేసు ప్రభు తన—దొడ్డిలో మము జేర్చెను ॥ యేసు ॥

G. Nathanael.

96 *The New Year.*

రా—ముఖారి. తా—ఝాప్.

క్రొత్త యేడు మొదలు బెట్టెను—మన బ్రతుకునందు—క్రొత్త యేడు మొదలు బెట్టెను=క్రొత్త మనసుతోడ మీరు—క్రొత్త యేట ప్రభుని సేవ—దత్తర పడకుండ జేయుఁ—డుత్తమోత్తమంబు జూడ ॥ క్రొత్త యేడు ॥

1. పొంది యున్న మేలులన్నియు—బొంకంబు మీర—డెందమందు స్మరణ సేయుఁడి=యిందు మీరు మొదలుబెట్టు—పందెమందు బారవలయు—నందముగను రవిని బోలె—నలయకుండ సొలయకుండ ॥ క్రొత్త యేడు ॥

2. మేలు సేయ దడవొసర్పగా—మీ రెరుగునట్లు—కాలమెంతో నిరుడు కడచెగా=పాలుమాలి యుండకుండ—జాల మేలు సేయవలయు—జాల జనుల కిమ్మాను—యేలు నామ ఘనత కొరకు ॥ క్రొత్త యేడు ॥

---

[2] సతము=ఎల్లప్పుడు. [3] విడగొట్టెను=వేరుచేసెను.

3. బలము లేని వారమయ్యును—బలమొంద వచ్చు—గలిమి మీర గర్త
వాక్యా—న=నలయకుండ నడుగుచుండ—నలగకుండ మోద మంది—బలమొ
సంగు సర్వ విధుల—నెలమి మీరొసర్చుచుండ ॥ క్రొత్త యేడు ॥

4. ఇద్ధరిత్రి నుండునప్పుడే—యీశ్వరుని పనులు—వృద్ధిబొంద జూడవల
యును=బుద్ధి నీతి శుద్ధులందు—వృద్ధి నొంద శ్రద్ధ సేయ—శుద్ధులైన వారి
లో ప్ర—సిద్ధులగుచు వెలుగ వచ్చు ॥ క్రొత్త యేడు ॥

5. పాప పంక మంటి నప్పుడు—ప్రభు క్రీస్తు యేసు—ప్రాపు జేరి మీరు
వేడగా = నేపు మీర దనదు కరుణ—బాపమంత గడిగివేసి—పాప రోగ
చిహ్నలన్ని—బాపి వేసి శుద్ధి జేయు ॥ క్రొత్త యేడు ॥

P Jagannadham

---

97 *A Prayer for Guidance.*

దైవోపదేశమునకై ప్రార్థన.

రా—అసావేరి. తా—మిశ్రఛాపు.

కొనుము[1] మా హృదయంబు—లను నీ కర్పించెద—మనయము నుతి
యింపుచు=ఘనముగా కృపచేత మము గా—చినను మే మెంతయు నన
ర్హులు—మనుచు నీ పాదముల కెరగుచు—ననిశమును నీ కృప దలంతుము
॥ కొనుము ॥

1. బలహీనులము మేము—బలవంతుడవు నీవు—బలమిచ్చి మము నడు
పుము=ఇలను మే మిక బ్రతుకు దివసం—బులను నీ పద భక్తిచే నెపు—
డలయ కుండగ మమ్ము కడు ని—ర్మలిన హృదయుల జేసి కరుణను
॥ కొనుము ॥

[1]కొనుము=పుచ్చుకొనుము. [2]సంకలితము=కూడికొనినది.

2. ఘోరారణ్యము భువి వి—చార సంకలితము[1]—భూరి భయంకరము=
దారి లేదిక నీవు దప్ప—వేరె సాధన మెచట గానము—కోరి మమునంద
రిని నీ దరి—జేరుకొను మార్గమును జూపు ॥ కొనుము ॥

3. గత వత్సరమున నీ—యతులమౌ కృప చేత—పతితుల మము గాచితి=
క్షతివిపత్తుల మగుచు మామా—మతులలో నీ ప్రేమ దలపుచు—మతి వి
హీనత వీడి యిక నిను—సతతమును సేవింతుమయ్యా ॥ కొనుము ॥

4. ఈ వత్సరంబున—నెవ్వరు మాలోన—బోవుదురిల విడిచి=దేవ వారలు
భువిని వదలి—పోవు కాలమున నీ దివ్యని—త్రోవలో వారలను సుఖము
గ—బ్రోవ దోడ్కొ—ని పోవుమయ్యా ॥ కొనుము ॥

5. మమ్మును విశ్వాస—మార్గమందున దోడ—నిమ్ముగ గాని పోవుచు=
నమ్మి నీ ప్రియ సేవకులబ్బం—దమ్మునకు సిద్ధంబులగు మకు—టమ్ములన్
మే మొందుటకు వే—గమ్ముగా పాత్రులను జేసి ॥ కొనుము ॥

6. శోధనల యందున—బాధల యందున—నోదార్పు మా కొసగుము=శో
ధనలచే మాకు మరియును—శుద్ధమగు హృదయంబు లిచ్చుచు—శోధనల్
ఫలియింప జేయుము—బాధకమ్ములు గాక యుండ ॥ కొనుము ॥

7. ఈ లోక దుఃఖము—లెల్ల నేగిన పిదప—నీ లోకమును జేరగ=బాలు
మారక మేము మామా—పరుగు నెమ్మిగ సాయమిమ్మా—యేలికా నీ కర
ములను మ—మ్మెప్పుడు గాని నడువంగ నేర్పు ॥ కొనుము ॥

8. దురితంబులెల్లను—కరుణచే గడిగి నీ—పరమందు మము జేర్పుము=ని
రతమును మే మచట నీ కృప—విభవ మెంతయు బొగడుచును మా—కర
ములను బంగారు వీణలు—వెరవుగా గాని మీటుచుందుము ॥ కొనుము ॥

M David

[1] సంకలితము=కూడికొనినది.

98 *Nun lasst uns gehn und treten.* 7 s.

1. ఏమైన కీడు గాక
ప్రాణంబు లింత దాక
కాపాడి నట్టివాని
స్తుతింపు డన్ని మాని.

2. ఏటేటి పయనంబు
నానర్ప యాదృష్టంబు
విస్తార మొందినాము.
ఏహాని లే కున్నాము

3. కడింది[1] గాలివాన
ముదారవార్తలన్యాన
నపత్యమును దక్లి
ధరించు ప్రేమ యెల్లి.

4. పరాత్పరుం డాలాగు
స్వపుత్రులను బాగు
పడంగ నష్టకాల
మునందు బ్రోచు జాల.

5. దేవా! నీవే నాయందు
లేకుండ నెట్లు మందు![2]
నీ సాయమే లేకున్న
నా కష్ట మంత సున్న.

6. మ మ్మెల్లను ప్రేమించి
మా కీడు దొలగించి
పాలించు నీకు ధాత!
స్తవంబు గల్గు గాత.

7. నీ కృపావృష్టి[3] చేత
నా పాపములో నేత![4]
దగ్గార్పు మంటి నిన్ను
నోదార్పు నన్ను విన్న.

8. నీ దయ నపేక్షించు
జనంబుమీద నుంచు
నీదైన ప్రేమ జిమ్మ
సహించు డెంది మిమ్మ.

9. మామీద గాంతిగాను
నీ కృపాదృష్టి భాను
నో రక్షకుడా! యింపు
మీరంగ వెలిగింపు.

10. దీనాళి తండ్రిగాను,
విపన్న సోదరుగాను,
దరిద్రు నిక్షేపమ్ము
గా, నెల్ల వేళ గమ్ము.

11. తెగుళ్ళు నివారించి,
విచార మడగించి,
యాపన్నులకు[5] నుల్లాస
మొసంగు ముకివాస.

[1]కడింది=విస్తారమైన. [2]మందును=బ్రదుకుదును. [3]కృపావృష్టి = కృపయనువాన. [4]నేత=ప్రభువు. [5]ఆపన్నులు=కష్టములనొందువారు.

12. ఇహాన శృంగారింప,
బరాన సంరక్షింప,
నీ యాత్మను ముఖ్యమ్ము
గా నిచ్చి కావు మమ్ము.

13. ఈవత్సర మిదంతా
మా యందర కనంత!
యొసంగి స్తుతిదాక
గానానందించు గాక.

Paul Gerhardt

99 *Now is the accepted time.*

ప్రభు సేవకిదే యుక్త సమయము

రా—సౌరాష్ట్రి. తా—అట.

ప్రభు సేవకిది యే సమయంబు—ప్రబల క్రమల ఫలముల నొంద—నిదె
యే సమయంబు ॥ ప్రభు సేవకిది ॥

1. మరణంబు పడయక మున్నే—ఘోర—తరమైన పాపాత్మ లరసి
గుణ పడక—నరక వేదన బాయు కొరకు—దేవు—దరిమురి[1] తరి యొంతో—
కరుణతో నొసగె ॥ ప్రభు సేవకిది ॥

2. కరుణ గల్గెడి దివసములలో—నీవు—పరమ భాగ్యంబులు బడయంగ
వచ్చు—మరణం బెరిగిన జీవాత్మ—యద్ది—మగచెద వీవ యొంతో—యరిది
యై[2] యున్నది నా ॥ ప్రభు సేవకిది ॥

3. ఇలయందు బ్రతి వాని నామ—మున్న—తెలియకుండగ క్షీణించును
గాన నేను—దలచిన యత్నంబులన్ని—యావ—ద్బలముతో[3] జేయ నా—
యొలమి యీడేరు ॥ ప్రభు సేవకిది ॥

[1]అరిమురి=మంచి [2]అరిది=ఆశ్చర్యము. [3]యావద్బలము=సమస్తబలము.

4. విశ్వాస కలిత యత్నంబు—లైన—విజ్ఞాపనములైన వేగ మొనరింపు—నీ శ్వాసము[1] బోవునపుడు—నీవు—మొరదువై యుందువు—ముందు నరయంగ ॥ ప్రభు సేవకిది ॥

5. పశ్చాత్తాపంబనెడి తెలుపు—మూయ—బడును దేవుని కరుణా భాగ్యమను తెలుపు—నిశ్చయంబుగ వేయబడు—నెంతో—యాశ్చర్య కరమౌ—నవన మూగు పడదు ॥ ప్రభు సేవకిది ॥

6. సారస్యమైన కార్యములం—జేయ—సమయమనెడి తలుపు సరగ మూయబడును—వారక[2] మృతి బొందునపుడే—గాన—సార కార్యముల న్ని—జక్క—గా జేయుము ॥ ప్రభు సేవకిది ॥

7. గత దినంబులకై స్తుతింతున్—మిగుల—కఠినంబులైన గండమ్ములనుండి—ప్రతి దినంబును దప్పించుచు—నెంతో—మితిలేని కృప చేత—బ్రతికించు మనల ॥ ప్రభు సేవకిది ॥

8. నీతి రతులగు క్షత్రులారా—మన—పాతకములకు జచ్చి పరమేశ్వరుని—ప్రీతి మ్రొక్కులు చెల్లించుదము—నూతన—వత్సరము ప్రభు—నుతికై బ్రతుకుదము ॥ ప్రభు సేవకిది ॥

9. ఇది నవ్యమిది[3] భవ్యమిది[4] యమూల్య—మిది సేవ్యమిది[5] హృద్యమిది[6] రోగ్య పూజ్య—మిది యర్థ్యమిది[7] లభ్యసాధ్య—మైన—యదనిదే ముక్తి—పదవి నొందుటకు వా ॥ ప్రభు సేవకిది ॥

Anonymous.

[1]శ్వాసము=ఊపిరి. [2]వారక=సంతతము. [3]నవ్యము=నూతనమైనది [4]భవ్యము=శుభమైనది. [5]సేవ్యము=సేవింపదగినది. [6]హృద్యము=మనోహరమైనది. [7]అర్థ్యమిది=కోరదగినది.

100 *How sweet the Name of Jesus sounds.* L. M.

1. యేసన్న పేరు భక్తుని
శ్రోత్రాన[1] కెంతో సొంపుగా!
తద్వంత[2] బాపి, క్షతులమా[3]
న్పి, భీతి దీర్చు నద్దియే.

2. కుదుర్చు నాత్మ గాయముల్;
అణంచు చిత్త క్షోభముల్[4].
ఆకొన్న[5] యాత్మ మన్నయా;
విశ్రాంతి నిచ్చు డస్సినన్.

3. ప్రియంబు నా కీ నామము!
నే గట్టు బండ యద్దియే;
నా డాలు, నాకు నాశ్రయ
స్థలంబు నీ సునామమే.

4. అపారమౌ[6] కృపాళితో
ప్రపూర్ణమై యే కాలము
తరుంగకుండు నా నిధి[7]
యీ దివ్య నామమే సదా.

5. నే జేయు ప్రార్థనంబులు
పాపాన్వితంబులైనను[8]
నిం జేసి దైవ దృష్టిని
సంగీకృతంబు లవును.

6. సైతాను నన్నిందించుటల్
వ్యర్థంబె; నిన్ను జట్టిగా
పుత్ర స్వీకారభాగ్యము
నే నొందియున్న వాడను.

7. అల్పంబు నా ప్రయత్నముల్;
హీనంబె నాదు ప్రేమలు;
కానేమి, నింగి[9] నిక్కని
స్తుతింతు యుక్త రీతిని.

8. ఆ వేళ వచ్చు మట్టుకు
నీ ప్రేమ చాటుదు న్సదా;
నీ నామ సంగీతం బిడున్
బలంబు చావు వేళను.

[1]శ్రోత్రానకు=చెవికి. [2]తద్వంత=వాని విచారము. [3]క్షతులు=గాయములు [4]చిత్తక్షోభముల్=మనసులోని కలతలు. [5]ఆకొన్న=ఆకలిగొనిన. [6]అపారమౌ=మితిలేని [7]నిధి=బొక్కసము. [8]పాపాన్వితంబులైనను=పాపముతో గూడుకొన్నవైనను. [9]నింగి=ఆకాశము.

101 *Das alte Jahr vergangen ist.* L. M.

1. గతించినట్టి యేటను
కర్తా, విపత్తు లేవియు
మమ్మంటకుండ గాచితి.
మా దేవ, నీకు సన్నుతి.

2. నేతా సుదేవపుత్రుడా,
నీ వింక మీదటన్ సదా
నీ వారినెల్ల గావుము,
మాపైన కీళ్ల బాపుము.

3. నీ వాక్య మెల్లకాలము
నిల్వంగ జేసి నాటుము,
దుర్బోధ విస్తృప్రజలన్
తొలంచి[1] మాపవే[2] యిలన్.

4. గతంపు యేటి పాపము
క్షమించి, మారు డెందము
మా కిచ్చి, క్రొత్త యేటను
మమ్మెల్ల భక్తి బెంచుము.

5. నీ వొందినట్లు ధన్యమౌ
చా వొంది యట్ల శ్లాఘ్యమౌ
ఉత్థాన[3] మొంది హాయుము
ఓ కర్త! చేర నడ్పుము.

6. నీ దూతపంక్తిలో సదా
నిన్ సన్నుతించునట్లుగా
నీ నామకీర్తి కోసము
మా నమ్మకంబు బెంచుము.

J. Steuerlein

ఎపిఫానియ.

102 *Werde Licht, du Stadt der Heiden.* 8.7.8.7.8.8.

1. కాంతి నీకు గల్గుగాక
కాంతిలేని దేశమా,
ఎంతయో వెలుంగు నీకు
నీయ నుద్భవించెగా!
కాంతి గానమున్న నిన్ను
కర్త మర్చిపోనె లేదు.

[1] తొలంచి=తొలగజేసి [2] మాపవే=పోగొట్టుము. [3] ఉత్థానము=సంతోషము.

2. ఈ సుకాంతి భూమి జేర
నేగ గారు చీకటుల్.
వాని కన్న నీ సుకాంతి
నంటి కాంతి చిన్న నా?
ఈ సుకాంతి నొందు వార
లెట్టి చెను చేయబోరు.

3. అయ్యో! యిట్టి కాంతి లేక
అంధులైన వారన్నా,
చేయరాని చేష్టలెల్ల
చేసి దారి దప్పగా
అయ్యో! మా దినంబు లెట్లు
లంతరించె మాయయందు.

4. భూమి నంధకార మన్న
బోధనాంధకారమే.
స్వామి సత్యనంబు మాన
సత్య ముద్దె నంతటన్.
ఏమి కానకుండ జేసె
ఈ దురంధకార మయ్యో!

5. ఇట్టు లుండ నీతిసూర్యు
డింపు బుట్టి, ప్రీతిగా
నెట్టుమైన మబ్బులెల్ల
తాను పారదోలగా,
అట్టి చీకటుల్ గతించె,
హా! సుకాంతి యావరించె.

6. యేసునాథ! యాత్మకాంతి!
నామ లోకమందున
అంత గొప్ప చిక్కుపట్టు
అంధకార మున్నమా.
నీ సుప్రేమకాంతి మమ్ము
నెప్పు డెల్ల జేయు నిమ్ము.

7. నాడు కర్త నేను నున్న
నాశ్రయాక నిట్లు నే
నీ దయాప్రకాశ మొంది
నిన్ను గొల్చుచున దిదే
ఓ దయాత్మ! నిత్యకాంతి
నొందు నన్ను నడ్పు స్వామి.

J Rist.

103 *Jesu grosser Wunderstern.* 7.8.7.8.7.7.

1. యూదనుండి లేచిన
భూరికాంతి భాసుర
తార! నిన్ను జయ్యన
నా మనస్సు గొల్వ గోరు
నేమి నే సమర్పింతునో
కృపను దాని బుచ్చుకో.

2. నీవు నాకు నిచ్చిన
నీ శ్వాసంపు బంగారంబు
దీసికో నా రక్షక!
నాది యత్నార్పణంబు.
లోకభ్రమంబులంబుచే
నాని శుద్ధిచేయవే.

3. ప్రోక్ష నా సాంప్రాణిని
సదయతో పరిగ్రహింపు.
నేను దెచ్చుగానిని
ప్రేమతో నంగీకరింపు.
నిన్ను వేడుకొంటినా
యామే నని పల్కుమా.

4. నాదు పశ్చాత్తాపపు
బోళమును దీసికొమ్ము.
ఘోరపాప మేచును,
నన్ను నారక్షింప రమ్ము
యేసు! నా యర్పణము
మెచ్చి పుచ్చుకొనుము.

Erdmann Neumeister

104 *Brightest and best of the sons of the morning.*

11.10.11.10.

1. వేకువ చుక్కల శ్రేష్ఠమౌ దానా!
మా యిరుల్ వాపి నీ సాయ మి
మ్ము;
ప్రాగ్దిశతార! దిఙ్మండలభూషా!
మా బాల రక్షకు జూపింపుమా.

2. చల్లమంచాయన తొట్టిపైనొప్ప
పశులతో భువి బరుండెను;
కున్నెక్కు నాయన దూతలు
మ్రొక్కగ,
సంహర స్రష్ట, రాజా, రక్షకా.

3. ఆయనకున్ మంచికానుక లిత్తమా?
ఏదోం సువాసన లద్రి వసుల్
వార్ధి ముత్యాల్ కాన బోళంబు
ఖని
స్వర్ణము నిత్తమొ యాయనకు?

4. నిష్ఫలమే యన్ని శ్రేష్ఠార్పణాలు
కానుకలనాయన ప్రేమ రాదు;
అన్నిట డెందమున్ బీదల మొ
రల్,
దేవుని కిష్టము లౌ కానుకలు.

5. వేకువ చుక్కల శ్రేష్ఠమౌదానా!
మా యిరుల్ వాపి నీ సాయ
మిమ్ము;
ప్రాగ్దిశతార! దిఙ్మండల భూషా!
మా బాల రక్షకు జూపింపుమా.

Reginald Heber.

105 *As with gladness men of old.* 7s. 6 lines.

1. దారి జూపు చుక్కను
చూచి సంతసింపుచు
పూర్వ.లా ప్రకాశమున్
గౌరవించి రెంతయూ.
నిన్ను జేర మమ్మను
నడ్పు మో కృపానిధీ!

ష్టి గొల్చెడి
వాని మ్రొక్క వేగమే
తొట్టె పాన్పు నొద్దకు
సంతసాన వెళ్ళిరి;
నీ కృపాసనంబును
జేర వాంఛ నీయుమీ.

3. మంచి కాన్క లిచ్చిరి
మోటు తొట్టె యొద్దను
పాప మంటి యుండని
శుద్ధమౌ ఘనంబుతో;
క్రీస్తు! మింటి యేలికా!
గొప్ప కాన్క లిత్తుము.

4. యేసు, శుద్ధుడా! మము
చిక్కు దారి గావుము;
మంటి వెల్లబోవ, మా
యాత్మ జేర్చుకొమ్మ; నీ
కాంతి క్రమ్మ మేఘము
చుక్క లేని చోటకు.

5. సృష్టి కాంతి యక్కర
లేని మింటి దేశపు
హర్షముం గిరీటము
క్రుంక నట్టి సూర్యుడ
నీవె; రాజ! నీకు మా
హాలెలూయ యచ్చట.

William C. Dix.

106 *Brightly gleams our banner.* 6. 5. 12 lines.

1. మా ధ్వజంబు[1] నింగి
జూపి, యాత్రికుల్
పై గృహంబు జేర
దేజరిల్లును.
ప్రార్థనంబుతోను
నేక మౌ హృది

[1]ధ్వజంబు=జెండా.

నీ యెడారి దాటి
పైకి బోదుము.
||మా ధ్రు||

2. ఓ ప్రభుండ నీదు
పాద సన్నిధిన్
సంతసానగూడు
వారి జూడుము;
నిన్ను వీడిపోతి[1]
మాటి మాటికిన్,
సన్నమైన దారిన్
మమ్ము బ్రోవుము.
||మా ధ్రు||

3. మమ్ము నడ్పు యొప్ప
నీదు బాల్యపు
సాత్వికంబు నిమ్ము
శుద్ధ బాలుడా!
దూత సంప పాపు
నీగా[2] తుపానును,
నావ వేళ శాంతి
నిచ్చి కావుము.
|| మా ధ్రు ||

4. నీదు భక్తకోటిన్
దూత సైన్యమున్
జేరి గద్దెయొద్ద
స్తోత్ర మిత్తుము;
కష్టమైన వేళ
వచ్చు నెమ్మదిన్,
సుందరుండు యేసు
పాట మానడు.
|| మా ధ్రు ||

Thomas G Potter

107 *Eine Herde und Ein Hirt.* 7.8.7.8.7.7.

1. ఒక్కడైన కాపరి
యొక్క మంద భూమియందు
నిక్క మింక నుండును,
నీవె చూతు పట్టిమంద,
ఎక్కి వెల్గు జేరుము,
యేసు సత్యవంతుడు.

2. "ఎంత రాత్రి? కాపరీ,"
ఎంతో లేదు ప్రొద్దు పొడ్పు,
కాంతి చూ సువార్తచే
కెల్ల యన్యులైన వారి
కంతో వెల్గ జేయును,"
యేసు సత్యవంతుడు.

---

[1] వీడిపోతి=విడచి పెట్టితిని, [2] పాళ్ళుము=పోగొట్టుము,

3. గమ్మి, మాదు కాపరీ!
రాత్రి వెల్లుగా నొసర్పు.[1]
నమ్మినట్లు చేయుమీ,
నాశ మనుష్యులొందకుండ
నిమ్ము వాక్యకాంతిని,
యేసు సత్యవంతుడు.

4. పోవు జీకటుల్ వెసన్,[2]
ప్రొద్దు పొడుచు చక్కగాను.
జీవ మిచ్చు నీటిని
ప్రాణ జేరి కన్నులెల్ల.
ఈ వెలుంగు జేరిక,
యేసు సత్యవంతుడు.

5. హా! సమాధులందలి
యా శవంబు లిడ్డె లేచు.
యేసు స్వామి రాకకున్
ఆనంద మార్గ మిడును.
భాసమానుడైన[3] యా
యేసు సత్యవంతుడు.

6. ఎంత గొప్ప కాలము
వింత సూర్యు డీవు యేసు!
అంతటన్ ప్రకాశము
న్యాయమున్ సుక్షేమ ముండు.
ఎంతో గొప్ప నిచ్చు నీ
యేసు సత్యవంతుడు.

F. Krummacher

108 *O Christ our true and only Light.* L. M.

1. ఓ యేసు, సత్యతేజమా.
ఈ యన్యులైన వారలన్
నీయొద్ద జేర్చి వెలు నీ,
నీ యాత్మ నిచ్చి ముక్తి నీ.

2. దుర్బోధయందు జిక్కిన
దుర్వాంఛలో మునింగిన
నిర్భాగ్యులన్ ప్రియంబుచే
నీ కాంతి నిచ్చి మళ్ళనీ.

3. మాదు కర్త! వెదకుము
ఆ తప్పినట్టి గొఱ్ఱెల,
నీ మూపుమీద వేయుమీ,
నీ మోక్షశాల నుండనీ.

4. చెవిటివారి వీనులన్
ఆ మూగవారి నోరులన్
నీ చిత్రప్రేమ తెర్వుము,
నీ స్తుతి నొప్పుకొందురు.

---

[1] ఒసర్పు=చేయును. [2] వెస్సన్=శీఘ్రముగా. [3] భాసమానుడైన=ప్రకాశించు.

5. సందేహపడ్డ వారల
సందేహమంత తీర్పుము,
నిన్ ద్రోసివేయు ద్రోహుల
నీవే క్షమించి త్రిప్పుము.

6. ఈ విట్లు చేసినన్ బ్రభూ,
ఏ మెల్ల నొక్క యాత్మతో
నీ విస్తరించు ప్రేమమున్
సేవా, స్తుతింతు మెన్నడున్.

John Hermann.

LENTEN SEASON.

మండలము.

---

109 *In the Cross of Christ I glory.* **8. 7.**

1. క్రీస్తు సిల్వ నాకు గొప్ప
యౌను, నే నుతింపుదు.
సచ్చరిత్ర కాంతి యొప్ప
దాని జుట్టియుండును.

2. నాకు నే విచారమైన
భీతియైన గల్గినన్.
సిల్వ రూప మెందునైన
సంతసింప జేయు నన్.

3. మోక్షసూర్య దైవకాంతి
నాదు త్రోవ జుట్టగా
సిల్వనుండి కల్గు కాంతి
దాని నింపు చేయుగా.

4. బాధ లోక భోగ బాగు
శుద్ధి యౌను సిల్వచే.
సంతసంబు కాంతి బాగు
లేక కల్గు నప్పుడే.

5. క్రీస్తు సిల్వ నాకు గొప్ప
యౌను నే నుతింపుదు.
సచ్చరిత్ర కాంతి యొప్ప
దాని జుట్టియుండును.

Sir John Bowring.

110 *There is a fountain filled with blood.* C. M.

1. ఇమ్మానుయేలు రక్తము
ఇంపైన యూటగు
ఓ పాపి యందు మున్గుము,
పాపంబు పోవును.
॥యేసుండు నాకు మారుగా
ఆ సిల్వ జావగా
సద్దేవు రక్త మెప్పుడు
స్రవించు[1] నాకుగా.॥

2. ఆ యూట మున్గి దొంగయు
హా! శుద్ధుడాయెను.
నే నట్టి పాపి, నిప్పుడు
నే నందు మున్గుదు.
॥యేసుండు.॥

3. నీ వారి పాపమంత నే
నిర్మూల మౌటకు
రక్షించు గొఱ్ఱెపిల్ల! నీ
రక్తంబె చాలును.
॥యేసుండు॥

4. నా నాథు రక్తమందున
నే నమ్మి యుంచినన్
నా దేవు నందు ప్రేమము
నే నిందు జూచెదన్.
॥యేసుండు॥

5. నా జీవకాల మంతటన్
నా సంతసం బిదే,
నా క్రీసుయొక్క రొమ్మునన్
నా గాన మిద్దియే.
॥యేసుండు॥

Wm. Cowper.

111 *Jesu, meines Lebens Leben.* 8.7.8.7.8.8.7.7.

1. నాదు చావు చావ! నాథ,
నాదు జీవ జీవమా,
నీవు పడ్డ ఘోరబాధ
లెన్న నాకు శక్యమా!
నాకు దప్పు నట్టి చావు
నీవు సిల్వ జచ్చినావు.

[1] స్రవించు = కారును.

॥వెయ్యివేల వందనము
లయ్యా! నీకు నిత్యము.॥

2. పాపసేవకుండ నేను
బంధకాల నొద్దగన్
దేవ, నీవె ప్రీతిచేత
బంధకాల నిందలన్
ఉమ్మి, నెలి, మొట్లు, దెబ్బ
లెన్నియో సహించితివి!
॥వెయ్యి॥

3. గాయముల్ పడంగ ఘాత
మొంది[1] నల్ల కార్చితివి.
దీనిచేత నాదు బాధ
గాయముల్ కుదిర్చితివి.
నాకు గల్గ దీవనంబు
నీకు గల్గె శాపమంతె.
॥వెయ్యి॥

4. క్రూరశత్రు తీక్ష్ణచేత
ముండ్ల కిరీటంబును
నీదు నెత్తి నుంచి నేత![2]
చేసి రెంతో హాస్యము.
అట్టి నాకుగా ఫలించు
జీవపుం గిరీట మిచ్చు.
॥వెయ్యి॥

5. నాదు గర్వమున్ హరింప
నీదు దైన్యమే కదా
ఇట్టి హీనతన్ ధరింప
వంచి పంపె నిన్నయా.
నాకు బాధ తప్పునట్లు
ఓర్చితీ విదంత యిట్లు!
॥వెయ్యి॥

6. నాథ! పూర్ణవరా స్తవంబు
నేను నీకు జేయుదు.
ఎంతో నేలియున్ శ్రమంబు
ఎంతో గొప్ప బాధలు
నెత్రు గాయ ముమ్మి కొల్లు
చావు దూషణంబు పోట్లు
వీని కెల్ల నిత్యము
యేసు! నీకు వందనము.

E. Homburg.

112 *There is a green hill far away.* **C. M.**

1. కల్వరి గుట్టమీదను
దురాత్మ వైరులు

[1]ఘాత మొంది=దెబ్బలనొంది [2]నేత=ప్రభువు.

ద్వేషించి సిల్వమీదను
శ్రీ యేసు చంపిరి.

2. శ్రీ యేసు శ్రమలన్నియు
నే నెంచ జాలను;
నన్నున్ రక్షించులాగున
ప్రాణంబు బెట్టెను.

3. నే జీవ మొందులాగున
మృత్యువు నొందెను;
నన్నున్ క్షమింప శ్రమను
శ్రీ యేసు పొందెను.

4. శ్రీ యేసుగాక గురువు
లేరింక నాకును;
నావంటి పాపు లెల్లరిన్
రక్షింప వచ్చెను.

5. నా యేసు ప్రేమ గొప్పది,
అమూల్యమైనది;
నే ప్రేమతోను యేసును
సేవింతు నిత్యము.

C. F. Alexander.

113 *Glory be to Jesus.* 6.5.

1. ఘోర బాధ నున్న
క్రీస్తు పోసెను,
జీవరక్త మాట
చేత స్తోత్రము.

2. నిత్యజీవ కృపల్
గందు రక్తమున్
గాన నిత్యజాలి
కా స్తవం బెప్పు.

3. లోకమున్ అనిత్య
కోపమున్ దాచి
నట్టి శుద్ధ ధార
కా స్తవం బెప్పు.

4. వేడె నాబెల్ న
దీర్చుకోన్ పగ
కాని క్రీస్తు నల్లు[1]
వేడె క్షమకై.

5. భూమి మోదమున
జేయు స్తోత్రమున్
మాట సైన్య మెల్ల
[illegible] చెల్వుడు.

[1] [illegible]

6. మన కంఠధ్వను
లెత్తి పాడుచు,
బిగ్గరన్ నుతింతు
శుద్ధ రక్తమున్.

Italian Hymn.

114 *Christ foretelling His Passion.*

క్రీస్తు తన ప్రయాణములను ముందు దెలియజేయుట.

రా—ఆనందభైరవి. తా—ఆది.

యేసు శిష్యులకు—నెరుక జేసెను—భవిష్యత్తులు[1] వినరే=కైసరయ న—గర ప్రాంతములను—ఘనుడు జేరి తన—గతి మతి దలచుచు ॥ యేసు ॥

1. యెరుషలేము నెడి—పురమున దనకిక—జరిగెడు దుఃఖములు=దురితాత్ములు[2] యూదులు కడు బాధలు—పరచి తన్ను సిలు—వను జంపుదు రని ॥ యేసు ॥

2. నీతి బోధకుల—నేకులు పెద్దలు—ఖ్యాతిగ[3] నర్చకులు=నాతరి తన నప—హాస్యము లాడుచు—బోతరించి[4] యమి—నే కురటించును ॥ యేసు ॥

3. మనుజ కుమారుడు—మరణమై సమా—ధిని వేయంగబడున్=దనరగ[5] మూడవ—దినమున బునరు—త్థాన మొంది ద—ర్శన మిడుమీకని ॥యేసు॥

Ch. Purushottam.

[1]భవిష్యత్తులు=రాబోవు కాలమును గూర్చిన మాటలు. [2]దురితాత్ములు=పాపాత్ములు. [3]ఖ్యాతిగ=ప్రసిద్ధిగా. [4]పోతరించి=గర్వించి. [5]తనరగా=ఒప్పునట్లుగా.

115 *Christ's wondrous Love.*

పాపులయెడ క్రీస్తుయొక్క అపార ప్రేమ.

రా—సారంగ. తా—ఆది.

పాపుల యెడ క్రీ—స్తుని ప్రియమెట్టిదో—పరికింపరె కల్వరి గిరిపై = నాపదలను దన—కీగతి బెట్టెడు—కాపురుషుల దెస—గనుగొను కృపతో ॥ పాపుల ॥

1. తన ప్రక్కను నిలు—వను వేసిన యొక—తస్కరుఁ డించుక—వేడుకొ నన్ = గనికరము మన—మున గని నీ—చ్చెను మోక్షము తన—తో నుండుటకన్ ॥ పాపుల ॥

2. శాత్రవులటు తన—జంపుచు నుండఁగ—మైత్రిజూపె సమ్మతి తోడ న్ = స్తోత్రము జేసెను—దండ్రి వీరల—దురితమెల్ల క్షమి—యింపవె యను చును ॥ పాపుల ॥

3. యెరుషలేము కన్యలు కొందరు తన—యెదుట నిల్చి యే—డ్చుచు నిలువఁగన్ = కరుణను వారికి—వచ్చు నాశన—మెరుఁగ జేసి వారల కోర్చె ర్చెను ॥ పాపుల ॥

4. మితిలేని మనసా—జీవుల లోపల—నుంచి యున్న—పతితుల కైనన్ = హితముగ మోక్షం—బిచ్చుటకై కో—రిక నిచ్చెన్ నా—మది కది సాక్షిగ ॥ పాపుల ॥

Ch Purushottam.

---

116 *Christ on the cross.*

రా—ఎరుకులకాంభోజి. తా—ఝంపె.

ఏపాప మెరుగని యో పావనమూర్తి—పాప విమోచనుండో = నా పాపి ప్రియుఁడా నాపాపములకొర—కీపాటునొందితివా ॥ ఏపాప ॥

[1]నాఁడు—నిత్యు. [2]తస్కరుఁడు—దొంగ. [3]పినగొనఁ—వేరేపిలచుగా. [4]శాత్రవులు—శత్రువులు. [5]పాపవిమోచనుండు—పాపముపోగొట్టువాడు.

1. కలువరి గిరిదనుక—శిలువ మోయలేక—కళవరము[1] నొందినావా=శి
లువ నీతో మోయ తులువలు వేరొకని—తోడుగా నిచ్చినారా ॥ఏపాప॥

2. చెడుగు యూదులు బెట్టు—పడరానిపాట్లకు—సుడివడి నడిచినావా=క
డకు కల్వరిగిరి కడకేగి శిల్వను—గట్టి కొరి దించినావా ॥ ఏపాప ॥

3. ఆకాలకర్ములు—భీకరంబుగ నిన్ను—నాకొయ్యపైనుంచిరా=నీకాలు
చేతులు నాకొయ్యకే సూది—మేకులతో గుచ్చినారా ॥ ఏపాప ॥

4. ముల్లులతో కిరీటమల్లి—నీ శిరముపై—జల్లాటమున మొత్తిరా=ముళ్లపో
ట్లను శిరముతల్లడిల్లగ స్వామి—సిల్లిపోతివ పగతుకా ॥ ఏపాప ॥

5. పలువిధంబుల శ్రమలు—చెలరేగి అంగ్రేకి—నెలుగెత్తి[2] మొరలిడితివా=
శిలువపై పలుమారు కలుగుచుండెడి బాధ—వలన దాహమునాయెనా
॥ ఏపాప ॥

6. బల్లెమంటగ బాణటు బల్లెమున నీ పక్క—చిల్లిపడ పొడిచినాడా=ఉల్లా
సమున వారలె[3] ల్లనీ యుడికంగ—నెల్లజనులు చూచిరా ॥ ఏపాప ॥

7. కటకటా పాపసంకటము బాపుటకింత—పటువేదనొందినావా=
యెటువంటిదీ ప్రేమ యెటువంటిదీ శాంతి—మాటల వర్ణింతు స్వామీ
॥ ఏపాప ॥

Godavari Delta Mission.

---

117 *Meditation at the Cross.*

సిలువ ధ్యానము.

రా—ముఖారి. తా—ఆది.

ఏమి నేరంబులేక—యీ మరణ స్తంభము—నేల మోయనాయెను—నా

---

[1]కళవరము=తత్తరపాటు. [2]ఎలుగెత్తి=కంఠమెత్తి. [3]ఉల్లాసమువారలై=ఆలవరై.

యేసు—ఎంత ఘోరములాయెను=ఈ మానవులు యోరువ—లేము శ్రైటపు దీయు—నీవేమి నేరము దోచెను ॥ ఏమి ॥

1. మున్ను దీర్ఘదర్శు—లెన్నిన రీతిని—కన్నె కడుపున బుట్టిన—నాయేసు—వన్నె మీరంగ బెరిగిన=చెన్నైన నీ మేను—చెమట బుట్టంగ నీ—కిన్ని కడగండ్లాయెను ॥ ఏమి ॥

2. కన్నతల్లి యుట్టి—కడగండ్లు గాంచిన—కడు పేరితి నోర్తును—నాయేసు—గాంచ నేలను సూలును=నిన్నెరిగినట్టివారు—నీపాట్లు గని యేడ్చు—చున్నార లీవేళను ॥ ఏమి ॥

3. అయ్యగార్లు యూదులంత—నెయ్యంబు దప్పి దైవ—ద్రోహంబు బడిచి ఫూని—నాయేసు—మాయ శక్యంబుగాని=కొయ్య మూపునెత్తి—రయ్య నీకింత భార—మయ్యె వెస జూడజాలను ॥ ఏమి ॥

4. పిల్లలాత్మగాడిదట్లు—ముల్లులతో కిరీట—మల్లి నెత్తిని గొట్టిరి—నాయేసు—పల్లరుపులధిక మాడిరి=ఎల్లవారిలో నిన్ను—ఎంతో గాసించి—మొయి ము మీదెల్ల నుమిసిరి ॥ ఏమి ॥

5. కొరడాలతో నిన్ను—గొట్టి కండ్లకు గంత—గట్టి చేజరిచి వేడ్కను—నాయేసు—అట్టివారి వ్యర్గంచును = విగసభావంబున తాళి — వెక్కిరించుచు నీ—వెంటబడి వచ్చిరేలను ॥ ఏమి ॥

6. ఏలెడివారు నడుమ—మ్రోల వస్త్రంబులను—నేల బరిచిన రీతిగా—నాయేసు—మ్రోల బరిచిరి యట్లుగ=ఏల యీ కోపంబు—లేల నీ మీద కంటు—ఏమి నేరంబు లేదుగ ॥ ఏమి ॥

7. చాలా బాధించి క—పాల స్థలమునకు వచ్చి—నేల బాపిరి కొయ్యను—నాయేసు—జాలి రవ్వంత లేకను=కాలు చేతు లినుప—చీలలతో బిగించ—జిమ్మె రక్తంబు గారెను ॥ ఏమి ॥

8. నీచాత్ముడొకడు విర్ర–వీగి బల్లెంబుతోడ నీ–పక్క బొడిచె
ను–నా యేసు–నీరు నెత్తురు గారెను=ఏచి యున్నట్టి కష్టి[1]–కెట్లు నీ యొ
డలు సైచె–నెంతో చోద్యంబు చూడను ॥ ఏమి ॥

9. నా దేవ నా దేవ–నన్నెందుకు విడిచి–నావంచు మొర బెడితివి–నా
యేసు–నమ్మితివి లోబడితివి=వేదనధికంబాయె–నేదిక్కు లేనట్టు–
యొంటరికగ పడితివి ॥ ఏమి ॥

10. అంధకారము దేశ–మంతట గలిగెను–ఆవరించెను సూర్యుని–నా యే
సు–ఆలయపు తెర చినిగెను=బంధ స్తంభంబులుండి – బహు గొప్ప శబ్ద
ముతో పలికెద వేమిట్లను ॥ ఏమి ॥

11. ఓ తండ్రి నీ చేతి–కొప్పగించుచున్నాను–ఒసరంగ నా యాత్మను–నా
యేసు–అని ప్రాణమును విడెను=ఏ తప్పితంబు లేక–నీ పాటునొందితివి–
ఎంతో వింతై నిల్చెను ॥ ఏమి ॥

12. పాపాత్ములకు పూట–బడినవల్లనే యింత–పరితాప మరణమాయె
ను–నా యేసు–ఎరిగె యనుభవించెను=నా పాప ఫలము నిన్ను–వే పాట్లు
బెట్టి చంప–నోచితివయ్య ప్రేమను ॥ ఏమి ॥

13. ఎంత యమూల్యమైన–దెంత యనంతమైన–దెంత యగాధమైన–
నా యేసు–ఎంతో సుచిత్రమైనది = ఎంతో వింతైన ప్రేమ – పాపాత్ము
లైన మాకు–ఏల కనుపర్చబడ్డది ॥ ఏమి ॥

14. ప్రేమాతిశయుడ నేను–ఏ మాత్రుడను నన్ను–నా మానసమునకింప
ను–నా యేసు–నీ ప్రేమ సారంబు దెలియను=పాపుగాని బ్రోచు–తే
మాధికారి నిన్ను–ఏమంచు వర్ణింతును ॥ ఏమి ॥

Guntur Hymn

[1] కష్టి=దుఃఖము.

HOLY WEEK.

పరిశుద్ధ వారము.

---

118 *O Sacred Head, now wounded.* 7.6.D.

1. గాయంబులతో నిండారు
ఓ శుద్ధ శిరస్సా!
హా! ముండ్ల కోటీరంబు
ధరించు శిరస్సా!
నీ కిప్పు డపకీర్తి
హాస్యంబు గల్గెను.
కన్నా! ఘనంబు కీర్తి
ఎన్నంము గల్గెను.

2. లోకంబా! భీతి నొందుము
సౌందర్య వంతుడా!
ఆ యూదులైన వారు
నీ మోము పైని గ
వారుమ్మి వేసినారు;
నీ నేత్ర కాంతికి
సమాన కాంతి లేదు
కురూపి వైతివి.

3. నీ వోర్చినట్టి బాధ
నా క్రూరబాధగ!
నాదోస మింత బాధ
వహించి నావుగ!
దైవోగ్ర బాధకేను
పాత్రుండ నైతిని,
దృష్టించి నన్ను జూడు
కటాక్షముంచుమి.

4. నే పాపి నైతి గాని
నన్నీవు చేర్చుము,
నీ నిత్యయూటనుండి
మేళ్లన్ని పారును.
నీ నోరు తీపియైన
సుబోధ జెప్పెను.
నీ దివ్యాత్మ, మోక్ష
సుఖంబు లిచ్చెను.

5. నీ పొట్లు చూడ జూడ
నా కెంతో లాభము!
నా బాధయందు నాథ!
నే నిన్ను గాంతును;
నీ సిల్వక్రింద యేసూ!
నా ప్రాణ మిప్పుడు

నీ కియ్య గోరుకొందు;
నా కిది క్షేమము.

6. నా కోస మింత బాధ
సహించి నందుకు
డెందంబునుండి గొప్ప
స్తోత్రంబు లేతును.
నీ నామమందు నేను
విశ్వాసముంతును
నా యంత్యకాలమందు
నాయొద్ద నుండుము.

7. నా యంత్యకాలమందు
నన్నీవు పాయకు
నా మృత్యువపస్థయందు
నాయొద్ద నుండుము.
నా యాత్మ మిగుల బాధ
పొందంగ నప్పుడు
నీ దివ్యపాటుచేత
రక్షించి చేర్చుము.

8. నే చచ్చు కాలమందు
నీ పాట్ల రూపము
నీ ప్రేమచేత జూపు
నా దప్పి తీరను;
విశ్వాస రజ్జుతోను
నిన్ బట్టుకొందును.
ఈలాగు చచ్చువాడు
సంతోష మొందును.

Bernard of Clairvaux

Paul Gerhardt.

119 *O Sacred Head, now wounded.*

గాయములతో నిండియున్న దెబ్బబడ్డ శిరస్సు.

[illegible]

రా—ముఖారి.

వందనం—నీకే—వందనం—పరిశుద్ధ శిరమా—వందనం—నీకే—వందనం॥
వందనం బొనరింతు నీ శ్రీ—యందమగు ఘననామమునకే ॥ వందనం ॥

1. సుందరుడ నీ శిరసు పైకొని—బొందెడు ముండ్ల కిరీటముంచగ—
నెందు జారిన రక్తబిందులు—చిందుచుండెడి గాయములతో—గ్రందెనా—
మోము కుందెనా=యిక నే—నెందుబోదును నిన్ను గొలిచెద—నందముగ
మహిమ ప్రభావా ॥ వందనం ॥

2. భీకరుడ నీయెదుట సర్వ—లోకములు వణకెడు ఘనమ్ముగ—మేకర
మునుమి వేయబడితివి—కారరూపము నొంది కందెను శ్రీకరా—శ్రీసుభా
కరా=నే నీ—ముఖప్రకాశము పొందజేసితి—లోకరుణ భాస్కర తమిం
చుము ॥ వందనం ॥

3. మించు నీముఖలక్షణముల—మంచి తెలివుల రంగు జూడగ—
కొంచెమైనను గనుపడక కృ—శించి దౌడలు కృంగిపోవుట—నెంచగా—
నాలోచించగా=ఆనీ—యంచితపు బలశౌర్యములు హ—రించిపోయెను,
మరణబలమున ॥ వందనం ॥

4. ఘోరయాతనలను భరించితి—వరయుచు నా కొరకు నిర్గౌరా—పరమ,
రక్షక నీపదంబుల—కొరగి ప్రేమ కన్నీరు కరుగ జూచు—భారము—నాదే
నేరము=నే నీ—కారణంబగుటెరుగనా—మార్గము మూర్ఖము యగు
టకే ॥ వందనం ॥

5. నిండుప్రాలును తేనె లొలుకుచు—నుండు నీ మాటలను వినగను—వంచి
పరచిన దేవరక్షణ—గంధముతో గాపరిసి నీవై—యుందుము—కాయుచుం
డుము=నన్నిటు—నిండుగా కృపతో మేపుచు—వందన నీ యందనుం
చుము ॥ వందనం ॥

6. సిలువ యెదుటను నిలువ జేసిటి—నిలిచి నిను ప్రార్థింతు ప్రభు
వా—ఖలులు పెనని నను ద్రోయకుము నీ—వలెనే సొలసిన నిన్ను విడువక—
కొలచెద—నిన్నే కొలచెద=నీతల—బలిమి చాలున వాల్చగనా—యేసు
నీదు చేతులతో బ్రోవవే ॥ వందనం ॥

7. నిన్ను నే గొనియాడుటకు నిప్పు–డున్న భావలు చాల వికని–న్నె
టుల నే నుతియింతునో హో–సన్న రక్షక బ్రోవు–నన్నెదబాయక–
క్షన్ను దజేయకు=నాకొర–కిన్ని బాధలనొందితివి నా–యన్న నా జీవం
బు నీదె ॥ వందనం ॥

8. మరణ దినమున భయము పడి నీ–కొరకెదురు జూతుం గృపతో–
వరమలుండా నావిరోధుని–కరకు శరముల ద్రుంపరా దె–శూరుడా–దేవ
కుమారుడా=యటు నీ–మరణ రూపము గలుగ్గా నా–తరుణమున జూ
పుము యెహోవా ॥ వందనం ॥

R David.

---

120 *Herzliebster Jesu, was hast Du.* 5.6.5.6.5.6.5.

1. నా ప్రాణనాథ!
ఏమి నేరినావు?
నీ కిట్టి యాగ్ర
తీర్పు నిచ్చి రేల?
నీ నేర మెట్టి
దెట్టి దోషముల
బద్ధుండవైతి?

2. హా! కొట్టిరా నిం
దొరదాలతో నా!
హా! నెట్టిరా నీ
ముండ్లకిరీటము!
హా! తిట్టి, గుద్ది,
పిల్వ గొట్టి, చేత
పట్టించినారా!

3. ఈ బాధ లిట్టు
పొందనేల? దేవ!
అయ్యో నా పాప
మే! నిం గొట్ట గాదా!
అయ్యో! యేసూ! నా
తప్పు దీర్ప గాదా!
యి ట్లోర్చియుంటి.

4. ఈ శిక్ష యెంత
వింత! కాపరిట్టు
గొర్రెలకై యిట్టి
పాట్లు నొందినాడు.
న్యాయస్థుడౌ ప్ర
భుండు భృత్యులకై
యప్పంత దీర్చె!

5. ఓహో యగణ్య
ప్రేమయే కదా నిన్,
ఈ హతసాక్ష్య
త్రోవ దెచ్చినది.
నే లోకసంభ్రమందు
నుండ శ్రమల్
నీ వొందినావా!

6. యుగాల నన్ని
టి సన్మహోన్నృపాలా!
నే నెట్లు నా కృ
పన్ జాటింతు జాల!
నే కాన్క నీకు
నీయనా నరుండు
గ్రహింపలేడు.

7. యేసూ! ప్రభుండ!
యచ్చట న్నీంగద్దె.
దరిం గిరీట
ధారుడనై, నీదు
సుభక్త శ్రేణి
తోడ గూడి గాన
స్తుతు లొనర్తున్.

Joh Heermann.

121 *O Lamm Gottes unschuldig.*

స్వరా

1. నిర్దోషి గొఱ్ఱె పిల్ల!
ఘోరంపు సిల్వ పొంది,
నీ శాంతము వర్ధిల్ల
మహావమాన మొంది,
మా కీళ్ళు మోసినావు,
లేకున్న మేళ్ళు రావు,
మాయందు గనికరింపు.

2. నిర్దోషి గొఱ్ఱె పిల్ల!
ఘోరంపు సిల్వ పొంది,
నీ శాంతము వర్ధిల్ల
మహావమాన మొంది,
మా కీళ్ళు మోసినావు.
లేకున్న మేళ్ళు రావు,
మాయందు గనికరింపు.

3. నిర్దోషి గొఱ్ఱె పిల్ల!
ఘోరంపు సిల్వ పొంది,
నీ శాంతము వర్ధిల్ల
మహావమాన మొంది,

మా కీర్పు మోపినావు.
శేమున్న మేళ్ళు రావు.

నీ సమాధానము నిమ్ము.

N. Decius.

122 *Der am Kreuz ist meine Liebe.* 8.7.8.7.7.7.8.8.

1. సిల్వయందు ప్రేలు[1] యేసు
నాదు ప్రాణమిత్రుడు.[2]
పాత నాది శత్రు లిచ్చు
సౌఖ్యమంత మోసము.
వాని నాశ్రయించుట
చావునే భరించుట.
సిల్వయందు ప్రేలు యేసు
నన్ను జేర్చి మోక్ష మిచ్చు.

2. సిల్వయందు ప్రేలు యేసు
నాదు ప్రాణమిత్రుడు.
తన్ను నాకు గాను నిచ్చె,
తెచ్చె సమాధానము.
యేసు మధ్యవర్తి[3]యై,
మాదిరైన వాడును. ॥సిల్వ॥

3. సిల్వయందు ప్రేలు యేసు
నాదు ప్రాణమిత్రుడు.
ఇట్టి వాని దుఃఖ మెచ్చు
నట్లు చేయ నున్నను
యేసు మళ్ళి చంపుదున్
యేసు నెత్రు త్రొక్కుదున్.
॥సిల్వ॥

4. సిల్వయందు ప్రేలు యేసు
నాదు ప్రాణమిత్రుడు.
ఆత్మ! నీకు శాంతి నిచ్చు
యేసు పొందె శిక్షను.
అప్పునంత తీర్చెను,
లెక్క గొట్టివేసెను. ॥సిల్వ॥

5. సిల్వయందు ప్రేలు యేసు
నాదు ప్రాణమిత్రుడు.
శత్రు లొందునట్టి యూసు
త్రుంచి గెల్తు నిక్కము.
ఎదిర్లైన యేసును

[1] ప్రేలు=ప్రేలాడు. [2] ప్రాణమిత్రుడు=ప్రాణముతో సమానమైన స్నేహితుడు. [3] మధ్య వర్తి=మధ్యస్థుడు.

నన్ను బాపజాలదు. ॥సిల్వ॥

6. సిల్వయందు వ్రేలు యేసు
నాదు ప్రాణమిత్రుడు.
చావ, రమ్ము, పారదీసు
చేర్పు నన్ను శీఘ్రము.
అందు నే ముఖాముఖి
గాను జూతు యేసుని. ॥సిల్వ॥

E. Alber.

123 *The Seven Words on the Cross.* 7.6.

I.

"తండ్రీ వీరిని క్షమించుము."

1. మ్రాని మీద వైరి[1]చే
నెన్ని బాధ లొందినన్
వాని నోర్చితి ప్రభో!
ఆలకింపు యేసు.

2. జ్ఞానహీనుడైన నా
యున్న లేని దోషముల్
అన్నియున్ హరింపుము:
ఆలకింపు యేసు.

3. ఎన్ని హింసలబ్బినన్
నిన్ను జూచి శాంతము
నేను పొంద నేర్పుము:
ఆలకింపు యేసు.

II.

"నేడు పరదీసులో నుందువు."

1. యేసు దొంగభీతిని
దీసి పరదీసును
కాసి యిత్తునంటివి:
ఆలకింపు యేసు.

2. దోష బాధచేతను
గాసినొందు[2]మే మటుల్
నీ సునామ మెత్తగా
నాలకింపు యేసు.

3. ఈశ, నీదు సిల్వనా
ఆశతోను జూడగా
నీ శుభంబు మాకునీ:
ఆలకింపు యేసు.

III.

"ఇదిగో నీ కుమారుడు."

1. మర్ణమొందు వేళలో
మర్వకుండ దల్లి నో

[1]వైరి=శత్రువు. [2]గాసినొందు=బాధపడు.

దార్చి యాదరించితి:
ఆలకింపు యేసు.

2. ఘోరమైన బాధచే
మొఱ్ఱ బెట్టు మాకు నీ
సారప్రేమ జూపుము:
ఆలకింపు యేసు.

3. నీ రక్షణ్య సౌఖ్యము
గోరుసట్టి మాకు నీ
వర స్నేహ మీయుమీ:
ఆలకింపు యేసు.

IV.

"చేయి నెందుకు విడిచితివి?"

1. పాపి ఘోరబాధలన్
బాప దండ్రి యేసుకున్
దాప జూపె ముఖమున్:
ఆలకింపు యేసు.

2. గొప్ప యంధకారము,
కప్ప గష్టబాధల
నోపలేక యుండగా
నాలకింపు యేసు.

3. జ్ఞాపకంబు లేనటుల్
చూప దండ్రి తాను బల్
దాపు నుండు నిక్కము:
ఆలకింపు యేసు.

V.

"దప్పిగొనుచున్నాను."

1. యేసు, దాహ బాధచే
కృశియించునట్లు న్వా
కులలంబు గోరుదు:
ఆలకింపు యేసు.

2. నీ సుప్రేమచేతను
మా సుక్షేమసౌఖ్యము
లాశ గోరు మెప్పుడు:
ఆలకింపు యేసు.

3. నీ సువార్త సారము
దాసులైన మేమును
ఆశతో గ్రహింపనీ:
ఆలకింపు యేసు.

VI.

"సమాప్తమాయెను"

1. ఎంత పాపమున్నన
త్యంతమైన ప్రేమచే
అంత దీర్చియుంటివి:
ఆలకింపు యేసు.

2. అంతరంగమందు నే
నెంత శ్రమ నొందినన్
అంత దీర్చి కాయుము:
ఆలకింపు యేసు.

3. కొంతకాలమైన నీ
చెంత జేరి రూఢిగా
గాంతు నీదు కాంతినే:
ఆలకింపు యేసు.

VI.

"నా యాత్మ నప్పగింతును."

1. అన్ని బాధ లొంది సం
పూర్ణ రక్ష నిచ్చి నీ
ప్రాణ మప్పగించితి:
ఆలకింపు యేసు.

2. మరణకాలమందున
నిన్ను నాశ్రయించి మే
మన్ని బాధ లోర్వనీ:
ఆలకింపు యేసు.

3. ఘనయేసు మమ్మును
ప్రాణమందు జావుసన్
మానమండ ప్రోవుము:
ఆలకింపు యేసు.

J. Aberly.

124 *The Seven Words on the Cross.*

క్రీస్తు సిలువమీద పలికిన యేడు మాటలు.

చూడు: "యెరూషలేము కుమార్తెలారా యేడ్వబోకుడి" అను కీర్తన రాగము.

రా— హిందూస్థాని కాపి. తా—రూపకము.

ఆ హా! మహాత్మ హా! శరణ్య! హా! విమోచకా—ద్రోహ రహిత[1]
సంసె నిను నా—దోషమేగదా ॥ యాహా ॥

1. "వీరలను క్షమింపు తండ్రి! నేర రేమియున్"—కోరితిటులు నిన్ను
జంపు—క్రూరజనులకై ॥ యాహా ॥

2. "నీవు నాతో పరదైసున—నేడె యుందువు"—పాపనుండ—యిట్లు
పలికి—పాపి గాచితి ॥ వాహా ॥

[1] ద్రోహరహిత=పాపము లేనివాడా.

3. ‹‹అమ్మా! నీ సుతుడ››టంచు మరి—యమ్మతో బలికి—క్రమ్మర ‹‹నీ—
జనని›› యంచు—కర్త! నుడివితి ‖ వాహా ‖

4. ‹‹నా దేవ దేవ యేమి విడ—నాడితి›› వనుచు—శ్రీదేవ సుత పలికి
తివి శ్రమ—చెప్పశక్యమా ‖ యాహా ‖

5. ‹‹దప్పిగొనుచు—న్నా న››టంచు — జెప్పితివిగద—ఇప్పగిదిని[1]—బాధ
నొంద—నేమి నీవు హా ‖ యాహా ‖

6. శ్రమ ప్రమాదములను గొప్ప—శబ్దమెత్తి హా—‹‹సమాప్తమైన›› దంచు
చెలిపి—సమసితివి[2]గదా ‖ యాహా ‖

7. ‹‹అప్పగింతు దండ్రి నీకు—నాత్మ››నంచును—గొప్ప యార్భా[3]—టంబు
చేసి—కూలిపోయితి ‖ వాహా ‖

125 *When I survey the wondrous Cross.* L. M.

1. ప్రభుండు చచ్చినట్టి యా
విచిత్రదారు చూడగా,
తృణీకరించి సొమ్ములన్
నిరాకరింతు గర్వమున్.

2. ప్రభుండ, నీదు రక్తమే
మతింత చెప్పకొందు, నా
యుహాంపు విద్య సంపదల్
వధింతు నీదు చావుకై.

3. తలంతు గాలు సేతులన్,
ప్రియంబు దుఃఖ మేకమై
స్రవించె[4]నట్లు దుఃఖమున్
ప్రియత్వమేడ గూడెనే?

4. ప్రపంచమందు ముండ్లతో
ప్రకాశమా కిరీటమున్
మరెవ్వరేని పన్నిరే?
ఇదెంత వింత చూడుమీ!

[1] ఇప్పగిదిని=ఈరీతి. [2] సమసితివి=చనిపోతివి. [3] అర్భాటము = ధ్వని. [4] స్రవించె=

5. ప్రపంచమంత నిచ్చినన్
ఇదేమి కాదు వానికిన్;
విచిత్రమైన ప్రేమకున్
మదీయ[1] జీవ మిచ్చెదన్.

Watts.

126 *Jesu, deine tiefe Wunden.*

రాయు: 122.

1. యేసు నాథ నీ క్షతాలు[2]
మర్ణమును దుఃఖము,
నాదు దుఃఖకాలమందు
నాదరం బొసంగును.
కీడు వచ్చునప్పుడు
నేను నీ ప్రయాసము
జ్ఞప్తి చేయుచుండు నెప్డు
పాపమున్ జయించుచుండు.

2. నాదు నాత్మ భోగమందు
సౌఖ్య మొంద గోరగ
నీ శ్రమ ల్దలంప నీయు
మప్డు క్షేమ మొందెద.
ద్వేష మిశ్రితాంబులు[3]
సాతా నేయునప్పుడు
ప్రీతిచేత జయ్య మిమ్ము;
వాడు విడ్చి పారిపోవు.

3. లోకమైతే, భోగమందు
నన్ను నడ్వ జూసగా
పట్టి వేడ్కలన్ని నాదు
చుట్టు జుట్టియుండగ
నీ శ్రమ ల్దలంచుచో
వాని హెచ్చ నీవు పో.
భక్తియందు నిల్వ, చెడ్డ
గూళి గోసివేయ దంత.

4. నేను దుఃఖవార్ధి[4] నుండ
నీ క్షతంబు మాన్పును.
నాదు నాత్మ దాని యండ
జేరి జీవ మొందును
నీదు నాదరంబున
నాదు బాధ వోవుగ
నాదు మృత్యు వీవు పొంది
రక్షణంబు దెచ్చితివి.

[1]మదీయ=నాయొక్క. [2]క్షతాలు=గాయములు. [3]ద్వేషమిశ్రితాంబులు=ద్వేషముతో కూడిన బాణములు. [4]దుఃఖవార్ధి=దుఃఖమను సముద్రము.

5. నిన్ను నేను నమ్ముచుండు
నీవు నా నిరీక్షణ.
నీవు చావు గెల్చినావు;
అద్ది నన్ను మ్రింగునా?
నీకు నాకు నైక్యము
ఉన్న నాకు క్షేమము;
నాకు జీవ వెల్గొసంగి
నన్ను లేపు చావునుండి.

6. ప్రేమ యూటయైన యేసూ?
నాలో వాస ముండుము.
అంత్య పోరునందు నాకు
దుఃఖ బాధ లంటవు
నీలో దాగుకొందును
చేర్చు నాత దేవుడా
నీ క్షతంబులందు దాగ
జయశాలి నౌదు వేగ.

Johann Heermann.

127 *O Welt sieh hier dein Leben.* 7.7.6.7.7.8.

1. లోకంబ! సిల్వ మ్రాని
పై జీవమైన వాని
వధంబు[1] చూడుము.
దివ్యుండు లాఘవమ్ము,[2]
నీ వంపు మరణమ్ము,
సహించి పొందుచుండెను.

2. స్వేదంబు[3] మేన జార
రక్తంబు నేల బార
నున్నాడు చూడుడి.
దురంత శ్రమ యుండి
పవిత్ర హృదినుండి
నిట్టూర్పు లూరుచున్నవి.

3. శరణ్య! యేరు[4] నిన్ను
దండించి యిట్లు ఖిన్ను[5]
నొనర్చి యుందురు?
ఏ కీడు జేసినావు?
మాలాగు పాపి గావు
దుష్కార్య మీ వెరుంగవు.

4. ముష్టి బొట్లు, మంటికి
రేణాత్కారంబునంటికి

[1] వధంబు=చావు. [2] లాఘవము=తక్కువ తనము. [3] స్వేదంబు=చెమట. [4] ఏరు=ఎవరు.
[5] ఖిన్నన్=దుఃఖించువాని.

నా పాపములచే
నీ యాత్మను బాధించు
మహాధి[1] కలిగించు
నష్ట మిచ్చితి నే నే.

5. కరాంఘ్రు[2] లీడ్చి కట్టి
నిత్యాగ్ని, నన్ను బట్టి
త్రోయంగవలెను.
నీ పడ్డ[3] యెల్ల పాట్లు
నీ వొందు నగచాట్లు[4]
నా యాత్మ కగ్గ మగును.

6. అహార్య[5] భాగమైన
నా పాపము నిన్నైన
నశించుకొందువు.
శాపమ్ము నీవై నావు.
ఆశీస్సు[6] నిచ్చినావు.
నీ బాధ నా యుల్లాసము.

7. నాకోస మీవు పూట
పడ్డందుచేత గూట
వధంబు పొందితి.
శిరంబుమీద ముండ్లు,
తను క్షతాళి[7] పుండ్లు,
శాంతాత్మతో సహించితి.

8. నే నీకు నేనిత్తునెంత!
నా జీవకాల మంత
కృతజ్ఞుడ నౌదు.
నాశక్యమైన దెల్ల
నీ సేవయందు జెల్ల
సదా యొనర్చుచుందును.

9. దరిద్రుడైన నేను
విశేష మీయలేను.
ఇదొండు[8] నేయుదు.
వృద్ధుండ నగుదాక
పరమలోకి రాక
నీ బాధ హృది నుంతును.

10. నే నెందు నెందు నున్న
నాకోస మొంది యున్న
నీ హింస జూతును.
పునీత తానయంబు
లకెల్ల దర్పణంబు
నీ శ్రమ నాకు నెప్పుడు.

11. నీ ప్రీతి కాని వాని
నెల్లప్డు నేను మాని
నా శక్తికొలది
దురాశ లీల్గ జేసి

[1]మహాధి=గొప్ప బాధ. [2]కరాంఘ్రులు=కాలు చేతులు. [3]నీపడ్డ=నీవు పొందిన. [4]అగచాట్లు=అవమానము. [5]అహార్య=పర్వతము. [6]ఆశీస్సు=దీవన. [7]క్షతాళి=గాయములు. [8]ఇదొండు=ఇది ఒకటి.

నే నన్ను సిల్వ వేసి
జయింతు నింద్రి యాలిని.

12. నీ వార్తి[1] మూల్గు దారి,
నీ విడ్చు బాష్పవారి,[2]
నా యాత్మ దుదకు
నీ కౌగిట విశ్రాంతి;
నీ సన్నిధాన కాంతి,
నశ్రాంతి[3] మొంద జేయును.

Paul Gerhardt.

128 *O Thou Who through this holy week.* 8.6.8.6.

1. సుదుర్భరోగులన్. సము
ద్ధరింప బాపులన్.
జఘంబు దప్పిపోయిన
జనంబు గోయను.

2. ఈ శుద్ధవారమందున
మాయెల్ల వారికై
మహాశ్రమంబు బొందిన
నా యేసు, రక్షకా!

3. నీ ప్రేమ చేత మాకునై
సహించు నీ వ్యథ.
ఎఱుంగ లేము మా నిక
తుమాత్ర మెందునిన్.

4. శ్రమంబు నొందినాడవు;
జయించినాడవు.
మా కీ వొసర్చు దానికై
మే మే మొసర్తుము.

5. ఓ తండ్రి దేవ! పుత్ర దే
వ! యాత్మ దేవుడా!
మనుష్యులందు, దూతలం
దు, నిన్ను బాడుదుర్.

J. M. Neale.

---

[1] ఆర్తి=దుఃఖముతో. [2] బాష్పవారి=కన్నీళ్ళు. [3] అశ్రాంతము=ఎల్లప్పుడు.

129 *I gave my life for thee.* 6 s.

మరియు గొఱ్ఱెలకొరకు నా ప్రాణము పెట్టుచున్నాను. యోహాను 10. 15.

1. సంపూర్ణ జీవము
నీ కర్పించుటకై
నా ప్రాణ మిస్తిని
నా నెత్రు పోస్తిని
నా ప్రాణ మిస్తిని
నీ వేమి యిస్తివి?

2. కష్టంబు బాధతో
సంవత్సరంబులన్
వెళ్లంగబుచ్చితిన్
నీ రక్షణార్థమై
చావింక బొందితిన్
నీ వేమియొతివి?

3. నా తండ్రి యింటినిన్
సింహాసనంబును
నే విడ్చి వచ్చితిన్
ఆ చావు బొందన్గా
యావత్తు విడ్చితిన్
నీ వేమి చేస్తివి?

4. నా ఘోరచావును
వర్ణింప జాలను
మీ పాపరీతిలో
ప్రేమిస్తి మిమ్ము నే
నిన్నెంతో ప్రేమిస్తిన్
ప్రేమిస్తివా నను?

5. నా యింటినుండియే
సంపూర్ణ రక్షణన్
మన్నింపు మోక్షమున్
నీ కయ్యి దెచ్చితిన్
నే నెన్నో దెచ్చితిన్
నీ వేమి తెస్తివి?

6. నీ వత్సరంబులన్
నీ సౌఖ్యయాసలన్
నీ ప్రాణమంతటిన్
నీ యేసు కీయుము
యావత్తు విడ్వుము
నీ యేసున్ బట్టుము.

F. R. Havergal.

130 *The same night in which He was betrayed.*

రాత్రి భోజన నిర్ణయము.

రా—అసావేరి. తా—ఝంపె.

ఆ యంధకారపు-రేయిలో క్రీస్తు పడు-నాయాసములు దలపరే=
సాయంతనము శిష్య-సమితితో[1] భోజనము-జేయగూర్చున్న ప్రభువు-
భక్తుల కనిరో ॥ నా యంధ ॥

1. ఒకడు మీలో నన్ను-యూద గణముల[2] చేతు-లకు నప్పగింప దల
చెన్-మొక మిచ్చకము ' లుబ్ధ[3]-మూర్ఖుడగు యూదాసు-మొనసె[4] పీడ
నుచు దెలిపి-యిక మిమ్ము గూడి యుం-డక యుండుదనని రొట్టె-విరి
చి స్తోత్రంబు జేసి=ప్రకటంబుగా దీని-భక్షింపుడని పిదప-నొక పాత్ర
నానస్[5] నిచ్చెన్-ద్రాక్షారసము ॥ నా యంధ ॥

2. తన మేని గురుతు రొ-ట్టెను జేసి పాప మో-చనమైన రక్తమునకు-
నొనగంగ ద్రాక్షారస-మును గురుతుగా దెలిపె-నెనయగల కర్త యపు
డు-చనె గెత్సెమను వన-స్థలిలోన శిష్యులను-నునిచి తానొక్క-రుం
డు=మనసు వ్యాకులముచే-తను నిండి యుండగా-ఘనుడు ప్రార్థించె
దంద్రిన్-గాఢముగాను ॥ నా యంధ ॥

3. శ్రమచేత తన శరీ-రమునుండి దిగ జారె-జెమట రక్తపు బొట్లుగా-
నమితమా[6] లోక పా-పము జూచి నిట్టూర్పు-లప్పటప్పటికి బుచ్చి-
క్రమముగా దూత తన-కడకరుగుదెంచి[7] శాం-తిము బల్క జనిన పిద
పం[8]=దమ మనంబుల బో-లు-తమసమున[9] యూద సై-న్యము లేగుదెం
చె[10] నపుడు-గెత్సెమను వనికి ॥ నా యంధ ॥

---

[1] సమితి=సమూహము. [2] గణముల=సమూహముల. [3] మొకమిచ్చకము లుబ్ధ=ముఖస్తుతిచే యు. [4] మొనసె=సిద్ధపడెను. [5] అనస్=త్రాగుటకు. [6] అమితమా=అపరిమితమైన. [7] అరుగుదెంచి=వచ్చి. [8] పిదపన్=పిమ్మట. [9] తమసమున=చీకటిలో. [10] ఏగుదెంచెను=వచ్చెను.

4. వరశాంతి శీల[1] సర్వజ్ఞతలు గల రక్షకుం-డెరిగి తనకున్న ప్రాణ్ము-
పరిపంథి[2] గణముతో-బరికి మీరకోట్-నరయుచున్న రెవనిని-న
రులు నజరేతు యేసను వాని నన దా-నెరిగించె నేనేయని=గురు దీప
శిఖల[3] సో-కు[4] పతంగముల భంగి[5] ధరణిని బడిరి వారల్-దర్ప
ము[6] లణగి ॥ నా యంధ ॥

5. తన శిష్యులను విడువు-డని చెప్పి రిపులచే[7]-దను గాని పట్టువడి
యౌన్-గినిసి[8] పేతురు యూ-కుని గాను కర్ణంబు[9]-దునుమంగ[10] క్రీ
స్తుడప్పుడు-కనికరంబున స్వస్థ-తను జేయు నా విభుని-కరములను విరి
చి కట్టి=వెనుక ముందర జుట్టు-కొని యెరుషలేము పుర-మునకు గొని
పోయిరప్పుడు-రాజువారల ॥ నా యంధ ॥

Ch Purushottam

---

131 *Meditation on the sufferings of Jesus Christ.*

యేసు క్రీస్తు మరణావస్థ ధ్యానము.

రా భైరవి. తా— ఝంప.

1. మనసా యేసు మరణబాధ-లెన్నిపొడవే-తన నెనరు జూడవే-ఆ-
ఘనుని గూడవే=నిను-మనుప జచ్చుటరసి యే-మరకె వేడవే ॥ మనస ॥

2. గెత్సెమను వనంబునందు-జొచ్చె నక్కటా[11]=వాక్కుచ్చి ముందట-
ఆ-హా మృత్యునల్లట[12]=దా-నచ్చికొని నాపాప శ్రమను-బుచ్చుకొనెనిట
॥ మనస ॥

3. రక్తస్వేదముల్క[13] దురితవ్రణము[14] లారెను=ఆసక్తి మీరను-నా-
ముక్తిగోరెను=సద్భక్తిగల్గ నరకాగ్ని-భయము దీరెను ॥ మనస ॥

---

[1]శీల=మంచి స్వభావము. [2]పరిపంథి=శత్రువుల. [3]గురుదీపశిఖల=గొప్పదీపపు జ్వాలలను. [4]సోకు=తగులు [5]పతంగముల భంగి=మిడతలవలె [6]దర్పములు=గర్వములు. [7]రిపులచే=శత్రువులచేత. [8]గినిసి=కోపించి. [9]కర్ణంబు=చెవి. [10]దునుమంగ=కోయగా. [11]నక్కటా=అయ్యో. [12]నల్లట=కష్టము. [13]రక్తస్వేదముల్క=రక్తచెమట కారగా. [14]వ్రణము=పుండు.

4. అల్లటించి[1] నన్ను సంత—రిల్ల[2] జేయనా—తాడిల్లవోయెనా[3]—నా వల్ల నేరమా=నే—నెల్లగక్కమునను సొమ్మ—సిల్లనాయెనా ॥ మనస ॥

5. ఆ నిశీథము[4]నభయశంక — రాయుధాదులు[5]=చే—బూనియూదులు— మా—రేని[6]యోధులు[7] = నిను—ఖూనివానివలెను గట్టి—కొంచబోయిరా ॥ మనస ॥

6. పేరిమి నీ వెంటనున్న—శిష్యులు=నీ—శౌరి[8] చూడగ—మది— తారుమారుగా=ప—వారి కొప్పగించి నిన్ను—బారిపోయిరా ॥ మనస ॥

7. రచ్చశాలయందు నుసిచి—నవ్వఫుచ్చిరా=యొక—పిచ్చివానిగ—తమ— యిచ్చదీరను=నిను—దచ్చన[9] గనుముళ్లపా—తలను పేలిరా ॥ మనస ॥

II భాగము.

8. కిల్లుగ్రచేత నిచ్చి—రేడటంచును[10]=ఆ. కల్లయూదులు—నీ—చెల్ల నిన్నిటుల=రా—జిల్లరా[11] యటంచు గొట్టి—చిన్నఫుచ్చిరే ॥ మనస ॥

9. దిట్టముగను గంత కండ్ల—గట్టినారట=నా—పట్టిగొమ్మను—నే—కొట్టు బాధలా=నిను—గొట్టి రవ్వరనుచు నవ్వ—గొల్లు పెట్టిరా ॥ మనస ॥

10. చేయుబందులతో పీపు—చీరగొట్టిరా=నా—నేగమట్టిగా—పే—సారె గట్టినా=శ—రీరమంత రక్తమయము—గాగయుంచెనా ॥ మనస ॥

11. భాగ్యవాన శిల్వభుజము—వైభరించనా=నా—క్రూరపాపమా — పరి— హారము మొందెనా=తా—ఘోరమును దుష్టులతో — గోడు బొందెను ॥ మనస ॥

12. మొయ్యలేక శిల్వమాను—మూర్ఛపోయెనా=అ— య్యయ్యొ సోలె నా—యే—సయ్య తాలెనా=మా—యయ్యనిం గలంప గాంగా—ఖరి పోయెను ॥ మనస ॥

[1]అల్లటించి=శ్రమపడి. [2]సంతరిల్ల=బాగుగున్నట్లు. [3]శిల్లవోయెనా=కృశించిపోయెనా. [4]నిశీథము=మధ్యరాత్రి. [5]ఆయుధాదులు = ఆయుధములు మొదలైనవి. [6]రేని = అధికారిని. [7]యోధులు=బంటులు. [8]శౌరి=అపద. [9]దచ్చన=హేళనగా. [10]రేడటంచును = రాజనుచు. [11]రాజిల్లరా

13. వగచి[1] వగచి హీనివాడై—మొగము గందెనా=తా—నగడు వొందె
నా—బలు—దిగులు జెందెనా=ఆ—పగరవెట్టు శ్రమల జొక్కి—దగను[2]
గుందెనా[3] ॥ మనస ॥

14. కాలుసేతులను ఘటించి—కాల్వారి మలను—మత్తాళికు నిలను—చం—
డాలులవలెను=ఇనుప—చీలల పాలాయెనా యీ—శిల్వలో పలను ॥మనస॥

III భాగము.

15. దెప్పరముగ దాహమీ—స్థితికి దెచ్చెనా=నా ముప్పు[4] నచ్చెనా[5]—
నీ—తిప్ప తెచ్చెనా=దై—గప్పు వస్త్రములను బాపి—గాసి[6] పుచ్చెనా
॥ మనస ॥

16. గాహ మనగ బుల్లనీరు—ద్రాగనిచ్చిరా—నా ద్రోహ మెచ్చెనే—ని—
న్నో మ్రహరించెనా[7]=ఆ—హాహ యెంత జాలినీది—యీ స్వభావము ॥మనస॥

17. దేవసుతుడవైతే నిపుడే—నీ వహోచ్చిరా=దిగి—రాన మెచ్చెరా—
మము—బ్రోవవచ్చురా=యని—కావరించు నరుల[8] గాచి—నావ చెచ్చెర[9]

18. తనను జంపుచున్న యారుల—గనికరించెనా=తా—నెనరు మించెనా—
దయా—నినుమడించెనా[10]=ఓ—జనక[11] యీ జనుల క్షమింపు—మని స్తుతిం
చెనా ॥ మనస ॥

19. అలసిపోయి నా ప్రభుండు—సొలసి నొందెనా=యీ శిలువనికో సమా—
ఆ—శిలువమీదను=తన—తలను వంచి ముగిసెననుచు—దాను జచ్చెనా
॥ మనస ॥

---

[1] వగచి=దుఃఖించి. [2] దగను=దప్పిక చేత. [3] గుందెనా = క్రుంగెనా. [4] నా ముప్పు= నా దురవస్థ. [5] నచ్చెనా=మనసున నాటెనా. [6] గాసి=బాధ. [7] మ్రహరించెనా=ఎదిరించెనా. [8] కావరించునరుల=క్రొవ్విన మనుష్యులను. [9] చెచ్చెర=దబ్బున. [10] ఇనుమడించెనా=హెచ్చెనా. [11] జనక=తండ్రీ.

20. మరణ మొందు ప్రభుని జూచి-ధరణి వణకెనే=యిది యరయ మానికి-మది-కరిగిపోవదా=గుడి-తెరయు జీలె నాతు నెరాతు-సరణి జిక్కెనే ॥ మనస ॥

21. గర్వముగను నేను ఈ-కలిని[1] జేసిన=నా సర్వపాపము-తా-నిర్వహించెనా=యిది-పర్వతములు చూడలేక - బద్దలాయెనా ॥ మనస ॥

IV భాగము.

22. ఆర్యుడైన క్రీస్తు మరణ-కార్యమును గనన్ = ఔ-దార్యమును వినన్-ఆ-శ్చర్యమై యినన్ =యీ-సూర్యరశ్మి దప్పి తమము-క్షోణి గ్రమ్మెనే ॥ మనస ॥

23. ఉప్పరమున[2] దూతసమితి - యొరలనాయెనే=నా తప్పితంబులు-యీ-చొప్పు నాయెనా=నిను-గ్రిప్పలొందఁ జేసి వధకు-నొప్పగించెనా

24. మరణ మొంది యేసుక్రీస్తు-మహిమ జూడగ=ముం-దుగను వచ్చిన-ఆ-పరమభక్తులు=హా! తిరిగి బ్రతికి యొరుసలేం-పురము జొచ్చిరే ॥ మనస ॥

25. ఒక్క దుష్టు డీటెబూని-కక్కసంబున=నా-యక్కరంబుకో[3]-ఆ-రక్కసయ్యను=తన-పక్క నాటగానె గుండె-వ్రక్కలాయెను ॥ మనస ॥

26. వంచకమున నిన్ను హిం-సించు క్రూరుల=నో క-యించుచు క్షమను-కో-రుచుకొనవదే=యిది-యెంచియెంచి చూడ నీకు-నెంత ప్రేమయా ॥ మనస ॥

[1]కలిని=కలియుగమున. [2]ఉప్పరమున=ఆకాశమున. [3]అక్కరంబుకో=అక్కరకొరకే.

27. ఎంచి తృతీయ దినము మృతి జయించి లేచెనే=తన పంచ క్షత
ములన్[1] పరీక్షించి చూడవే=వేడ్కొంచి తామసట్లు విస్మయించి
నమ్మవే ॥ మనస ॥

M Samuel

132 *The wonderful Cross.*

ఆశ్చర్యకరమైన సిలువ.

రా—పున్నాగతోడి. తా—త్రిపుట.

ఏమాశ్చర్యము ప్రియులారా—క్రీస్తు మరణము—ప్రేమ జూడరె మన
సార=నా మహాత్ముడు మరణమగు రీతి గనుగొన్న—సామాన్యమగు
నొక్క—జనుని చందము గాదు=ఈ మహిని గల పాపి జీవులపై మ
హా కృప జూచి నిత్య—క్షేమ మొసగడు కొరకు బలి శ్రమ—చే మృ
తుండైనాడు స్వేచ్ఛను ॥ ఏమాశ్చర్యము ॥

1. కొండలవలె భారమై—లోక పాపములు—దండింపబడె ఘోరమై=
నిండు భారము క్రింద—నిలుచు నా వేళను—గుండె దిగులున తనువు—
నిండె రక్తపు చెమట=దండియగు దుఃఖములతో నా—తండ్రి యీ పా
త్రమును నా కడ—నుండి తొలగించుటకు మనసై—యుండినను జేయుు
మని వేడెను ॥ ఏమాశ్చర్యము ॥

2. కడు దుర్మార్గులచేతను—క్రీస్తుడు పట్టు—పడె దానంతట తాను=కెడు
గులెందరు నింద—జేసి మోముపై నుమిసి[2]—వడముళ్లతో నల్లబడిన కిరీ
టము=లడయు[3] కొదల[4] బెట్టి కరముల—నడుగులను సిలువ నిడి మేకులు—
దొడిపి[5] ప్రక్కను రక్త జలములు—దొరుగ[6] గుంతము[7] గ్రుచ్చిరహహా
॥ ఏమాశ్చర్యము ॥

---

[1]ఆయిదు గాయములు. [2]ఉమ్మివేసి. [3]ఆలస్యముచేయక. [4]తలమీద. [5]గ్రుచ్చి. [6]దొర్లునట్లు. [7]ఈటె.

3. ఇరుపార్శ్వములను[1] నిద్దరి—దొంగల నునిచి—మరణావస్థల బెట్టిరి—నిర పరాధి ప్రభువు—దురితాత్ము లొనరించు—తిరుచు బాధల నోర్చి—మరి వారి కరుణించి—తెలియక రేమి యొనర్తురో యీ—దురిత జీవుల వీరి నో హో—పరమ జనక[2] క్షమింపుమని తన—యరుల[3]కొరకై వేడుకొనిరి ॥ నేమాశ్చర్యము ॥

Ch. Purushottam

133 *Meditation at the Cross.*

సిలువ దగ్గర ధ్యానించుట.

రా—ముఖారి. తా—త్రిపుట.

చూడరే—క్రీస్తుని జూడరే—నా సఖులారా[4]—చూడరే—క్రీస్తుని జూడ రే—చూడరె నా ముక్తి నాథుడు—నేడు ఏ దశ[5] గూడినాడో ॥చూడరే॥

1. మింటికిని నాకాశమునకును—మధ్యమున వ్రేలాడుచుండగ — నంటు గొట్టగ సిలువ మ్రాని—కప్పగించుటకొరకు నిన్ను—గాంచెనా—యిది మ ది నెంచెనా—హా నా—కంట నే నిటువంటి యాపద—గంటి ప్రాణము లుండు నే యిక ॥ చూడరే ॥

2. ఊటగా రక్తంబు జారు—చుండ బల్లెపు ప్రక్క పోటు—మాటి మాటికి జూడ దుఃఖము—మరలు నే[6] తలమీద ముళ్లకి—రీటమా—యితనికి వాట మా[7]—యూదులు—మోటులై బాహాటమున నీ—పాటులను గాటముగ[8] జేసిరి ॥ చూడరే ॥

3. మించి పొంతి పిలాతు సత్యము—కించుకైన[9] దలంప కక్కట—వం

---

[1]ఇరుప్రక్కల. [2]తండ్రి. [3]శత్రువుల. [4]స్నేహితులారా. [5]ఏ స్థితి. [6]పొర్లునా. [7]తగునా. [8]గాఢముగ. [9]కొంచెమైనను.

వచనము[1] గొట్టించి యూదుల—మంచితనమే కోరి యప్ప—గించెనా—మేలు
గణించెనా=యితని—గాంచి గాంచి భక్తులెట్లు స—హింతురో పరికించి[2]
మీరిది ॥ చూడరే ॥

Ch Purushottam

134 *A Meditation on Christ's sufferings.*

క్రీస్తుయొక్క శ్రమలను ధ్యానించుట.

రా—ఆనందభైరవి. తా—ఖండజాతిఛాపు.

రాజులకు రాజైన యీ—మన విభుని—బూజ సేయుటకు రండి=ఈ
జయశాలికన్న—మన కింక—రాజెవ్వరును లేరని ॥ రాజులకు ॥

1. కరుణ గల సోదరుండై—ఈయన—నరగణి క్షేమించెనయ్యా=తిరముగా
నమ్ముకొనిన—మీ కొసగు—బరలోక రాజ్యమ్మును ॥ రాజులకు ॥

2. నక్కలకు బొరియలుండె—నాకాశ—పక్షులకు గూళ్ళుండెను = ఒ
క్కింత స్థలమైనను—మన విభుని—కెక్కడ లేకుండెను ॥ రాజులకు ॥

3. కరమునందొక్క రెల్లు—ఘనుడకను—దిరముగా నునిచి వారల్=ధరణీ
పతి శ్రేష్ఠుడా—నీకు ఘనుడు—దండ మనుచును మ్రొక్కిరి ॥ రాజులకు ॥

4. అపహాసములు సేయుచు—నాయన—యాననముపై నుమియుచు =
కృప మాలిన సైనికు—లందరు—నెపము లెంచుచు గొట్టిరి ॥ రాజులకు ॥

5. ఇట్టి శ్రమలను బొందిన—రక్షకుని—బట్టువిడలక నమ్మిన=నట్టివాసము-
నొసఁడను—పరలోక—పట్టణంబున జేర్చును ॥ రాజులకు ॥

6. శక్తిగల రక్షకుండై—మన కొరకు—ముక్తి సిద్ధము జేసెను=భక్తితో
ప్రార్థించిన—మన కొసగు—రక్తితో నా ముక్తిని ॥ రాజులకు ॥

---

[1] మోసముచేత [2] ఆలోచించి [3] నక్కుడు.

7. త్వరపడి రండి రండి—యీ పరమ—గురుని యొద్దకు మీరలు=దరికి
చేరిన వారిని—నీ ప్రభువు—దరుమ డెన్నడును దూరము ॥ గాఢముగను ॥

S James

135 *Christ loved and desired.*

క్రీస్తు నెడల ప్రేమాసక్తులు.

రా—ధన్యాసి. తా—ఆది.

నా యన్న రాగదె—ఓ యేసు తండ్రి—నా యన్న రాగదె=నా ప్రాణ ధనము[1]—నా పట్టుకొమ్మ[2]—నా ముద్దు మూట[3]—నా ముక్తి బాట[4] ॥ నా యన్న రాగదె ॥

నా యన్న సిలువలో నీ—వాయాసపడిన నాటి—నీ యంఘ్రియుగ ముల్ విడుదు—నా యాశ దీర జూతు ॥ నా యన్న రాగదె ॥

1. ఒక తోట లోపట—నాడు నీవు పడిన—సకల శ్రమ నిచ్చోట=నిక టమై[6] యున్నట్టుగా—నిట్టూర్పులతో దలంతు—నకట[7] నా గాతి గుండె—శకలంబై[8] పోవునట్లు ॥ నా యన్న రాగదె ॥

2. పరమాశ్చర్యము గాదా—ఈలాటి ప్రేమ—ధరణిలో నున్నదా=చురుకౌ ముల్లుల పోట్లకు నీ—శిరము నా వంటి నీచ—ఘోరుగు కొరకం దిచ్చెదు నీ—కరుణన్ దర్శింతు నేడు ॥ నా యన్న రాగదె ॥

3. ఇచ్చక[9] మిది గాదు—మిగుల దలపోయ—ముచ్చట[10] దీరదు=అచ్చి వచ్చిన నా—యవతారమ నీ ప్రక్క—గుచ్చు గాయము లోపల నే—జొచ్చి నీ ప్రేమ జూతు ॥ నా యన్న రాగదె ॥

[1]ప్రాణమునకు నిలువ. [2]ఆధారము. [3]ప్రియమైనవాడా. [4]మోక్షమార్గము. [5]రెండు పాదములు. [6]సమీపము. [7]అయ్యో. [8]ముక్క. [9]ముఖస్తుతి. [10]ప్రేమ.

4. తలవంచి సిగ్గున—నే జేయు నేర—ముల నెంతు నాలోన=బల్లుమారు
నీ గాయముల—గెలికి నిన్ శ్రమ పరచు నా—ఖల[1] దోషములకై యి
ప్పుడు—విలపించి[2] వేడుకొందు ॥ నా యన్న గాకేద ॥

Ch. Purushottam.

136 *Meditation on Christ's sufferings and death.*

క్రీస్తు మరణ ప్రయాస ధ్యానము.

రా—ముఖారి. తా—అట.

ఐదు గాయము లొందినావా—నాకొర—కైదు గాయము లొంద.
నావా=ఐదు గాయముల నా—యాత్మ దలంప నా—కానందము వచ్చినదే—
నీ—వైదీగ నాకంటి—నుద్యల పాల్గొని—మరణ మొందితివి గదే ॥ఐదు॥

1. గాఢమైన నీ శరీర రక్త మిల—ధారయై కారినగా—నా—నేరమా యా
య్యాది—భారమై నీపైని—ఘోరమై యొరిగినదా ॥ ఐదు ॥

2. అందమౌ నీ తనువు—నందు రక్త స్వేద—బిందువులై గారెనే—యీ—
దంద మూహింప నా—డెందము భీతిచే—గొందలమై తారెనె ॥ ఐదు ॥

3. ఎల్లపాపము మోయు—నట్టి దేవుని గొఱ్ఱె—పిల్లవు నీవే గదా—నా—
వల్లనా నీ కింత—యల్లాట గుట్టె నే—చెల్లకాలము దెందము ॥ ఐదు ॥

4. ఘోర మౌ దుష్టి దుష్పాపముల గావ నీ—ప్రాణ మర్పించితివా—యీ—
సంగతి జూడ నీ సాహస మింక నే—భంగి నీ ప్రీతి మరువ ॥ ఐదు ॥

5. ఆయాసమైన నీ—యాపద లెల్ల నే—నాలోచింపగ నాత్మలో—నెడ—
బాయక తద్దివ్య—పాదసరోజము—భాసిల్లు నా యాత్మలో. ॥ ఐదు ॥

[1]దుష్టమైన. [2]ఏడ్చి.

6. తల్లికైన మరి తండ్రికైన నన్న—దమ్ములకైన లేదే—కన్న—పిల్లలకైన నీ— ప్రేమ బోల్చుదమన్న—పృథ్విలో గానరాదే ॥ ఐదు ॥

7. ఈ ప్రీతి నీ యోర్మి నీ మహత్వం బిల—నెవ్వ రూహింతురాగిన్— ఓ—హో ప్రభువా తెద్ద—సౌత్కృ టు గంభీర్య—మూహింప నీకే తగున్ ॥ ఐదు ॥

Guntur Hymnal.

137 *Saviour, when in dust to Thee.* 7s. D.

1. రక్షకా, నిన్ మ్రొక్కుచు
ధూళి గూలియుండఁగ,
పాపచింత నేడ్చు మా
కన్ను లెత్తి నింగికి
జాలనఘ, నార్యుకై
నీవు పడ్డ వేదనన్
బట్టి, గద్దెనుండి మా
తీవ్ర విటని విన్నము.

2. నీ యనాథ బాల్యమున్
నీ యిబ్బంది దుఃఖమున్,
ఘోరకాననంబున
నీదు భూరి కష్టమున్,
శోధకుని పోరు
శక్తి మర్మ కాలమున్
బట్టి, కరుణింపు; మా
తీవ్ర విటని విన్నము.

3. నీ నిరాశ కాలమున్,
ప్రార్థనా ప్రవేదనన్,
సిల్వ, చీల, ముల్లు, దు
ష్టిల్లు నీకై హాస్యమున్,
నీదు యాగ మప్పుడు
నింగినున్న చీకటిన్
బట్టి, మొర లివ్వని, మా
తీవ్ర విటని విన్నము.

4. నీదు చావు మూల్గులన్
నీ సమాధి రాతిని
లేచు దేవు నాపన
శక్తమౌ సమాధిని

బట్టి, భూమినుండి వెం
డియుం నింగి కెక్కగ
కర్తుడా! నిస్వేదు మా
తీవ్ర కీటని న్విను.

Sir Robert Grant.

138 *Son of God, to Thee I cry.* 7s. 6 lines.

1. నీదు దివ్య జన్మపు
మర్మము నిమిత్తము
మమ్ము కరుణించి నీ
దర్శనంబు నీయుమీ,
యేసూ, నరపుత్రుడా!
ఈ మా మొర వినుమా.

2. చావుమీద నొందిన
జయము నిమిత్తము
మమ్ము కరుణించి నీ
దర్శనంబు నీయుమీ,
జీవ కర్తా, రక్షకా!
ఈ మా మొర వినుమా.

3. మాకై చిందియున్న నీ
రక్తము నిమిత్తము
మమ్ము కరుణించి నీ
దర్శనంబు నీయుమీ;
దేవ గొర్రె పిల్లా! మా
మొర నాలకించుమా.

4. మా మనస్సు ప్రేమతో
పూర్తిగా నింపుము.
నీదు దివ్య కీర్తము
మేము చేర చేర్పవీ;
మహిమ స్వామీ, మా
మొర నాలకించుమా.

Richard Mant

139 *Rest of the weary, Thou.* 6.6.11. D.

ఉత్తరు ముందు పాయాంత్రము.

1. ప్రయాస మొంద మా
విరామమా ప్రభూ!
సమాధి నీవ విశ్రమింపనయ్యో;
ఇదెంత వింత హా!

లోకంపు నాథుడే
చావొందె నంచు నాత్మ గుం
డు చాల.

2. జీవంపు జీవమా!
శ్రమంబు దీరగా
నిన్నంధకార గోరి బూడ్చిరావా!
నరాళి రక్షణా
క్షమా శిలా! నినున్
ధరంపు రాయి తాను గప్పె గాదె

3. జీవంపు పాలకా!
సమాధినుండి నన్
లేపంగ వత్తువం చెరుంగుదాను.
భయంపు గోరికిన్
ఇకేల జంకుదున్?
కదల్ప దేది నిన్ను నమ్మి నా
త్మన్.

4. సమాధి నా కికన్
విరామ గేహమా;
నీ చావుచే బలంబు నొంది
యుంట,
గాఢాంధకారమా
మృతీ! సమాధి! నీ
జయం బికేది యంచు ధిక్క
రింతు.

5. మాంసంబు మాత్రమే
హరించు గోతినిన్
అదైన గొంతకాలమే. ధరించి
ప్రకాశవస్త్రముల్
శరీరమున్ దుదన్
సమాధి ధిక్కరించి యేగుదెంచు.

6. నా యేసు రక్షకా!
దినంబు ప్రార్థనా
ఏల నెల్లంగాచుండె సాయ
మిమ్మా!
అఘోరమైన స
మృతిన్ స్మరింతు నే
నదే భయంబు దీర్చు చావు గా
గన్.

Solomon Frank.

EASTER.

ఈసరు.

140. *Christ the Lord is risen to-day.* 7 s.

1. క్రీస్తు నేడు లేచెను;
స్వర్గ దూత సంఘమా,
భూమి యాకసంబులన్
పాడు మిందుచేతను.

2. మోక్ష మిచ్చు నాథుడు
యుద్ధమాడి గెల్చెను;
భాస్కరోప రాగము
చీకటు లంతించెను.

3. బండ, ముద్ర, కావలి
యన్ని వ్యర్థమాయెను.
యేసు నరకంబును
గెల్చి ముక్తి దెచ్చెను.

4. క్రీస్తు మళ్ళి లేచెను;
చావు ముల్లి కెక్కడ?
ఎల్లవారి బ్రోచును;
మృత్యు జయ మెక్కడ?

5. యేసు నిల్చు చోటికి
వెంబడించి పోదుము;
క్రీస్తుబోలె సిల్వయు,
గోయి, ముక్తి గల్గును.

6. భూమి యాకసంబును
నీకొసగు స్తోత్రము.
యేసు, మృత్యునాశకా,
నీకు నా జయం బహో!

C Wesley.

141 *O du frohliche, o du selige.* Sicilian Hymn.

1 సౌఖ్యానందము
నిచ్చుకందము:
ఈసర్ కాలము వచ్చెను.
లోకబంధమోచను
డైన క్రీస్తు లేచెను.
క్రైస్తవ సంఘంబ,

సంతసింపుడు.

2. సౌఖ్యానందము
లిచ్చుకందము:
ఈస్టర్ కాలము వచ్చెను.
చావు ముల్లు ద్రుంచెను,
జీవము న్గడించెను.
క్రైస్తవ సంఘంబ,
సంతసింపుము.

3. సౌఖ్యానందము
లిచ్చుకందము:
ఈస్టర్ కాలము వచ్చెను.
శక్తి యుబ్బ నందము,
క్రీస్తు తోడ నుందము.
క్రైస్తవ సంఘంబ,
సంతసింపుము.

John Falk.

142 *Come, ye faithful, raise the strain.* *7.6. Trochaic.*

1. భక్తులార పాడుడీ
గెల్పు కీర్తనాళి:
దుఃఖ మాపి హర్షము
దేవు డిచ్చినాడు.
నేడు పుష్పకాలము:
క్రీస్తు గోయి చీల్చి,
సూర్యుబోలి లేచెను
చావు నిద్రనుండి.

2. పోయె యేసు కాంతిచే
కీడు చీక టెల్ల;
గావ యేసు పొందును
నిత్య వందనంబు.
చావుశక్తి, చీకటి
యున్న గోతిరాయి,
కాయుమూక, ముద్రయు
క్రీస్తు నాపకయ్యె.

3. నేడు శిష్యులందున
నిల్చి మర్త్య తెల్వి
కందరాని శాంతిని
నిచ్చువాడ వీవె.
భక్తులార పాడుడీ
గెల్పు కీర్తనాళి:
దుఃఖ మాపి హర్షము
దేవు డిచ్చినాడు.

John of Damascus.

143 *Come, ye faithful, raise the strain.*

రండు! విశ్వాసులారా! రండు విజయము సూచించు—చుండెడు సం
తోషంబును గల్గి—మెండుగ నెత్తుడి రాగముల్ = నింపె హర్షము మనకు—
నియమించె దేవుడు; విజయం, విజయం, విజయం! విజయం! విజయం!

1. నేటి దివస మన్ని యాత్మలకును—నీటుగ వసంత ఋతు వగును—వాటము
గ చెరసాలను గెలిచె—వరుసగ మూన్నాళ్ళ్ నిద్రించి=సూటిగ లేచెన్—
యేసు—సూర్యునివలెన్ ॥విజయం॥

2. కన్న కన్న కానని చీకటి—కాలము క్రీస్తుని కాంతిచే—ఇన్నాళ్ళకు
శీఘ్రముగా బోవు—చున్నది; శ్రీ యేసుని=కన్నాళ్ళకు కానని—మన—సన్ను
తుల్ భువిన్ ॥విజయం॥

3. బలమగు మరణ ద్వారబంధ—ములు నిన్ బట్టకపోయెను;—వెలుతురులేని
సమాధి గుమ్మ—ములు నిన్నాపకపోయెను=గెలుపవాయెను—కా—వలి
యు ముద్రయు ॥విజయం॥

4. పన్నిద్దరిలోపల నీ వేళ—సన్నుతిముగ నీవు నిలిచి—యున్నావు; మాన
వుల తెలివి—కెన్నడైన నందని = ఔన్నత్య కాంతిని—అనుగ్రహింతువు॥
విజయం॥

John of Damascus

144 *He is risen; He is risen.* 8.7. 6 lines.

1. లేచె క్రీస్తు, లేచినాడు;
చాటుడీ ముదంబుతో;
మూడు నాళ్ళు ఉండి, బంది
గంబు ప్రక్కలించెను.

మృత్యు వోడె; క్రీస్తు గెల్చె;
భక్తు లుల్లసిల్లుతఁ.

2. తెల్వి లేక పాపచేష్ట
లెన్నో చేసి, దుఃఖముల్
బొందు వారి కీస్తరయ్యె;
నక్క మూడ్చు పాపమున్
యేసు నాశకించును
గెల్చె నంచు దెల్పుడి.

3. భూమిహర్షమొందె నండి;
పాడుడీ జయస్తుతుల్.
క్రీస్తు వెండి లేచునాడు
మోదమే. విషాదమా?
తూర్పు తేజరిల్లుచున్న
దంత కన్నుఁ డీక్షగా.

4. లేచె క్రీస్తు, లేచినాడు;
మింటి తల్పు తీసెను.
పాపకారకుం గొలంగ,
శుద్ధులైన వారము.
ఈ స్వర్గ కాంతికన్న గొప్ప
వెల్గు కల్గునే మే.

C. F Alexander

145 *Angels, roll the rock away.* *7.7.7.7.8.7.*

1. దూతలారా, తీయుడీ!
బండ నో చావా! నీ బల్ .
నేటి కిఁదు; యేసు సమ
గ్రస్తుండై లేచె నూదుము.
హాల్లెలూయా! హాల్లెలూయా!
క్రీస్తు నేడు లేచెను.

2. దూతలారా, క్రీస్తు
నిత్యస్తుతుల్ పాడుడి.
భూదిగాంతము స్వనున్
మోదనిగాయు నీ ధ్వనిన్.
హాల్లెలూయా! హాల్లెలూయా!
క్రీస్తు నేడు లేచెను.

3. మింటి మేఘమా, పాడు!
మోక్షుడే పేరు కీర్తుల్
భూమి, కింక మెత్తి
సంఘ పాటల్ పాడుమా.
హాల్లెలూయా! హాల్లెలూయా!
క్రీస్తు నేడు లేచెను.

Thomas Scott.

146 Christ is risen! Hallelujah! P. M.

1. క్రీస్తు లేచె! హల్లెలూయా!
లేచె జయశీలుడు!
స్తోత్రమైన హల్లెలూయా!
క్రీస్తు మళ్ళి లేచెను.
మాంచి మళ్ళి తన కాంతి
హృదుల్ కొల్చు నాయకున్
చింత వీడి సంతసాన
వంగి క్రీస్తు నెదుట.

క్రీస్తు లేచె! హల్లెలూయా!
లేచె జయశీలుడు!
స్తోత్రమైన హల్లెలూయా!
క్రీస్తు మళ్ళి లేచెను.

2. క్రీస్తు లేచె! మండలంబు
చింత యంత తీరెను;
హర్ష ధ్వానగ మొప్ప గీతి
మళ్ళి జీవ మొందెను.
చావు నరకాలు మ్రొక్కి
గుంత గెల్ల గొల్లను
పొట్లు మట్టు కాంతిగూడ
లేచె నిపు డూరుకు. ||ప||

3. క్రీస్తు లేచె, నాటి వంత
యంత యంత మొందెను;
నేడు గొప్ప హర్షమాయె,
క్రీస్తు లేచినందునన్.
కుష్ఠ భూసమాధి తోలి
పంటను గల్గించెను;
ఈల్లి నన్ సజీవుడాయె
బోలు మళ్ళి కన్పడెన్.

4. క్రీస్తు లేచె! నింక చావు,
నా కాల భయము
లేదే లేదు; క్రీస్తునందు
నన్ను గొప్ప నాదము.
మా భయాలన్ని పోయి
శంక నిగ్రహంబాయె;
నేడు ఘనయుక్తానంద
పండు గాచరింతము. ||ప||

John S. B. Monsell.

147 The Resurrection of Christ.

క్రీస్తు పునరుత్థానము.

రా—మారువా. తా—త్రిపుట.

విజయంబు విజయంబు విజయంబు మా యేసు—నిజమే మృత్యువు గెల్చి నేడు వేంచేసె=యజమానుడెల్ల ప్రయాసము లేక పాప—స్వజనుల రక్షింప సమసె[1] సిలువమీద ॥విజయంబు॥

1. విజయంబు విజయంబు విజయంబు మానవుల—వృజిన నివృత్తి[2] విభు డొనరింపన్=గుజనులచే నతడు క్రూర మరణము నొంది—విజిత[3] మృత్యువునుండి విజయుండై వేంచేసె ॥విజయంబు॥
2. విజయంబు విజయంబు విజయంబు మా యేసు—భువిమీదను మా యీ బరిపాలనంబు=కుజము[4] మీదను ప్రాణత్యజనము చేసెను—ధ్వంసము చేయుచు సిల్వ పాప మోడింతము ॥విజయంబు॥
3. విజయంబు విజయంబు విజయంబికను మా కి—పజయము కాకుండ ప్రభు యేసు క్రీస్తు=సుజనత్వమున వైరి వ్రజము[5] గెల్వగ జేసి—నిజముగ బరలోక నిలయంబులో నిల్పు ॥విజయంబు॥
4. విజయంబు విజయంబు విజయంబనెడి పాట—నీ శక్తితో మనము నేర్చిన బాడి=భజియించుదము భూ నభము తాను పాలించు—నమిత జీవ ప్రదు డమరత్వ మిడు మనకు ॥విజయంబు॥

T Spencer.

148 Hallelujah! Hallelujah! 8. 7. D.

1. హల్లెలూయ! హల్లెలూయ! | హృదులెల్లు లెత్తుడి;

[1] మృతినొందెను. [2] పాపపరిహారము. [3] జయింపబడిన. [4] చెట్టు. [5] సమూహము.

హర్ష కీర్తన పాడుడి,
దేవుని స్తుతింపుడి.
సిల్వపైన యాగమైన
యేసు క్రీస్తు, పుణ్యుడౌ
దివ్యరాజు చావు నొంది,
చావు జంపి లేచెను.

2. ఈ సదీస్త రుదయాన
కట్లు లూడె; గ్గెను.
దివ్య నిత్యజీవనము,
క్రీస్తు మృత్యుజయము.
తజ్ఞయాన మనమును
గొప్ప సాహసింతము;
శత్రునగు శ్మానమున
క్రీస్తుతోడ లేతము.

3. క్రీస్తు లేచె; లేచినాము.
మోక్షపేర్మి, పరస్థు,
నీదు మోము కాంతి కాంతి
కుమ్మరింపు మా పయి.
అష్ట మోక్ష దీక్ష గల్గి,
భూమిపైని ఫలింతుము;
కూర్మి మమ్ము నడ్పి, గక్షి
తంబు గల్గు నీ కడ.

C Wordsworth.

149 *Jesus lives! no longer now.*

[illegible]

రా—ఆనంద భైరవి. తా—ఆట.

యేసు జీవించుచున్నాడు—గాన—యేసుతో నేను జీవించుచున్నాను॥ యేసు॥

1. మరణమా భయములేదికను—యేసు—మరణమొందిన నన్ను దిరిగి బ్రతికించి—కరుణతో నను మహిమపరచి—తుదకు=పరమభాగ్యము నిచ్చుననుచు నమ్మెదును ॥యేసు॥

2. సకలాధికార మాయనదే—నే నీ—సర్వలోకాధికారితోడ బ్రతికి—ప్రకటితంబుగ పాలించెదను—ఎపుడు=ప్రభువు వాగ్దానమిది నెరవేరు నిజము॥ యేసు॥

3. ఇపుడు సందేహించువాడు—దైవ—నిపుణాలు జెరిపి తా—నపరాధి యగు
ను—అపరాధి మారుమనసొంది—రాగ=కృప జూపి దేవుడాతని ద్రోయ
డెపుడు ॥యేసు॥

4. నాదె యాయన రక్తంబు—తనదె—నాదు జీవనమంతయును శాశ్వతం
బు—పొందుకొను శుద్ధ హృదయంబు—నిచ్చు=బల్దురాశల నెదిరింతు. సత్యం
బు ॥యేసు॥

5. ధీరుండౌ ప్రభు క్రీస్తునుండీ—నన్ను—వేరుచేయగ నేర వే శక్తులైన—చోరు
లైనను బాధలైన—రాగ=నోరిమితో నిల్వ నిదు యేసు బలము ॥యేసు॥

6. చావు నా జీవంబునకును—ద్వార—మై వెల్గి యాదరణ జూపు నెట్టన
గా—చావుస్థితిలో నుండునపుడు—నేను=నా విశ్వాసముతో నా నాథుని
గెల్తున్ ॥యేసు॥

C. F Gellert.

150 *He liveth for ever.*

[illegible]

రా—[illegible] తా—ఆది.

హల్లెలూయ యని పాడుడీ—సమాధిపై—వెలుగే మును పరికింపుడీ=కల
డు యేసు సజీవుడయి, లే—ఖనముగ నగ వేరెను—కళిమి మోదము గలు
గ, దివి నుతి. సలుప మహిమను నచ్చును ॥హల్లెలూయ॥

1. హల్లెలూయ యనిపాడుడీ—ఈనగ లోక—గిరిగె రక్షణ నాడుడీ=శిలకోలం
గెను, ముద్ర పీడె, కావలి సమూహము దేవుని—బలిమికాగక పారిపో
యెను—గలిబిలాందెను నరకము ॥హల్లెలూయ॥

2. హల్లెలూయ యని పాడుడీ—చీకటి పైన—వెలుగే జయ మొందుచుండీ=

ఇలను మృత్యువు గూలెఁ; బ్రతికెఁగ—నల విశ్వాసము మరలను—బలనిరీక్షణ
మనకు కలిగెను—ప్రతిహృదయమును బలపడెన్ ॥హాలెలూయ॥

3. హాలెలూయ యని పాడుడీ—దుఃఖించు నో—కేలుకులారా వినుడీ=
శోకయుకుండక మీర లటులిటు—చూచుచుండుట యెవరిని?—ఫలము లేదిక
బ్రతుకు యేసు—ప్రభుని వెదకుట మృతులలో ॥ హాలెలూయ ॥

4. హాలెలూయ యని పాడుడీ—యేసు ప్రభుని—వలననే గలిగె గనుడీ=ఇ
లయందు బరమును సఖ్యపడియెను—కలిగె మోక్షము చావుచే—సిలువచింతలు
మాని, పొందుడీ—కలకలంబుగ మోదము ॥హాలెలూయ॥

5. హాలెలూయ యని పాడుడీ—మీ భూరిశంక—లెల్ల తీరె మది నమ్ముడీ=
[illegible]—చిహ్న మందా! — ప్రభుని చెంతను మరలుము — కలిగి
జీవము మిమ్ము నాయన—కరుణతో నడుపును సదా ॥ హాలెలూయ ॥

6. హాలెలూయ యని పాడుడీ—సంఘము సదా—నిలిచి యుండును సు
నుండీ=పలు తెరంగుల [illegible] [illegible]—బాధ లెన్నియు గలిగినన్—దోలగ
[illegible] నల్ని యున్[illegible]—[illegible] వర్ధిలుచుండును ॥ హాలెలూయ ॥

7. హాలెలూయ యని పాడుడీ—[illegible] బోధ—కులు సర్వత్రా ప్రబలంబు
[illegible]—ఎల్లరు [illegible] ప్రకటన ఫలముగ—యేసు సత్యవార్తను—వెలుగు
నటె ప్రకటింప [illegible]—[illegible] [illegible] [illegible] ॥ హాలెలూయ ॥

8. హాలెలూయ యని పాడుడీ—[illegible]—విలపింపవలదు సుండీ=కలు
[illegible] [illegible]—[illegible] కాలము శీఘ్రమే—కలుగు మీకు ప
మాధి మిమ్ము—కౌగిలింపక [illegible] ॥ హాలెలూయ ॥

9. హాలెలూయ యని పాడుడీ—గోధుమగింజ—వలె బ్రదుకుదురు మీర
లు=ఇలను ప్రభు [illegible] పంట కూర్పను—వేగ దెంచును చివరను—దోలగ
[illegible] గురుగులను గో—ధుమలనుండి నిజంబుగా ॥ హాలెలూయ ॥

Swedish Hymnal.

151 ASCENSION.

ఆరోహణము.

Hail the day that sees him rise. 7s.

1. క్రీస్తు మింటి కెక్కిన
వారమున్ మన్నింపుడు
కొంతకాల మిచ్చట
నుండి వెండి యేగడు.

2. మింటి కాతఁ డెక్కిన
ప్రేమ తెచ్చె భూమికై
సొంతరక్త మిచ్చిన
శిష్య స్వీయుఁగా నరున్.

3. ప్రేమ నొందు గాయముల్
చేతు లెత్తి చూపుచు
నాతఁ డాత్మ సంఘ మా
శీర్వదించు జూడుడీ.

4. మా కొసంగమా కిక
కాపు దల్పి వేడుచు
తండ్రియొద్ద నుండును
కాపు నీవకాలికి.

C Wesley.

152 *Draw us to Thee, Lord Jesus.* 7. 6.

1. ప్రభుండ, యేసు, మమ్ము
జేర్చుము; వత్తుము.
అత్యాశ కద్దు మాకు
నీతో వసింపను.

2. తుపాను భీతిపర్చి
భోగంబు లాగకుం
డునట్లు జేర్చి వెల్గిం
పు మాదు డెందముల్,

3. నీయొద్ద జేర్పు మమ్ముఁ;
కలంతయుండని
మనంబు, క్రుంకకన్నె
విశ్రాంతి నేర్పుము.

4. నీయొద్ద జేర్పు మమ్ముఁ;
మా యాత్ర వెన్కను
నీ సందిటన్ జేరిచి
కోష్ఠాన నుంచుము.

F. Fabricius

153 *Christ parting from His Disciples.*

క్రీస్తుయొక్క ఆజ్ఞ.

రా—ముఖారి. తా—ఆది.

ఇదిగో నా శిష్యులార—యెరుకలుంచుండి = మోక్ష—సదనమున[1] కేను
బోదు—సంతోషించుండి ॥ ఇదిగో ॥

1. యెరుక లేమందుండి మీ—కెదురు చూచుండి = మీకై—పరిశుద్ధాత్మ
యు దిగి వచ్చి—పనులు దెల్పును ॥ ఇదిగో ॥

2. దిక్కు లేనట్లు మిమ్ము—దిగనాడిపోను = మీతో—మక్కువై యుండు
పరిశుద్ధాత్మను బంపెదను ॥ ఇదిగో ॥

3. నిర్మాణములు మీ కొరకై—నెళవులు[2] సిద్ధపరతు = నాతో—సర్వకా
లము నిత్య—సామ్రాజ్యము[3] నేల ॥ ఇదిగో ॥

4. ఒకరినొకరు ప్రియము—లొప్పి యుండుండి = నామాట—లేకాగ్రత
లందు నిదిరే—సారమనుకొండి ॥ ఇదిగో ॥

5. ఏదైన నా నామమున—నెంచుకొని వేడినను = మీకు—మోదముతోడ
దాని—ముందె చేయుదును ॥ ఇదిగో ॥

6. పల్లములందు కలతలెల్ల పడుచుండు = నేను—మళ్ళ వచ్చెదు వరకు—
మరువకుండుండి ॥ ఇదిగో ॥

7. విశ్వాసముంచుండి స—ర్వేశ్వరునియందు = మీకు—శాశ్వతమైన మో
క్ష—స్థలి సౌఖ్యము లబ్బు ॥ ఇదిగో ॥

Ch Purushottam

[1]మోక్షగృహము. [2]గృహములు. [3]అధికారము.

154 *To realms of glory I behold.*

రాగము: శృంగారలహరి.

రా—హుసేని. తా—చాపు.

మహిమలోకంబునకు—మళ్ళి నా వా—మహిలో నను బెట్టి ప్రభూ=ఇ
హమందు పరవాసినై యింటి కేడముగ—విహరించుచుందు; నా—వి
హితు లెవరగన శ్రమలె ॥ మహిమ ॥

1. ఎన్నాళ్ళుండగవలె—నింటికి దూరముగ—కన్న చూడదు నిన్ను—
గాని ప్రార్థన చూచున్=పన్నగ నిట్టూర్పు—పరలోకమున జొచ్చి—
నిన్ను జేరుచునుండు—నేను వచ్చువరకు ॥ మహిమ ॥

2. అప్పుడా పరమార్గ—మనుభవించుచునుండ—నెప్పుడు మన మికను—
నెడబాయకుందము=ఇప్పుడమి వేదన—లిక నుండనేరవు—అప్పుడెన్ భక్తు
లతో—ఆనందముగనుందు ॥ మహిమ ॥

3. అచ్చట రాత్రియు—హానియు నుండదు—ఎచ్చట ఘనమౌ యట—
హృదయంబు నుండును=కిచ్చలకిడిగా నా—విజయ రక్షకునితో—ముచ్చ
ట లాడుచు—మురియుచు నుందును ॥ మహిమ ॥

4. ఏ రీతిన్ వెళ్ళితివో—ఆ రీతిన్ వచ్చెదవు—ఏ రోజున వచ్చెదవో—ఎరు
గనే రొరుగను=ఊరకుండక వేడుచు—నారుకొనియుందును—నీ రాక
కోసమై—నిత్యంబు చూచుదును ॥ మహిమ ॥

5. ఈవు వచ్చునప్పు—డిట్లుండగల్గెడి—పావనుండవుదు—భాగ్యవంతు
డౌను=నీ వాగ్దానముబట్టి—నీ తండ్రి యింటను—చావులేని స్థితి శా—శ్వ
త మహిమ యతనిదే ॥ మహిమ ॥

C F Gellert.

155 *See the Conqueror mounts in triumph.* 8. 7. D.

1. జయశీలుఁడై పైకెక్కు
కీర్తిమంతుఁ జూడుఁడీ;
మేఘారూఢుండై ప్రఖ్యాతిఁ
బోయెడుఁ జగత్పతి!
దూతలెల్ల హాల్లెలూయ
పాడుట లాలింపుఁడీ;
మోక్ష ద్వారముల్ తీయంగ
బడుచుంటఁ గాంచుఁడీ.

2. జయోత్సవంబున వచ్చు
వీరు డీతం డెవ్వఁడు?
ఈయనే యుద్ధాల దేవు
డీయనే జయించును.
సిల్వపైని ప్రాణ మిచ్చి,
మృత్యువు నోడించెను;
సైతానుఁ బాపంబుఁ మాప్చి,
శత్రులఁ జయించెను.

3. ఇదె: యాహారోను దెచ్చె
స్వరక్తంబుఁ బలిగఁ;
యెహోషువ కానాను జేరె
రాజులెల్ల వణఁకఁగ;
వాగ్దానంపు దేశమందు
ఇశ్రాయేలుఁ నాటుచుఁ;
ఇదె: యేలియా స్వర్గకిఁ
రెండు రెట్లు పోసెడుఁ.

4. మన మానుష్యంబు మార్చి
తండ్రి చెంత జేర్చెను
మోక్షపట్టణంబులోన
దైవ దీప్తి బొందను.
దూత శ్రేణులెల్ల గొల్వ
యేసు కీర్తి నేలెడుఁ;
ఓ ప్రభూ! నీ యారోహంబు
గెల్వు మా యారోహమున్.

C. Wordsworth

PRAISE TO CHRIST.

క్రీస్తునకు స్తుతి.

156 *All hail the power of Jesus' Name.* C. M.

1. జే! యేసు నామ శక్తికిన్
దూతాళి మ్రొక్కుతన్;
కిరీట ముంచి కర్తను
రారాజున్ జేయుఁడీ.

2. ఇశ్రాయేల్ శ్రేష్ఠవంశమా,
విమోచితులారా,
మీ రక్షకుని జేయుఁడీ
రారాజుగా సదా.

3. దావీదు గోత్రజులారా,
దావీదు నాథుని
నరుండైన యొప్ప దేవుని
రారాజున్ జేయుఁడీ.

4. జనంబులార, పిల్లను
తలంచి మీ కీర్తుల్;
శ్రీ యేసుముందు వేయుఁడీ;
రారాజున్ జేయుఁడీ.

5. ఈ భూమి మర్త్యులందరు,
స్మరించి వానినిన్,
మహోత్సవంబు చేయుచు,
రారాజున్ జేయుఁడీ.

6. పరాన శ్రేణితో ప్రభు
పాదాలు మ్రొక్కుచు,
నిరంతరంపు బాటతో
రారాజున్ జేతుము.

Edward Perronet

157 *O for a thousand tongues to sing.* C. M.

1. కృపా! విమోచకా! ప్రభూ!
వేలాది నోళ్లను
కృపాజయప్రభావముల్
నుతింతు నెంతయుఁక్!

2. కృపాధికారి! దేవ! నీ
సహాయ మీయుమా;
భవత్ప్రభావ కీర్తులం
జాటంగ నెల్లెడన్.

3. భయంబు చింత బాపును;
మార్గంబు పాపికి
సౌఖ్యంబు జీవశాంతులు
నీ నామ మిచ్చును.

4. విముక్తి జేయు బైదిని
పాపంబు బాపును;
అఘాత్ము శుద్ధు జేయును
శ్రీ యేసు రక్తము.

5. జనాళి! పాపు లెల్లరు!
శ్రీ యేసున్ నమ్ముడీ;
కృపా విముక్తు లందుడీ
సంపూర్ణ భక్తితో.

6. అర్పించె యేసు ప్రాణమున్
సగాలి గాయము;
ధ్యానింపు దేవ గొర్రెపై
నమ్మకంబు చేయుడీ.

7. సత్యభక్త స్తోత్ర ప్రేమల,
సర్పాన భూమిని
సర్వత్ర దేవుడుండుత
సద్భక్త సాక్షిచే.

C. Wesley.

158 *Beautiful Saviour, King of creation.*

1. సుందరాకారుడా!
సృష్టియొక్క నాథా!
దేవమానవ పుత్రుడా!
నిన్ను ప్రేమింతున్
సదా సేవింతున్
మహాత్మ నా కిరీటమా!

2. లోకాలంకారము
ఆకాశానందము
నీయందు బూర్ణమై యున్నవి.
ఏదైనగాక
ఏ పేరు గాక
యేసునందము చాలును.

3. సూర్యుని కాంతి,
చంద్రుని కాంతి;
చుక్కంతో శ్రేష్ఠమైయున్నవి;
అట్టివియున్న
వన్నిటికన్న
యేసుని కాంతి గొప్పది.

4. మైదాన సంతయు
బసరిక చయాళ్ళు
నొప్పగు బూమములున్నవి.
పావన యేసుతో
అయాన కాంతిలో
దుఃఖము లేనివారము.

5. ఆనందరక్షకా!
ప్రజల నాథుడా!
దేవమానవ పుత్రుడా!
మహిమ, ఘనత
స్తుతి, యారాధన,
నిరంతరంబు నీ కగున్.

Hymn of the 12th century.

159 *O Saviour, precious Saviour.* 7.6. D.

1. నామంబులన్ని మించు
కృపాబలాఢ్యుడా!
నిన్ జూడకే నుతింతు
మో దివ్యరక్షకా!
నినున్ బూజింతు మెప్పు
నుతింతు మయ్య నిన్
ప్రభుండవ రాజవంచు
నినున్ స్మరింతుము.

2. నరోద్ధతి రక్ష
నా దెచ్చు రక్షకా!
వర్ణింపలేని ప్రేమ
నా వెల్ల దెలిసెను.
నినున్ బూజింతు మెప్పు
నుతింతు మయ్య నిన్
దేవా ప్రభుండవ రాజ!
నినున్ స్మరింతుము.

3. సమస్త శక్తి ప్రేమ
ము పూర్ణముగా నీలో;
సమస్తమును మించు
ప్రభావమగా నీదే.
నినున్ బూజింతు మెప్పు
నినున్ నుతింతుము.
ప్రభావ దేవ రాజ!
నినున్ స్మరింతుము.

4. అనంత ప్రేమతోను
అనంత శక్తితో
నుతింప నిమ్ము నిన్ను
పరంబునన్ సదా;
ఓ మోక్షకా కృపాళు!
స్మరింతు మయ్య నిన్
పరాన మాకు సాధ్య
ప్రవర్తి నొందనీ.

Frances R. Havergal

---

160 *O Saviour, precious Saviour.*

రాజు నా యన్న గారిది.

రా—ధన్యాసి. తా—ఆది.

శ్రీ యేసు నాయకా—వెలంగరాని—మా యేసు రక్షకా—మా యేసు ప్రేమింతుము నిన్—మా కంట బడకయున్న—నీ యమూల్య నామంబు—నిఖిల నామముల మించు ॥ శ్రీ యేసు ॥

1. నిన్నే పూజింతుము—వందించి యొప్పదు—నినుగొల్చి పాడుదుము= నిన్నే స్తుతియించుచు మా—నిరతము కుండపంచు—నిన్నే కైకొందుము రాజ—నిమ్ము—శిరం కాధికారీ! ॥ శ్రీ యేసు ॥

2. కడు నద్భుతంబైన—విధముగ రక్ష—కల్పించి తెచ్చిన=రాయుదయుడ! తెలియ కరికక—యున్న నీ ప్రేమ శైలు—పదు కార్య మిూ తైవ; నీకు—పర మారాధన గీతంబుల్ ॥ శ్రీ యేసు ॥

3. పరిపూర్ణాంశంబును—కృపయు బలంబు—వసించు నీలోను=వర దేవ పుత్ర! గొప్ప—తరుగని మహిమ నీదౌ—పరిపాలక! స్తుతించి—పాడి యా రాధింతుము నిన్ ॥ శ్రీ యేసు ॥

4. పరమందారాధనలో—శాశ్వతమైన—పావన ప్రేమలో=నరులమౌ ఈ మా కీర్తనము జేర్చుమయ్యా యచ్చట—పరిపూర్తి జెందగలదు—పా టల్ వందనముల్ నీకు ॥ శ్రీ యేసు ॥

Frances R. Havergal.

161 *Praise to Christ.*

క్రీస్తునకు స్తోత్రము.

తా—అట.

మంగళమే యేసునకు—మనుజావతారునకు—శృంగార ప్రభువునకు—క్షేమాధిపతికి ॥ మంగళమే ॥

1. పరమ పవిత్రునకు—వర దివ్య తేజునకు—నిరుపమానందునకు—నిపుణ చైతన్యునకు ॥ మంగళమే ॥

2. దురిత సంహారునకు—వర సుగుణోదారునకు—కరుణా సంపన్నునకు—జ్ఞానదీప్తునకు ॥ మంగళమే ॥

3. సత్య ప్రవక్తయైన — సద్ధర్మ శీలునకు — నిత్య స్వయంజీవునకు — నిర్మలాత్మునకు ॥ మంగళమే ॥

4. యుక్త స్తోత్రార్హునకు — శక్త రక్షామణికి — నిత్య పరంజ్యోతియగు — సార్వభౌమునకు ॥ మంగళమే ॥

5. ఘనుడైన యెహోవా — యను పేరిటి దేవునికి — తనయుడై పరగు సజ్జన పూజ్యునకు ॥ మంగళమే ॥

6. నర ఘోరకలుషముల — నురుమారంగ నిండు — నరుడెంచిన మా పాలి — వర రక్షకునకు ॥ మంగళమే ॥

7. మర్మగరిమ క్రమముతో — పేర్మిగ నొప్పెడు — ధర్మ జ్ఞానము దెల్పు — దైవ వాక్యమునకు ॥ మంగళమే ॥

8. పరమార్థము జూపుటకు — భావంబులు మార్చుటకు — పరిశుద్ధాత్ముని కోరకు — ప్రార్థింతుము నీకు ॥ మంగళమే

9. పరమపురి వాసునకు — నర దైవ రూపునకు — పరమేశ్వర తనయునకు — ప్రణుతింతుము నీకు ॥ మంగళమే ॥

Ch. Purushottam.

162 *Praise to the Son of God.*

దేవ కుమారునికి స్తోత్రము.

రా — ముఖారి. తా — ఆట.

దేవ కుమారా — దీనోపకారా = నాపైన దయ జూప — నా యన్న రా రా ॥ దేవ కుమారా ॥

1. వృత్తము బాపిన — పక్షి సేనయ్య = యక్షీణ కరుణచే — రక్షింపవయ్యా ॥ దేవ కుమారా ॥

2. పాపుల పాలిటి—పరమ దయాళా=దీపింపు నీ దయ—దీనుని కిపుడు॥ దేవ కుమారా॥

3. వినుతింతు సద్గుణ—విమల విచారా=నను బ్రోచివే యేసు—నామావతారా॥ దేవ కుమారా॥

4. భజన జేసెద నిన్ను—నిజ రక్షకుండ=విజయము జేయవే—నజరేతు వాడా॥ దేవ కుమారా॥

5. కనికర మత్యంత—కరుణయు గలవు=నిను నమ్మువాని చే—తిని వీడ వలదు॥ దేవ కుమారా॥

6. మహనీయా[1] గుణమణి—మండిత[2] దేవా=ఇహ బాధ బాపవే—ఇమ్మానుయేలూ॥ దేవ కుమారా॥

Mikkili Samuel.

163 *The Love of Jesus.*

యేసుయొక్క ప్రేమ.

రా—ఆనందభైరవి. తా—ఆట.

ఈలాటిదా యేసు ప్రేమ—నన్ను—కాలనాడక[3] తనయు జాలి జూపె నదా॥ ఈలాటి॥

1. ఎనలేని పాప కూపమున—నేను—తనికి మినుకుచు నే—దరి గానకుండన్—కనికరము బెంచి నాయందు—వేగ—కొని పోవ నా మేలు కొర కిందు వచ్చె॥ ఈలాటి॥

2. వెనుగొన్న దుఃఖాబ్ధిలోన—నేను—మునిగి కుములుచు నేడు—ఘన గుండు నపుడు—నను నీచుడని త్రోయలేక—తనయు—నెనరు నా కగు పరచి నీతి జూపించె॥ ఈలాటి॥

---

[1] యోగ్యమైన. [2] అలంకరింపబడిన. [3] తోసివేయక. [4] ఆను. [5] పంతించు.

3. నెమ్మి[1] రవ్వంతైన లేక—చింత—గ్రమ్మి పొగలుచు[2]నుండ—గా నన్ను జూచి—సమ్మతిని నను బ్రోవ దలచి—కరము—జాచి నా చెయి బట్టి చక్క—గా బిలచె ॥ నీలాటి ॥

4. పనికి మాలిన వాడనైన—నేను—కనుపరచు నా దోష—కపట స్వభావ ము—మనసు నుంచక శాపపడక—యింతె—ఘనమైన రక్షణమును నాకు జూపె ॥ నీలాటి ॥

5. నా కోర్కె—లెల్ల సమయములన్—గ్రించి—లోక వాంఛల గ్రమసి—లొంగు నా వేళన్—జేకూర్చి దృఢము చిత్తమునన్—శుద్ధము—నా కొసగి జీవింప నా రక్షకుండు ॥ నీలాటి ॥

6. శోధనలు నను జుట్టినపుడు—నీతి—బోధ నా మనసులో—బుట్టించి పెంచి—బాధలెల్లను బాపి మాపి—యిట్టి—యాదరణ జూపెనా యహోవా యేమందు ॥ నీలాటి ॥

R Rangiah

164 *Christ the Good Shepherd.*

క్రీస్తు గొర్రెలకు మంచి కాపరి.

రా—పంతువరాళి.

ఇదిగో గొర్రెల కాపరి—సోదరులారా—ఇదిగో గొర్రెల కాపరి=శుద్ధ గాన దాని[3] బంధురవని[4] నలసట—నొందవు గొర్రెల నెల్ల—నొగి పిల్చి రక్షించు ॥ ఇదిగో ॥

1. చెదిరి పోయిన గొర్రెలను—దొడ్డికి బోవ—ముదము[5] లేని వాడనైన=

[1]సుఖము. [2]తిప్పుచు. [3]ఓవరగుపడని. [4]దట్టమైన అడవియందు. [5]సంతోషము.

మృదు మధురంపు నినదము[1] నాలింపక క్రూర—కొండగిరి[2] యుండక ఘూర్ణ—
హృదయుడ నైతిని ॥ ఇదిగో ॥

2. దూరంబునకు బోతిని—జనకుని కృపా—సాగరంబు[3] గొనకనైతిని=కాయు[4]
మూర్ఖపు పిల్ల—గా సంచరించి నా—శరణము యిలు బాసి—దాటి సొంపగ
పోతి ॥ నిదిగో ॥

3. తినదు గొర్రెను జూచెను—గాపరి యంత్రి—యగు శిశువును గాంచెను=
కనికర మెదలో నిం—డిన యాయన నన్ను—వెదకి కనుగొని—లయ వెం
బడించెను ॥ ఇదిగో ॥

4. ప్రాణావసరమప్పుడే—నేకాకినై—క్షీణించి యున్నప్పుడు=ప్రాణా
ప్తమగు[7] నేనదు—ప్రాప్యులో నను గట్టి—నా జెంబుగా దెచ్చి—నన్ను ర
క్షించెను ॥ ఇదిగో ॥

5. చెడుగు మెకములు[8] కలసిన—పాపుల నొంచి—కను మలినమై యుం
డను=గడిగి గాయములన్ని—కట్టి శుశ్రూష చేసి—ఇడి యింక నా యుంటు—
సిడి నెమ్మది యొసంగె ॥ నిదిగో ॥

6. ప్రభు యేసు నా కాపరి—ఇతడే భూమి—నభము[9] లేలెడి నేర్పరి=
శుద్ధమైన నిజ దివ్య—శోణిత[10]మొసగి నా—ప్రభుడు ప్రేమించి దీ—క్షిం
చి స్వస్థము జేసె ॥ నిదిగో ॥

7. నన్ను దొడ్డిని బెట్టెను—పోయిన గొర్రె—తెన్ను వెదకి పట్టెను—న
న్నింపు పచ్చిక—చిక్కని యూటలు—చెన్ను నగ్గడి నొల్ల—నన్నుంచి
రక్షించె ॥ నిదిగో ॥

8. నేను మూర్ఖపు గొర్రెనై—లోబడకుంటి—మానసమున వెర్రినై=పూని
యిప్పుడు కాచు—వాని శబ్దము ప్రేమ—తో నాలింపుచు నొద్ద—నానం
దమున నుందు ॥ నిదిగో ॥

[1]శబ్దము. [2]లోబడి. [3]పుచ్చుకొను. [4]మోటు. [5]పర్వతప్రదేశములు మొదలైనవి. [6]ఒం
టరిగాడన్న. [7]బలమైన. [8]మృగములు. [9]ఆకాశము. [10]రక్తము.

9. చెడ్డ బిడ్డనై యుంటిని—ఇటునటు బోవ—నెడ్డతనము[1] గొంటిని=మె
ట్టు లేకిపుడు ప్రేమింతు నా ప్రియ జనకు—నొద్ద శిష్టుడు వాంఛిం-
తును ముక్తి నిలయముంబు[2] ॥ ఇదిగో ॥

Ch Purushottam.

165 *The great Love of Jesus.*

యేసుయొక్క గొప్ప ప్రేమ.

రా— ముఖారి. తా— అట.

(యేసూ) నన్ను ప్రేమించినావు—పాపినైన—నన్ను ప్రేమించినావు=
నన్ను ప్రేమింప మానవరూప మెత్తి దానముగా జీవము సిల్వపై నిచ్చి-
కన్నతల్లి దండ్రి యన్నదమ్ముల ప్రేమ—కన్న మించిన ప్రేమతో ॥
యేసూ ॥

1. తల్లి గర్భమున నే ధరియింపఁబడినపుడే—దురితుండనై యుంటిని—
నా వల్ల జేయఁబడెడునెల్ల కార్యము లెప్పు—డేహ్యంబులై యుండగ ॥
యేసూ ॥

2. మంచి నాలో బుట్టదంచు నీ వెరిగి నన్—మించ ప్రేమించినావు—
ఆహా=యెంచ శక్యముగాని—మంచి నాలో బెంచ—నెంచి ప్రేమించి
నావు ॥ యేసూ ॥

3. నన్ను ప్రేమింప నీకున్న కష్టములన్ని—మున్నె యెరిగియుంటివి=ఎరిం
గి—నన్ను ప్రేమింప నీకున్న కారణమేమో—అన్నా తెలియదు చిత్రము ॥
యేసూ ॥

4. నావంటి నరు డొకడు నన్ను ప్రేమించిన—నావలన ఫలము గోరు=
ఆహా—నీవంటి పుణ్యునికి నావంటి పాపితో—ఈవలంబేమి లేక ॥యేసూ॥

Delta Mission.

[1]మూర్ఖత్వము. [2]ఇల్లు.

166 *The Head that once was crowned with thorns.*

గాని మా రక్షకునకు మును మహిమయు కిరీటము.

రా—ముఖారి. తా—చాపు.

మును ముండ్ల కిరీటంబును—గాని వారి శిర సిప్పుడా—నిప్పుడు జేసెగదో! మ
హిమాద్యుతి—ఘన కిరీటము దాల్చెను ॥ మును ॥

1. రాజాధిపు మకుటంబది—రాజేల్లుము యిడ యుండగా — శేషస్వామూర్ధం
బున—దేవ్యనుయస్తము యొప్పెను ॥ మును ॥

2. సర్వోన్నత పరి వారిని—స్వర్గంబాయెను పరలోకి — సర్వజ్ఞుడు గా
నిరీక్ష—స్వర్గంపు వెలుంగాయెను ॥ మును ॥

3. తన ప్రేమ నామస్మరణను జేసెడు శిష్యులను — ఘనానందితో సము
తానయి—తనదు నిహపరములను ॥ మును ॥

4. సిలువను మోసెడు వారికి—సిలువగును శాశ్వత నామము - పలువిధ
కృపాశాంతులు—పరలోకపు మోదంబును ॥ మును ॥

5. ప్రభుతో కష్టం బిచ్చుట—సభతో హర్షం బిచ్చుట - ప్రభుతత్వము చే
కూరును—ప్రభు ప్రేమయు దెలియంబడు ॥ మును ॥

6. అవమానము మరణ ప్రభువునకడు సిలువే కైరి — ప్రస్తుత జీవ నిరీక్ష
ణయు— స్తవముం గాదె నిత్యము ॥ మును ॥

Thomas Kelly.

167 *I know that my Redeemer lives.* L. M.

1. నా రక్షకుండు జీవించు
చున్నాడు నే స్థిరుండగుదు;
చావొంది లేచి, యిప్పుడు
జీవాధికారి యాయెను.

2. ప్రేమించి నన్ దీవింపను
నాకై వాదించుచుండను
నా యాత్మను పోషింపను
యేసు జీవించెదను.

3. నన్ ధైర్యునిగ జేయను
సాంద్రంబు గనన్ నడ్పను
నా చింతలెల్ల మాన్పను
నా యేసు జీవించెదను.

4. ఆశ్రయ హస్త మియ్యను
నా కీడులెల్ల ద్రుంచను
నా దుఃఖము లడంపను
నా యేసు జీవించెదను.

5. నా నాథు నాకు జీవమున్
మరణంబుపై జయమున్
ఆకాశమందు గేహమున్
జీవించు యేసు ఇచ్చెడున్.

6. స్తోత్రం స్తోత్రం మా క్రీస్తుకు
జీవించు రక్షకునకు!
ఆహా నా కెంతో మోదము:
నా యేసు జీవించెదను.

Samuel Medley.

168 *I know that my Redeemer lives.*

బాణీ: పరిశుద్ధి పరిశుద్ధ.

రా—మాయన. తా—త్రిపుట.

మరణ మొందిన యేసు—మరల లేచిన వార్త—వరగు నా యెదలోన—
నుండునై యెప్పుడు—గురు మరణము గెల్చి—గొప్ప సుదయించి—శిర
సున్ రాజిల్లు శ్రీ యేసు డిప్పుడు ॥ మరణ

1. తన ప్రేమ చేత న—న్నదయము పాలింప—నంత్రుని నను గూర్చి—నిత్య
యాస చేసి—ననిశము తోడ్పడి—యాశల దీర్చుచు—ధనికునిగా జేసి—దా
పున మనుపను ॥ మరణ ॥

2. కంటి పాపను బోలె—కంటి కాత్ముని నన్ను—వెంటబెట్టుచు బోవ—
విశ్రాంతి నియ్య—కంట నీటిని దుడిచి—కష్టముల్ దొలగించి—తండ్రి బిడ్డ
ను రీతి ప్రీతితో బ్రోచెదు ॥ మరణ ॥

3. నా నాడు జీవంబు–నా కిచ్చి యమరత్వ–మేను బొందుటకొర్కై–
మృత్యువున్ గెలువ=మానవీయ గృహంబున్–నైన నింగిని గట్టి–తానుండు
చోటనే–నే నుండి బ్రతుకంగ ॥ మగణ ॥

4. మహిమ మహిమ యేసు–మహిత రక్షక నీకు–మహిలో నీ కన్నను–
మరియొకరు కలరే=స్పృహ తప్పియున్న గోష్ఠికి ప్రార్థనము వినెడు–
విహితులు నీ కన్న–వేరు లే రెప్పటను ॥ మగణ ॥

Samuel Medley.

169 *Jesus, the very thought of Thee.*

రాయ: కానను దేశస్థ్రీ రేవడి.

రా—యమునాకళ్యాణి. తా—ఆది.

యేసూ! నీ తలపె నాకు–ఎంతో హాయి–ప్రభు=యేసు నిను తలంప
గానే–హృదయ మానందముతో నిండున్–నీ సముఖమున ముఖము జూ
చుచు–వాసము చేసిన నప్పు డెట్లుండునో ॥ యేసూ ॥

1. నీ నామ స్వర మాధుర్యంబు–నా నాలుక పాడంజాలదు=మానసము
వర్ణింప నేరదు–జ్ఞానశక్తి కనుగొన జాలదు ॥ యేసూ ॥

2. విరిగిన మతి కాశ నీవె–వినయుల కానంద మీవె=కొరగిపడిన నెత్తుదు
వీవె–కోరకువాడ వీవె వెదకిన ॥ యేసూ ॥

3. నిన్ను గల్గిన వారి మాట–యెన్నలేవు జిహ్వయు కలమును=నిన్ను
ప్రేమతో జూచువారికి–నీదు ప్రేమ యేమియో తెలియును ॥యేసూ॥

4. యేసు మా సంతోషము నీవె–ఈవె మా బహుమతివై యుండుము=
భాసురంబుగ మా మహిమవై–పరగుచుండుము నిత్యమువరకు ॥ యేసూ ॥

Bernard of Clairvaux.

WHITSUNTIDE: THE HOLY SPIRIT.

ధవళాదివారము: పరిశుద్ధాత్మ.

170 *Let songs of praises fill the sky.* **8.6.8.6.8.8**

1. మిన్ బొగడిల్ల బాడుడీ;
ఆరూఢుడౌ ప్రభు
పంపించు పావనాత్మను
నిజోక్తి దప్పక;
శుభంబు పెంతెకొస్తను
శుద్ధాత్మయొక్క రాకడ.

2. శుద్ధాత్మ నూత్న జీవ మి
చ్చు దివ్యశ్వాసము;
అతిక్రమాఘుబన్ మృతిం
దొలంచు పాపికి.
శుభంబు పెంతెకొస్తను
శుద్ధాత్మయొక్క రాకడ.

3. గ్రహించి క్రీస్తు నాత్మము
చూపించు మానిసి
కొసర్చు దేవళంబుగా
భ్రష్టంపుటాత్మను.
శుభంబు పెంతెకొస్తను
శుద్ధాత్మయొక్క రాకడ.

4. రమ్మాత్మ! దివ్యవహ్నితో
ప్రేమాస్త్రముల్ తెమ్ము;
మా యాత్మలోను జిహ్వలో
నీ వావేశింపుము.
శుభంబు పెంతెకొస్తను
శుద్ధాత్మయొక్క రాకడ.

Thomas Cotterill.

171 *Jesus is glorified.* **H. M.**

1. ప్రభుండు కాంతుడై
తదాత్మ నిచ్చును
వసింప నాయన
జనంబు నందున.

దైవాత్మ యియ్యంబడెరోయెన్
ఉల్లాస మొందు డెల్లరున్.

2. తొలంచి పాపమున్
పిశాచి కార్యముల్
తద్రాజ్యమున్ నడ్పు
సంతోష నీతుల.
దైవాత్మ యియ్యంబడెరోయెన్
ఉల్లాస మొందు డెల్లరున్.

3. శుద్ధాత్మ చూపును
మా యేసు వెల్గును
సంతోష మందలా
న జేర్చు నందరిన్.
దైవాత్మ యియ్యంబడెరోయెన్
ఉల్లాస మొందు డెల్లరున్.

4. ప్రభుండు మర్త్యను
నిండైన గెల్పితో
తద్భక్తులం బెట్టు
ననంత మోదానన్.
మోదంబు లన్ని తీరగా
నై తండ్రితో వసింతుము.

John Wesley.

172 *O enter, Lord, Thy temple.* 7.6. D.

1. అనాది తండ్రితోను
ఆ పుత్రుతోడను,
ప్రేమన్ స్తవంబులోను
పాలొందుచున్న యో
శుద్ధంపుటాత్మ! నీవు
నిత్యా మనంబులో
నీ వుండి, ప్రీతితోన
నీ దర్శనంబు నీ.

2 నాలోన వేగ రమ్ము,
పాపంబునుండి నన్
తప్పించి, నీ బలంబు
నా కిమ్ము ప్రీతిగన్.
నే శుద్ధ వృత్తిచేత
నీ సేవ జేయను
శుద్ధాత్మ! నన్ను బాగు
గా శుద్ధిచేయవే.

3. నే పట్టి మొల్క రీతి
నుండంగ, నీవె నన్
బా గొందజేసి, ప్రీతి
నే జచ్చియుండగన్
స్నానంబునందె నాదు
మృతిన్ జంపి, జీవం

బనుగ్రహించి తీవ;
ఇ దెంత యూరట!

4. శుద్ధంపు నూనె వయ్యా,
నా దేహ మాత్మయు,
నా క్రిస్తయా మెసీయ్యా,
సాంతంబు పాటకు
ఈ నూనెతోడనే నే
ను యాజకుండుగా
రాజుగ ప్రవక్తగాను
అభిషేక మొందితి.

5. నా కీవె ప్రకాశంబు
నేర్పించు నాత్మవు.

సంతోష్పదం బగు.
లోకాన కెల్ల సాయం
బు చేయనా దేవుం
డాలించుదాక, నీవు
ఎప్డాగకుండవు.

6. హర్షంపుటాత్మ వీవు
దుఃఖంబు లోర్వవు.
మా బాధలందు నీవు
ఓదార్పు వెల్గును
నానా విధాలుగా మా
కు నంపి, హర్షంపు
ద్వారాల దెర్చి, యింపు
మోదంబు లిత్తువు.

7. కాగా సదాత్మ! యిందు
సాతాను లోకులు
కల్పించు పోరునందు
పోరంగ నెప్పుడు,
మా కెంతో సాహాయ్యంబు
సంతోష శక్తులు
నీదా మహాజయంబు
నీ విమ్ము ప్రేమను.

Paul Gerhardt.

173 *O Holy Spirit, enter in.* P. M.

1. శుద్ధాత్మ! మమ్ము జేరుము;
మమ్ము నీ యిల్లు చేయుము.
రమ్మో హృదబ్జమిత్ర!
రా దివ్య భవ్య తేజమా!
సుఖంబు శాశ్వతంబుగా
మాలోకి రా. పవిత్ర
సుర్యా! భూర్యా కాశజీవ
మిత్రు నీవ. నిన్ను వేడు

కొంచు నుంటి మయ్య నేడు.

2. భక్తాళి హృత్పుటంబుల
జ్ఞానంబు పోయు జీవన!
ఓదార్పు మాకు బంపు.
విశ్వా సైక్యంబుతోడను
సౌఖ్యంబు నీయ గందుము;
ఇంపౌను మా తలంపు.
దేవ! సేవ కంచితంబు
గా మనంబు నల్పు ఖ్యాతి;
గాన మాకు గల్గు నీతి.

3. సుమార్గ మింతెరుంగని
మాకుం దయామహా తోడయి
పథంబు జూప రమ్ము.
శ్రమల్ తటస్థమైనను,
విశ్వాస మూని యుంటకు
నొసంగు మీ పటమ్ము.
నాథ! బాధచేత ప్రస్సి,
నిన్ను డస్సి, చూచువారి
నాదరింపు, దుఃఖహారి.

4. దృఢాగ్ర! జీవరక్షక!
నీ జ్ఞానబోధ ప్రేమల
మే మెప్డు బాయకుండ,
భవన్మనోజ్ఞ వాక్యము
మాలో ప్రకాశమానము
గావింపుమీ, ప్రభుండ!
కర్త, భర్త, క్రీస్తే. వేరు
మాకు లేరు సుమ్మటంచు
దల్ప, జిల్కు జాలిమంము.

5. మోక్షంపు మంచువో ప్రభూ,
మాలోకి వచ్చి, పూర్తిగా
నీ ప్రేమ నుమ్మరింపు.
మా యిర్వ్య శౌర్య వారల
ప్రేః
విశ్వాస బుద్ధి నింపు.
దోష రోషము లూలంగి,
యింపెసంగి యుండ సేవ
కాళి కిమ్ము, శాంతి దేవ!

6. పవిత్ర జీవనంబును
మా కిందు నీ వొసంగుము.
దురాశలన్ని మమ్ము
వొలంగి పోవునట్టులు,
మా యాత్మ కెల్ల కాలము
బలంబు నీవె కమ్ము.
మింటి యింటికై తలంపు
లన్ని పంపు; ముక్తిలోక
మిమ్ము మాకు కృత్తిశోక!

Michael Schirmer.

174. *Come, O come, Thou quickening Spirit.*

1. జీవనాత్మ చేరరమ్ము;
నీవు నిత్యకర్తవు;
నీవు మాకు శక్తి నిమ్ము;
నీవు జీవ ధారవు.
అప్పు డాత్మ కాంతియు
నాలో వెల్గుచుండుగ.

2. నీవు కోరువాని మేము
నెరవేర్చునట్లుగ
మంచి బుద్ధి జ్ఞాన మిమ్ము
ప్రవర్తింతు మట్లుగ.
అట్లు పొరబాటులు
నిల్చి, హెచ్చు బుద్ధులు.

3. సత్యమార్గ మీవు చూపి,
కర్తవైన దేవుడా!
నీచుడైన వాని నాపి,
తీసివేయు, కాంతుడా!
మేము తప్పు, మా కీడు
నిండు పశ్చాత్తాపము.

4. దేవుబిడ్డ నైతినని
సాక్ష్య మిమ్ము పేర్మిని.
శ్రమకాలమందు నెన్ని,
యేసున్ బట్టి నమ్మనీ.
తండ్రి ప్రేమశిక్షలు
మాకు క్షేమమార్గముల్.

5. ప్రార్థనంబు జేయునట్లు
నీవు మాకు నేర్పుము.
మేము వేడుకొను వేళ
మాకు గాను వేడుము.
తండ్రి మమ్మాలించును;
మా విశ్వాస మెచ్చును.

6. ఎంతమట్టు కను మొఱ్ఱ
నెత్తుమాత్మ లేచిన,
దేవ! నీదు నూతికఱ్ఱ
నిచ్చి, ప్రేమ జూపుమా.
మమ్ము నాదరింపుము;
చేరి స్థైర్యపర్చుము.

7. సర్వశక్తి గల్గు నాత్మ!
నీవు మా ముదంబవు.
మాలో, పావనాత్మ! నీదు
కార్య మారంభించుము.
వైరి పోరు పన్నగ,
గెల్పు నిమ్ము తిన్నగ.

8. మృత్యువైన సైతానైన
మా విశ్వాస భాగ్యము

కౌఁగిలింపబడుదునట్లు
కృపచేత గాయుము.
కర్త! నీదు వాక్యము
మాలో స్థిరపర్చుము.
9. చావు చేరు కాలమందు
మమ్ము దృఢపర్చుము.
మాకు మోక్ష రాజ్యమందు
నుండు గొప్ప క్షేమము.
అందు మేము చేరగ,
రూఢిపర్చు మిరిపుగ.

Heinrich Held.

175 *Come Holy Spirit, heavenly Dove.*

పరిశుద్ధాత్మను గోరుట.

రా—సురటి. తా—త్రిపుట.

ఓ పరిశుద్ధాత్మ మోక్ష యుక్తవహా పావనమా— నాపుగ వెలుగు
నో దార్ఢ్యను గలుగగ—దీపింపుచును[1] నీవు—దృఢముగ వేంచేయుమా=ప్రా
పువై సన్మార్గ మూనగ—పరుడవై మా కెల్లకాలము—గాపువగు ప్రతి
దలపు నం—బ్రతి కార్యమున వాక్కునను మమ్ము ॥ నో పరిశుద్ధాత్మ ॥

1. మోస పుచ్చెడు శోధనను - భాసిల్లు వలకు దూరముగాను—రాసు
లైనట్టి సకలమైన—దోసంబులకును నెడ గలుగగ[2]—దీసికొనిపొమ్ము=వాసి
కెక్క[3] బ్రతుకు సదుపాయము గల్గ—జేసి దాని తెల్వి—కోసమై నిబంధ
నముల్=భాసురముగ జూపు నీతికి—బట్టుకొమ్మై[4] పూర్ణ సత్యాని—వాస
మగు నీ మిగుల శోభన—వాక్యమునకును దారి దీయు ॥ మో పరి
శుద్ధాత్మ ॥

2. పరిపూర్ణ సత్యమును వెల్లగ - బరచి మా కిపుడు నీదైన పెం—దెర
వును దెరచి కోరి బుద్ధి - మరగగ[5] జేయు దేవుని జేరి — తిరిగి పోకుం

[1]ప్రకాశింపజేయుచు. [2]దూరముగా. [3]కీర్తిలో. [4]ఆధారము. [5]అలవాటగునట్లు.

డు=పరుని[1] భక్తి నాటి - ప్రతి హృదయమునందు నెరపి[2] దేవునియొద్ద -
నివసించునట్లుగ=మరియు మేమిక నడువవలసిన - మహిత[3] నీతి యను
సుమార్గాం - తరమునకు కరుణించి మమ్మును - ద్వారగ దోడుకొనుచు
వెడలు ॥ మా పరిశుద్ధాత్మ ॥

3. మా నిత్యమైన బ్రదుకుకు త్రోవ - గానున్న క్రీస్తు నొద్దకు మమ్మ -
గైకొని వెళ్ళి యా ప్రభు బీళ్ళ - లోనుండి చెదరి పోనియ్యకు - మా
నిత్యానందు=నానంద పూర్ణుల-మగునట్లు మా యంత్యా-నూన విశ్రామ
మ[4] - నెడు నిత్య జేర్చుకో=స్థానమై శుభములకు నానం - ద ప్రపూర్తి
కి[5] నాసమై తగు-జ్ఞాని మానితమైన[6] మోక్షమ - హీన దయచే[7] నం
దజేయు ॥ మా పరిశుద్ధాత్మ ॥

Dawson.

176 *Descent of the Holy Ghost.*

రా — ఆనంద భైరవి. తా — ఆది.

వినరే యపోస్తలుల కార్యముల్ - క్రైస్తవు - లను వారి కవి యిం
తో శౌర్యముల్=మనసు లోకొట్టి జేసి - కొని యట్లు ప్రార్థింప - ఘన
ముగా విమలాత్మ - చనుదెంచె వారిపై ॥ వినరే ॥

1. పరమండలమునుండి వచ్చెను - పెద్ద - కరువలి[8] వలె శబ్దమిచ్చెను=
దిరముగ వారలం - దరు గూడి యున్న మం - దిర మెల్ల నిండె బం -
ధురమైన[9] తన్నాదము[10] ॥ వినరే ॥

---

[1]దేవుని. [2]నింపి. [3]శ్రేష్ఠమైన. [4]గొప్ప విశ్రాంతి. [5]పరిపూర్ణతకు. [6]జ్ఞానులచేత మర్యాద చేయబడదగిన. [7]గొప్పదయచేత. [8]గాలి. [9]దట్టము. [10]ఆ ధ్వని.

2. అనలార్చులను[1] దీప్తి[2] మించుచు - జీట - లగు[3] జిహ్వల్వలె గనుపిం
చుచు=ఘనముగ నొక్కొక్క - జనునిపై నవి నిల్వ - గను బరిశుద్ధాత్మ
చే - తను నింపబడి రంత ॥ వినరే ॥

3. వారన్య భాషల నేర్చుచు - నాత్మ - ప్రేరేపణము జేయు జాడ
ను[4]=ధారాళముగ[5] భాషాం - తరము లాడిరి శిష్య-వారి కబ్బురమై[6]
వి - చారముల్పొడమంగ[7] ॥ వినరే ॥

4. ముందటి వారిటుల గుంపుగ-మోది - మందుచు దేవుని గొల్చి తా=
మందరు చూడగ - వింత వింత పనుల - నందందు జేసిరి - దేవుని దయ
చేత ॥ వినరే ॥

5. మనము నా రీతిగ గుంపుగా - గూడి - మన దేవు గొల్వగ భూమి
లో=మనుజుల కాశ్చర్య-మగు కార్యముల జేయ-నొనగూడు[8] మది
యం-దుత్సాహమును గల్గు ॥ వినరే ॥

Ch. Purushottam.

177 *Our need of the Holy Spirit.*

పరిశుద్ధాత్మ లేని పని వ్యర్థము.

రా—కళ్యాణి. తా—అట.

పరిశుద్ధాత్మను గోరుము-జీవము యేసు-ప్రభుని పేరిట వేడుము=
నరులందరి మీద-నా యాత్మ నంపుదునని - పరలోకపు తండ్రి - పలికె
వేదమునందు ॥ పరిశుద్ధాత్మను ॥

1. పరిశుద్ధాత్మము లేనిది - వేదాగమ[9] - పఠన పఠనము గాదది=నెరిచీ
కటింటి - పరుకులు వెదకు రీతి ప - ల్మరు వెదకినను నిర - ర్థకమై పో
వును వేగ ॥ పరిశుద్ధాత్మను ॥

---

[1]అగ్నిజ్వాలలను, [2]కాంతిచేత, [3]చీలిన, [4]విధముగ, [5]అడ్డులేకుండ, [6]ఆశ్చర్యమై, [7]పుట్టునట్లు, [8]జరుగును, [9]పరిశుద్ధలేఖనము.

2. పరిశుద్ధాత్మము లేనిది - వర్షము లేని - పైరుచందంబేయాది=పరబోధ
కముల వ-ర్తితమైన[1] పనులు జీవ రహితములై యును - ఫలముగానిదై
యుండు ॥ పరిశుద్ధాత్మను ॥

3. పరిశుద్ధాత్మము లేనిది - యేసు ప్రభుని - నెరుగ నెరుగుట గాదది=
నర రూపు దాల్చి దు - ర్నరుల రక్షణ కొరకు-మరణ మొందిన ప్రభు
ని - కరుణాధికము పడయ ॥ పరిశుద్ధాత్మను ॥

4. పరిశుద్ధాత్మము లేనిది - జీవము లేని - బ్రతుకే బ్రతుకు గాదది=దరి
లేచ్ఛలను గొప్ప - ధ్యాయులందగిలి తిక్క-తికిగి పోవుట కద్దు - దొరకనం
దునై సుమ్ము ॥ పరిశుద్ధాత్మను ॥

5. పరిశుద్ధాత్మను బొందుట - యన్నిటి కన్న - ప్రధానమైన మేలిటు=
నెర నమ్మి మొరపెట్టు - పరమ పావను డద్దె - కరుణించి నీ కొసగు -
మరణాంతముగ దినదిన ॥ పరిశుద్ధాత్మను ॥

B John.

178 *Come, gracious Spirit, heavenly Dove.* L. M.

1. సుఖంబు కాంతి నిచ్చు నో
శుద్ధాత్మ పావురంబ, రా!
యిలంపులందు చెంత నుం
డు. దారి చూపి, రక్షకా.

2. మా కార్యమందు నీదు చే
యి కావలెన్ గ్రహింప నీ.
మా కాపరి! దూరాననున్
పోకుండ [illegible] జేర నీ.

3. జీవంబు యేసున్ జేర నీ
జీవంపు నీ; మహిమ నీకె.
పవిత్ర మార్గానన్ నిల్చు
దైవంబు జేరి యుండెదను.

జరిగింపబడిన.

4. అనంత సంతసంబు బొం
ద నీవె మమ్ము బంపుము.
ఘనంబు బొందు తండ్రి చెం
త నే సదా సుఖించెదన్.

Simon Browne.

179. *Come Holy Spirit, God and Lord.* L. M.

1. దేవుండవైన యాత్మ! రా;
నీ వారి కీవు ప్రీతిగా
నీ సత్ప్రభావకంబు నీ,
నీ ప్రేమ గుమ్మరించుమీ.

2. సమస్త భూజనంబులు
[illegible] కీర్తింపను
నీ దివ్య వాక్యకాంతితో
విశ్వంబు వారి పిలువు.

3. దేవా! పరిశుద్ధ నేడు మా
జీవంపు వాక్య మిమ్మయా;
మా తండ్రి యంచు పిల్వను
మా దేవు దల్చి నేర్పుము.

4. దుర్బోధ చేయు వారిని
దూరంబునందు నుంచుమీ;
మా యేసు క్రీస్తు డొక్కడే
ఓదార్చు బోధకుం డిలన్.

5. ఓ దివ్య ప్రేమ! యూరటా,
మోసంబునోడ మమ్మిక
నీవైన సేవ జేయ నీ;
నాథుండ! హింస లోర్వ నీ.

6. శోధించియున్న దచ్చినన్,
జీవాత్మ ముక్తి పొందగన్
మా కిమ్ము నీ బలంబును,
నమ్మిక నొక్కిపట్టుము.

Martin Luther.

180 *Come, Holy Spirit, God and Lord.*

[illegible]

రా—యదుకుల కాంభోజి. తా—ఆది.

పరిశుద్ధాత్ముడ! దేవ!—ప్రభువా! నీ కరుణ మా—పైన వర్షింపు

మయ్యా=కరుణా! నీ భక్తుల—మనముల నాత్మల—బలపర్చి, రక్షించి—మరి
స్వస్తి నిడుమయ్యా ॥ పరి ॥

1. బలవతా నీ వెలుగు చేపలు దేశభాషల—ప్రజల కందర కైక్యము=కలి
గించి విశ్వాస—మున వారి నొనగూర్చి—వేయుచుండెదు నీకే—వినుతుల్
సల్పుదు మయ్యా ॥ పరి ॥

2. బలవతా పవిత్రమ! మిగుల—పావనంబగు వెలుగా!—ప్రభువా! దేవుని
జ్ఞానము=కలిగించి, మరితోడ—కలుషం దంత్రీ సుంచు—వెలుగు సత్యము
నా నీ—బలవాక్య మిదు మాకు ॥ పరి ॥

3. విపరీత బోధలను—వేశా బోధకులను—కదుప మా కిదు సాయము=
కృప నొస్గ యేసే మా—గురుపంచు మన నమ్మి—యా పనమ్మికను మాని—
యవని ప్రదుకనిమ్ము ॥ పరి ॥

4. పరిశుద్ధాత్మ నాథా!—నెరనెమ్మదికి కర్తా!—జనించు నీ యాజ్ఞలన్=
త్యాగనొందు చరణములు—స్థిర డెందమును నిమ్ము—పరీక్షలను గల్ల—భయ
మొందనీయకుము ॥ పరి ॥

5. మరణ శోకంబుల—స్థిర బాధలను బోల—పరుగు నీ నామసే=తిరతి
తప్పన వేళ—దేహంబునకు శక్తి—రేవమతో నిడి స్వర్గ—పరుమము మము
ప్రభువా ॥ పరి ॥

Martin Luther

181 *O du fröhliche.*

1. సౌభాగ్యానందము
లిచ్చు కందము:

నెంతెతో సుదయించెను.
క్రీస్తు పాపహరుడు;

నాత్మ శుద్ధి కారుడు.
క్రైస్తవ సంఘంబ!
సంతసింపుము.

2. సౌఖ్యానందము
లిచ్చు కందము:
వెంనెన్నో స్తుదయించెను.
ఆత్మ! కృప నింపుము;
మమ్ము నడిపింపుము.
క్రైస్తవ సంఘంబ!
సంతసింపుము.

3. సౌఖ్యానందము
లిచ్చు కందము:
వెంనెన్నో స్తుదయించెను.
రక్షణంబు గంటిమి
యాత్మ! ప్రోవు మంటిమి.
క్రైస్తవ సంఘంబ!
సంతసింపుము.

John Falk

182 *Come Holy Spirit, heavenly Dove.* C. M.

1. దైవాత్మ, పరిశుద్ధుడా!
మాయందు ప్రేమను
సంపూర్తిచేసి మమ్మును
ఆశీర్వదింపుము.

2. మా యంతరాంధకారము
బోగొట్టివేయుము.
నీ సత్యమైన తేజము
మాలోను వెల్గనీ.

3. మా దుర్గుణంబులన్నియు
నివృత్తి చేయుము.
మా పాపమంత నాపగా
నీ శక్తి చూపుము.

4. సన్మార్గమందు నిప్పుడు
కాపాడు మమ్మును:
నీ రాజ్యమందు పిమ్మట
మా యాత్మ జేర్చుము.

Isaac Watts.

TRINITY.

త్రైయేకత్వము.

183 *Holy, holy, holy, Lord God Almighty.*

1. శుద్ధ, శుద్ధ, శుద్ధ! సర్వశక్త ప్రభు,
ప్రాతఃకాలస్తుతి నీకే చెల్లింతుము.
శుద్ధ, శుద్ధ, శుద్ధ! కృపాల దేవ;
సదా ముగ్గురైయున్న శ్రీ త్రియే
కుడా!

2. శుద్ధ, శుద్ధ, శుద్ధ! అని పరమందు
పరవాసులెల్ల నిన్నే శ్లాఘింతురు;
కెరపు ఖురూబులు సాష్టాంగ పడి,
సర్వకాల ముందు నిన్నుతింతురు.

3. శుద్ధ, శుద్ధ, శుద్ధ! తేజరిల్లు దేవ,
పాపి కన్ను చూడలేని మేఘవా
సివి.
అద్వితీయప్రభు, నీవు మాత్రమేను
కరుణ, శక్తి, ప్రేమరూపివి.

4. శుద్ధ, శుద్ధ, శుద్ధ! సర్వశక్త ప్రభు,
సృష్టిజాలమంత నీ కీర్తి పాడును.
శుద్ధ, శుద్ధ, శుద్ధ! కృపాల దేవ,
సదా ముగ్గురైయున్న శ్రీ త్రియే
కుడా!

Reginald Heber

184 *Come, Thou almighty King.* 6.6.4.6.6.6.4.

1. ఓ శక్తి రాజా, రా;
నిన్నే స్తుతింపను
సాయ మిమ్ము.
మా తండ్రి దివ్యుడా,
సర్వత్ర శూరుడా,
రమ్ము ప్రాచీనుడా,
మ మ్మేలను.

2. యేసూ ప్రభూ, దిగు;
జయించు శత్రులన్
మమ్ము గావు.

నీ గొప్పసాయమే
మా ప్రభు, చేయవే;
మమ్మెంచు నీ కడన్
మమ్ము విను.

3. రా, దేవవాక్యమా!
నీ ఖడ్గధారివై;
మమ్ము విను.
నీ వాకి వాక్యము
దీపించు కీర్తిని
మా మీద దిగ్గుమా,
గొప్ప శుద్ధాత్మ.

4. ఓ దివ్య శుద్ధుడా!
ఈ హెచ్చు కాలమున్
సాక్ష్యమిమ్ము.
ఓ సర్వశక్తుడా,
మా హృదు లేలుమా;
నిం బాయనీకుమా,
గొప్ప ఆత్మ.

5. త్రియేక దేవుని
కౌ నిత్యస్తోత్రముల్
ఇప్పు డెప్పు;
మా రాజ కీర్తిని
వీక్షించి, కాంతిని
సదా మే మిందు నీ
ప్రేమా సుఖముల్.

Anonymous.

185 *All glory be to God on high.*

1. పైనున్న దైవకృపకు
స్తోత్రంబు కల్గుగాక;
యే కీడునుండి మనకు
నెప్పుడు హాని రాక
దైవానుగ్రహ మున్నది.
భూలోకమంత నెమ్మది.
విరోధము ముగించె.

2. నిన్ను, సుశ్రీ, మా దేవుడా!
ఆరాధించుచున్నాము.
నీ యేలుబడిలో సదా
సుఖంబుగా నున్నాము.
నీ శక్తి కంత ముండదు;
నీ యిచ్ఛ నెరవేరును;
మా కది చాల మేలు.

3. యేసూ! దేవపుత్రుండవై,
నీ రక్త మిచ్చినావు.
మా దైవ మధ్యవర్తివై,
మమ్ము రక్షించినావు.
ఓ గొఱ్ఱెపిల్ల! దేవుడా!
మా విన్నపము వినుమా;
మా యందు కనికరించు.

4. దైవాత్మ! ప్రియవరమా!
మా యాదరణకర్త!
ఓ శుద్ధపరచువాడ!
మాలో నీ శుద్ధవార్త
నిత్యమునుండ కావుము,
ఇప్పుడది యుంటె పాపము.
అదే యెంతో క్షేమంబు.

Nicholas Decius.

186 *Praise of the Divine Trinity.*

త్రైయేక దేవుని స్తుతి.

రా — ముఖారి. తా — అట.

పరిశుద్ధ పరిశుద్ధ — పరిశుద్ధ ప్రభువా — నిరతము తెలిసి నిన్ — వర్ణింపగలమా ॥ పరిశుద్ధ ॥

1. పరిశుద్ధ జనకుండ — పరమాత్మ స్వరూపుడ — నిరుపమ[1] సంబుద్ధి — నీతి ప్రభావా ॥ పరిశుద్ధ ॥

2. పరిశుద్ధ తనయుండ — నరరూప ధారుడ — నరులను రక్షించు — కరుణా సముద్రా ॥ పరిశుద్ధ ॥

3. పరిశుద్ధమగు నాత్మ — నా మనస్సు నాత్మ — పరమానంద ప్రదాన — శక్తి ప్రకాశకిరణమా ॥ పరిశుద్ధ ॥

4. ఏక త్రిమూర్తి స్వరూపా — నీకు సదా — ఘనమహిమ చెల్లును — సదా[2] నిత్యముగా ॥ పరిశుద్ధ ॥

J. V. Martin.

1 సరిరాని తెలివి. 2 సంపూర్ణముగ.

187 *Father of heaven! Whose love profound.*

రా—ఆసావేరి. తా—ఝంపె.

పిల్లెట్ల ఇస్సాకు.

పరమండలపు తండ్రీ—కరుణా సాగర నిత్య—మరణాంతా స్పందే దయా—
స్మర బ్రోచితి=దురితాత్ములము నిర్ద్ర—దరిజేరి మ్రొక్కి—మా—దురితంబు
లణగింప పరము నీ ప్రేమ ॥ పరమం ॥

1. సర్వశక్తుడ! సుతుడా!—సత్యావతారమా!—సర్వజనయాజక! సద్వ
క్త్రమా!=సర్వ రక్షణ కృప—పతితాత్ములము మాపై—నిర్వాణ మొసగు
మ—నిన్న కోరితిమి ॥ పరమండ ॥

2. పరిశుద్ధాత్ముడ! నీ దయా—దరిచేరి మా యాత్మ—మరణ సంశయములు—
మట్రంచి లేచున్=పరమ జీవ బలంబు—సాపాత్ములము మాకు—నిరతం
బు నొసగుము—నిత్యాత్ముడ! దేవ! ॥ పరమండ ॥

3. దేవ! త్రియేక! యాత్మ'—ఘన యెహోవ! శ్రేష్ఠ!—అనిశంబు సం
తోష—దాయకుడా!=మనుష్యాళిమునకు మోక్ష—మిని పాపక్షమ జీవ—మును కృ
పయును నిమ్ము—నిను నమ్మితిమయా ॥ పరమండ ॥

Edward Cooper.

THE CHURCH.

188 *The Church's one foundation.* 7. 6. D.

1. ఈ సంఘమునకు నాథ సాంఘిక దీని నాథ
ఘనుడే; నీటిలో సువాక్యము;

ఈ సంఘమున్ వరించి
పైనుండి వచ్చెను;
తా స్వంత నెత్తు రిచ్చి,
కొన్నాడు దీనిని.

2. దేవుం డొకండె, సుమ్మీ,
ప్రభుండు నొక్కడే;
విశ్వాస ముద్భవమ్మీ,[1]
మట్టంబు నొక్కటే;
ఆత్మం డొకండె, యొందు
శరీర మొక్కటే;
స్నానంబు, రాత్రి విందు,
నిరీక్ష యొక్కటే.

3. దుర్బోధకుల్ నిజంబు
గా చీల్చియుండెను,
విభాగ మాయె సద్వి
రూపంబు మారగా;
భక్తాళి వేచుండ్రు
తేజోదయంబుకై.
ఈ యేడ్పు లంత మొందు;
సౌభాగ్యోదయం బగు[3].

4. అంతర్య[4] దుఃఖబాధ
లన్నింటి నోర్చుచున్,
ఆ నిత్య సౌఖ్య మాప
పొందంగ గోరుచున్,
సద్భక్త పంక్తితోడి
మోదంబు నొందగా,
సంఘంబు యేసు గూడి
సౌఖ్యంబు నొందును.

S. J Stone.

189 *Jesus, with Thy Church abide.* 7.7.7.6.

1. కాపు ప్రాపునై యేసు,
సంఘమందు నుండుమా;
శోధనంబు రాగను,
మా మొ రాలకింపు.

2. ప్రేమ చేయి చాపుమా,
శత్రు భీతి బాపుమా,
బాధలన్ హరింపుమా:
మా మొ రాలకింపు.

3. శాంతి జీవ శాస్త్రముల్
శుద్ధి బొంద జేయుమా
నీదు మాట నమ్మను:
మా మొ రాలకింపు.

[1] పుట్టుక. [2] ప్రకాశము కనబడును. [3] సుఖము కలుగును. [4] లోపలి.

4. శాస్త్రి సత్య ధర్మమం
లేక మాన్య సంఘము
గెల్చు మాన వాలిని:
మా మొర నాలకింపు.

5. దీన సంఘు గాంచుచు,
భ్రష్టు జూచి కాచుచు,
సాయ మీ విచారికిన్:
మా మొర నాలకింపు.

6. పాప ఛాయ లేకను,
గొప్ప భాగ్య మొందను,
శుద్ధ కాంతు లీయుమీ:
మా మొర నాలకింపు.

7. మింట సిద్ధపర్చెడు
నీ సుభాగ్య మీయుమీ,
నిత్య స్తోత్ర పాత్రుడా!
మా మొర నాలకింపు.

Thomas B. Pollock.

190 *I love Thy Zion, Lord.* S. M.

1. ప్రభూ నీదియౌ మం
దిరంబౌ సీయోనున్
రక్తమిచ్చి, యేసు నా
న్న సభ ప్రియము.

2. ప్రేమింతు నీ సభన్;
స్థిరంబు గోడలు
ప్రియంబు కంటి పాపగా,
నీ చేతి ముద్రగా.

3. కన్నీళ్ళు గార్తునే;
ప్రార్థింతు నా మొరన్;
ప్రయాస మెల్ల బాపను
జీవింతు నా మొక్క.

4. మహా మోదంబుతో
ఆకాశ మార్గమున్,
సంస్తుతి గోష్ఠి యౌ స్తో
త్రములన్ స్మరింతును.

5. విమోచకుండవు, నా
, యేసు మిత్రుడా!
నీ చేయి పాప మృత్యులన్
మరింత శత్రులన్.

6. జీవ్రత్రాణి తిరణా
సుగౌరవంబులన్,
ఆకాశ సౌఖ్యమున్ సీయోన
కిడింపు; సత్యమే.

Timothy Dwight

191 *Glorious things of thee are spoken.*

1. దేవపట్టణమా! సియోనా!
నీ మహాత్మ్య మాడితి[1]
మాడి, తప్పనట్టివాడు
చేసె నిన్ను స్వగేహము.
గట్టిమీద కట్టబడ్డ
నీ గృహలు కెవ్వరు?
రక్షణంపు గోడలున్న,
భ్రమించవచ్చు శత్రులన్.

2. శాశ్వతంపు ప్రేమ నీరు
జీవవాకి[2] జూడుము;
వాంఛితంబు లిచ్చి నీవు
లేములన్ని పాపును.
ఎప్డు పారు నీ కిటుండ
దప్పిగొందు లెవ్వరు?
నిత్య మీ కృపాఝరంబు
క్రీస్తు దాత బోలును.

3. నే సియోను వాసి నైతే
నేని క్రీస్తు నామమున్,
నాకు కొంచె నీకు నేను
భూమి నేల పలికినన్.
ఐహికంబులౌ సుఖంబు
లన్ని యస్థిరంబులు;
నిత్య శోభ మిమ్ము స్వర్గ
మే సియోను క్షేత్రము.

John Newton

192 *A mighty fortress is our God.* P. M.

1. మా కర్త గట్టి దుర్గము.
నే నమ్ము నాధారంబు;
సంప్రాప్తమైన కష్టము
లన్నిటిం దొలంచు.
ఆ ప్రాత శత్రు
వెంతో క్రూరుడు,
కినా మహాఘము
ఉపాయ శక్తులు;
అసాధ్యుడు నిక్కముగను.

2. మేమా నెంచి పోవుదము,
మా శక్తి నిష్ఫలంబు.
మాకై ప్రభుని కూడను
యుద్ధంబు చేసి గెల్చు.
ఆతం డెవ్వడు?

[1]కనుగొనిరి. [2]జీవనంబు. [4]కృపనదము.

యేసు క్రీస్తను
మా రక్షకుండు.
మరొక్క డెవ్వడు?
అతండే గెల్పు పొందు.

3. ప్రపంచ మంతటన్ గ్రమ్ము
పిశాచు లేమి చేయు?
మ మ్మెల్ల మ్రింగ వచ్చిన
మా కేల భీతి చేయు?
ఈ లోకాధిప
త్యుగ్రుడైనను,
నా నేమి చేయు?
దీర్పొందె నతడు:
నశించు మాటతోనె.

4. వాక్యంబు నిత్యమే గదా.
దుర్బోధ నంటరేము.
దైవాత్మ తోడుగుం గదా
నా నిన్ను చేయ నేర్పు.
కుటుంబమును,
సత్కీర్తి, ధనీ,
ప్రాణంబు పోయినన్,
స్వర్గంబు వానిదె
రాజ్యంబు మాదె గదా.

Martin Luther

193 *God is our Refuge and Strength.*

46 వ దావీదు కీర్తన.

దేవుడే నా కాశ్రయంబు—దివ్యమైన దుర్గము=మ—హా శ్రమ లందా
పదల న—హాయుండై నన్ బ్రోచును। అభయ[1]—మభయ—మభయ మెప్పు—
డానంద—మానంద—మానంద మహా। దేవుడే।

1. పర్వతములు పెకలి—సీ—యూడ్చి[2] మారు పడినను=సర్వమున్ ఘోష
పింపుచు—నీ—సంద్ర ముప్పొంగిన। అభయ — మభయ—మభయ మె
ప్పు—డానంద—మానంద—మానంద మహా॥ దేవుడే॥

2. దేవు డెప్పు డేకముగా—దేశము నల్లుడ=అ—దేవు నందు ప్రజలు
మిగుల—ధన్యులై వసింతురు। అభయ—మభయ—మభయ మెప్పు—డానం
ద—మానంద—మానంద మహా॥ దేవుడే॥

[1]భయము లేదు. [2]భూమి.

3. రాజ్యముల్ కంపించిన—భూ—రాష్ట్రముల్ ఘోషించిన=పూజ్యుఁడౌ యెహోవ వైరి[1]—బూని సంహరించును । అభయా—మభయా—మభయ మెప్పు—నానంద—మానంద—మానంద మహా ॥ దేవుడే ॥

4. విల్లు విరుచు నాయనే—తెగ—బల్లెము నరుకు నాయనే=చెల్లచెదర జేసి రిపులు[2]—నెల్ల ద్రుంచు నాయనే । అభయా—మభయా—మభయ మెప్పు—నానంద—మానంద—మానంద మహా ॥ దేవుడే ॥

5. పిశాచి ప్రాణబలము నాగో—దెనుగులాడ జడియను=నశించి శత్రు గణము దేవు—నాజ్ఞవలన మడియును[3] । అభయా—మభయా—మభయ మెప్పు—నానంద—మానంద—మానంద మహా ॥ దేవుడే ॥

6. కోటయు నాశ్రయమునై యా—కోబు దేవు డుండగ=ఏటికింక వెరువ వలయు—నెప్పు నాకు పండుగ । అభయా—మభయా—మభయ మెప్పు—నానంద—మానంద—మానంద మహా ॥ దేవుడే ॥

194 *Fear not, O little flock, the foe.*

చిన్న మందా భయపడకుము.

[illegible]

రా—సౌరాష్ట్రి. తా—అట.

భయ మొందకో చిన్న మందా—నీవు—భయియించు క్రీస్తే నీ—ప్రాణ ప్రియుండు ॥ భయ ॥

1. నిను కెల్ల వెదకు శత్రువుని—శక్తి—యును మ్రింగ తలచు[5] భీకర—ని భీతి గానను=నిను నొక్క వేళ మార్చిల్ల—జేసి—నను వాని కొలుపు తృ—ణము మాత్రి ముండున్ ॥ భయ ॥

[1]విరోధి. [2]శత్రువులు. [3]చచ్చిపోవును. [4]ఆశ్రయము. [5]కోరను. [6]కరాగ్రము.

2. నీ పోరాటము కారణంబు—దేవుని దౌ గాన కరుణతో—నీకై ఖడ్గము తా = నే పూని సలుపు యుద్ధంబు—తుదకు—నీ పాపభయము మెన్న—డును మాల్పిల్లన్ ॥ ధైర్య ॥

3. భూమి నరకము శత్రు బలములన్ని—నీ మీద ద్వేషముంచి—నేరవు నిజము = స్వామి నీయందు వసించు—నీ కడమి కొదవ నిక్కై—క్షేమము కలుగు ॥ ధైర్య ॥

4. ప్రభు యేసు సభ నాయకుండు—మనకై—ప్రఖ్యాతముగ బోధి—ప్రధా నుండౌ[1] గాక = విభు శుద్ధులును హతసాక్షులును—భూ—నభ ములే[2] యుగ యుగా—లభినందింతురుగ ॥ ధైర్య ॥

Jacob Fabricius.

195 *Great is the Lord our God.*

48 వ దావీదు కీర్తన.

రాగ: శుభోదయము గద తుబదన పదిగా.

భాసమానము[1] నీ ప్రభావ తేజము ఘనత—ప్రభువా యెన్నగ శక్య మా—నీ సంఘములను నివాస స్థలములుగ—జేసికొనిన దేవ—నీ సాటి యెవ్వరు ॥ భాసమానము ॥

1. నీ కృపాలయములలో—నీ యునికి పట్టులు[4]—నెంతో రమ్యములైనవి = శ్రీ కృత మా కవి—శ్రేయరతకములై—శ్రీ లాసగుచుండవే—కాలోచితంబు గ ॥ భాసమానము ॥

2. మహనీయ పట్టణమగు సియోను సద్భాగ్య—మయితి వాశ్రయం

[1]స్తుతింపబడదగువాడు. [2]ఆకాశము. [3]ప్రకాశించుచున్నది. [4]ఉండుచోట్లు. [5]సంపదలు.

ము = మహిని నీ రక్షణ తేజో—మయము ప్రకాశింప—మనుజు లెల్లరు గ
నగ—మహాత్మ్య! యెప్పుడు ॥ భాసమానము ॥

8. నీ చిన్న మందప్పుడు—నిలిచి యుండెను గాని—నీ కృప చే నీతిగ = గాని రక్షించితివో—ఘన పూర్వులకె కాక—కని కన్న లాగ మే—ముసు వర్ధిలుము సంద్ర ॥ భాసమానము ॥

Isaac Watts.

196 *The Church of Christ a ship.*

ఆసావేరి. తా—మిశ్రచాపు

" క్రీస్తు సంఘము ఓడ."

దారుణమగు మరణ—వార్ధి దాటు నా—నావ క్రీస్తుయే సంఘము = భూలోక మగు నరకములనెల్ల—సారము వేరములుకై గొని - బారుచుండు నన్నుదరి చేరు కైస్తవ—దారి గనరే ॥ దారుణ ॥

1. ఒక్క దెబ్బకు నెగసి—యొక్క పెన్నుడిమను నీ—రొక్క గాలి పరిమి నావు = ఎక్కడైనను బోక నిలుచు—యుక్కు పోవునదియు నలుచిన—దిక్కు నిక్కమైన నౌకలు—అక్కరకు రావేమి చేసుము ॥ దారుణ ॥

2. మంగళ స్వర్గాలయో—శృంగారపురము నే—లుంగుచున్నది ముందట = పొంగి పారుచు మరణ నదిని—తరంగములు తెలంగుచున్నది—భంగపడకుండ మనకు క్రైస్తవ—సంఘమను నోడున్నదిదిగో ॥ దారుణ ॥

3. వారి రహిం దప్పిన—యాదేవుడు దాని—నాథుండై నడుపును = బాధ లొందక నరులందరికి—తెరదీసి క్రీస్తు యేసు—నాథుడే నావికుడు క్రైస్తవ—వేదమే చుక్కాని దీనికి ॥ దారుణ ॥

4. మానవులందరు మరణాంబుధిని దాటి — మహనీయముగు నోడి
గిరియౌ = దీనిలో నెక్కి — యిందు ముందే — మాముగ వాక్యమును విని సుజ్ఞాన
మొందినవారు క్రైస్తవ — స్నానమును పత్రికను బొందిరి ॥ దారుణ ॥

5. సరిగాంబుగా నిందు — విజ్ఞాన బోధకుల్ — వినిపించుదురు వాక్యము —
గొదగొనిన యాత్మలు తృప్తి — గొనును ప్రభు భోజనములోనే — హృదయ
గేహములలో దేవు నాత్మ — యెప్పుడు దీపంబై వెలుంగును ॥ దారుణ ॥

6. పలు దివ్యసంగీత — ములతో సాగుచు మనము — అలయకుండగ
బోదము = అలముగలయా — యాలలు దాటి — పరమపుర ద్వారముల వెలుపల —
గలిగిన పరిశుద్ధ జనమును — కడకు మోక్షము చేరుకొందము ॥ దారుణ ॥

7. కరుణామయుని సన్నిధిలో — జేరకపోయిన నిత్య — నరకమంతమం
దున = మరియు నరకపు దినపు బాధలు — పరిహరింపగోరు వారలు — మరణ
మొందకముందు ప్రత్యక్ష — కరుణ మను గ్రంథమును వినరే ॥ దారుణ ॥

R. David.

CONSECRATION OF CHURCHES.

దేవాలయ ప్రతిష్ఠ.

197 *Place of Worship hallowed.*

రా — యదుకులకాంభోజి. తా — ఆది.

యెహోవా నీ మహిమ స్థలము — యేసుని సుందర మందిరము — ఇది
యెందునో నిత్య మంగళకరము — సాహసమున క్రైస్తవాళి నోదను — స్నేహ
మమర నీ శిష్యులు నిపు డీ — గేహమునకు[1] భక్తిని జేరితి నీ — వాహములను[2]
పరదుడ దీవింపుము ॥ యెహోవా ॥

[1] ఇల్లు. [2] ఇచ్ఛ.

1. ఆకాశము నీ సింహాసనముగా—నవని నీ యడుగుల పీఠముగా—నమరు చేన నీ కెవ్వరు సాటి—నీ కొరకొక మందిర మొనరించుట—కే కుంభి నిలో[1] నేకి శక్యము?—ప్రాకటమైనను నీ సద్భక్తా—నీకంబులే[2] నీ నికేత నంబులు[3] ॥యెహోవా॥

2. పరమండలములందు [illegible] ప్ర కాశమంపరే—తిరతిరముల క్రైస్తవ సముదాయములు—[illegible] నీ మందిర భరితములై—చిరకాలము నీ సేవ కొనరగ్రాహ—సారముల నిమ్ము [illegible][4] ప్రా [illegible]ంగుము ॥యెహోవా॥

3. ఆనందముగాను నిందలో నీ—న్యారాధనము ప్రియ భక్తుల—డెందము లే నీ మందిరములు గా—ముంనొనరించుచు పొందుగ నలు దెస—లందు నందు నగ బృందంబులు[5] [illegible]—సంఘ సమాజములు [illegible] సద్గతి పొందుట— కెంచగాను నీ [illegible] నొనర్పుము ॥యెహోవా॥

4. పతినాగన్నలై [illegible]—పాప [illegible] గాడిలకు నందు—[illegible] వారి గృహముగ నందున్—[illegible] క్రీస్తుండే గృహపతియై—ప్రతి వారికి [illegible] వా—[illegible][6] [illegible] [illegible] [illegible] [illegible]వధ[7] మిడ ప్రోవను ॥యెహోవా॥

5. ధాత్రిలో [illegible] [illegible] గుడారంబులలో—[illegible] [illegible] [illegible] నీ [illegible]—[illegible] మా [illegible]—భూరి భాగ్య పరిపూర్ణులమై [illegible]—[illegible] మా [illegible] మొసంగుము ॥యెహోవా॥

Ch Purushottam.

[1]భూమి యందు. [2] [illegible] [illegible] [illegible]. [3]గృహములు. [4] [illegible]. [5] [illegible] సమూహములు. [6] [illegible] సమూహముచేత. [7] [illegible] [illegible] [illegible] [illegible], [8] [illegible] [illegible].

198 *Come Thou now, and be among us.* 8.7. 6 lines

1. ప్రభూ, కర్త నిన్ ప్రార్థింతు
మిప్డు మాలో నుండుము.
మత్ప్రతిష్ఠి తాలయంబు
నింపుమా నీ సన్నిధిన్.
ప్రతిష్ఠాతి వీవె యూచు
వాసమంత జేయుము.

2. నమ్ము వార లింతకన్న
గొప్ప గుడు లౌదురు;
త్రికరణ శుద్ధి నావు
నిన్ను నమ్మ జేయుము.
నీ యాలయముల్ వారు
మారకుండ నిల్పుము.

8. మాదు కానుకల్ నీ ప్రీత మ
లంకరించు గావుత!
తోచు నద్ది శుద్ధముగా,
నిండుగాక కానుకల్.
శుద్ధము క్షేమమై నిత్య
మా ప్రీతి నుండు గాక.

4. నా బోవు న్యాయ ప్రభువ!
ప్రేమ నిటు మా యాత్మ
నీ ప్రీతిముల్ నింపుము
ఉన్ ప్రతిష్ఠము.
నీ యాశీర్వాదములను
మా కిప్పు డొసంగుము.

J. M. Neale.

199 *Dedication of the House of God.*

[illegible]

రా—శంకరాభరణ. తా—ఆది.

వందన మిదిగో యెహోవా వందనా—భక్తి వందనా—నిత్య వందనా—
వందన మిదిగో సుభక్తి—ప్రపంచ పరిపాలా నిత్యా—వందనాయి మోక్షవర—
మందిర వాసా వందనం ॥వంద॥

1. నిరత మోక్షానంద భరిత—నిరసించు మే మన్దిక దురిత—భరితాత్ముల

మై నెర నమ్మితిమి–పరిశుద్ధాత్మ నొసగి పతిత–పావన మొనరించు
భవ్య–స్తోత్రుడా–శుభ చరిత్రుడా–సరస పాత్రుడా–లోక–నరులకు
జీవమిచ్చిన ఘనమిత్రుడా–దేవపుత్రుడా–యూదాగోత్రుడా–మమ్ము-
సురుచిరంబైనట్టి పరమ–పురికేగిరము నరుగ దివ్య–కరుణా సాహాయ్యము
రవ్వంత–దరిజేర్ప దయచేయు సంస్తుతి ॥వందన॥

2. ఆకాశము సింహాసనంబు–లోకమే పాద పీఠంబు–నీకై మే మొకా–
లయంబు–నేకరణిం గట్ట వరంబు–ప్రాకటంబై యొప్పు పరమ–త్రిత్వ
మై–నిత్యమై–ఏకత్వమై–స్వర్గ–శ్రీ కరాకారుండ–పితృత్వమై–వర పుత్ర
త్వమై–శుద్ధాత్మత్వమై–అదృశ్యాకారవంతుండ నిన్ను–నాకాశాకాశ
ములే పట్ట–లేకుండ వుహస్తకృతంబగు స్తోకాలయ మిదెట్లు బట్టు ॥వందన॥

3. వర భక్తాత్మ వాసుండవే–నిరుపమ మానసోల్లాసుండవే–సురుచిర మోక్ష
పూజ్యుండవే–కరుణ నీ యాలయము నిండ–నెరజల్ల దీప్తిచే మించి–
శోకము–పాపరోగము–నిత్యత్యాగము–శేయ–నరతత్వబోధ నాటి
సుఖ–భోగము–లనుభోగము–అనురాగము–గోడ–పనవశాపఫలంబు నొ
సగి–దురిత రోగాదులను మాన్ప–నరుల నీ యాలయము జొచ్చి వరముల
నిమ్ము యెహోవా ॥వందన॥

4. దురిత రోగాదులకు మందు–దొరుకు నీ యాలయమునందు–నరులారా
యేసుని పొందు–చిరకాల మారోగ్య మొందు–నిరతంబు దరి జేరువాడు–దేవ
దము–నిత్యానందము–ఘన నీ పందము–నొంద–గురుతర విశ్వాసము చే-
కొందము–మోక్షానందము–గనుగొందము–రండు కరుణాబ్ధి క్రీస్తుండు
మనకు–వరదుండై యాలయమునందు–విరక్తిన్ విన్నారాధింప–నరుల
సంరక్షించు స్వామి ॥వందన॥

5. నూతనాలయంబునందు–ప్రీతిచే ప్రవేశించిన–పాటకులపై నెట్టిదియు–నీతి
ఫలి తాశీర్వాదమును–గూర్తువని నమ్మితిమి యేసు–నాయక–మోక్ష-

దాయక—మరజేయక—నీ ప్రతీత నామమున వేడ—కోయక—గురి దీయక —నిన్ను ధ్యాయక—సర్వ—దాతయా యెహోవా పక్ష—పాత రహితమైన స—నాతన జనకుడని మధుర-గీతినిలయాచే బాడెదము ॥వందన॥

Guntur Mission

THE CHURCH'S ENLARGEMENT.

సంఘ వ్యాపకత్వము.

200 *Thou, Whose Almighty word.* 6.6.4 6.6.6.4.

1. మహాత్మా! మాటతో
చీకాకు చీకటుల్
హరింపగా,
మోదాలకించి, నీ
సువార్త సూర్యునిన్
వెలుంగు లేనచో
వెలుంగనీ.

2. ప్రభుండ! రక్కలన్
చికిత్స వెల్గులన్
సహింపగా
చికిత్స సాకికన్,
వెలుంగు గుడ్డికిన్.
మనుష్యజాతికిన్
వెలుంగనీ.

3. ఓ పావనాత్మ, నా
యొసంగ జీవమున్,
ఇట్టి ద్వారన్.
కృపా ప్రకాశమున్
నటించి నీటమైన్
వెలుంగు లేనచో
వెలుంగనీ.

4. జలంబు, జ్ఞానమా!
ప్రియంబు త్రిత్వమా!
దయాళుడా!
త్వరంపు యుక్తమౌ
నగాధ మీ వెగాం;
ప్రపంచమంతటన్
వెలుంగనీ.

John Marriot.

201 *Saviour, sprinkle many nations.* 8.7.D.

1. యేసు! నీదు జాలివల్ల,
లెక్కలేని రాష్ట్రములన్
స్నానమొంది సంతసిల్ల
నిమ్ము వారి డెందములన్;
నీవు సిల్వఁ బొందినావు
చాటఁజేసి రాష్ట్రములన్
నాడనిమ్ము ప్రాణకున్
నీ కృపా ప్రకాశమున్.

2. వినియుఁ గ్రహింపకున్న
మత్సరించి మానఁగా
నిన్నుఁ గాంచు తృష్ణమిన్న
కాంచి యేసు మెచ్చుగాను;
కోరి వెన్నెలిల్లుమంచు
నట్లు, దేహి నిచ్చుదా
పాపికోటి ప్రాప్తి వంచు
కోరు నొప్పు గద్గదా.

3. ద్వీప వాసులెల్ల గలు
పాచికోక, దావక
జీవకాంతి నంపి నీవు
వాక్కు కొత్తిపొట్టుక
ప్రేమదీప్తి జ్ఞానకాంతి
గల్గియూ వాక్యము
చెప్పి, గొప్పరప్పల్ల గీతి
పాడ కోటి నందుము.

Arthur C. Coxe

202 *Saviour, sprinkle many nations.*

[illegible]

రా—[illegible] తా—ఆది

పరిశుద్ధాత్మను [illegible] ప్రోల్పు [illegible] —పరిశుద్ధ [illegible]
[illegible] యెహోవా ॥పరి॥

1. సిలువపై నీ ప్రేమలు—చెన్నుమీరఁ [illegible] పలింపుగా—చెలువంబున నీ కృపా
కిరణాల్—[illegible] జూపుమా ॥పరి॥

2. లోకపు జనులందరు-నీకనో దూత నిను గొల్వను—లోకరీ గొనుచు కడ్గగ
నాలు దుచు-నీ నాయకులై యున్నారు ॥పరి॥

3. పరలోక నాథుడవై-పరగ నరలోకమున బుట్టిన—గుణాకరుడా నిను
గ్రోలుటకు-గోరుచుండెదరెల్లరు ॥ప॥

4. పావనాత్ముని తేజమున్-నీ వందిత ప్రేమానిలము—నీ నదీయు జ్ఞానంబు
ప్రబలెంగను ప్రభువా వేగిర నియ్యుము ॥ప॥

5. నీదు వాక్యము నియ్యుము-బోధకులకు ప్రోత్సాహ మనుదినము—బోధకు
లెల్లు గొర్రెపిల్లల్ గొర్రెలు ప్రకాశింపను ॥ప॥

Arthur C. Coxe.

203 *From Greenland's icy mountains.* 7.6.D.

1. హిమాచలంబు లున్న
గ్రీన్లాండు నుండియు,
ప్రవాళ తీరమున్న
ఇండియా నుండియు,
బంగారు పలుకు లున్న
ప్రవాహముల్ గల
ఆఫ్రికా నుండి మమ్ము
రమ్మంచు పిల్చును.

2. ప్రాచీన నదు లుండు
ప్రాంతాలనుండియు,
బహు మట్టిలున్న దిక్కు
బయళ్ళనుండియు,
అనేకనుండి మాకు
దేశంబు కాపాడి
యంచు వారు మమ్ము
పిల్తురు పిల్తురు.

3. కీలోకమందె సుజ్ఞాన
ముల్ మేమ కీడేల?
నరులకు జ్ఞాన జ్యోతి
నమ్మకంబు నేడేల?
రక్షణ ద్వారా మమ్ము
వృథా యగున్ గదా!
అజ్ఞానులమ్ము సర్వ
రాల్ చెప్పు ప్రమోదమున్

4. ఉన్నతపు వెల్గు దక్కి
మన మాత్మలు
తమంబు పాపులకు
దాచెదమా? రక్షణ
శబ్దంబు చాటు దిక్కుల
భూవాసులందరు
మెస్సీయా నామ భక్తి
నెరుంగు దాకను.

5. జలంబులార! గాలుల!
సర్వత్ర నీ కథ
సుకీర్తి సంద్ర మట్లు
వ్యాపింప జేయుడీ;
వధింపబడ్డ గొర్రె
శ్రీరక్షకుండును
మా ప్రభు, రాజు మమ్ము
నేలంగ వచ్చును.

Reginald Heber

---

204 *Jesus shall reign where'er the sun.* L. M.

72వ రాగము ...

1. శ్రీ యేసు రాజ్య మందును
సూర్యుండు వెల్గు చోట్లను;
వ్యాపించు వాని రాజ్యము
ఆచంద్రతారకంబుగా.

2. నిరంతరంబు ప్రార్థనల్
నిత్యమ్ముగాన్ శ్రీ యేసుకే;
సన్మానము ప్రశస్త్యమ్ము
సుగంధ ధూప సేవను.

3. సమస్త దేశవాసులు
భజింత్రు క్రీస్తు ప్రేమను;
శ్రీ యేసు పేరు బాలకుల్
నుతింత్రు బాల్యమందునే.

4. యేసుండె నీవు లోకమున,
ఖైదీకి సంకెళ్లూడును,
దయ్యంబుల్ శాంతి కల్గను,
సుభాగ్యమబ్బు దీనులక్.

5. శ్రీ యేసు శక్తి వలన
స్వర్గంబు కల్గు [illegible]
[illegible]
మరణము పాపు శాపముల్.

6. ఆ నామము ఎల్లల [illegible]
నినుతింతు గొప్పరాయుడు:
నరాళికిన్ ఎవ్వడన
నరాల దీవి నొందగా

7. మా రాజా కెల్ల సృష్టియు
విశేష సుఖముల్ గల్పుతన్;
దూతాళి మళ్ళీ పాడగా
ఘోషించు నీ భూమి యామేన్.

Isaac Watts

205 *How wondrous and great.* 5.5.5.5.5.5.6.5.

1. జగ త్ప్రభువా!
[illegible]
ధ్యానించబడు! నీ
[illegible]
తేజంబు [illegible]
[illegible]?
[illegible]
[illegible].

2. [illegible]
బోధింపుము నిను
నీ [illegible]
[illegible].
ఎల్లన్ [illegible]
[illegible] ప్రభుగా,
నీ కీర్తులు [illegible]
ము [illegible].

Henry U. Onderdonk.

206 *O Spirit of the living God!* L. M.

1. సజీవ దేవు నాత్మమా!
సంఘాగ్ర [illegible] ప్రేమతో
[illegible]
[illegible].
2. సువార్త చాటనీయుమా
సుహృద్వి లగ్నించాలుకల్,
ప్రహృష్ట [illegible]
[illegible].
3. నీ రాక [illegible]
నీ [illegible] క్రమమా;
[illegible]
ప్రకోప మాను ప్రేమకు.

4. శాస్త్రులు స్నాన మొందను
రావంగ జేయుమా సదా.
లోకాన నన్నిచోట్లను
రక్షింపు సిల్వ గెల్వలన్.

5. ఈ భూమి నెల్లవంశముల్
యేసే ప్రభుం డటంచును
సేవించునట్లు చేయుమా
శ్రీ యేసు పేరు గొప్పగా.

6. శరీరులెల్ల గతుగ
సంపూర్తి గాంచ దేవుడున్
అనాదినుండి చాలగ
నపేక్ష కల్గియుండెగా!

7. నీ ద్వారమందు నట్టులే
నిస్తారకుండు పొందిన
శ్రమాళి కట్టి పిల్పుని
ప్రేమందుగాక సిద్ధని.

James Montgomery.

207 *Go ye into all the world.* 8. 7. D.

1. రండి, భక్తులార! మీరు
యేసు ప్రేమ దెల్పుడీ.
రండి, యేసు క్రీస్తు పేరు
రాజ్యమెల్ల జాటుడీ.
పొండి, మీర లీ జగంబు
నందు మానవాళికి
ఇండి, లేక గతుగంబు
యేసు దివ్య వాక్యమే.

2. ఔర! క్రీస్తువారలార
యేసు మిమ్ము నాచును.
కాన మీరు ప్రేమ మీర
దాని సంత తెల్పను.
వెళ్లిపోయి, యన్యులందు
క్రీస్తో సువార్తను
చాటి, యేసు నామమందు
స్నాన మొంద జేయుడు.

8. అహో! యన్యులైన వార
లంధకారమగ్నులై
గాసి పొంది వెఱ్ఱి గాక
గావు పిచ్చు వారలై
మూగలైన బొమ్మలందు
భక్తి గల్గ యుండుచున్
ముక్తి లేక కష్టమందు
మున్గుచుండ్రు నిత్యమున్.

4. ఇట్లు నాళ్ళ మొందగాను
ఇంక జాగు కూడదు.
అయ్యో! యేసు క్రీస్తు తాను
వారికైరయి చచ్చెను.
కాన నీ సువార్త ముందు
చెప్ప వారి కెల్లను
వారు రక్షణంబు నొందు
నట్లొనర్చు మింకను.

5. యేసువా, కృపాసముద్ర,
మా కొసర్చు సాయము.
దీవ నిమ్ము, దేవ పుత్ర,
మేము చేయు సేవకు.
అన్య లింక నీదు పాద
భక్తిచేత మ్రొక్కను
పొందునట్లు మాదు నాథ,
యిమ్ము నీదు నాత్మను.

Hermannsburg Mission.

208 *The fall of Man.*

పాపోత్పత్తి.

రా—శంకరాభరణము. తా—త్రిపుట.

మన మొదటి తలిదండ్రుల్—మాయకు లోనైరి—యన్నలారా=వారి—
కినుగొనలకు సిగ్గు—గదర[1] మోములు[2] వంచి రన్నలారా ॥మన మొదటి॥
1. తమ నగ్నతలు[3] జూడ—దా మొప్ప లేరైరి—యన్నలారా=కొన్ని—
యామరిన మర్రాకు—లంగంబులను[4] గట్టి రన్నలారా ॥మన మొదటి॥
2. పరమాత్ము డిచు వాజ్ఞ—పాలింప లేరైరి—యన్నలారా=పూర్వ—పరి
శుద్ధ నిజ భాగ్య—పాపాత్ముల్లై పోయి రన్నలారా ॥మన మొదటి॥
3. నర వంశజాలకెల్ల—వారలె తెచ్చి రీ దురవస్థ—యన్నలారా=క్రీస్తు—మరణం
ష్టే

Ch Purushottam

[1] [illegible]. [2] [illegible]. [3] [illegible]. [4] [illegible]. [5] [illegible]. [6] [illegible].

209 Universality of Sin.

పాపముయొక్క సర్వసాధారణత్వము.

రా—కేదారగౌళ. తా—త్రిపుట.

నిజముగా పరిశుద్ధుడొకడైన—లేడిలను లేడు = వృజినములచే[1] కూడిన మది
ని బట్టి—సర్వమానవుల బోధమును ॥నిజముగా॥

1. చరిత్ర లతలకు మూల కందము[2]—దుస్స్వభావము దాని గూడిన—నరుల
లో పరిశుద్ధ పథము లెన్నటికి గనరావు = నెరవుగా[3] సత్కర్మముల చే—నెర
గూనను[4] గావింప లేరయ్యెరు[5]—ధరణి లోపల మురికి పట్టిన—చెరుకు [illegible]
ముంతున తెలుపక ॥నిజముగా॥

2. మనసు క్రియలన్నిటికి మూలం—అనుచు శాస్త్రము పలుక—మరి
యూ—మనసు శుచి గాకున్న నగునే—నరుని క్రియ శుద్ధి = యనిరి మా[7] హృ
దయము దుష్కృతుల—నలరి[8] మిథ్యా[9] శక్తి నొందెను—ఘనత గల సత్కర్మ
ములు నిలువనగా దెట్లాచరింప జాలును ॥నిజముగా॥

3. నరతతిమును పాపాగ్ని చేతను—గరుగుచున్న మనంబులో [illegible]
ధర్మము [illegible]—బాధలొనియుండున్ = నిరుపాధి [illegible]
లేదని—నిక్కము [illegible] వచ్చుచున్నది—పరమ దేవుడు క్రీస్తు కృతిము—
పాపులను రక్షింపగలయును ॥నిజముగా॥

Ch Purushottam

210 Gospel Doctrine

[illegible]

రా—[illegible]. తా—త్రిపుట.

యేసునామ కథా సుధారస! మిదిగో పానము సేయరే = మోసపోవు [illegible] ॥యేసునామ॥

[illegible]

1. ఇహ పరంబు లెవనిచే సృజి—యింపబడియెను జూడరే = అహహా
యా విభుం డవతరించెను—అతని గుణములు బాడరే ॥యేసునాథ॥

2. దురిత భరితుల[1] దుష్టచరితుల[2]—నరయ[3] వచ్చెను జూడరే = స్థిరముగా
మది నమ్మి యా ప్రభు—కరుణ మదిగోరి యాడరే ॥యేసునాథ॥

3. పనికి మాలిన వేలుపులదెస—పరుగులెత్తుట మానరే = ఘనవు[4] మీ
కొరకిచ్చు క్రీస్తుని—దయను బాత్రులై బూనరే ॥యేసునాథ॥

4. కర మమూల్యరక్తమున మనయం—దరిని బ్రోవను వచ్చెను = కరుణలో
పాపుల బిలుచు గురు—దరికి బోవుద మిచ్చను ॥యేసునాథ॥

5. పరమతత్వ నిధానబోధలు[5]—బాగుగ ప్రకటించెను = జీవ సుఖాస్పద
పదము[6] గోరిన—జీవులకు గనిపించెను ॥యేసునాథ॥

6. మరణమొందిన కొందరికి దా—మరల ప్రాణము లిచ్చెను = వర మహా
ద్భుత కార్యముల నీ—ధర ననేక మొనర్చెను ॥యేసునాథ॥

7. కుటిలబుద్ధుల బ్రోచి సజ్జన—గోష్ఠి నుంచుట గోరరే = దిటముగను నెమ్మ
ది మీ రొం—దుటకు క్రీస్తుని జేరరే ॥యేసునాథ॥

8. పాపములను దలంచి పశ్చా—త్తాప మెదలో బొందరే = ప్రాపు క్రీస్తు
డటంచు నమ్మి య—పార సౌఖ్యము లందరే ॥యేసునాథ॥

9. మనుజులగు శుభవార్త వాక్కు—లు—మనసులోపల బెట్టరే = యనుపమ
గుణములు వదలక భక్తి ప్ర—యత్నముల తుదముట్టరే ॥యేసునాథ॥

Ch Purushottam

[1]పాపములతో నిండియున్నవారిని. [2]దుర్మార్గమైన ప్రవర్తనగలవారిని. [3]వెతకుటకు
దేవుడు. [4]శ్రేష్ఠమైన [5]ముఖ్యబోధలు. [6]శాశ్వతముగనుండు ఆధారమయిన స్థలము

211 *Christ the Only Way.*

క్రీస్తుగాక గతి లేదు.

రా—మధ్యమావతి. తా—త్రిపుట.

ఇక నేమి గతి యున్నది—మానవులారా — ఇక నేమి గతియున్న
ది—పాపుల కోసము—ఇక నేమి గతియున్నది=ఒకడైన పరిశుద్ధ—దుర్గ[1]
లేదని ముందె—ప్రకటించి దావీదు—పలికె—లేఖనమందు ॥ఇక నేమి॥

1. ఇల రక్షకుడు లేమిని — గోత్రిలమంద — లెల్ల తమదారియును[2] —
పాపుల బోధిన వైద్య—ములు గురువులు వెద్కి — గల వేల వారు సద్గతి
జూప జాలరు ॥ఇక నేమి॥

2. మరియు[3] లనాగింప — పాపులనెల్ల—దరి జేర్చ ప్రతికింప = పరమే
శ్వరుడు తన—వర పుత్రుడగు క్రీస్తున్—ధరకంపె నాతని—శరణు జొరక
యున్న ॥ఇక నేమి॥

Ch. Purushottam

212 *Christ's service the best.*

క్రీస్తు సేవయే శ్రేష్ఠము.

రా—శంకరాభరణము. తా—ఏక.

యేసు ప్రభుని సేవయే మనలను—ఆ సుగతికి దీసు = దాస జనులు
జేరుడు ఇలు—దాసములను మోయుడు ॥యేసు ప్రభు॥

1. మేలౌ కులీను[4] ప్రసి—ద్ధాల[5] మల[6]మేలు—చాల మన మీరాగుర—
గాలా వర్ష[7] గూర్చు ॥యేసు ప్రభు॥

---

[1] [illegible] [4] [illegible] [5] [illegible] [6] [illegible] [7] [illegible]

2. అతులయ కరుణేశు[1] భువన—రతుగా[2] ఖల శిష్టా—న్వితు[3] బుధ రతు[4]
కృత—మోక్షు[5] యను దీక్షున్[6] ॥యేసు భ॥

3. మాటికి మిన్నేటికి[7] బో—నేటికి గాన్ నొవ్వ—నూటికి[8] నరకోటి
దురిత—వాటములను[9] మీటు[10] ॥యేసు భ॥

4. నిందాన్విత పరుష వాక్య—[11]ంబ దగులకు రసన[12] యా—నందలహరి[13]
నొందము నిం—పొందగ ప్రతి దినమున్ ॥యేసు భ॥

5. శ్రోత్రము[14] యాపవిత్ర నర [illegible]—త్రిలు [illegible] లోక = మైత్రిని [illegible]
[illegible] కర—మాత్రము [illegible] మనుమున్ ॥యేసు భ॥

6. పదమా ప్రతి పదమా పద—[illegible][15] మాస్వామి [illegible] = [illegible]మాలకు[16]
ముదమున [illegible]—పదమా [illegible] నముచున్ ॥యేసు భ॥

Dawson.

213 *Come to see Jesus*

[illegible]

రా—[illegible] రాగము. తా—ఆది.

[illegible] యేసు స్వామిని—[illegible] లూ[17] [illegible]
[illegible]—[illegible][18]—[illegible] —
[illegible]—[illegible][19] [illegible]—[illegible][20]—[illegible]కులగు[21]

[1] [illegible] [2] [illegible] [3] [illegible] [4] [illegible] [5] [illegible] [6] [illegible] [7] [illegible] [8] [illegible] [9] [illegible] [10] [illegible] [11] [illegible] [12] [illegible] [13] [illegible] [14] [illegible] [15] [illegible] [16] [illegible] [17] [illegible] [18] [illegible] [19] [illegible] [20] [illegible] [21] [illegible]

నర—నారీ జనులకు—దాగక[1] మొసగను—దానె నిలుచునట — దారు
ణ[2] పాప మ—హారణ్యములకు—గారుచిచ్చుగతి[3]—గన్పడు వాడట— ఘోర
దరిద్రత—గూల్చెడి వాడట—సాంబగు తన—సభకు మకుటమట ॥దాగ॥

1. పతితపావనహా[4] వేల్పట—అనాది దేవ — సుతుడై యిలకేగివాడట —
పతితను కదుడురి — తతి మోయుతివుగు[5] — ప్రతిదేశమునకు—హితి భా
స్కరుడట[6] — అగులిత[7] మోక్ష—స్నాత గురు గ జూడట[8] — కుతలంబున[9]
న—ద్గతి రహితంబగు — పతితుల గావను—బ్రతికిన వాడట — అతిశుద్ధతను—
తుతి గోనితము[10]—క్రతముగ[11] పిలుసను—నతి దొసంగెనట — వృతిని
జయించుచు—బ్రతికిరేచెనట—మతి నమ్మిన మన—గతి యితడనట॥దా గ॥

2. తుద లేని మహిమ వాడట—తను గొల్చునా—ప్తాదయుల సా
మ్రాజ్యమూటట — చెదరిన గొర్రెల— వెదుకవచ్చెనట—చిచికుపలగు[12] జన—హృ
దయము లన్నిట—బదిలముగా నె—మ్మది నిడువాడట—వదిగెటు మత[13] జన—
పద నగముల న—మ్మదిని శుద్ధ వాక్యము—లికిదవాడట = సదయుడ సంఘాల—
కధిపతి [illegible] [14] — [illegible] — [illegible] సాదుల నాథు—
ప్రవిదగు విభుడట—యిల్లగ్గో మన గతి—జేసిన వాడట ॥దా గ॥

Ch. Purushottam

214 Serve Christ.

[illegible]

గా — [illegible]. తా — [illegible].

యేసు క్రీస్తుని గొల్వగ్గ — యీ [illegible] — ఎవ్వరు లేరు వాని

[illegible]

కన్న = యేసుని వాక్యము—లెవ్వరి కబ్బునో—సోసము విడి పరవాసము
నొందుదును ॥యేసు క్రీస్తుని॥

1. సత్యుడగు నిత్యుడాయెనన్న—ఈ సర్వ సృష్టి—చక్కగా సలిపి నిలిపె
నన్న—వ్యత్యాసము లే—మియు లేకుండగ—సత్యుడు శేషను—సర్వ జగం
బును ॥యేసు క్రీస్తుని॥

2. నిరాకారుడు నిశ్చయుడన్న—నరుల రక్షింప—నరాకారుడైనా
డన్న—నరుల పాపముల—పరిహరించుట—కొరకై మరియ—కొడుకై పు
ట్టెను ॥యేసు క్రీస్తుని॥

3. పరిశుద్ధవంతుడాయెనన్న — ప్రభుయేసునందు—పాపమే గానబడుట
సున్న—పరులను గాచను—నరలోక దిగెను—నరులమధ్య బహు—నిరపరాధ
ముతో ॥యేసు క్రీస్తుని॥

4. ధన ధనములు గాని బోధ—నాథు కోరలేదె—సాధు లెల్లను
సంతోషింప = రోగులు బహు సద్భక్తులు[1] సోదన—సాధక వాక్యములు[2]—
నన్నీ బలికెను ॥యేసు క్రీస్తుని॥

5. మహిలోన మనవలెవ్వరు—చేయ లేనట్టి—మహిమాన్వితములు
చేసెనన్న—మహారోగులను—మరి మృతులను—మహాత్ముడై స్వస్థుల—మరి
గాచెను ॥యేసు క్రీస్తుని॥

6. రక్షింప నెల్ల కారివాడై—మన కొరకు సిలువ—మరణమై మరల ప్రతి
దినాడు = పరలోకమునకు—మరి వేంచేసె—ఇయనగ క్రీస్తుని—పాపము
చేయము ॥యేసు క్రీస్తుని॥

7. పరిశుద్ధ సింహాసనమునో—ప్రభుయేసు క్రీస్తు ప్రకాశ వస్త్ర మహి
మలతో = ఘనమునొంది బహు—శీఘ్రగా వచ్చునన్న—నరలోకము నమ్మిన—నరు
లను బ్రోచును ॥యేసు క్రీస్తుని॥

[1] భక్తులైన వారలు. [2] ఆదరణయిచ్చు వాక్యములు.

8. న్యాయంబు తీర్పుదినము గలదు–నమ్మని వారెల్ల–నాయంబు వెదకిన గనుపడదు=నడునడిచొప్పున–న్యాయము దీర్పును – నమ్మని పాపులు–నరక మొందుదురు ॥యేసు క్రీస్తుని॥

9. నమ్మండి నష్టము నొందకి–యేసుని నమ్మిన–వామ్మని చెప్పదు సుమ్మండీ=ఇమ్ముగ కృపతో–నిలలో గాచును–పిమ్మట మోతు–ఘోరమున కేర్పును ॥యేసు క్రీస్తుని॥

G Nathaniel.

215 *Warning with reference to the Judgment.*

తీర్పును గూర్చి హెచ్చరిక

రా—సావేరి. తా—త్రిపుట.

ఇప్పటి నరులార యిక నమ్మి లయ బొంద—గొప్పించుకొను వారు—తప్పక పడరయ్య=మెప్పు బొందిన యట్టి—గొప్పవారు మీరగు—నప్పటి మంచి—దారిలో నున్నారే ॥ ఇప్పటి నరులా॥

1. పండితులైనను బలశాలులైన భూ-మండలాధిపులైన-మాన్యులైన[1] వి[illegible]=[illegible]మగు తీర్పు – [illegible] – [illegible]— నీ[illegible] వృథా గాన ॥ఇప్పటి నరులార॥

2. [illegible]నను – [illegible]వారలైనను–[illegible] – [illegible] మీ[illegible] = [illegible]–[illegible] – [illegible] [illegible]—మహిమలు వృథా గాన ॥ఇప్పటి నరులార॥

3. ఉపవాస పరులైన–జపమాల [illegible]—[illegible]—[illegible] మీరైన=ఉపవా[illegible] [illegible] – [illegible] మీ [illegible]—[illegible] [illegible]—[illegible] వృథా గాన ॥ఇప్పటి నరులార॥

---

[1] ఘనులు. [2] గురువు. [3] [illegible]. [4] [illegible]. [5] [illegible].

4. సకలంబు విడిచి సం—శయమెల్ల దుడిచి న—మ్మికను క్రీస్తుని గొల్చు- వృదుభక్తులైన = సకలంకమగు హృద — యానందముల నుందు—రొక బాధ మరి నంటు—గుందు నంపముననందు ॥నిప్పటి నరులార॥

Ch Purushottam.

216 *The Gospel of Salvation.*

రక్షణ శుభ వార్త.

రా—శంకరాభరణము. తా—ఆది.

మనంబునకు శ్రేయ మోదము[1] — క్రీ—స్తనూన[2] రక్షణ సునాదము = అనంత పాపంబులకెల్ల నరుల—కును మహా పాపహ మిది క్షయ హారంబు[3] ॥మనంబునకు॥

1. విరోధి దుష్కృతి పరంపర[4] —దుః—ఖ రాశి లోపల మునుంగుము = దురంత దుర్గుణులమైన మన మా—పరేశు దయ వరమ దినము జూతుము ॥మనంబునకు॥

2. సమస్త భూస్థలి[5] నింపును—వే—రమైన[6] మంగళ నినాదము = ఆ మంద గతి[7] నప్పుడే పరమ సై—న్యములు ధ్వనుల్ జేయ గూడి వత్తురు ॥మనంబునకు॥

Dawson.

217 *How beautiful upon the mountains.*

సువార్తికుల సుందరము.

రా—కళ్యాణి. తా—అట.

ఎంతో సుందరమైనవి—పర గిరులపై—నెంతో యందమైనవి = సంతి

[1]సంతోషము. [2]తప్పు—దవారి. [3]దయము పోగొట్టునది. [4]పాపసమూహము. [5]భూమ్యంతట ములు. [6]ఘోషము. [7]త్వరగా.

తెంబు బరము-డనను ప్రేమను చెల్వ-సంతసమందుచు — సరగ ప్రకటన
సేయ=నంతటను బరిపూర్ణ ప్రభు న-త్యంతముగ ప్రకటించి వసుధ న —
నంతముగ శుభవార్త జాటెను — సంతయాగ బోధకుల — పాదము
॥ లెంతో సుందర

1 హిందు ముసల్మానులు—మూర్ఖత్వంబు—నొందు నాస్తిక జనములు =
వందుచు గుంపుచు—వన గిరి కందరములు¹—లందు నున్న సకల—మత మోహం
జన మెరుగ = బొందగా ప్రభు యేసునందే — సుందరంబగు సత్య
వాక్యం — బందుకొని చాటింపుచుండెడి—నందమగు బోధకుల—పాదము
॥ లెంతో సుందర॥

2. మరిలో ప్రభువును నమ్మి — పాపులనెల్ల—ధరణి మోక్ష పదమున్నన =
ఘనముగా చేర్చ—ప్రీతి నాపునటుచు—నిరతో రమ్మని క్రీస్తు—ఋణ సన్ని
ధి చేర్చ = సరియగు శుభ్రమానము — మునుమును మరలోన నిడి
కొని—పదిలము ప్రకటింపుచుండెడి — సొగసుగు బోధకుల — పాదము
॥ లెంతో సుందర॥

3. యేసు క్రీస్తు నామ్ర—యమున్నాడనుచు—భాసురంబుగ దెల్పుచు =
వాసిగా ప్రభుయేసు—వసుధ రక్షకుడనుచు—సువార్తను చాటి—యుదు
ట నెమ్మది నొంద—నాసకారి జనంబు లంటికి—క్రీస్తుమునకు వార్త దెలుపు
చు—న్నాసమంతయు బాపు మన ప్రభు—యేసు నామము వాని—పాదము
॥ లెంతో సుందర॥

M. Sadhuvu.

1 గుహలు

218 *Proclamation of the Gospel.*

సువర్తమాన ప్రకటన.

రా—బేహాగ్. తా—ఆది.

యేసుని సువర్త—మెంత పావనమది![1]—ఎవ్వరు నిరోధింతురీ జగతిన్ = భాసుర సత్యమనే[2]—బంధము గలిగిన—భక్తుల కిది సౌ—భాగ్యముగా నా ॥యేసుని॥

1. దాసుల మొదలను—దప్పక విడుచును—ధైర్యము నొసగెడి—దాత సుమీ = దోసములను గమి[3]—త్రోయ బలముగల—దొడ్డదొరకు నతి—మాత లచ్చెన్ ॥యేసుని॥

2. పాపనరులకిది—పావనంబు నొసర్చ—భారమునకు నెడ—బంధుగుడు = ఆ పరమ జనకు—వాక్య వసపి నెర—యాజ్ఞా విధము[4]—లంపె నిలన్ నా ॥యేసుని॥

3. పిలువగానె నిజ—చేరగ నడచుమదా—చిరతరపు జనకుని—చిత్తమునన్ = కెలువు[5] మనవిని—జేసెను నరులను—కీడు నొందకుండు—క్రీస్తుడదే నా ॥యేసు॥

4. పాపరహితయగు—పాల మహిమమున—పావనమగు మనసునిడి—పాత్యమున్ = బాపులవిషయము—ప్రార్థన మొనర్చెడి భావముగల హితి—భాస్వరము నా ॥యేసుని॥

5. దుష్టులు నవ్వని—మానవ మనుజులు—దుష్టముగ[6] లనకి—నారి నా = ఇష్టము నసనీ—యిడుమలు వలచి—యించుక పలుమరి—నెంతును నా ॥యేసుని॥

6. కల్మషవిషయము—కష్టములు నడుము—కష్టుని విడువక—కంపము నొందక = కీర్తిగ మొర విడి—క్షేమము గనుగొన—చెంతకు వెసగా—చేరవ నా ॥యేసుని॥

[1] పంపైనది. [2] [illegible]. [3] సమూహము. [4] సంబంధము. [5] ఎక్కువైనది. [6] [illegible].

7. ... ండము నిల బహు—గా నను గరిసిన[1]—గత్తిర దొరయక[2]—గాటము గా[3]=మండితిగుణమణి—మాటుకు[4] జన పలు—మారు విషయమును—మప్పు ను నా ॥యేసుని॥

8. వారికి నయ సు — వాక్య మధురమున — వాంఛను విడమర—వార ములన్ = దేరి కినుగొనగా—దేటపరచబడి—తీరదుగదా మది — తీవ్రము గా నా ॥యేసుని॥

Godavari Delta Mission

219 *"Praise the Lord each tribe and nation."*

రాగు: నీపు నామమే పావనము

రా—ఆనంద భైరవి. తా—అట.

దేవునికి స్తోత్రములు చేయుడి—సర్వ — దేశ జనులార సంతసించుడి = జీవ రక్షణ చేసి నెరిగిన—శిష్యులందరు సంతసంబున ॥ దేవుని ॥

1. కొండ యొద్దను స్తుతి చేయుడి—ప్రభుని గుడిలోన నుతి చేసి కీర్తింపుడి —పా డుడీరు సర్వోన్నతుండగు—ప్రాజ్ఞ ప్రభుపాట—పూర్ణ స్వర మెత్తి ॥దేవుని॥

2. ఆయనే మన దేవుండును—ప్రభు నా సృష్టియు గాపరియున్ = ఆయన యేర్పరచుకొన్న గొర్రెల—మేయునున్నాముగ యీ యిలయందు ॥దేవుని॥

3. రక్షకుడు మాదు పాపంబులు—బాపె — గావు మాకిక నాపదలు = శిక్ష తొలగెను ముక్తికల్గును - చిట్టచివర నీ—చిన్న మందకు ॥దేవుని॥

4. అంగణములందు ద్వారంబులన్—ప్రభు — నాశ దీరగ స్తోత్రించుడి = రంగుగాను రక్షకుని పేరు—రాగధ్వనులతో—పాడుటకు రండి ॥దేవుని॥

5. ముక్తినొందిన మర్త్యులారా — మన — ముక్తినాథుని గొనియాడుడి—ముక్తి నెప్పుడు నాడిచ్చుని — రాజు దయగల—దేవు డీయనే ॥దేవుని॥

Swedish Hymnal

[1]సమీపించినయెడల. [2]కలుగకుండ. [3]అధికముగా. [4]పాటునకు.

220 *Spiritual Warfare.*

ఆత్మ యుద్ధము.

నా ప్రాణ ప్రియుడా [illegible]

రా — గౌడిపున్నాగ. తా — త్రిపుట.

ఎంతో దుఃఖంబాయెగా — దైవసేవకులగాంచి — చింత చేయుచునుండగా — శాంతుడౌ యెహోవ — సంతోషమ్ము లవిగాక — గంతుచుండెడి నరుల — స్వాంతము లడలగ = వింతగను భూలోకమున కత్యంతకరవును తెగులు యుద్ధము లెంతో భయంకర ప్రకారమ్ము — లంతటను వ్యాపించె జూడగ ॥ఎంతో॥

1. పరాక్రమము జూపెదరు — లోకాధికారులు — పోరాటములు జేసెదరు = ఘోర యుద్ధము లేనగ — వారల జంపుచు — కాని మొక్కముల రీతి — కరుణ లేక ప్లుసి = జగము మరణము జగము — నను అంతరంగములోనుండి బాధలు [illegible] చీకటి సైన్యవాసు — [illegible] జూడ [illegible] ॥ఎంతో॥

2. [illegible] బంధులలో — ఘోర [illegible] వ్వలు [illegible] యుద్ధప్రభువు [illegible] = [illegible] కాంబ్రేము — [illegible] యుద్ధ [illegible] — [illegible] మును గాన — [illegible] యమార్గములన్ [illegible] = [illegible] గా మానవుని [illegible] — [illegible] ముద్దగ [illegible] — మాయ [illegible] — [illegible] మర గవరా మంచిరు ॥ఎంతో॥

3. [illegible] — [illegible] ప్రగుల [illegible] — [illegible] ఘుల — వాదా [illegible] ముల పీడి — వచ్చెరు బోయెను గ్రొ — [illegible] — మొదలుబోయి [illegible] మలరి [illegible] — [illegible] — [illegible] — [illegible] లో నా ప్రయాణములలో — యుద్ధ మొనరిచి మునిగి జాగ ॥ఎంతో॥

4. ప్రవీణయా ఘనమును — నెమ్మది [illegible] ము — భావికాలపు సౌఖ్యము — లవనిపై విడియొద్ద — మనలంపింపగ బోవు [illegible] — నావును

గెలువలేరైరి=భావమును దురిచ్ఛలను దుర్జీవులగు సైతానులోకము—
నెవరు గెలువగజాలరని—దైవము విధించిన దెరుగ రాహో ॥ఎంతో॥

5. సదుపాయము లనేకము—జేసెను క్రీస్తు—సదయతతో లోకము—నుద్ధ
రింపజేసి—యాదిదంపతులకు—శుద్ధహృదయము లిచ్చి శుభముతో బెంచ
గ=వృద్ధసర్పము బోధచేయుచు—పెద్దలగుదు రటంచు దెలుపగ—సద్దన
క వారిద్దరిటు లా యుద్ధమందున నోడిపోయిరి ॥ఎంతో॥

R. David.

THE MEANS OF GRACE.

కృపా సాధనములు.

దేవవాక్యము

221 *How precious is the Book Divine.* C.M.

1. యెహోవా దివ్యవాక్యము
అమూల్యమైనది.
సమస్తపాతకాలకు
నిషిద్ధమైనది.

2. అద్దే సన్మార్గమును
పాపాత్ముల కిచ్చును.
ఆ మార్గమందు నడ్వను
సామర్థ్య మిచ్చును.

3. అద్దంబునన్ ముఖంబును
వీక్షించునట్టులు
మా చిత్తంబు లెల్లను
మే మందు గాంచుదుము.

4. శుద్ధాత్మ వాక్యశక్తిచే
బుట్టించువారలు
సమస్త లోకము, చూడరే!
క్రీస్తునందు నడచిరి.

5. దైవాత్మ! యీ వాక్యము
బోధించు మాకును.
ఆ వాక్యకాంతియందును
జీవింపజేయుము.

John Fawcett.

222 *Lord, Thy word abideth.* 6s. Trochaic.

1. దేవ, నీ వాక్యమందున్,
నడ్చు మా పాదాలు;
నమ్మకన్ దాని సత్య
మబ్బు హర్ష కాంతులే.

2. ఎంత శత్రు లుండ
వాదరించి, గడు
నిచ్చు నీదు వాక్య
మోద మిచ్చు మాకు.

8. మాకె గా దుపాయముల్,
కాగ మబ్బు క్రమ్మ,
దాని కాంతి చేత
కాచు మాకు త్రోవ.

4. నీదు వాక్యముచేత
దీను లొందు హర్ష
భాగ్యముల నెగు
చెప్ప జాలుదురు.

5. ప్రేమ నొసగు మాట
జీవి కీయు త్రోవ;
జీవ వాక్య మిచ్చు
వారి కిచ్చు శాంతి.

6. మేము దాని శుద్ధ
బోధనం గ్రహించి,
ప్రేమ భీతుల నీ
చెంత నుండ నిమ్ము.

Sir H W Baker

223 *Lord, keep us steadfast in Thy word.* L. M.

1. నీ పుత్రు యేసు క్రీస్తుని
నమస్కరింప నొల్లని
శత్రుల గొట్టి, మాకు గా,
సంరక్షి, సువాక్య గావుమా.

2. రాజరాజ, యేసు క్రీస్తువా,
నీ శక్తి మిక్కిలి చూపుమా.
నిన్నున్ స్తుతింప గ్రైస్తవు
కాపాడు నీదు వారలన్.

8. దేవాత్మ! సమ్మత వారల
యైక్యంబు వృద్ధి చేయుము;
మా యంత్య కష్టముదుమిా,
ప్రాణంగ నిత్య జీవ మిా.

Martin Luther.

224 *Thy Word, O Lord, like gentle dew.* C.M.D.

1. దేవా, నీ వాక్య మంచటుల్
కుప్పించు నాత్మలన్
బడున్; నీ తోట కిమ్మొప్పు
నీ దివ్య మందును.
చెట్లన్ని త్రాగి, నీ నీరు
పుష్పించు నీ స్తుతిన్,
రాబోవు కాలమందు నీ
కృపన్ ఫలించుగా.

2. నీ వాక్య మందు ఖడ్గము,
రాల్ చీల్చు మేకదే;
ఛేదించు నస్థి మాంసముల్
జ్వలించు నగ్నియా.
శుద్ధంబు శేయు మా యెదల్,
సైతాను గెల్వను,
హరింప బాపశక్తిని,
పోనిమ్ము భూమిపై.

3. నీ మాట యాత్రి కాత్మలన్
నడ్పించు తారయా;
నీవైపు త్రిప్ప నన్యులన్,
జ్ఞానం బొసంగును.
తిత్యాంతి మాయునీసుము;
నీ దివ్య కాంతిచే
విముక్తి నొంది నెల్గు
ప్రత్యాత్మన్ వెల్గునన్.

Chas B. Garre

225 *Thy Word, O Lord, like gentle dew.*

[illegible]

రా—ఖరహరప్రియ. తా—ఆది.

ప్రభువా పంపుమా నీ—శుభవర్షము నిమ్మా=ప్రబలంబుగ నీ వాక్యంబ
నెడి—దివ్య వృష్టిము కురియజేసి ॥ ప్రభువా ॥

1. వాడియున్నట్టి యీ—మా హృదయములే=వడిగా చిగురు వేసి పూచి—
గాఢంబుగను ఫలము లియ్య ॥ ప్రభువా ॥

2. నీ వాక్యానలమున్ శ్రీ—దేవా పంపుము=భావాఘముల్ మాడ్చి మన
ముల్—పావనంబు బొందునటుల ॥ ప్రభువా ॥

8. ఘోర చీకటి కిది యేవే—గురుచుక్క ప్రభువా=నరకోంబుగ యాత్రి కులు నడిచి—పరమపదంబును బొందగ జేయుచు ॥ ప్రభువా ॥

Chas B. Garve.

226 *The Beatitudes.*

క్రీస్తువలన బోధితులు భాగ్యవంతులు.

రా—యదుకులకాంభోజి. తా—ఆది.

ఎవరు భాగ్యవంతులౌదు—రవని లోపల[1]=మోక్ష—వివరమైన[2] క్రీస్తు బోధ—చెవులొగ్గి వినువారికన్న ॥ ఎవరు ॥

1. కవులు[3] గాధ మరచి[4] చేయు—కపట మంత్రముల్=విధులు—దవుల్[5] బోవ దరిమి యేసు—సత్యము[6] గొనువారికన్న ॥ ఎవరు ॥

2. దీనమానసుల కిట్టి యుప—దేశ[7] మిచ్చెను=దివ్య—మైన మోక్ష రా జ్యము వారి—దౌనటంచు ప్రభువు తెల్పె ॥ ఎవరు ॥

3. వృజినములకై[8] దుఃఖించెడి—సుజనులెవ్వరో = వారు—నిజముగ నో దార్పు బొంది—నిత్య సంతోషితులని[9] తెల్పె ॥ ఎవరు ॥

4. శాంతి నీతి కరుణల యందా—సక్తిగల వారు=భువి ని—తాంతము[10] వశపరచుకొందు—రయ బడసెదరని ప్రభువు తెల్పె ॥ ఎవరు ॥

5. పరిశుద్ధ హృదయులు పర—మాత్మును[11] జూతురు=సర్వ—నరుల సమా ధాన పరచు—నరులె పరమ జనకుని సుతులు ॥ ఎవరు ॥

6. నీతికొరకాపద నొందెడి—నిశ్చ లాత్ములు=వారు—ఖ్యాతిగ[12] పర లోక రాజ్య ఘనసౌఖ్యములెల్లను బడయుదు[13] ॥ ఎవరు ॥

Ch Purushottam.

[1]భూమిపైని. [2]స్పష్టము. [3]కవిత్వము చెప్పువారు. [4]విదారించి. [5]దూరముగ. [6]వాస్తవము. [7]బోధ. [8]పాపములకై. [9]సంతోషింప చేయబడువారు. [10]అత్యంతము. [11]సర్వము కంటె పరమైనవాడు: దేవుడు. [12]ప్రసిద్ధిగా. [13]పొందుదురు.

227 *Blessed is the people that know the joyful sound.*

సువార్తను విని తెలిసికొనువారు ధన్యులు.

రా—తోడి. తా—ఆది.

వారు భాగ్యవంతు లౌదురు—భూలోకమందు—వారు భాగ్యవంతు
లౌదురు=వారు[1] శుభవార్తరవంబు[2]—గోరి యాకర్ణించి భక్తి—మీర చెలి
నీకొనిన యాత్రి—కులు[3] లెవ్వరెవ్వరో ॥ వారు ॥

1. వారు నడుచు మార్గమందున—సుక్షేమ రాజ్య[4]—వారు నడుపబడిరిము
లెందును=దేవ చూడ రాని దే—దీప్యమాన[5] ముఖ్య సత్య—భూరి తేజ
మానముల—బలుపు[6] మీర గట్టుకొనును ॥ వారు ॥

2. నీ మోక్షకుని నామమందున—వర్ధనంబుల—విశ్రుతానందంబు ప్రాణ
ముల=నమందము[7] హెచ్చరించు—నతని నీతి కీర్తి సన్మానముల గోర్చు
నృపు లౌదురు—నిరంతరము చేయ సంతోషంబు[8] ॥ వారు ॥

3. తిన్నవారు ఏ విశ్వాసమును—నిండా స్థాపనంబు చేయగ శేయదేమి=పర
గ[9] సుప్రకాశమున—ప్రాప్తించిన సర్వే—శ్వరుడు బలము రక్షయు స—
హాయతము[10] మనకు నిచ్చు ॥ వారు ॥

4. పర గుణ ప్రశస్తులారా—మా క్రీస్తువు రాజా—వచ్చి మా మా
రాజు=సురుచిరముగ[11] శాశ్వతముగ బరిపాలించు మా దేవుండు—పరిశుద్ధ
ముగను[12] జీవించు—నీతి భక్తి చిత్తుడగుచు[13] ॥ వారు ॥

Dawson.

1 భాగ్యమైన. 2 ధ్వని. 3 బుద్ధిమంతులు. 4 ప్రాప్తమైన [illegible]. 5 [illegible] ప్రకాశించు
నది. 6 బాగుగా. 7 [illegible]. 8 [illegible]. 9 [illegible]. 10 [illegible]. 11 [illegible].
12 [illegible]. 13 [illegible] లో పండిన మనుష్యులగువారు.

228 *The Gospel, the gift of God.*

శుభవర్తమానము దేవ దత్తము.

రా—శంకరాభరణము. తా—అట.

దేవుడిచ్చిన దివ్య శాస్త్రమి—దేను మనకో యన్నలారా=భావము
నించి శ్రేయము ఘన శుభ—వర్తమానము దీని పేరు ॥ దేవుడిచ్చిన ॥

1. భయములో శక్తితో జరిపిన—ప్రాపు క్రీస్తుడటంచు దెల్పును=దయా
మయుడగు దేవుడే మన—తండ్రి యని బోధించు నెల్లెడ ॥ దేవుడిచ్చిన ॥

2. పాపముల మన్నింపు నొసగున్—బరిశుద్ధి యా మదికి నిచ్చును=శాపం
బు తొలగఁ జేయు—సంతోషము జూపు నాత్మకు ॥ దేవుడిచ్చిన ॥

3. సత్య శాంతులె యంకురించును[1]—సత్క్రియా ఫలములును బొడము
ను[2]=నిత్య జీవము కలుగు దానన్—నిస్సందేహముగ నమ్ముడు ॥ దేవుడి
చ్చిన ॥

4. ఈ సుమంగళ[3] దివ్య శాస్త్రము—నిప్పుడే మీ రనుసరింపుడు=నా
శంబులు వాసి మోక్షపు—త్రోవ గోరిన వారలెల్లను ॥ దేవుడిచ్చిన ॥

5. పాపములలో నుండి విడుదల—బరమ సుఖమని దెలసు కొనియు=
దాప మార్పును[4] లేచి రండి—త్వరగ క్రీస్తుని శరణు బొందను ॥ దేవుడి
చ్చిన ॥

6. ధరిత్రి బుణములు దీర్చు మధ్య—స్థుండు గావలెనన్న వారలు=
త్వరగ రండి త్వరగ రండి—వరదుడౌ[5] క్రీస్తు కడకిపుడె ॥ దేవుడిచ్చిన ॥

7. సాధు సౌహిత్య సహితుండ[6]—సద్గురున్ వెదకవలె నేనియు=
మోద మొప్పగ రండి రండి—మోక్ష పతియగు క్రీస్తు నొద్దకు ॥ దేవుడి
చ్చిన ॥

---

[1] పుట్టును. [2] పుట్టును. [3] మిక్కిలి సంతోషకరమైన. [4] దాపరు నివారణ చేయును. [5] వరము నిచ్చువాడు. [6] మొదలునే హితము చెప్పుటతో గూడుకొనినవాడు.

8. నిర్మలాంతఃకరణ సౌఖ్యము[1]—నిజముగా నిల వెదకు వారలు=
ధర్మ చిత్తుండైన క్రీస్తుని—దరికి రండి రండి వేగము ॥ దేవుడిచ్చిన ॥

9. మరణమునకు భయము నొందెడి—మానసము గల వారెల్లను=పరమ
శాంతి యొసంగు క్రీస్తుని—పజ్జ[2] దాయగ రండి వేగము ॥ దేవుడిచ్చిన ॥

10. మోక్ష రాజ్యము చేర గోరెడు—బుద్ధి గలిగిన వారెల్లను=రక్షకుం
డగు యేసు నొద్దకు—రండి రండి విశ్వసించుచు ॥ దేవుడిచ్చిన ॥

Ch. Purushottam

229 *Spread, O spread, thou mighty Word.* 7s.

1. దేవుని రాజ్యంబును
లోకమెల్ల జాటుచు,
వాక్యమా, వ్యాపించుము;
ముక్తి రీతి జూపుము.

2. స్వేచ్ఛచే జగత్తును
చేసి యాదరించుచు,
తండ్రి తన పుత్రుని
పంపె బ్రోవ నంచును.

3. మానవుల్ పవిత్రులై,
సత్యులై, సన్మార్గులై,
బ్రతుకు పావనాత్మను
మా కొసంగ నంచును.

4. నిత్యమైన వాక్యమా,
లోకమెల్ల దెల్పుమా;
నీదు పరంజ్యోతిచే
చీకటిని బోగొట్టుమా.

5. పంటనాయకా గావే;
సేవకాళి బంపవే;
మానవుల్ నీ వాక్కుచే
ముక్తి నొంద జేయవే.

J F Bahnmaier

[1]మనశ్శాంతియందు సుఖము. [2]సమీపము.

230 *Spread, O spread, thou mighty Word.*

రా: సు. యేసు నీ నామామృతము.

రా—యదుకుల కాంభోజి. తా—ఆది.

శక్తిగల యో వాక్యమా యా—శక్తిన్ వెళ్ళవే; యతి—భక్తిగల వా
ర్లెల్ల ప్రభు కడ—రిక్త హస్తులుగ వచ్చి ముక్తిని బడయుదురని ॥ శక్తిగల ॥

1. చిరమున జగత్తు నెల్లను—సృష్టి చేసిన యా—దయా గ్రముండగు తండ్రి
ప్రేమను—ముద్దరింప నీ కొరకు పుత్రుని పంపెనని ॥ శక్తిగ ॥

2. పాప నాత్ముని గూర్చి ప్రజలకు—ప్రచురపరచుమా; తన—కీడు చే
యు వారి నాదరించుచు—భావము మార్చి నూత్న భావము నొసంగునట్టి శక్తిగల॥

3. ప్రాణమగు నో వాక్యమా నీ—పగిది జూపవే; మహా—వారి నీ వెలు
గెల్ల వారికి—వారిధిగ నిచ్చి వెర్రిచీకటిని పారద్రోలు ॥ శక్తిగల ॥

4. పంట నాయకి పత్తునిల నీ—పని చేయుటకై, బలు—బంటులను గ
ప్పించి లోకము—మింటికిగా భక్తినొందను వెంట మను కలి జూప ॥శక్తిగల॥

J F Bahnmaier.

HOLY BAPTISM.

పరిశుద్ధ బాప్తిస్మము.

231 *This child to Thee we offer.* 7. 6.

1. ఈ బిడ్డ చేర్చు మంచు,
నో యేసు రక్షకా,
నీ మాట నమ్మి, మేము
నీ కప్పగింతుము.

2. ఈ బిడ్డ నెత్తి, నీవు
నీ చేతులందున
నాశీర్వదించి, చేర్చు
నీ రాజ్యమందున.

3. త్రియేక నామమందు
బాప్తిస్మ మొందగా,
నీ యాత్మను పంపించు
మీ బిడ్డమీదను.

4. ఈ బిడ్డ పాపమంత
మాఱింప జేయుము.
పవిత్ర హృదయంబు
పుట్టించుమీ, యేసూ.

Union Hymn Book.

232 *Jesus, we lift our souls to Thee.* C. M.

1. ప్రభుండ నేడ మాకు నీ
శుద్ధంపు టాత్మ నీ;
నిజంపు స్నాన మొంద నీ
యిటుండు బిడ్డలన్.

2. ప్రేమించి వీరి యాత్మలన్
సృజించు క్రొత్తగా;
రక్షింపు వీరిలోన, నీ
స్వభావ నామముల్.

3. పరంపు సత్యవాదులై
ప్రమాణ కృత్యులై
పరంపు ప్రేమనుండి, యా
ప్రియంబె చూడ నీ.

4. వ్రణంబు నొంది నీ వలెన్
సజేసి సయ్యాదన్ .
క్రమంబు నొంది నీ వలెన్
కిరీట మొందనా.

Union Hymn Book.

233 *Saviour, Who Thy flock art feeding.* 8. 7.

1. నీదు మంద నెంతో ప్రేమ
తోడ మేంచు కర్తా!
శక్తిలేని గొఱ్ఱెలను
మెల్లగా నడ్పించుము.

2. చిన్న గొఱ్ఱెపిల్లలున్న
మోయుచుందువు రొమ్మునన్;
చేర్చుమిట్టి చిన్నవారిన్
నీదు ప్రేమ సందిటన్.

3. అందె క్షేమమంచు నీ సు
వాక్య మెప్డు దెల్పును;
నీదు దొడ్డి దాటి వీరు
పోకుండ గావుము.

4. దుష్ట జంతువుల నోట
నష్ట మొందకుండగ
జీవ యాత్రయందు వీరి
గావు మెప్డు ప్రేమతో.

5. పైని మందలోని జేరి,
శాంతి నొంది, సర్వదా
పచ్చికందు బీళ్ళ మేసి,
కృపా వారి ద్రాగనీ.

Wm. A. Muhlenberg.

234 *Baptism of Children.*

శిశువుల బాప్తిస్మము.

రా—నాథనామక్రియ. తా—ఆట.

దేవా శిశువుల దెచ్చితిమి—నీవు—దీవింపు వీరల—దివ్య కృప మీరగ ॥ దేవా ॥

1. నీదు నామమున బాప్తిస్మంబు—గురుడు—నీను నీ వారల—శిశువులరూపం గా—నీ క్షేమ సూచకంబు దయను—దేవ—వీరికి నిలుగంగ—విజ్ఞాన ధనము ॥ దేవా ॥

2. నీ వొసగు శిశువుల మాకు—దేవ—నీవు చేర్చుకొనుము—నీవు కాపాడు—జీవ మార్గమునందు నిలుపు—నిత్య—జీవంబు దయచేసి—క్రీస్తు యేసు కొఱ కనన్ ॥ దేవా ॥

3. దివ్యాత్మ బాప్తిస్మ మొసగి—వీరి—హృదయముల శేయుము—ప్రతిని దేవా—నీదు నిక్క ప్రేమ శాంతుల—నొసగు—క్రమముల వెలుగంగ—సత్య సాక్షులుగా ॥ దేవా ॥

4. వీరలకు దొడ్డై యుండుము—తండ్రీ—వీరల జూడుము—వివిధ మార్గ
ములు—వీరు లోకము విడుచునపుడు—దయను—వీరల జేగ్రమ్ము—విమలా
నందమున ॥ దేవా ॥

P. Jagannadham

---

235 *Baptism.*

చిన్న పిల్లల బాప్తిస్మము.

రా—తోడి. తా—ఆది.

యేసొసంగె గొప్ప యాజ్ఞను—దన శిష్యులకును—యేసొసంగె గొప్ప
యాజ్ఞను=దాసులనుగ జేయ బోయి—జగతి మీద గోత్రములకు—నా
పను బాప్తిస్మ మిచ్చి—నా సుబోధ నేర్పుడనుచు ॥ యేసొసంగె ॥

1. జనక సుతాత్మల పేరిట—బాప్తిస్మమియ్య—మనుకు మీరు సకల జాతు
లను=దనయులైన దల్లులైన—దండ్రులైన బొందవచ్చు—దగిన రీతి దాని
నిపుడు—తండ్రియైన దేవు కృపను ॥ యేసొసంగె ॥

2. బాలురెల్ల బొంద వచ్చును—బాప్తిస్మ మిపుడు—వారి కొరకు క్రీస్తు
సెలవున=బాలురందు ప్రేమ నుంచి—ప్రభువు పిలుచు వారి నెల్ల—వారి
మేలు సేయ గోరి—సకల కాలములయందు ॥ యేసొసంగె ॥

3. పొందవలయు బాప్తిస్మము—శుద్ధాత్మచేత—నిండి కలుగు మనుజు
లందరు=మంద బుద్ధి విడిచి పెట్టి—మహిమ గల్గు దేవు గొల్వ—నందము
గను లేచి రండి—హర్షపూర్ణులగుచు మీరు ॥ యేసొసంగె ॥

P. Jagannadham

236 *Father of heaven, Who has created all.*

దాతా దేవ చిన్న పిల్లల యున్నాము.

రా—హిందూస్థానికాఫీ. తా—ఏక.

దేవ—పరమ జనకుండా! సర్వ స్రష్టా—సర్వ—పరిపాలకా! నీవు పలు

వంగ=నరుగ దెంచి జీవి-తాది మార్గంబున-జొరబడియున్న యీ-
శిశువును నేడిట-కరుణతో వీక్షింపుమీ-నీ-కొరకై స్వీకరింపుమీ=
ధరణిన్ నీ మహిమా-ర్థంబు జీవింపన్-వరము నిచ్చి ప్రోవుమంచు ప్రా
ర్థింతుము ॥ దేవ ॥

1. దేవ పుత్ర ప్రాయశ్చిత్తుడా! శిశువు-నిపుడు-దెచ్చుచున్నాము
నీ సన్నిధికి=ఏ వేళ నీ బిడ్డయై యుండి నీ మంద-లో వాసము చేయ
నేర్పుము: కాపరి!;-జీవిత మార్గంబున-బడి-పోవ దిన దినమున=ఏ విధం
బైన హాని గాకుండ-గావుమని వేడుదుమో-ఘనుడా! యేసూ! ॥దేవ॥

2. ఓ-పావనాత్ముండా! జలవాసీ!-నేడు-వాలుము మా శిశువుపై; తరు
గని=జీవంబు నీయుమీ; బిడ్డ యాత్మంబున్-పావన జలము చే-బాగుగ
కడుగుమీ-దీనస్నాన బాప్తిస్మతి-బొంద-దెమ్ము కృపాధిక్యతి=ఈ వేళ
నుండి యీ బిడ్డ హృదయము-నీవు వసించు నాలయము జేయుము

3. శ్రీ-స్వామిక దేవ! నీదు చిత్తంబు-కీర్తి-నిధిగో నేడు నెరవేరను-
పాపు మా నోటనుండియు వచ్చుం గాని-జలము నీచియాను-బాలజీవనం
బు-లోన సూర్యు నెడు దు-బిడ్డ-లో నీ కాంతి తిప్పదు=ఏకాలమున
దివి భువి నలుము సూర్యుండా!-ఇమ్ము విశ్వాస నికేతు ప్రేమల్ ॥దేవ॥

Albert Knapp.

237 *Ich bin getauft auf Deinen Namen.* 9.8.9.8.8.8.

1. త్రియేకుడా! నీ నామమందు
స్నానంబు నాకు గల్గెను.
నీ శుద్ధ గోత్రికులయందు
గణింపబడు చుందును.
నే నాటుకొంటి క్రీస్తులో
నన్నాదరించె నాత్మతో.

2. నన్నీకు బిడ్డ భాగ్యగాను,
తండ్రీ! యేర్పరిచితివి.
నీ వారోహింప సిల్వ్రమాను,
క్రీస్తూ! ఫలంబు గంటిని;
ఆత్మా! నా కిష్టమందున
నీ వాదరింప నిత్తువు.

3. భయంబు భక్తి వినయంబు
నేనుంతు నంటి నీ యెడ.
నీ వాడ నౌటకు స్మరంబు
స్పష్టం బొనర్చితిం గదా!
నే నా సమాప్తివరకు
సాతాను విరోధింతును.

4. నా దేవుడా! నీ పత్రమందు
స్థిరంబె యీ నిబంధన;
నే నది మీరుచో నాయందు
కటాక్ష ముంచు మో కర్తా!
నే నీకు దప్పిపోయిన
నీ బిడ్డ నొప్పుకొనుము.

5. నవార్పణం బొనర్తు నీకు
శరీర మాత్మ డెంకము.
విశ్వాస ముంచు దప్ప నీకు,
దేవా! నన్నేలుకొనుము.
నీ చిత్త మాచరింపని
తలంపు నోచ నీకుమి.

6. పో పొమ్ము యిల్లగాడ! లోక
నీతో నా కేమి యుండును?
పాపంపు మచ్చలన్ని పోగ
జెంటించె యేసు రక్తము.
లోకమా! పో! పో పాపమా!
మిమ్మంటు దైవ సాక్షిగా.

7. తండ్రీ, కుమార, పావనాత్మ!
నా మాట తప్ప నీకుము.
నిబంధన స్మరంతు నాత్మ
నా మృతి దాక నిల్పుము.
శోధించినం గలించిన
నే వాడను; హల్లెలూయా!

J J Rambach.

CONFIRMATION.

నిర్ధారణ.

238 *O happy day that stays my choice.* **L. M.**

1. ఆనంద క్షేమదినము | నా యేసున్ నమ్ము దినము.

ప్రయాస మెల్లబోయిన
దయా రక్షణ్యదినము.

2. శ్రీ యేసుతో నిరంతరా
నిబంధనంబు జేసితిన్,
ఇంపొంద నేను పట్టితి
నా యేసు పాదపద్మము.

3. నా యాత్మ, శాంతి నొందుము
నీ యేసే ప్రాపకుండుగా;
భయంబులేక రక్షణన్
నీ పాలి భాగ మొందుము.

4. నే నేసువాడ, నేసుడు
నా వాడు నిత్యమాయెను.
నే నైతి నేసు మిత్రుడన్,
ఇదెంత గొప్ప భాగ్యము!

5. నే నిచ్చు మాట దప్పక
యెన్నండు భద్రపర్తును;
నా మృత్యువేళయందున
నే దీని మెచ్చి పాడుదు.

Doddridge.

239 *Jesus, I my cross have taken.* 8. 7. D.

1. సిల్వ నెత్తికొంచు నీదు
వెంట వత్తు, నో ప్రభూ!
నాకు నేమి దిక్కు లేదు,
నిన్నె యాశ్రయింతును.
నాకు గల్గు నాశయంతి
నాకు నుండు నాస్తియు
చెడ్డ గల్గదే కొరంత,
ముక్తి యబ్బు నిక్కను.

2. లోకులెల్ల జేరి నిన్ను
తిట్టినట్లు నన్నును
తిట్టినప్డు, దేవ! నిన్ను
విద్వ వెప్పనైనను.
జాలి గల్గు దృష్టిచేను
జూచు టంతె చాలును.
శత్రుమిత్రు లంచు నేను
లెక్క సేయకుందును.

3. ఎన్ని బాధ లున్న, దేవ!
నీదు దిక్కు జేరితి.
ఇందు గల్గు బాధచేత
మోక్షసౌఖ్య మెక్కుడే.
నీదు ప్రేమ నాకు నున్న
కీడు మేలగున్ సదా.

నీదు ప్రేమ లేకయున్న
మేలు కీడై తోచును గా.

4. నాదు నాత్మ! నీవు చింత
మాని ధైర్య మొందుము.
క్రీస్తు రక్షచే మరింత
తృప్తి నీకు గల్గును.
నీకు దోడ నుండు నాత్మ,
నిన్ను బ్రోచు యేసును,
నీదు తండ్రి నో మదాత్మ!
సన్నుతింపు నిత్యము.

Henry F. Lyte.

240 *Jesus, I my cross have taken.*

దా ను: శ్రీకర కులక్షత్రియుడు.

రా—కళ్యాణి. తా—త్రిపుట.

యేసు! నా సిలువ నెత్తి—యిప్పుడు నే—నీ సుమార్గము బట్టితి—నా స్వజనము లవాకరంబున—ద్రోసి నను పగ జేసిన—నా సమస్తము నీవెగా యిక—నే సరకుగొన నేమియున్ ॥ యేసు ॥

1. ఎన్ని శ్రమలు వచ్చిన—లోకపు టాశ—లన్ని భిన్నము నొందిన—నన్ను భిన్నుని జేయనేగవు—సన్నుతుండును స్వర్గమున్—అన్ని నావై—యున్నవిగ యిక—నన్ను గదుపున దెవ్వరు ॥ యేసు ॥

2. ఆపదల్ నను జుట్టిన—జేరుదు నే—నో పరాత్పరుడొమ్మన—ప్రాపకుండవు పలితుడై నీ—దాపు జేరిన వానికిన్—తాప మాపుచు సంతసంబిడి—ధన్యు జేయుదు వీవెగా ॥ యేసు ॥

3. నిను ప్రేమించెను తండ్రిని—నా యాత్మా—నిను రక్షించిన క్రీస్తును కనుము నిను జొచ్చిన ప్రియాత్మను—ఘనత్రియేకుని నిత్యమున్—కొనుము రక్షణ, పాపమును చిం—తను విడిచి యింకెన్నడున్ ॥ యేసు ॥

4. విశ్వాస కవచంబును — మేను నిడి—విజ్ఞాపనము చేయుము—శాశ్వతంబగు రాజ్యమునకును—సదయుడౌ ప్రభు నడుపును—విశ్వసింతము లభించు నట నీ—విన్నపము స్తుతి యౌనుగా ॥ యేసు ॥

Henry F. Lyte.

241 *Thine forever! God of Love.* 7s.

1. నీదు వార మెన్నడున్!
మాదు విన్నపంబులన్
ఓ దయాధిపా, విని,
యాదరించు మెచ్చటన్.

2. నీదు వార మెన్నడున్!
జీవయాత్రయందును
జీవనాథ, నడ్పుము;
నీవె సత్యమార్గము.

3. నీదు వార మెన్నడున్!
ఆ విశ్రాంతి మాకై తే,
అంతమందు పొందను
నడ్పు, మిత్ర రక్షకా!

4. నీదు వార మెన్నడున్!
లేమి లేదు; పాపముం
దీయు; మా పురాన ప్ర
భో జేర్పంగ దారివే!

M F. Maude.

242 *Holy Spirit, Lord of love.*

రాయు: ఇది వ్యాఘ్రమహా శ్రీ.

రా—మాళవి. తా—ఆది.

కరుణించుమో—పరిశుద్ధాత్మ—సరగున వచ్చి—వరముల నిచ్చి-కరుణా
నిధి నీ—కొరకై వేడెడి—నరనారుల—కోర్కెలు దీర్చగ ॥ కరు ॥

1. నీ కొరకే సభ—గూడి ప్రార్థింపగ—నకళంకుడా నీ—భక్తులపై నిగి—
ప్రకటితముగ—పాపము ల్బాప మ—రొకసారి కుమ్మ—రింపుమో దేవా
॥ కరు ॥

2. చిరుతనమందు—నడిపి వారికి—కర్తగాను నుండి—కాపాడితివి—మగ
ణాంత మే—మరక వీరి—నెర నీ సేవక—వరులై నిల్పు ॥ కరు ॥

3. నీ సురక్షణ - వెల్గును సత్యము - విశ్వాసమును - శాశ్వత జీవము -
భాసురముగ - నొసగి వీరు నీ - శిష్యులుగా గొని - కిరీట మిచ్చి ॥ కరు ॥

4. పరిశుద్ధపు ప్ర - మాణము నీతోడ - స్థిరపరచి నీ - చేతులు వారి -
శిరములపై నా - శీర్వదింపగను—పరిశుద్ధాత్మ నీ - వరా లివ్వ రమ్మ
॥ కరు ॥

W. D. Maclagan.

243 *Blessed Saviour, Who hast taught us.*

నాకు వగవు తండ్రి నిన్ను మేము.

రా — జంఝూటి. తా — ఏక.

దివ్య రక్షకా యేసునంగి - తెలిగ యాజ్ఞను=భవ్యముగను నీ విషయ
మె - బ్రదుకుచుండెదను ॥ దివ్య ॥

1. నీదు వాడనైన నాటి - యాదిగను నను=ఈ దినంబుదనుక తెచ్చి-
తీవు ప్రేమను ॥ దివ్య ॥

2. స్నానమున గరారులు మ - జ్జనని జనకులు=నానిమిత్తమె విభు
నకు - బూని సల్పిరి ॥ దివ్య ॥

3. వాని మీరకుండునట్లు - నేను జేయుచు=న్నాను నీదు బల్లనొద్ద-
నా నిబంధనల్ ॥ దివ్య ॥

4. అన్ని సమయములను నీదు - నాదరింపును=జెన్నుగ నీ చెలి నాను-
కొన్నవాడను ॥ దివ్య ॥

5. ఆపదలను బాప నీవె - కాపరి వెపుడు=నీ పదంబె నీడకుండ - నేను
నడ్తును ॥ దివ్య ॥

6. నీదు రక్షణంబు నిపుడు - నేను పొందగన్=నీదు సంఘా క్రమము
నందు - నీవు రమ్మయా ॥ దివ్య ॥

7. నీ నిర్ధారణంబు నేను - నీదు భయముతో=నీ నియంబుతోడ బొంద-
నే డొసంగుము ॥ దివ్య ॥

8. స్థిరత బలము నాపదలను - వర నిరీక్షణ=సగర నొంద నిమ్ము సంత-
సంబు వంతోలన్ ॥ దివ్య ॥

9. సత్యమైన యుక్తి యీ వి-శ్వాసమందు నే=నిత్య మేను బాగుగాను-
నిలుప జేయుమీ ॥ దివ్య ॥

10. నా విమోచకుని పుణ్యంబె - నాకు దిక్కుగా=పావనాత్మ బలమె
నాకు - బలకరంబుగా ॥ దివ్య ॥

11. శుద్ధను నీదు భక్తజనుల - తోడ నేనును=జదల తండ్రి ముదమును
నొం - దెదను సూర్ధిగా ॥ దివ్య ॥

J M Neale.

HOLY COMMUNION.

సమభాక్త్వము.

244 *Deck thyself, my soul, with gladness.* P. M.

1. ఆత్మ! శృంగారముగా నుండుమమ్మ,
పాపగుహ వీడి పొమ్ము;
వెలుగులోని కింకరమ్మ,
తేజరిల్ల నీ దినమ్ము.
సర్వాధికారి నీకు
నీకు రక్షా బోవు నిచ్చె.
భూతలంబు నేలు రేడు
నిన్ను జేర వచ్చె నేడు.

2. తెంపు నీకు తెల్పు భక్త
నట్లు ప్రేమ జూపు కర్త,
నాయ నెంతో బాధగుండె
తోడ నిల్చి వేచియుండె.
"నా ప్రియుండ! వేగ రమ్ము,
ముద్దు బెట్టనిమ్ము మమ్ము"
నంచు హృత్కవాట మింపు
మీగ దీసి యందు దింపు.

3\. శ్రేష్ఠ వస్తువుం బ్రియంబు
జేయ గొంద్రు బల్ధనంబు;
సర్వశ్రేష్ఠము ల్వరంబు
లిచ్చుచుంటి వుచితంబు.
కాక యున్న నీ శరీర
రక్తము ల్గానంగ నీర
రాసులైన గనులైన
జాలునా మరేవియైన?

4\. నిశ్చలంపు బ్రేమ మిన్ను
చీల్చి భూమి కంపె నిన్ను.
మాకునై త్వదీయప్రాణ
మిచ్చి వాడ వట్లు గాక
జిందబడ్డ నీ శరీర
రక్తబిందు లింపు మీర
గాత్రి భోజనాన మాక
నంత ప్రేమ వెంచు గాక.

5\. యేసు! జీవ భక్తమైన
నీదు బల్ల గంటినైన
వ్యర్థనష్టత ల్లభింప
నీకు దీన నే నశింప.
భూమిమీద బోలె మింట
నిన్ను గూడి త్రాగి తింట
కీ సుభోజనంబునందు
నీదు ప్రేమ జూపు మందు.

John Franck.

245 *Deck thyself, my soul, with gladness.*

వాయు: ఓ మా తండ్రి నేదు వాదుము.

రా—ఆనందభైరవి. తా—ఆగి.

మనసా! యాత్మ! తేజరిల్లుము—అలంకరించు—కొనుము పాపమంత వీ
డుము=వినుము నేడు యేసు నీకు—ఘనము గాను విందు జేసి—నిన్ను ద
లంచి జేర వచ్చె—ఘనుని వెల్గులోని కేగుము ॥ మనసా ॥

1\. హృదయ మనెడు తలుపు దట్టుచు—ప్రభు యేసు నిలిచి—సదయుం
డిదిగో నిన్ను బిలుచుచు = నెదురు జూచుచుండు విభుని—పదయుగ
ముల కొరగి మ్రొక్కి—ముదముతోడ జేర్చుకొనుము—సదమలమగు ప్రే
మ జూపి ॥ మనసా ॥

2. ధరను సర్వశ్రేష్ఠ భాగ్యము—ల్వరములును ధనము—నరులు బొందు చుండు రుచ్చితము=పరమ రక్షకుం డొసంగు—స్వశరీర రక్తములకు—ధరణి రత్నరాసులైన జాలునా మరేవియైన ॥ మనసా ॥

3. ఎందు గానరాని ప్రేమను—జూపించి నీకై—పొందుగా దన ప్రాణ మిచ్చెను=చిందిన రక్తమును యాగ—మందిన శరీరంబు—నందముగను రాత్రి భోజ—నంబు నందు సిద్ధపరచె ॥ మనసా ॥

4. యేసు తనదు బల్లమీదను—సుజీవ మిచ్చు—నెల్ల నష్టములు నశించును= భాసురముగ మోక్ష ని—వాసివై శ్రీ యేసుతోడ—నీ సుభోజనంబు దినుట—కాశీర్వాదముల నొసంగు ॥ మనసా ॥

John Franck.

246 *According to Thy gracious Word.* C. M.

1. యేసూ, నీ యాజ్ఞ చొప్పున,
విధేయతాత్మతో
నీ వేళలో నీ చావునున్
నే స్మరియింతును.

2. భుజింపగా నీ రొట్టెను
మనస్సు తృప్తిచేన్,
నీ చావుబాధ లన్నియున్
నే స్మరియింతును.

3. ద్రాక్షారసంబు త్రాగగా
నా రక్షణార్థ మీ
వర్పించియున్న ప్రాణమున్
నే స్మరియింతును.

4. నీ సిల్వవైపు జూడగా
నాకై నీ వొందిన
యా ఘోర శ్రమ లన్నియున్
నే స్మరియింతును.

5. నాపై నీ కుండు ప్రేమను
నే మర్వనేరక,
నా జీవకాల మంతయున్
స్మరింతు నిన్ను నే.

6. మనస్సు శక్తి తప్పగా,
ప్రాణంబు పోవగా,
యేసూ, నీ రాజ్యమందునన్
నన్నున్ స్మరింపుమీ.

James Montgomery.

247 *Bread of Heaven, on Thee we feed.* 7s.

1. మింటిరొట్టె, నిత్యమున్
నీ శరీర మన్న యా.
చావు గెల్చువానిచే,
బల్మి నొంది యొప్పు డీ
సత్యమైన రొట్టెతోన్
ఆత్మ పెంపు బొందు నీ.

2. మింటితీగ, సారమే
నీ రక్తంబు గిన్నెకున్;
సేవ మిచ్చు గాయముల్,
జీవ మిచ్చు చావటుల్;
ప్రాణ మీవ నిన్ను నే
కొంద వేరు గాగ నీ!

Joseph Conder.

248 *The death of Jesus Christ our Lord.* L.M.

1. శ్రీ యేసు క్రీస్తు చావును
ఏకాత్మ నాచరింతుము
కష్టాల నష్ట నాదరిం
చి మోక్ష మిచ్చు నాత్మను.

2. మా మీద నున్న శిక్షను
హరించు వాని రక్తమే
మా కోస మయ్యె యాగము
మా యప్పు నంత తీర్చెను.

3. ఈ సత్య నిశ్చయంబును
సదా యొసంగు క్రొత్తగా
ఈ శుద్ధ భోజనంబున
తత్త్వపు రుచి చూతుము.

4. ఈ రాత్రి భోజనంబున
శ్రీ యేసు రక్త దేహముల్
కలుంగ పాపి కీ దక్క
సువార్త విశ్వసింతుము.

5. ఈ భుక్తి యందు శ్రేష్ఠము
నమోఘమున్ నవశ్యము
దివ్యంపు మన్న యాత్మకు
మోక్షాన మమ్ము జేర్చెను.

6. ఈ దివ్య వాక్కు నమ్మెడు
నతిథు లెల్ల నిత్యులై
భక్తాళితోడ ప్రేమతో
దే వెప్డు వాసముందును.

7. సంతాప మొంది పాపమున్
త్యజించి యేసునకై మనన్
సుభక్తితోడ వచ్చెడు
నతిథు లంత ధన్యులు.

8. విశ్వాస పశ్చాత్తాపముల్
లేకుండ రా నయోగ్యులు
ఇవొప్పెటి ముక్తి గాంచెదము,
ఇదేష్ట జ్ఞప్తి నుంతము.

9. ఓ యేసు క్రీస్తు సోదరా,
నీ శిల్వ చెంత జొత్తుము;
కాదుర్చు నీదు గాయముల్
క్షీణించి యున్న యాత్మలన్.

10. పొందంగ నీదు సత్కృపన్
విశ్రాంతి నొంద నీ దయన్
నమ్రంగ సాయ మీయుమీ.
ఆమెన్ విశ్వాసి ధన్యుడా.

Swedish Hymnal.

249 *Jesus, Thou Joy of loving hearts.*

హాయి వాస్తవైకల్యాన వెలుగుతు శ్రీస్తవ మంగళార్థము.

రా—మధ్యమావతి. తా—మిశ్రచాపు.

వత్సలానంద ప్రకాశంబు—దయచేసిన యేసు—రక్షకా మము—బ్రోవు నిత్యంబు=దీనులను—రక్షించు వారి ని—రీక్షణను—పోషించు సేవిన = రక్షకుండ—రక్షించిన మోహా—నీ రక్షకా—మమ్ము నీ—రక్షణబు క్రిందను ॥ రక్షకా ॥

1. అందము ప్రేమించు—భక్తులకు—హృదయానందమా—పొందుగా భూలోక—వాసులకు=ఎందు కూడ వెలు—గొందు చుంటివి నీ—సుందర ముగు ని—బంధనలలో=నంద కోసరము—వరముల నొంద=నందర—మించు నీ—యందు చేరితిమి ॥ రక్షకా ॥

2. మంచి ప్రభువా—సత్యమున పెంచు—నిను వెదకెడు వారిక—మించి మంచి—వరము లిప్పించు=అంచితము సే—వించి నిను మ—న్నించు వారి—

యఘంబులన్నియు=ద్రుంచి ద్రోచి క్షమించి—దయను జూ=పించి దీ—వించి నడి—పించు మా—ధరణిలో ॥ రక్షకా ॥

3. దండిగా నిన్ననుభవించుటకు — సజీవపు రొట్టెవు—నిండుగా నిను దిని రుచి జూచుటకు=అందబాయక—నుండి జీవపు—కొండ యూటలు—ద్రాగి లోకపు=గండము లెల్లను గడచి చల్లగా—ను=ద్దండా బ—లుండా నీ—యండ జేరెద మొహో ॥ రక్షకా ॥

4. మంటిపై మే మెచట బ్రతికినను—విశ్రాంతి లేదనుచు—జంటబాయక నిన్నాశించుచును=మంటి పురుగులవంటి మము నీ—కంట జూచుచు—వెంట నంటి నీ—వుంట చాలు — నానందములో నా=కొంటె పిశాచి ని—గెంటి జయింతుము ॥ రక్షకా ॥

5. శాంతుడా ప్రభు యేసు మాతోను—నిత్యము నుందుము మా—యంత్య గడియలు నిమ్మళింబగును=వింతగను సత్యాంత పాపపు—గుంత చీకటి—యంత వొలగును=అంతము వరకును—భూమిమీద నీ=చెంత—నుండు కాంతి నంతట బ్రసరించు ॥ రక్షకా ॥

Bernard of Clairvaux.

---

250 *Thine own, O loving Saviour.*

రాయ: దేవా దేవా దీనపోషకా.

రా—శంకరాభరణము. తా—చాప్.

ఓ ప్రియ రక్షకా—నీ ప్రజలందరిన్ రమ్మనుచు—నీ ప్రేమతో పిలచితివి=నీ ప్రియ జనులకై—నీ పడినయట్టి—యాప్రయాసముల—ఫలితము ద్వారమున్ ॥ ఓ ప్రియ ॥

1. భూమిలో మమ్ము నీ—ప్రేమ సత్యాదులన్—బ్రతుకుడని నీ మంచి వాక్యా—నిడి=నీవు మొప్ప నీ శరీ—రమును రక్తమున్—పాపుల కియ్యా—నీ మహి కేగితి ॥ ఓ ప్రియ ॥

2. వినుచున్నామో ప్రభూ—ఘనమగు స్వర్గమానంపు ధ్వనులను—ఎనలేని నిట్టూర్పును=అనుమతిన్ నీ హృదయమునకు పదమ్ముగను లాగు—కొను మిదియంతయు మా—కొరకై పొందితివి ॥ ఓ ప్రియ ॥

3. బాధ సహించిన—హృదయము నీదే గదా యది—పేదల కాశ్రయము—మోదమున నిపుడది=ఆదరణ జెంది — మాదు హృదయంబులన్ ॥ ఓ ప్రియ ॥

4. వాళన మొందె—మా శిశువుల రక్షించి నీ స్థా—నంబు నందున నుంచి—ఆశతో మా కాపరి—వగుచు నీదు ప్రే—మాతిశయాన మము నిల్పితివి గదా ॥ ఓ ప్రియ ॥

5. ఇప్పుడు నప్పుడును—ఇక ముందు గూడ—తప్పక మేము నీ—తోడ నుండెదము—ఒప్పగ సుఖములన్—గొప్పగు కష్టములన్—ఇక నెప్పుడు నీ—న్నెడ బాయమయ్యా ॥ ఓ ప్రియ ॥

Swedish Hymnal.

251 *O Bread to pilgrims given.*

స్వాయి ఓనరే యూ నరులారా.

రా—యదుకులకాంభోజి. తా—ఆది.

దేవలోక యాత్రికుల—దివ్యాహారంబా రావె=దేవదూతలకును నింత—పావనమగు భోజనంబు లేదు=దేవలోక స్వభావము నొందెదు—దీన జనులకై దిగితివి మన్నా ॥ దేవలోక ॥

1. నీ కోసమై యెంతో—నిత్యమా వెంగయున్న—మాకున్ దినిపి తీరదు స—మయము వరకును—మా జీవితమున=లోకాగములను మానువరకును—మా కోరిక తీరువరకు కృప నిడ ॥ దేవలోక ॥

2. నా రక్షకుని ప్రక్కన్—గారుచు జీవమిచ్చు—ధారా! నిర్మలముగ బారు—ధార్మిక ప్రేమగల జల నీదె=ధారాళంబుగ ద్రాగెదము దప్పి—తీరునట్లును—నీ రుచి కనుగొని ॥ దేవలోక ॥

3. ఏమాత్రమైన గాని—నీ మాధుర్యంబు పోదు=ఏమియున్ వ్యర్థము కాదు—ఏకాలమునను లభ్యంబగును=ఓ మా క్రీస్తూ! కనబడకున్నను—నీ మా విందున—నిను మ్రొక్కెదము ॥ దేవలోక ॥

4. నీ సత్యవాక్యము నమ్మి—నీ మాటనె యొప్పుకొంచు—ఏ సందేహము లేకుండ—నెప్పుడును మసలుదు—మీ ధరలోన=యేసు ప్రభువా! మా—యెడల యథార్థివి—భాసుర ప్రేమ—పరిపూర్ణుండవు ॥ దేవలోక ॥

5. భూలోకమందు మేము—నీలో నివసించుటకును—పైలోకమందీ ముసుగు—పరిహారము కాక ముఖాముఖిగ=నీలోనున్న—నీ మహిమ యను—కూలముగ గనుట—కును కృప నిమ్ము ॥ దేవలోక ॥

Unknown.

252 *Not worthy, Lord, to gather up the crumbs.* 10s.

1. నీ బల్లనుండి రాలు తునుకలు
నరాంగు నైన ముట్టగాఁడని
సహాయము డిగ్గిన వచ్చితిన్ ప్రభూ,
నీ మాట నమ్మి, నీవు పిల్వగన్.

2. నీ బిడ్డగా నుండఁ దగనైనను
నీ బల్ల కిందనుండి రాలును
సహాయము నీ పల్కులు గప్పితిన్;
హో! నా సహాయ; భాగ్యమీయుమా.

3. నమ్మంటి నే సంప్రాప్తిని ప్రభూ!
నే వచ్చి, గర్వ సక సాధనముల్
గ్రహించు; నీ శ్రీ నీవొసఁగిన
భుజించ నన్ను నీ కృపాదవు.

4. నా ప్రాణ నాథ నీవు నా ప్రాణము;
నీయందె నిల్వు నాదు ప్రాణముల్;
వసించి నా మదిన్, నీతోడ నేను
నాతోడ నీవు నివసియుండుమా.

Edward H. Bickersteth.

253 *Lord Jesus Christ, we humbly pray.* L. M.

1. ప్రభుండ యేసు, నేడు నిన్
భుజింప వేడ దీనతన్;
ఈ రొట్టె ద్రాక్షపానము
తో దివ్యప్రేమ నింపుము.

2. మన్నించి పాపఘోషను,
విచ్ఛిన్నకాయ రక్తముల్
విందైన విందుతో నిడు
మా మింటి బిడ్డ మోదము.

3. నీ మాట సత్తు మా హృదుల్,
ఆ పల్కు నిత్య నీ కగున్;
నీ పాన దిండు పొందెద
మే మాన దంత నిత్తుము.

4. ఇందొక్క రొట్టె గిన్నెయు
దేహంబు: నీయం దేకమై
నీ యిల్లు జేర్చు దాక మే
మీ ప్రేమ చాటుచుందుము.

5. ప్రభుండ యేసు, వేడెద
నీ ముక్తి విందునందున
నాతిథ్యు లౌటకై మము
స్థిరత్వ మిచ్చి కావుము.

H E Jacobs.

254 *Here, O my Lord, I see Thee face to face.* 10s.

1. యేసూ, నిన్ జూతు నిందు నే
టగా;
అగోచరార్థముల్ నే ముట్టు
దున్;
కృపన్ నే బట్టుకొందు గట్టిగా,
నీమీద వేయుదున్ నా భార
ముల్.

2. నే నిండ తిందు దేవు రొట్టెను,
ఆకాశ ద్రాక్ష పాత్ర త్రాగుదున్;
భూభారముల్ నే బారవేయు
దున్;
క్షమాసౌఖ్యంబు గల్గు క్రొత్తగా.

3. సంగీత భోజనాల కాలము:
ప్రభుండు నాకై బల్ల వేసెను;
విందారగించుచున్ నీతోడి నా
మాధుర్య స్వల్పమైత్రిన్ బెంచు
దున్.

4. సహాయ మీవె యొవ్వరెందుకు?
వేరొక్క చేయి వద్దు నే నాసన్;
ప్రభూ, నిజంబుగా నిదే చాలున్,
నీ శక్తిలోన నా బలం బుండున్.

5. పాపంబు నాది, నీతి నీదెగా;
నేరంబు నాది, శుద్ధి నీదెగా;
నీ రక్త నీతులే నా వస్త్రముల్,
నా కాశ్రయంబు శాంత స్థితులు.

Horatius Bonar.

255 *With all the powers my poor heart hath.*

ఛాయ: వరము లొసగి.

రా—కీరవాణి. తా—ఆది.

కరుణ బూని నన్ను బ్రోవ—నరుని రూప మొందితివే=మరణ గతిన్
మర్త్యునతో—పరమ పథము దెరచితివే ॥ కరుణ ॥

1. నీదు మరణ స్మరణ నాకు—నిక్కముగను దెలుపు శక్తి=సాదరమున
నేను దినుచు—చక్కగాను నీదు సేవ—సలిపి సాయుజ్యంబు నొంద—
నదలు రేడ భక్తి బలము—పదిలపరచ వేడుకొనెద ॥ కరుణ ॥

2. నీ సన్నిధి జ్యోతి కొరకు—గాసి జెందు నాదు జీవి—యాస దీర
నిన్ను గ్రోలి—భాసురముగ మనసులోని—సంశయంబు లెల్ల వదలు—వా
పరమును వాంఛతోడ—లేచి యుండు విమలవాఢ ॥ కరుణ ॥

3. నిత్యమైన త్రిత్వమా—నీకు శుభము కలుగు గాక—మృత్యువున్ జ
యించి నే—మోక్ష కాంతిలోన జేరి—సత్యమైన శాంతి బొంది=సంత
సంబు బొందునపు—డత్యంతము నే బాడుచుందు ॥ కరుణ ॥

Thomas Acquinas.

THE MINISTRY.

బోధ కోద్యోగము.

256. *Lord of the Church, we humbly pray.* C.P.M.

1. సంఘ ప్రభూ, నీ దారి, నీ
సువార్త జాపు వారల
గూర్చి ప్రార్థింతుము:
నీ ప్రేమ వారి నింపుము;
నీ యగ్ని వారి ముట్టుము;
అగత్య కృప నీ.

2. విమోచనంబు సత్యము
నేర్పంగ వారి కీయుము,
ఆత్మీయ దానముల్;
సభన్ వర్ధింప జేయుము;
ఒసంగు శక్తి వారికి,
మాకా సుజీవము.

3. నీకై మని, భళా ధ్వనిన్
వినం గిరీట మొందను,
పరాన మోదము
నొందంగ, స్తోత్ర ప్రేమల
సదా సుఖించునట్టుల
నొసంగు నీ కృపన్.

Edward Osler.

257 *Lord of the living harvest.* 7. 6. D.

1. ఆత్మీయ సేద్య కర్తా,
నీ పొలములకు
శ్రీ దూత లేగుదెంచి,
నీ పంట కోతురు.
మేము సహాయ మివ్వ
వాంఛించు వారము;
మావల్ల నీ రాజ్యంబు
స్థాపింప జేయుము.

2. నీ ద్రాక్ష తోటలోకి
పంపించు మమ్మును;
మే మెండ భారమంత
సహించు వారము.

నీతోడ కష్ట మొంది,
నిన్నే సేవించుట
మా భాగ్యమని యెంచి,
సంతృప్తి కల్గును.

3. ఓ పావనాత్మ, మమ్ము
పవిత్ర పర్చుమీ;
అనుగ్రహించు మాకు
నవీన మనస్సు.
దేవాలయంబునందు
నిన్ మ్రొక్కుచుండగా,
మాతోడ నుండి, మమ్ము
నాశీర్వదింపుమీ.

4. మాతోడ నుండు, తండ్రీ,
మాతోడ పుత్రుడా,
శుద్ధాత్మ, మాతో నుండు,
త్రైయేక దేవుడా!
నిన్నే సేవించునట్లు
నిరంతరంబుగా
సహాయ మిచ్చి, మమ్ము
దృఢీకరించుము.

J. S. B. Monsell.

258 *Wach auf, du Geist, der ersten Zeugen.*

9.10.9.10.10.10.

1. సంఘంబు నెప్డు కాచునట్టి
శత్రావళి నెప్డెదుర్చునట్టియు
నిత్యంబు నూరకుండ నట్టి
వాక్యంబు జాటి యెల్ల చోట్లను
జనంబు దెచ్చు నాదిసాక్షుల
ధీరాత్మ! యిప్డు మళ్ళి లేచి రా.

2. నీ యగ్ని స్వామి! దిక్కులందు
వ్యాపించి వేగ మండునట్లుగ
నొక్కొక్క దేశవాసులందు
నీ పంపు కోత కోయు వారల.
నీ కోత స్వామి! యెంత యెక్కువ
హా! కోయు వార లెంత తక్కువ.

3. ఇట్లంచు మేము వేడునట్లు
నీ పుత్రకుండె మాకు నేర్పెను.
సర్వత్ర దేవ, చూడు మట్లు
నీ బిడ్డలంద రేకమై నిను
ప్రార్థించుచుందు రాలకింపుమా
'అట్లౌనుగా' కటంచు జెప్పుమా.

4. కాగా ప్రభుండ, సత్యులైన
ఆసక్తులైన దాసులందరి

వేవేగ బంపి వైరిదైన
రాజ్యంబు నెందు గూల్పజేయుమి.
నీ నామకీర్తి ప్రజ్వరిల్లగన్
నీ రాజ్యమున్ గుదుర్చు మంతటన్.

5. నీ వారి మ్రొక్కు నాలకించి
నీ విత్తు నన్న యాత్మ నంపుము.
మే ముందు బంధకంబు నెంచి
రే కాక ముందె నీ ప్రకాశము
మాపై జ్వలింప జేయుమో ప్రభూ,
మా కట్లు తత్క్షణంబె వీడును.

6. సీయోను పాడుపడ్డ యట్టి
మార్గాల దిద్ది వాక్యసేవకు
విరోధులై మెలంగునట్టి
యా జీతగాంద్ర బాపి యొందును
దుర్బోధ లాపి బళ్ళు సంఘము
వర్ధిల్లునట్లు లిమ్ము సాయము.

K H. von Bogatzky.

259 *Awake Thou Spirit, Who didst fire.*

ధాటు: పరిశుద్ధాత్మను గోరుట, జీవము నీయు.

రా—కళ్యాణి. తా—ఆది.

పరిశుద్ధాత్ముడ, లెమ్ము నీ—సంఘముపై నీ—వరదీవనల నుంచుమీ=చిరుత కాలపు సభ కా—పరులొంది నీ యగ్ని—యరుల నెదిరించి చాటిరి నీదు సత్యంబు ॥ పరి ॥

1. బలుడా, యీ కాలంబునన్—దివారాత్ర—ములు నీదు సేవకులున్=నలుదిక్కులను దిరిగి—విలసిల్లు నీ వార్త—పలుజనాంగములకు—బ్రకటింపుచుందురు ॥ పరి ॥

2. ప్రతిదేశమం దిప్పుడు—ఉజ్జీవము—పడసిరి నీ బిడ్డలు=అతులుండు నీ పుత్రు—డాకాంక్షించిన యష్లే—యులి తీవ్రతను వేడ—నధిపా మా కొసగుము ॥ పరి ॥

3. పరిశుద్ధాత్మ బలంబును—వాక్యపు ధృతిని—బడసిన బోధకులను=ఇరుల శక్తిని ద్రోసి—నరులను నీ తట్టు—మగల జేసెడి వారి—ద్వరలో బంపుము దేవ ॥ పరి ॥

4. నీ యాత్మ కాంతితోడ—పూర్వము వలెనే—డాయంగ మము జేయుమా=ఏయడ్డున్నను బాపి—యొలమి నింగిని జీల్చి—డాయుము మము స్వేచ్ఛ—దయచేసి నీయొద్ద ॥ పరి ॥

5. జనులెల్ల నీ వాక్యపు—శక్తి నెరింగి—ఘనపరుప ద్వరచేయుము=పెను సంఘములు లోక—మున నాటి యిశ్రాయేల్—జనపు సద్రను బాపు;—జయ మొందు నీ వాక్కు ॥ పరి ॥

6. ఇల సంఘమున నెడారుల్—కప్పుము దేవ—తొలగింపు మాటంకముల్=అల నీ వాక్యమునకు—నడ్డంబు లేమియు—గలుగకుండగ నిమ్మ—ఘన సంఘాధ్యక్షుండ ॥ పరి ॥

7. నీ సంఘమును సబద్ధ—బోధలనుండి—నిర్మలంబుగ గావుమా=గాసి జేసెడు జీత—గాండ్లను బాపి నీ—భాసిల్లు నుద్యాన-వనముగ నుంచుమా ॥ పరి ॥

K. H Von Bogatzky.

CALLING AND REPENTANCE.

పిలుపును పశ్చాత్తాపమును.

260 *Jesus sinners doth receive.* *7.8.7.8.7.7.*

1. పాపులైన వారిని
యేసు చేర దీయువాడు,
ఇద్ది యొల్లవారికి
తెల్పుడంచు జెప్పువాడు.

యేసువే సహాయుఁడు,
యేసు పాపి జేకొను.

2. యేసు గొప్ప ప్రేమకు
పాత్రుఁడైన వాఁడ గాను.
ఐన జేర్చుకొందును,
అంచు జెప్పినాఁడు తాను.
యేసె మోక్ష ద్వారము
యేసు పాపి జేకొను.

3. తప్పినట్టి గొఱ్ఱెలన్
గొల్లవాఁడు వెత్కు రీతి
తప్పినట్టి పాపులన్
యేసు స్వామి వెత్కు ప్రీతి
నాశ మొందకుండను
యేసు పాపి జేకొను.

4. దుఃఖ మొందు పాపి, రా,
యేసు నిన్ను బిల్చినాఁడు.
నిన్ను దేవు బిడ్డగా
చేయ నిష్ట మొందినాఁడు.
ఈ సువార్త నమ్ముము,
యేసు పాపి జేకొను.

5. దుఃఖ మొంది వచ్చితి,
నొప్పుకొందు నాదు తప్పు.
రక్షణంబు గోరితి,
నాథ, తీర్చు నాదు నప్పు.
పాపమున్ క్షమింపుము,
నన్ను జేర దీయుము.

6. యేసు పాపి జేకొను,
నన్ను జేర దీసినాఁడు.
ఇష్ట మోక్ష ద్వారము
నాకు దీసి యుంచినాఁడు.
హాయిగాను జెప్పుదు,
యేసు పాపి జేకొను.

E. Neumeister.

261 *Incarnation of Christ.*

దేవ కుమారుఁడు నరరూపు దాల్చుట.

రా—యదుకులకాంభోజి. తా—ఆది.

వినరే యో నరులారా—వీనుల కింపు మీర[1]=మనల రక్షింప క్రీస్తు—

1 మిగుల నభువాలమగునట్లు.

మనుజావతారుడయ్యె ॥ వినరే ॥ అనుదినమును దే—వుని తనయుని[1] పద—
వనజంబులు[2] మన—మున నిడికొనుచును ॥ వినరే ॥

1. నరరూపు బూని ఘోర—నరకుల రా రమ్మని—దురితము బాపు దొ
డ్డ—దొర యా మరియా వరపుత్రుడు=శర మరుదగు[3] క—ల్వారి గిరి దరి
కరి—గి[4] రయంబున[5] ప్రభు—కిరణను గనరే ॥ వినరే ॥

2. ఆనందమైన మోక్ష—మందరి కియ్య దీక్ష—బూని[6] తన మేని సిలువ—
మ్రాను నణచి మృతి బొందెను=దీన దయా పరు—డైన మహాత్ముడు—
జానుగ యాగము సలిపిన[7] తెరగిది[8] ॥ వినరే ॥

3. పొందు గోరిన వారి—విందా[9] పరమోపకారి—యొందరెందరి పరమా—
నంద పద[10] మొందగ జేసెను=అందమునన్ దన—బొంది సురక్తము—చిం
దెను భక్తుల—డెందము గుందగ[11] ॥ వినరే ॥

4. ఇల మాయవాదుల మాని—యితడే సద్గురుడని—తలపోసి చూచి
మతి ని—శ్చల భక్తిని గొలిచిన వారికి=నిల జనులకు గలు—ముల నలరెడు[12]
ధని—కుల కందని సుఖ—ములు మరి యొసగును ॥ వినరే ॥

5. దురితము లణప వచ్చి—మరణమై లేరిగి [illegible] మోక్షా నంద
సుం—దర మందిరమున కరుదుగ జనె[13]=[illegible][14] మన మం—దరమా
కరుణా—శరనిధి[15] చరణమె[16] శరణని[17] బోదము ॥ వినరే ॥

Ch. Purushottam.

262 *Miracles of Christ.*

క్రీస్తుయొక్క అద్భుతకములు.

రా—నవరోజు. తా—త్రిపుట.

అందమైన క్రీస్తు కథ వి—నాలింపరయ్య ॥ అందమైన ॥

[1] కుమారుని. [2] పద్మములవంటి పాదములు. [3] ఆశ్చర్యకరమైన. [4] వెళ్ళి. [5] త్వరగా. [6] [illegible]. [7] చేసిన. [8] విధము. [9] [illegible]. [10] ఆనందము గల స్థలము. [11] [illegible]. [12] [illegible]. [13] [illegible]. [14] [illegible]. [15] సముద్రము. [16] పాదము. [17] రక్షకుని.

1. పొందుగ శిష్యులతో యేసు—పోవుచుండు మార్గమందు—ముందుగ వీక్షించి[1] తా నొక్క—పుట్టంధకుని[2]—అందు గొందరు శిష్యు—లాత్మలో భావించి—రెండు కీడు చీక[3]—టెయ్యెను దీని విధమేమో—డెందములను గలుగు—సందియములను వీడ—విందమనుచు లోక—వందితు[4] సంతతా—నందుని మరియా—నందనుని[5] నడిగి రప్పు ॥ డందమైన ॥

2. చీకువాడై జన్మించుటకు—జేసినా దుష్కృతము నితడు—లేక వీని జననీ జనకు[6]—లేమి చేసిరో—ఈ కారణము దెల్పు—మో కర్త యిపు డీవు—మా కంచు తను వేడ—లోకేశ్వరుండు ని—రాకారు డితని యం—దీ కార్యములు జూప—బ్రాకటముగ జేసె—గాక వేరొక విధము—లేదన్న దని తెల్పి—చీకు బ్రోవ దలంచె ॥ డందమైన ॥

3. బురద వాని కన్నులందు—కరములతో[7] బమిరి యొక—చెరువులో బ్ర క్షాళించుకొనుము[9]—అని తెలిపిచ్చె ప్రభువు—గిరగిర నయ్యంధు—డరిగి యేసుని పలుకు—లాదరముగ మది నమ్మి—సరసిలో[10] మునిగి సుం—దరమైన నేత్ర ముల—నొందియింటికి యానందించి—నతడై నిను దెంచు—తరి[11] వాని సొంగిం టి—వారు లబ్బురము జూ—చిరి మాహాత్మ్యమగు వాని ॥ డందమైన ॥

4. చూపులేని గుడ్డివాని—జూడ గలుగ జేయువాడే—పాపాంధకార మగ్నుల[12] నా—ప్రభువే రక్షించు—హైహైని మన కన్ను—చూపు చూపని గామి—లోపలి కన్ను గుడ్డి—దై పోయి యున్నది—ఆపత్సంపర[13]—లో నోగలుచున్నాము—కాపాడుమని యేసు—శ్రీ[14] పాదములు బట్టి—చూపు లోపలి చూపు—బొంచి యానందించె ॥ డందమైన ॥

Ch Purushottam.

[1]చూచి. [2]పుట్టినప్పటినుండి గుడ్డివాడైనవాని. [3]గుడ్డితనము. [4]లోకమువలన నమస్కరింపబడినవాని. [5]కుమారుని. [6]తల్లిదండ్రులు. [7]చేతులతో. [8]రాసి. [9]కడిగికొనుటకు. [10]కొలనులో. [11]వచ్చుచుండు. [12]మునిగినవారిని. [13]ఆపదల సమూహము. [14]శుభమైన.

263 • *The purifying Word.*

క్రీస్తు వాక్యము అతిశ పావనమైనది.

రా॰—శంకరాభరణము. తా—త్రిపుట.

వినరయ్య నరులార—విశ్వాసమున క్రీస్తు—విమల[1] బోధ=పాప—మను
జులకెల్ల పా—వన జీవనము[2] జేయు—వసుధ[3] మీద ॥ వినరయ్య ॥

1. పాపాత్ములను పశ్చా — త్తాపముపడుడంచు—ప్రభువు తెల్పెన్=ద
న్నా—దాపు గోరిన వారి—గాపాడుటకు దా గె—దక్షుడయ్యెన్[4] ॥ విన
రయ్య ॥

2. భారాక్రాంతులైన[5]—పాపుల దను జేర—ప్రభువు పిల్చెన్=శ్రమలం-
దూరంబు జేసి త—ద్దురితముల్ బాపి సం—తోషమియ్యన్ ॥వినరయ్య॥

3. అనుమానింపక నెవ్వ—రైన వచ్చిన ద్రోయ—ననుచు బల్కెన్=
బెక్కు[6]—మనుజులకొరకు జీ—వన మియ్య నే వచ్చి—తనుచు దల్పెన్
॥ వినరయ్య ॥

4. మనసార దేవుని—మానక ప్రేమింపు—మనుచు దెల్పెన్=ఇంక—
దన పోల్కి నొరులను—దాను ప్రేమింపగ—దనర దెల్పెన్ ॥వినరయ్య॥

5. తన శిష్యులకు నైక్య—మును[7] ప్రేమించుట కాజ్ఞ—నొసర నిచ్చెన్=
ఎంతో—ఘన సత్ప్రభువు కాళ్ళు—గడిగి శిష్యుల చో—టు[8]వినతుడయ్యెన్
॥ వినరయ్య ॥

Ch. Purushottam.

[1]పరిశుద్ధమైన. [2]పవిత్రమైన బ్రతుకు. [3]భూమి. [4]సమర్థుడను. [5]భారముచేత బట్టబడిన వారు. [6]అనేక. [7]ఏకత్వమును. [8]స్తుతించబడినవాడు.

264 *The Grace of our Lord Jesus.*

క్రీస్తు సత్కరుణా ప్రకాశము.

రా—సారంగ. తా—ఆది.

క్రీస్తు సత్కరుణా ప్రకాశ ము—వినరే భద్రంబు[1]—క్రీస్తు సత్కరుణా ప్రకాశంబు—నిస్తుల[2] పాపోపస్థిత[3] జన గణ[4]—నిస్తరత[5] కసువు[6]—నిచ్చె దానముగ ॥ క్రీస్తు సత్కరుణా ॥

1. స్వర్గ సింహాసనమును త్యజించి—యీ జగమునకు—నిర్గమించెను కరుణ నెంచి—దుర్గతిబడు కడు దోషుల సతము[7] సు—మార్గం బిడ రా—రండని పిలచెదు ॥ క్రీస్తు సత్కరుణా ॥

2. ధాత్రి నఖిల కష్టములు సహించి—దుఃఖములు సహించి—శత్రు ప్రతి కారంబుల లక్షించి—మైత్రి ననాథల మాన్య[8] బంధుడై—శత్రుమహా జన—స్తోత్రుండయ్యెను ॥ క్రీస్తు సత్కరుణా ॥

8 సకల వ్యాధుల పీడితులౌ జనుల—స్వస్థుల జేసె—నకలంకముగను స ర్వస్థలుల—నకలుష మైన నిజాంగము[9] మృతికిడి—సకరుణు డందరి—సంరక్షించెను ॥ క్రీస్తు సత్కరుణా ॥

Dawson.

295 *Invitation to Sinners.*

రక్షణాహ్వానము.

రా—శ్రీ. తా—త్రిపుట.

రారో జనులారా—వేగము గూడి—రారో ప్రియులారా—శాశ్వత మైన ఘన రక్షణ జేర—సారా సారముల్—సమ్మతిగా జూచి—ధీరత్వ మున క్రీస్తు—జేరు దారి గోరి ॥ రారో జనులారా ॥

---

1 శుభదమైనది. 2 సమానమైనది లేని. 3 పాపమందున్న. 4 జనసమూహముయొక్క. 5 రక్షణకు. 6 ప్రాణమును. 7 శాశ్వతము. 8 మన్నింపబడదగిన. 9 స్వకీయమైన శరీరము.

1. అనుమానములన్ని—మీరలు మాని—యాద్యంతములేని=కనికరముచేత—మనల రక్షింపను—దన జీవము నిచ్చు—ఘనుని క్రీస్తుని గొల్వ ॥ రారో జనులారా ॥

2. మన పాపములన్ని—మోయను దే—వునిచే జని బూని=మనుజావతారుడై—వినుట కద్భుతమైన—పను లెన్నో చేసి సి—ల్వను బద్ధ ఘను జేర ॥ రారో జనులారా ॥

3. పాపాత్ములగు వారి—భారము ద్రుంచు—బలువైన యుపకారి=ఓపికతో దన—దాపు జేరిన వారి—శాపము తా మోసి—కాపాడు ఘను వేడ ॥ రారో జనులారా ॥

4. ఒక మానవుడైన—పాపము లేని—యొకకొండు దేవదన్నా=సకలావస్థల—సంసార మగ్నులై—మెకములవలె[1] జ్ఞాన—మెరుగని వారెల్ల ॥ రారో జనులారా ॥

5. తన యాత్మకు గీడు—గల్గించెడు—ఘనతలెల్లను బాడు=తనువు[2] నిత్యముగా—దనుచున్ దురభిమాన—మును వీడి మన క్రీ—స్తుని జాడ గతి జూడ ॥ రారో జనులారా ॥

6. సకలాంతర్వర్తి[3]—నిరాకారు—డొకడే యంతటుసామి=ప్రకటముగా మర్త్య—లకునెల్ల మధ్యస్థు—డొకడే క్రీస్తుడు సంర—క్షకుడై యిలకు వచ్చె ॥ రారో జనులారా ॥

Ch Purushottam.

పాపులకు పిలుపు.

రా—యమునకళ్యాణి. తా—రూపకము.

పాపులార రండి—మన—ప్రాపు యేసు నమ్మండి—యిలి—పాపులార

[1]మృగములవలె. [2]శరీరము. [3]అందరి హృదయములు నెరిగినవాడు.

రండి—రండి రండి పాపులార—నిందు ధైర్యపడండి వేగమె — దండిగ్గా
యండ మన—కండ యేసుండని ॥ పాపులార ॥

1. దాహ మణచు దేవ వాక్యము—దేహధారులార రండి—దేహీయని విహీనపు—సహాయము నోహో యని ॥ పాపులార ॥

2. ద్రవ్యమించుక లేని విక్రయ—మయ్యా నీ యేసయ్య రక్తము—చేయలే మయ్యా మన—మయ్యా దుర్నయముల్ ॥ పాపులార ॥

3. నిండు మనసు గలిగి యే—సుండ జేర రండి వేగమె—నిండు ప్రియుండు య—ఖండ పురుషుండని ॥ పాపులార ॥

4. నిందలన్ని బొందె ప్రభువు—మందలో వెలుగొందరే తరి—బొందుగ మందలో—నుందు రానందమున ॥ పాపులార ॥

Godavari Delta Mission.

267 *Come to see Jesus.*

యేసును జూడరమ్మనుట.

రా—కాంభోజి. తా—ఆది.

రారె యేసుని జూతము—కోరిక దీర—రారె యేసుని జూతము—రారె యేసుని జూడ—రారాజై మన జీవా—ధార కరుణామృత సారమై యున్నాడు ॥ రారె ॥

1. సారహీనమగు సంసారాబ్ధిలో జిక్కి—భారమనుచు నీతి జేరని వారికి—తారకమై దేవ కు—మారుడు యేసు—దూరార్చుచుంచుటకు—భూరి సహాయ—కారియై చెయ్యూతనిడు—కోరి యిచ్చుచు క్షేమతీరంబునకు జేర్చు—దారి జూపుచు విను విచారముల్ బోలగించు ॥ రారె ॥

2. ఘోరమైన పాపభారంబు మోయుచు—దారి గానక తారుమారులైన నరుల—కూరిమితో బిల్చుచు—నారక బాధ లూరకె బోలగించుచు—

నీరసులంచు భారంబు తా మోయుచు=ఓరి మధికము జూపి నేరంబు బాపి శృం—గారమైన మోక్షద్వారమై యున్నాడు ॥ రా ॥

3. మేరలేని దోషకారులందరికి ని—ష్కారణంబుగ వరశరీరరక్తము రా ల్చి—మారణంపై దైవము—తీరనికినుక — పూరితంబగు న్యాయము—తీరుచుట చే—చేరువారైను సౌఖ్యము=ఆ రక్షకుని నామ మారాధించుచు కన్న—లార మోక్షమునందు జేరి చూతము వేగ ॥ రా ॥

4. కారుణ్యుడును నిర్వి—కారుండు దురితోప—కారుండు శుద్ధాలంకా రుండౌ యేసుని—ఏ రీతిగా వింటిమో—ఆ రీతి మోక్షారామమున జూతు ము—సారవాక్యభోరణికి బడిపోదము=దారుణంబగు శ్రమలు బారు బారుగనున్న—పోరి దాటి ప్రభుని జేరి సుఖింతుము ॥ రా ॥

5. ఆ రమ్యపురిని ప్రేమాంగించుచు నిత్య—మారోగ్యమును బొంది సా రె సారెకు ప్రభుని—ఆరాధముగ స్తోత్రము—చారుతనిర—తారాధనము లి తుము—నోరార నా పేరిసే పూరింతిము=దూరస్థులై యున్న వారలం దన రక్త—ధారోదకముచే చేకూరునట్లుగ జేయు ॥ రా ॥

Guntur Mission.

268 *Awake! the watchman crieth.*

రాయు: ఎందు దాగ యున్నావో.

రా—ధన్యాసి. తా—రూపకం.

మేలుకొనుమో యాత్మ నీవు—చాలకాల మాయె ననుచు=బల్కావ డేలా—పాపపు—బలమిచె వేలా—ఓలా ॥ మేలుకొనుమో ॥

1. మేలుకొనుము వరసియోన్యాను – ప్రాకారములమీదనుండి — పిలుచు చుండె ప్రభువు కృపతో—కలత నొందకో నా యాత్మా—మేలా బళ్ళా త్తాపంబడి యా—పిలుపును జెవిని బెట్టు—కలువ యాత్రయు ముగిసి—బ

లమై యాకడ గడియలు—నల్లగ చావను తీరం బిలలో నీ కగుపడంగ—
వెల వెల బోయిన లేదా—ఫలమొందవు గాన నే ॥ మేలుకొనుమో ॥

2. పాపులారా యిక జాగును—జేయకుండ మేలుకొండి—కృపకాల
మిదె యెప్పుడు—దొరక దికను వినుడి=జూప రెవరు కనికరమ్ము—బాప
కూపమె గనబడు—నాపద ప్రార్థన లుండవు—కృపగల వాక్యము జెప్పరు—
ఎప్పు డగోచర ముదయం—జెప్పుదుండును సుఖకాలం బాపద సమయము
పశ్చా—త్తాపమునకు చోటు లేదు ॥ మేలుకొనుమో ॥

3. అరయగనుకరాళమౌ—నరమరేల మన విధే—నిర సభావమేల
నీకు—త్వరగని మేలుకొనుము—నిరయం బతి చీకటియై—నెరయును నిం
డుగ సత్యము—నిరతము యాతనగద-తీరచగను నెవరు దిక్కౌ—దరణాయు
సమాధానము—వరముల నివ్వంగలరె—స్థిరము నిరీక్షణ లేదా—సరణికి దొర
కదు కాలము ॥ మేలుకొనుమో ॥

4. శుద్ధ హృదయ మిచ్చి నిన్ను—సద్దురేని రాజ్యమునకు—బద్ధికతోడ
జేర్చి ప్రభు—నొద్దనుంచునో నా యాత్మా=వద్ది దయంచెను పాపపు—
నిద్దురలో నుండి నీవి—సుద్దులు జెప్పును గతుణా—ప్రార్థనలను లేచి వేగ—
శుద్ధాత్ముని దేవ దేవుని—శుద్ధ కుమారుని క్రీస్తుని—గద్దియ సాగిలి మ్రొ
క్కుము—వద్దన కీ బుద్ధిని విని ॥ మేలుకొనుమో ॥

Swedish Hymnal.

269 *Show pity, Lord, O Lord forgive.* **L. M.**

1. ప్రభూ, క్షమించి జాలిచే
సంతప్త శత్రు గావుమీ;
కోరంతె లా భవత్కృపల్?
పాపుల్ నిం జేరఁ గూడదా?

2. ఘనుండవౌ యనంతుడా,
యపార ప్రేమ జూపుమా;
నన్నగ్గ నాదు పాపపు
మనంబు శుద్ధి చేయుమా.

3. నీ శుద్ధమైన యాజ్ఞలన్
నీ దివ్యమైన సత్కృపన్
నే మీరి, పాపి నైతిని;
నే నొప్పుకొందు సిగ్గుతో.

4. నాయందు ఖండితంబుగా
నీ తీర్పులున్న, రక్షకా!
నే నిల్వజాల, జత్తును;
నీ వింక నీతి కర్తవు.

5. వణంకుతో నిరీక్షణన్
నీ వాక్యు నాశ్రయించెదు
పాపాత్ము డొందు భాగ్యము
సువార్త జూపి కావుమీ.

Watts.

270 *O Thou that hear'st when sinners cry.* L. M.

1. పాపుల్ వేడంగ వినెడు
దేవా! నా విన్న [illegible];
నీ గ్రంథమందు [illegible]
తొలంచి నన్ను గావుమి.

2. సృజించు నాలో శుద్ధమనస్,
పాపంబు [illegible] జేయుమీ;
నీ యాత్మ విడ్వ నీకుమీ,
నన్నుంచు మెప్పు నీ కడన్.

3. నిం బాసి నీకు దూరమై,
జీవింపలేను, రక్షకా.
నీ దివ్యమోక్ష మిచ్చి నన్,
పడంగకుండ గావుమీ.

4. నా దేవ, నీకు దుఃఖము
కల్గించినాడ నైనను,
నా కిమ్ము నీవు సాయము
యేసు పుణ్యంబు కోసము.

5. [illegible] మా [illegible]
[illegible] నా [illegible]
నా వొంద [illegible]
నీ జాలితో వీక్షింపుమీ.

6. నీ ప్రేమ నా [illegible]ము,
[illegible]నంబె పాటగూ;
నా శక్తు లన్ని పాడును
నా దేవ, నిన్ను నిత్యము.

Watts.

271 *Weary of wandering from my God.* L.M. 6 lines.

1. నా దేవు నీడి భ్రమ్మరి
నే డస్సి, చేర వచ్చెదన్
నే బుద్ధి మందు, వేడెదన్;
సాయంబు నాకు కల్గును
నైన గద్దె ముందు నాకయి
వకీలు మిత్రు డుండుగా.

2. నా పాప రాశి కన్నను
నెక్కుండు ప్రేమ కల్గిన
యేసూ, నే నిన్ను బిల్తును
నం జేర్చు నీదు కౌగిటన్
నన్నొండి దప్ప నీకుము,
ప్రేమింపు దీన పాపిని.

3. నం బ్రోక స్వష్టపర్వను
మార్గంబు నే వెరుంగుదు,
క్షమించి ప్రేమతోడను
పాపంబు డాయనీకుము;
విచ్ఛిన్న మౌ నా యాత్మతో
ప్రార్థించు నిల్లు గట్టుము.

C. Wesley.

272 *Out of the depths I cry to Thee.* 8.7.8.7.8.8.7.

ఓ దేవ, మొఱ నిడెదన్
ఈ లోతునుండి నేను.
నీ వీను లొగ్గి నా మొఱన్
ఆలింపు ప్రీతిచేను.
మా పాప మీవు పట్టినన్
నీ కాంతి సమ్ముఖంబునన్
ఎవ్వండు నిల్వలేడు.

2. నీ ప్రీతిచేత మాత్రము
మన్నింపగూడు నిజము.
మా నీతి మాదు పుణ్యము
నీ ముందు నిష్ఫలము.
మా స్వంత మెప్పు నట్టిది
దీనాత్మ నీదు జాలిని
మే మెల్ల బొంద నొప్పు.

3. కాబట్టి నేను దేవుని
బూర్ణాత్మ విశ్వసింతు.
తద్వాక్యమందు నాయనే
"నీ పాపమున్ హరింతు"
నట్లంచు మాట యిచ్చెను,
నా కిద్దె యూతకర్రయౌ,

విశ్రాంతి, దిక్కు నాను.

4. నా కర్త రేపగళ్ళగో
ముఖంబు నన్నునుండి
తా దాచ నేను నంతలో
నైరాశ్య మొంద కుండి
నా తండ్రి ప్రీతి వాక్యముల్
నే నమ్మి యాశ్రయించుచున్
సంతృప్తి బొందుచుందు.

5. నా పాప మెంత గొప్పది!
ఐనన్ నీ ప్రేమ దాని
కిన్ మించిపోయి యున్నది,
కాబట్టి లేదు భీతి.
నిన్ నమ్మువారి నందరన్
కీడంటకుండ ప్రీతిగన్
రక్షించు కర్త వీవు.

Martin Luther.

273 *Out of the depths I cry to Thee.*

ఛాయ: "ఓ పరిశుద్ధాత్మ."

రా—సురటి. తా—త్రిపుట.

నీకు మొర లిడుదు - క్రీస్తు! అగా—లోకంబునుండి - నాకు నీ చెవి నొగ్గి నా మొరాలకించి - చేకొనుము నా మనవి నీ కృపచేతను = లేక, నా దుష్కృతములన్నియు - నా కితంబున క్షపించి - మాకు న్యాయము దీర్ప వచ్చిన-వీకతో నిన్ జేర దరమా॥నీకు మొర లిడుదు ॥

1. పాప మన్నింపు - మాకు నీదౌ—వరమే ప్రభుండ - దాపుగ నీ ప్రేమ కృప మమ్ము నిల్పును - మాపలేవు[1] కార్యములు పాపదోషమును—ఆప లేదిల నిష్ఠురంపా[2] - నట్టి జీవనమైన మమ్మును - లోపలను మా కేమి లేదిక - చూపునం బడు నీతి నీ కృప ॥ నీకు మొర లిడుదు ॥

2. నా నిరీక్షణము - ప్రభువే గాని - నా పుణ్య మేల - అనుకొందు ప్రభువు తను నమ్మువారల - కొసలిచ్చినట్టి దృఢవాగ్దత్తముమీద = తాను

[1]పోగొట్టలేవు. [2]కఠినమైన.

బరగును కృపయు న్యాయము - తోను నా కది యాదరంబు - గాన పాయము జేయువలెను - బూనికతోనే వేచి యుందుము ॥ నీకు మొర లిడుదు ॥

3. అది[1] రాత్రియంత-నరుణోదయము - వరకు రాకున్నన్ - మది నించు కపనమ్మకము పుట్టనేరదు - విదితంబా నీ శక్తి వదలకుండు నన్ను - ఇది గో ఇశ్రాయేలు వారును - వ్యాధి పునర్జననంబు నొందిన - సదయులును మన ప్రభువు రాకకు - నెదురు చూడుడి మది మలరగన్ ॥ నీకు మొర లిడుదు ॥

4. మెండు పాపములు - మేదిని దుఃఖం - బుండినప్పటికిన్-దండిగ నుం డు మన తండ్రి కనికర మెప్డు - నుండ దంతము దాని కెందు జూచిన నేమి - నిండుగా నక్కరల నెరుగుచు - నుండు నమ్మకమైన కాపరి - అండజేరిన వారి క్లేశము[2] - నుండి వారల బ్రోచుచుండును ॥ నీకు మొర లిడుదు ॥

Martin Luther

---

274 *The sinner invited to Christ.*

పాపిని పిలుచుట.

రా—యదుకులకాంభోజి. తా—ఆది.

పాపి రా-రమ్మ౦ లెమ్మ-ప్రభు నొద్ద కిపుడే రమ్మ-నీ పాలి తం డ్రి యేసు-నేడు నిన్ను రమ్మనుచున్నాడు ॥ పాపి రా ॥

1. ఇపుడే యేసుని యొద్దకు-నిపుడే యేసుని సన్నిధికి-నిపుడే క్రీస్తుని దగ్గరకు - నెపము లేమి చెప్పక వేవేగమె ॥ పాపి రా ॥

నిన్ను రక్షించు ప్రభువు-నిన్ను రక్షించు గురుడు-నిన్ను రక్షించు కర్త-యున్న పాటుననె వడిగా లేచి ॥ పాపి రా ॥

---

[1] ఆ పాయము. [2] దుఃఖము.

8. నమ్ము నీ మానసమున—నమ్ము నీ బుద్ధియందు—నమ్ము నీ యాత్మ
లోన=నిమ్మ నమ్ము నీ కిపుడే దొరకును ॥ పాపి రా ॥"

Ch. Purushottam.

275 *Jesus knocking at the door.*

యేసు హృదయ ద్వారము దట్టుట.

రా—భైరవి. తా—ఆది.

హృదయ మనెడు తలుపునొద్ద—యేసు నాథుండు=నిలచి—సదయుం
డగుచు దట్టుచుండు—సకల విధములను ॥ హృదయ ॥

1. పరుని బోలి నిలుచున్నాడు—పరికించి చూడ=నతడు—పరుడు గాడు
రక్షకుండు—ప్రాణ స్నేహితుడు ॥ హృదయ ॥

2. కరుణా శీలుం డతడు గాన—గాచి యున్నాడు=యేసు—కరుణ నెరిగి
గారవింప—తరము న్యాయంబు ॥ హృదయ ॥

3. ఎంతసేపు నిలువ బెట్టి—యేడ్పింతు రతని=నాత—డెంతో దయచే
నిలుచుచున్నా—డిప్పుడు మిమ్ములను ॥ హృదయ ॥

4. అతడు మిత్రు డతడు మిత్రు—డఖిల పాపులను=మీర—లతని పిలుపు
వింటిరేని—యతడు ప్రియుం డగును ॥ హృదయ ॥

5. జాలిచేత దన హస్తముల—జాపి యున్నాడు=మిమ్ము—నాలింగనము
సేయ గోరి—యనిశము కనిపెట్టు ॥ హృదయ ॥

6. సాటిలేని దయగలవాడు—సర్వేశు సుతుడు=తన—మాట వినెడు వా
రలనెల్ల—నూటిగ రక్షించు ॥ హృదయ ॥

7. తలుపు తెరచి చేర్చుకొనుడి—నిలచెదు రక్షకుని=మిమ్ము—బలువిధ
ముల శుద్ధి చేసి—బలము నిచ్చును ॥ హృదయ ॥

8. చేర్చుకొనుడి మీ హృదయమున-శ్రీ యేసునాథు=నతడు-చేర్చుకొ
నుచు మీ౦కిచ్చును-జిర జీవము కృపను ॥ హృదయ ॥

9. అతడు తప్పక కలుగ జేయు-నఖిల భాగ్యములు=మీర-లతని హ
త్తుకొందు రప్పు-డానందముతోడ ॥ హృదయ ॥

10. బ్రతుకు శాశ్వతంబు కాదు-పరికించి చూడ=గాన-బ్రతికి యుండు
కాలముననే-ప్రభువును గొలువుడి ॥ హృదయ ॥

P. Jagannadham.

276 *Why will ye die?*

ఎరిగి చెడిపోతివి.

రా—ముఖారి. తా—ఆది.

ఎరిగి యెరిగి చెడిపోతివి మనసా-ఇక నీ దిక్కెవ్వరు జెప్పుమా-దురి
తంబిది సచ్చరితంబిది యని-యెరుక సరకు గొన[1] కేమియు నీ ॥ ఎరిగి ॥

1. ఇది దేవుని దయ యిది క్రీస్తుని ప్రియ-మిది విమలాత్ముని గుణ
మనుచు-నెదలో ననుభవ మెరిగి మరల దు-ర్మదమున దుష్కృత పద
మున బడితివి ॥ ఎరిగి ॥

2. సకలము జూచెడు దేవుని కంటికి-జాటుగ జరిగెడి పని యేది-
యిక చెపి గుసగుస లెల్లను దిక్కుల-ప్రకటము జేసెడు ప్రభు వున్నా
డని ॥ ఎరిగి ॥

3. ఎన్ని మార్లు సిలువను వేయుచు ప్రభు-యేసుని వెతబడ జేసెదవు-
తిన్నని మార్గము తెలిసి యుండి నీ-కన్నుల గంతలు గట్టితి వయ్యో
॥ ఎరిగి ॥

4. గద్దించెడు మానస సాక్షికి గడ-గడ లాడక పోతివి నీవు-హద్దు
మీరి దైవాజ్ఞలు ద్రోయుచు-అటునిటు పరుగెత్తితి వయ్యో ॥ ఎరిగి ॥

[1] లక్ష్యము చేయక.

5. పాలను ముంచిన నీళ్ళను ముంచిన—ప్రభు క్రీస్తుఁడె నీ దిక్కనుకో—
తాళుచు పశ్చాత్తాపము పడి యిక—చాలించుము కలుషపుఁ యత్నంబు
॥ లెరిగి ॥

6. అపరిమిత దయా శాంతులు గల ప్రభు—వనిశము కోపింపడు నీ పై—
కృప వాగ్దత్తము లెప్పుడు దలచి నీ—యపవిత్రత గని హా యని యేడ్వు
॥ మెరిగి ॥

Ch. Purushottam.

---

277 *Time passing away and to be improved.*

కాలము అనిత్యము గనుక సఫలపరచుకొనవలసినది.

రా—ధన్యాసి. తా—చాపు.

పోయెగ పోయెగ—కాలము వెళ్ళి—పోయెగ పోయెగ=మాయ సం
సార సం—పద గూర్చ మరిగి[1] యాయువంతయు వ్యర్థ—మై పోయె దరిగి
॥ పోయెగ ॥

1. ఇలలో నెందరు నీతో—నీడైన వారు=కలగాంచి[2] మేల్కొ-న్న—గతి
మడిసినారు ॥ పోయెగ ॥

2. జల బుద్బుదము[3] కంటె— చులకని బ్రతుకు=దలపోసి దీని యా—శలు
గొయ్య వెదకు ॥ పోయెగ ॥

3. ఎవ్వారెవ్వ సుఖ పెట్టె—నెరవా నీ మేను=కన్ను మూసినవా
డె—కాటి పాలాను ॥ పోయెగ ॥

4. మద మత్సరముల వెం—బడి గూడి నీవు=హృదయాభిమానము—వదు
లు కొన్నావు ॥ పోయెగ ॥

---

[1]అలవాటుపడి. [2]కలగని. [3]నీటిబుగ్గ.

5. చెడు దుర్గుణముల పో-షించుట విడువ=గడబాట్లు పరికింప-గనుల్
గన్పడవా ॥ పోయెగ ॥

6. ఒవ్వన[1] బలముచే-గ్రొవ్వుచు నీవు=నవ్వులాటల ప్రొద్దు-నడిపి యున్
న్నావు ॥ పోయెగ ॥

7. . విన జెవుడు కన గుడ్డి-వృద్ధ దశయుందు=నిను నవ్వ శ్రోతురు-నీ
వారు ముందు ॥ పోయెగ ॥

8. ఇకనైన శుభవాక్య-నెదలోన బెట్టు=ప్రకటంబుగా క్రీస్తు-పాదముల
బట్టు ॥ పోయెగ ॥

9. చాలించు మిక పాప-సరణిలో[2] నడక=గీలించు[3] మెద భక్తి-క్రియ
వెనుక బడక ॥ పోయెగ ॥

10. నిను నీవె దలపోసి-నీ పాప మెరుగు=దినము ప్రార్థించి క్రీ-స్తుని
ప్రోల[4] నెరగు[5] ॥ పోయెగ ॥

Ch. Purushottam.

278 *Self-examination convicts of sin.*

స్వంత తప్పితములు కనుగొనుట.

రా—రేగుప్తి. తా—ఆది.

ఇతరుల దప్పెంచ-నెరిగి పడుట కంటె-మతి నీలో నీవు జూచుమీ-
పాపిష్ఠి మనసా-మతి నీలో నీవు జూచుమీ=ప్రతి కాలమందు నీ-
కృత కార్యంబులను జూ-చితివేని నీ తప్పు లతిశయముగ దోచు ॥ నిత
రుల ॥

1. పరుల నేరము కంట-బడిన వీనుల విన్న-త్వర కోప మొదవు[6]

1యౌవనపు. 2మార్గము. 3స్థాపించు. 4ఎదుట. 5నమస్కరించు. 6పుట్టును.

నీకు—పొరపాటునుండి నీ—బుద్ధి త్రిప్పితివేని—మరి యంతకన్న వి—స్తర
దోషివై యుందు ॥ వితరుల ॥

2. ఒకరి దోషములు బయి—టికి వచ్చినప్పు డిం—చుక సహింప కుందు
వు—ప్రకటంబు లేక లో—పల దాగి యున్న నీ—సకలావస్థలు జూడ—
మొకమ్ము వంచుట గల్గు ॥ వితరుల ॥

3. చెవి యొగ్గి విను వారి—చెడు కార్యములు నీ వి—చ్ఛేదువుగా విను
వేళను—నవివేకమున ని—న్నరసితివా వారి—సవతైన[1] కొన్ని ల—క్షణ
ముల్ నీలో నుండు ॥ వితరుల ॥

4. అత్యంత క్షమాబ్ధి—యగు క్రీస్తు నామము—సత్యంబుగా గ్రోలు
మీ—మత్యను కూలత నా—న్నత్యౌ మానట మీద—నిత్యంబు పెరవారి—
నీవలె గనుగొందు ॥ వితరుల ॥

Ch. Purushottam.

279 Contrition for sin.

పాపమును గురించి దుఃఖించుట.

రా—యదుకులకాంభోజి. తా—ఆది.

త్రాహి[2] మాం[3] క్రీస్తు నాథ—దయ జూడ గా వే—నేను కేహి[4] య
నుచు నీ పాదములే—దిక్కు—ని చేరితి నిపుడు ॥ త్రాహి మాం ॥

1. గర్వచేయగాని చెడ్డ—కర్మక్రియాసక్తుడనై—గర్వ సాధై నే నెం
తో—నెవ్వ పొందితి—నవ్వుచున్న కాలది పెరుగు—తరగదు నా పాప
రాశి—యిట్టి వ్యథమున చెడిపోతినే—నేమి చేతు నోహోహోహో ॥ త్రా
హి మాం ॥

[1]సమానమైన. [2]రక్షింపుము. [3]నన్ను. [4]ఇష్టు. [5]అనుక్తి [6]ఉపద.

2. నీయందు భయభక్తులు లేని—నిర్లజ్జా చిత్తంబు[6] బూని—చేయ రాని
దుష్కర్మములు—చేసినాడను=దయ్యాలరాజు చేతిలో—చేయి వేసి వాని
పనుల—జేయ సాగి నే నీ భంగి[7]—చెడిపోతి నే నయ్యయ్యయ్యో ॥ త్రా
హి మాం॥

3. నిబ్బరము మొక్కించుకొన—నిజము గర్వాంతరైన లేక—దబ్బర లాడుటకు
ము—త్రాత నైతిని=అబ్బురమైన ఘోర పా—పాంధకార కూపమందు—
దబ్బున పడిపోతినయ్యో—దారి చెడి నే నబ్బబ్బబ్బా ॥ త్రాహి మాం॥

4. నిన్ను జేరి సాటిలేని—నిత్యానందమందబోవు—చున్నప్పుడు నిందలు
నా—కెన్ని చేరినన్=విన్నదనము లేకుండ నీ—వే నా మదికి ధైర్య
మిచ్చి—యన్నిట రక్షించితివి నా—యన్న నీకు స్తోత్ర మహాహా ॥ త్రా
హి. మాం ॥

Ch Purushottam.

280 *Confession of Sin.*

పాపము నొప్పుకొనుట.

రా—కేదారగౌళ. తా—ఆది.

దిక్కులేని వాడ నో ప్రభో—నీ యండ జేరి—మ్రొక్కి సేవ జేతు నో
ప్రభో=మ్రొక్కి విన్నవించు వారి—యక్కరలను దీర్చు సత్యము—గ్ర
క్కున నిడి యాదరించు—మక్కువైన దేవ తనయ ॥ దిక్కులేని ॥

1. ఘోర పాప భరము నెల్లను—మోయుచు నలయు—వారలార రండ
టంచును=భూరి దయను బిలిచి యున్న—సార వాక్కు లెరుగ కధిక—
భార మొంది తుదిని నీ దరి—జేరితి న న్నాదరింపుము ॥ దిక్కులేని ॥

---

[6] సిగ్గులేని మనస్సు. [7] ఈ విధమున.

2. బలము లేని వాడ నో ప్రభో—కేవలము పాప—ములను జేసి యలసి తిని ప్రభో—యిలను నే నొనర్చినట్టి—కలుష జాలములను నీవు—దొలగ జేసి యాత్మ కధిక—బలము నొసగి మనుపు మయ్యా ॥ దిక్కు—లేని ॥

3. పామరుండ నాటవల్లను—నే నెరుగ నైతి—క్షేమ మిచ్చు పదవులెల్లను—కామ క్రోధ లోభములను—దీమసమున[1] విడచి యేసు—నామమందు విశ్వసించి—ప్రేమను వర్తింప జేయుము ॥ దిక్కు—లేని ॥

4. వందనం బొనర్తు నో ప్రభో—నా డెందమందలి—సందియము లణంచు మో ప్రభో—సందియ మెడబాపి శాస్త్ర—మందు నుండు సార వాక్య—నంద పదవు లనుభవింప—డెందము వెలిగింపవయ్యా ॥ దిక్కు—లేని ॥

Ch. Paulus.

281 *Exhortation to Backsliders.*

తప్పిపోయినవారిని మేలుకొలుపుట.

రా—ఆనందభైరవి. తా—అట.

ఎందుకు మరచితివి—యేసుని ప్రేమ—యెందుకు మరచితివి—యెందుకు మరచితివి—పొందితివి నిందలు—సుందరమగునట్టి—సుఖమైన ప్రభు ప్రేమ ॥ ఎందుకు ॥

1. ఎన్నో మారులు పిలువలేదా—కన్న తండ్రివలె బోధింప లేదా—సన్నుతుడగు మన—యున్నత రక్షకు—తిన్నని మార్గము—తెలిసి విడిచితివయ్యో ॥ ఎందుకు ॥

2. దేవ గ్రంథము చదువ లేదా—భావమున దాని గైకొన లేదా—సేవక వృత్తులు—సేయక పోతివి—చావ గాని చావు—సంపాదించితివయ్యో ॥ ఎందుకు ॥

[1] ధైర్యముచేత.

3. చిందె రక్తము సిలువ పైని–బొందె వాడి మేకులచేత పోటు=లెందరు కల్వరిని–యేసుని బలుమారు–నిందించి చంపిరి–నిర్దయులై యీపెనో ॥ నెందుకు ॥

4. పాపేచ్ఛలనుండి మరలి వాని–శ్రీ పాదములు బట్టి వేడు=కాపాడుటకు దయతో–కనిపెట్టి యున్నాడు–పాపి నీ విప్పుడైన–ప్రభు మార్గమున బొమ్ము ॥ ఎందుకు ॥

Ch. David.

282 *The Return of a Sinner.*

పాపి మరలుట.

రా—ముఖారి. తా—త్రిపుట.

నన్ను దిద్దుము చిన్నప్రాయము–నన్నుతుండగు నాయనా=నీవు–కన్న తండ్రివని నేను–నిన్ను జేరితి నాయనా ॥ నన్ను ॥

1. దూరమునకు బోయి నీ దరి–జేరనైతిని నాయనా=నేను–కారుమూర్ఖపు పిల్లనై–కారడవి దిరిగితి నాయనా ॥ నన్ను ॥

2. మంచి మార్గము లేదు నాలో - మరణ పాత్రుడ నాయనా=నేను-వంచితుండ నైతి నీ ప్ర - పంచమందున నాయనా ॥ నన్ను ॥

3. చాలమారులు తప్పిపోతిని - మేలు గానక నాయనా=నా - చాల మొరల నాలకించుము - జాలిగల నా నాయనా ॥ నన్ను ॥

4. జ్ఞానమంతయు పాడుచేసి - కానవైతిని నాయనా = నీవు - జ్ఞానముగల తండ్రివని–జ్ఞప్తి వచ్చెను నాయనా ॥ నన్ను ॥

5. కొద్దినరుడను దిద్దు నను నీ - యొద్ద జేర్పుము నాయనా=నీ–యొద్ద జేర్చి బుద్ధి చెప్పుము - మొద్దు నైతిని నాయనా ॥ నన్ను ॥

6. ఎక్కడను నీ వంటి మార్గము-నెరుగనైతిని నాయనా=నీ - రెక్కచాటున నన్ను జేర్చి - చక్కబరచుము నాయనా ॥ నన్ను ॥
7. శత్రువగు సైతాను నన్ను - మిత్రు జేయను నాయనా=ఎన్నో - సూత్రములు గల్పించెను నా - నేత్రముల కో నాయనా ॥ నన్ను ॥
8. శాసిగానే పాపలోకపు-వాసుడనో నాయనా=నీ - దాసులలో నొకనిగా నను - జేసి కావుమి నాయనా ॥ నన్ను ॥

M. Devadas.

283 *Call for Repentance.*

మారుమనసు నొంద ప్రేరేపించుట.

దాయ: రాతి యేసుని చూతము.

రా—సావేరి. తా—త్రిపుట.

పశ్చాత్తాపము నొందుము - సోదర నీవు-పశ్చాత్తాపము నొందుము - నిశ్చయంబుగ యేసు రక్షణ నిచ్చును - ఆశ్చర్యపడక నిరీక్షణ తోడుత ॥ పశ్చాత్తాపము ॥

1. నేరంబుల నెంచుకో - యేసుని కరుణ - సారంబును దలంచుకో= దారుణమగు పాప - భారంబు మోసి బల్ - ఘోరమైన సంకటముల నొందెదవు-ఈ - దారి మానుము వేగము-నారకి బాధ కోర్వ జాలవు నిలువుము-మరణ ద్వారమునుండి మరలుకొనుము = సారెకు ప్రభు నీ యక్రమములు క్షమియించి - దూరము జేయును - తూర్పు పడమర కన్న ॥ పశ్చాత్తాపము ॥
2. ముందు నీ హృదయంబును-యేసుని పాద-మందు నొరగ జేయుము= అందువలనను హృదయ - మందు నిండిన పాప-బృందము లెల్లను - ఎందు బోవునో మంచు-బిందు కాంతిచేతనే=సంకోచింపక క్రీస్తు - నందు

నమ్మిన పాప - బంధము విడి సుసం - బంధము గలుగును ॥ పశ్చాత్తా పము ॥

3. గుమిగూడి నీ పాపము - లమితములై - యాత్మన్ జంపు నిది సిద్ధము- భ్రమ జెందకికి నీ యక్రమములు విడి పాప-తిమ మెడబాసి నె- మ్మది నొందెదవు, నమ్మి=విమలమగా మతి గోరుము - ప్రేమతో యేసు నామామృతము గ్రోలుము - నీమముతో ప్రభు-క్షేమాశ్రయము జేరుము=ఆ మహామహు నాత్మ - యాదరించును నిన్ను - కామక్రోధములను-బాముల బడకుండ ॥ పశ్చాత్తాపము ॥

4. పరమ దేవుని కోపము - మాన్పుటకు నే - నరుల శక్యము? జూపుము=నరుల పాపముల భారము మోసి ధరలోన - మరణమై లేచిన ప్రభువు నీ భారంబు - గొరలించె పరమాత్ముని - కోపంబును-పరిమార్చి నిను గాచెను-వెరువకు మింక-మరణంబు మింగబడెన్ = కరుణామయుండగు నరావతారుడు యేసు - పరమందు జీవ కిరీటము నిచ్చును ॥ పశ్చాత్తాపము ॥

R David

FAITH AND JUSTIFICATION.

విశ్వాసమును, నీతిమత్వమును.

---

284 *Just as I am, without one plea.* L. M.

1. ఉన్నట్టు నేను వచ్చెదన్,
పాపిష్ఠు నీవు పిల్వగన్;
నీ నెత్రుచేత గడ్గుమా,
ఓ గొఱ్ఱెపిల్ల దేవుడా!

2. ఉన్నట్టు నేను వచ్చెదన్,
నే నొప్పుకొందు దప్పులన్;
నీ మాటతో హరింపుమా,
ఓ గొఱ్ఱెపిల్ల దేవుడా!

3. ఉన్నట్టు నేను వచ్చెదన్,
దుఃఖంబు బాధపర్చగన్;
పాపంబు జేయ నీకుమా,
ఓ గొఱ్ఱెపిల్ల దేవుడా!

4. ఉన్నట్టు నేను వచ్చెదన్,
యేసూ, కబోది నాకుగన్;
ఆత్మీయ దృష్టి నీయుమా,
ఓ గొఱ్ఱెపిల్ల దేవుడా!

5. ఉన్నట్టు నేను వచ్చెదన్,
నీ మాట నమ్మినట్టి నన్
మన్నించి చేర్చుకొమ్మయా,
ఓ గొఱ్ఱెపిల్ల దేవుడా!

6. ఉన్నట్టు నేను వచ్చెదన్,
నీ ప్రేమ నన్ను జేర్చగన్;
నీ వాడ నౌదు సర్వదా,
ఓ గొఱ్ఱెపిల్ల దేవుడా!

Charlotte Eliott.

285 *Just as I am, without one plea.*

ఉన్నవిధముననే క్రీస్తునొద్దకు వచ్చుట.

రా— అసావేరి. తా— ఝాప్.

ఉన్న పాటున వచ్చు—చున్నాను నీ పాద—సన్నిధికో రక్షకా—ఎ
న్న శక్యము గాని పాపము—లన్ని మోపుగ వీపుపై బడి—యున్న విదె[1]
నడ లేక తొట్రిలు—చున్న వాడను నన్ను దయ గను ॥మున్నపాటున॥

1. కారుణ్య నిధి యేసు—నా రక్షకా నీ శ—రీర రక్తము చిందుట—
భూరి దయతో నన్ను నీ దరి—జేర రమ్మని బిలుచుటయు ని—ష్కార
ణపు నీ ప్రేమ యిది మరి—వేరు హేతువు లేదు నా యెడ ॥ నున్న
పాటున ॥

2. మసిబొగ్గువలె నా మా—నస మెల్ల గప్పె దో—ష సమూహములు
మచ్చలై—యసితమగు[2] ప్రతిడాగు తుడువను—గసటు[3] గడిగి పవిత్ర ప
రచుము—నసువు[4] లిడు నీ రక్తమే యని—మసల[5] కిప్పుడు సిలువ నిదె
గని ॥ యున్నపాటున ॥

[1]ఇదిగో. [2]నల్లని. [3]మురికి. [4]ప్రాణములు. [5]ఆలస్యము చేయక.

3. వెలపట బహు యుద్ధ—ములు లోపటను భయము—గలిగె నెమ్మది దొలగెను=బలు విధములగు సందియంబుల—వలన పోరాటములచే నే—నలసి యిటు నటు కొట్టబడి దు—ర్బలుడనై గాయములతో నిదె ॥ యున్న పాటున ॥

4. కడు బీదవాడ నం—ధుడను దౌర్భాగ్యుడను — చెడిపోయి పడి యున్నాను=సుడివడిన నా మదికి స్వస్థత—చెడిన కనులకు దృష్టి భాగ్యము—బడయవలసిన వన్ని నీచే—బడయుటకు నా యొడయుడా యిదె ॥ యున్న పాటున ॥

5. నీ వాగ్దత్తము నమ్మి—నీపై భారము బెట్టి—జీవ మార్గము గంటిని=గేవలంబగు ప్రేమ చేతను—నీవు నన్ను క్షమించి చేకొని—భావ శుద్ధి యొనర్చి సంతో—షావసరముల నిడుదువని యిదె ॥ యున్న పాటున ॥

6. దరి లేని యానంద—కరమైన నీ ప్రేమ—తిరమె వర్ణన జేయ ను=దెరవు కష్టంబైన యన్నిటి—విరుగ గొట్టెను గాన నే నిపు—డరుదుగా నీ వాడ నవుటకు—మరి నిజము నీ వాడ నవుటకె ॥ యున్న పాటున ॥

J. Hay and Ch. Purushottam.

286 *Rock of Ages, cleft for me.* 7s. 6 lines.

1. నిత్యమా శిలా, నను
నీదు ప్రక్క దాచుము;
నీదు ప్రక్క బారిన
నీరు నెత్తురులందున
నా యఘంబు ముంచుము;
నన్ను శుద్ధి చేయుము.

2. నాదు శ్రద్ధ కష్టమున్
నాము చేత నే మగున్?
ఎన్ని పాట్లు పడ్డను,
కన్నీ రెంత రాల్చిన
నా యఘంబు తీరదు;
నాథ, నీవె తీర్చుము.

3. దిక్కు లేని పాపుడన్,
మిక్కుటంపు నీచుడన్.
కాన నీదు సిల్వను
కాంచి వేగ జేరుదు.
రక్షకుండ, కర్తమా,
మోక్ష మంద జేయుమా.

4. జీవ మింక నుండగన్,
చావ గన్ను మూయగన్,
మాయలోక మూడగన్,
తీర్పు నియ్య నిల్వగన్,
నిత్యమౌ శిలా, నను
నీదు నీడ దాచుము.

Augustus M. Toplady.

287 *Rock of Ages, cleft for me.*

దా ను: త్రాహి మాం క్రీస్తు నాథ.

రా—కాంభోజి. తా—ఆది.

తర తరాల నుండి యున్న—వగ రక్షణబండా—నీదు—స్థిరమౌ బీట యందు దాచి—శరణ మిమ్ము వరుడా నాకు ॥ తర ॥

1. నీదు ప్రక్క బొడ్వగాను—నిండు ధారగాను గారి—పారు రక్షక ముగా రుధిర—జలములంద న=నాదు పాపరాశి యంత - నీ దయను హ రించివేసి - యాదరింపు దేవ నన్ను - నాత్మ శుద్ధి మిగుల నిమ్ము ॥తర॥

2. నేను చేయు నీతి క్రియలు - నీ యాజ్ఞలను నిల్పలేవు - పూని సల్పు పనుల బాష్ప - పూరములగాని = గాన నేర నగ్యో నాదు - కలుష ములకు నిరుగు డెందు - దీన పోషక! నీవె నన్ను - మానకుండ బ్రోవ వలయు ॥ తర ॥

3. ఉత్త చేతులతో వచ్చి - హత్తుకొందు నీదు సిల్వ - బొత్తిగను ది గంబరుడను-పుట్టముల నిమ్ము = సత్తువించుకైన లేక - సరస జేర కృప నా కిడుము - వస్త్రు పక్షి, నూటి జేర; - ఒత్తు దేవ! కడుగకున్న ॥ తర ॥

4\. చావు వచ్చి శ్వాస పోయి - చక్షుల న్నే మూసివేసి - పోవ నే, నె
రుంగనట్టి - భూమ్యములకు, దేవా! = నీవు గద్దెనుండ జూడ - నో వరనిత్య
మా బండా! కావు నీదు బీటయందు - నీవె నాకు శరణ మెపుడు ॥తర॥

Augustus M. Toplady.

---

288 *I lay my sins on Jesus.* 7. 6. D.

1\. కఱేమిలేని గొఱ్ఱె
భరించు పాపముల్;
మా పాపభారమంత
హరించు వెంటనే;
కఱెల్ల పోవునట్లు
ప్రియంపు నెత్తుటన్
మునింగి దోసమెల్ల,
ప్రభుండ, బాపుదున్.

2\. సంతృప్తి కూట లేదు
వారించు లోపము.
వ్యాధిన్ కుదిర్చి, నేడు
నన్ సుస్థ జేయును.
నా దుఃఖమెల్ల నేత
తా మాన్పివేయును.
నా చింత ప్రేమచేత
తా బాలు పొందును.

3\. ప్రియంపు యేసు బోలి
వసింతు శాంతితోన్;
అడంగి యుండు వాని
విధాన బద్ధనై;
వసింతు యేసుతోడ
పరంపు గుంపులోన్
స్తుతింప వారితోడ
మరింత గోరెదన్.

Horatius Bonar.

289 *I lay my sins on Jesus.*

ఛాయ: దిక్కులేనివారు| నో ప్రభో.

గా—ఆనందభైరవి. తా—ఆది.

నేను నాదు నఘము లన్నియు—మోపుదును మచ్చ—లేని గొఱ్ఱె
యేసు। మీదను = వాని నన్నిటిని ప్రభుండే—నా నిమిత్తమై భరించి—
పూని మనల శాపభరము-పూర్ణముగ దొలంచు ఘనుడు ॥ నేను ॥

1. నేను నాదు నేర మంతయు—దెచ్చెదను నమ్మి—వాని బ్రోచు యేసు నొద్దకు—మానకుండ నాదు నెఱ్ఱ—నైన డాగులను సమూల్య—మైన వల్ల కడిగి తెల్ల—గాను నాయనే యొనర్చు ॥ నేను ॥

2. నేను నాదు కొరత లన్నియు—దెల్పుదును నెల్ల—నిండుచే వెలుంగు యేసుతో—మేని నున్న వ్యాధు లెల్ల—మానజేసి యాత్మ శుద్ధి—జానుగా నొసంగి విమో—చనము నాయనే యొసంగు ॥ నేను ॥

3. నేను నా విచార మంతయు—భారములు చింత—లైన యేసుపైన వే యుదు—వానివలన నాకు నెట్టి—హాని కలుగకుండ జేసి—పూని నాదు శ్రమలయందు—పూర్ణముగను బాలు పొందు ॥ నేను ॥

4. నేను నాదు యేసులాగున—సాత్వికము ప్రేమ—దీనమనసు సాధు బుద్ధియు—బూని ధరణి తండ్రియొక్క—బోధ ననుసరించి నడిచి—మానవు లకు మచ్చు జూపు—మంచి యేసు బోలియుందు ॥ నేను ॥

5. నేను నాదు యేసునొద్దకు—దివియందునున్న—సేవ గూడియుండ గో రుదు—గానములను భక్త జనుల—గలసి దైవ స్తోత్రములను—మానకుండ దూత గీతి—మరల మరల బాడుచుందు ॥ నేను ॥

Horatius Bonar.

290 *Now I have found the ground wherein.* 9.8.9.8.8.8.

1. నా లంగరున్ స్థిరంబుగాను
నాటంగ గట్టు చిక్కెనా,
మేలైన యేసు గాయమందు
నే నండ చేరి యుండగా;
ఈ లోకమే నశించెదున్
నా లంగ రెప్డు నిల్చెదున్.

2. ఆ గట్టు బుద్ధి కంతో మించు
అనంతమైన ప్రేమయే.
ఆ గట్టు జూపి కౌగిలించు
నా యేసు ప్రేమ హస్తమే.
ఆ గొప్ప ప్రేమ డెందము
అనాదినుండి తండ్రిది.

3. నశించిపోక రక్ష నొంద
నా తండ్రి కోరు నెన్నడున్,
కృశించు భూమి జేరినాడు,
క్రీస్తుండె రక్షకుండుగన్;
విశుద్ధ దిట్టి రక్షణన్
నిర్వ్యాప కృపం బిచ్చెదున్,

4. హా! యెంతలోతు దీనిలోను
నా యేసు తాను చావుచే,
మా యొక్క పాపమంత ద్రోసి
మా గాయమున్ కుదర్చెనే.
ఈ యేసు రక్త మెన్నడున్
ఇంపౌ కృపావరం బిడున్.

5. ఈ నెత్రుమీద నుంచుకొందు
నెన్నండు నాదు నమ్మికన్.
నా నేర మిందు బాధపర్చన్
నా దేవు గుండె గాంచెదన్.
నే నందె చూచి పొందుదున్
నిక్కంపు ప్రేమ, భావమున్.

John A. Rothe.

---

291 *Ask ye what great thing I know?* 7s. 6 lines.

1. నా కుతూహ లోత్సవ
మూల మేమి? దివ్యహా
దాన మేమి? స్వాతిశ
యాస్పదంబు నెవ్వరు?
॥ సిల్వబద్ధ క్రీస్తెగా. ॥

2. భక్తికిం బునాదియై
పాట బెట్టె నెవ్వరు?
మోసి పాపభారమున్
శాంతి గొన్న దెవ్వరు?
॥ సిల్వబద్ధ క్రీస్తెగా ॥

3. నా విధుల్ గనంగను
జ్ఞాన మిచ్చు నెవ్వరు?
వాని నిర్వహింపను
శక్తి యిచ్చు నెవ్వరు?
॥ సిల్వబద్ధ క్రీస్తెగా ॥

4. శత్రు గెల్చు నెవ్వరు?
శోక మార్పు నెవ్వరు?
ఆత్మ కిచ్చి స్వస్థత
సేద దీర్చు నెవ్వరు?
॥ సిల్వబద్ధ క్రీస్తెగా ॥

5. చావులోన జీవమై
చావు జంపు నెవ్వరు?
సేన యుండ నన్నును
చెంత నుంచు నెవ్వరు?
॥ సిల్వబద్ధ క్రీస్తెగా ॥

6. నాకు హర్ష మిచ్చుచు
రేపు చర్య యేదన:
నన్ను గావ జచ్చియు
వెండి లేచె నొక్కరు.
॥ సిల్వబద్ధ క్రీస్తెగా ॥

J. C. Schwedler.

292 *Ask ye what great thing I know?*

ఛాయ: సకలేంద్రియములారా.

రా—కాంభోజి. తా—జంపె.

నా కింత ప్రోత్సాహా—నందంబుల్ గల్గుట—కే కర్త ఘనమైన—హేతువై యుండు?=నాకు గల యున్నత కారణ మే—నాథు డగును? నేను మరియు—శ్రీకరంబగు నామ మేది?—సిల్వబడ్డ యేసు క్రీస్తె ॥ నా కింత ॥

1. ఎవరు నా భక్తికి—హితమైనట్టి పునాది?—ఎవరు నా కంఠంబు—నెత్తెన్ పాటలతో?=ఎవరు నా పాపముల భారము—నెత్తుకొని దేవునికి నాకును—చివరకున్ స్నేహంబు కలిపిరి?—సిల్వబడ్డ యేసు క్రీస్తె ॥నా కింత॥

2. నేను నా విధులెల్ల—నిశ్చయంబుగ నెరుగ—జ్ఞాన మిచ్చుచు నుండు—జ్ఞాని యెవ్వారు?=వాని యెడల నను యథార్థ—పరునిగా గావించి యవి నా—చే నెరవేర్పించు నెవరు?—సిల్వబడ్డ యేసు క్రీస్తె ॥నా కింత॥

3. ఎవరు నా శత్రువు—నెదిరించి గెల్చిరి?—ఎవరు నా శోకంబు—నెగురగొట్టిరి?=ఎవరు నా హృదయంపు మూర్ఛను—నీడ్చి సేదను దీర్చి, మనసు—చివుకుమను గాయంబు మాన్పిరి?—సిల్వబడ్డ యేసు క్రీస్తె ॥ నా కింత ॥

4. మరణంబులో నాకు—చిరజీవ మెవ్వారు?—మరణంబునకు గొప్ప—మరణ మెవ్వారు?=విరివిలేని మహిమ నేనలు—దరిని నుండగ నన్ను చెంతను—స్థిరముగ స్థాపించు నెవరు?—సిల్వబడ్డ యేసు క్రీస్తె ॥ నా కింత ॥

5. నన్ను రక్షింప మర—ణం బొందియు సమాధి—నెన్నటికిని గెల్చి—యున్న ప్రభునందు=నున్న విశ్వాసంబె నాకు—నుత్సవంబును గలుగ జేయును—చెన్నగు నా ప్రభు వి కెవ్వరు?—సిల్వబడ్డ యేసు క్రీస్తె ॥నా కింత॥

J. C. Schwedler.

293 *Jesus, Thy Blood and Righteousness.* L. M.

1. యేసూ! నీ రక్త నీతులు
నా సొంపు, నాదు వస్త్రము;
వీనిన్ ధరించి, ముందు నీ
ధరం దిరంబుఁ నుందును.

2. ధైర్యాన నిల్తు నీ నాడు;
నిందింప జాలు దేరు నన్
పాపంబునుండి ముక్తుడన్
నే నైతి వీనివల్లను.

8. యుగాలు దాటి నన్నదా
యీ నిష్కళంక వస్త్రము
ఇట్లుండు; రంగు మారదు;
నీ నల్ల యుంచు దెల్లగా.

4. మృతుల్ నినున్ వినంగ నీ,
పాపుల్ సంతోష మొంద నీ;
యేసూ! నీ రక్త నీతులు
నీ వారి సొంపు వస్త్రము.

5. పరాన నింటి కోసము
నే ధూళినుండి లేవగా
నటన్నహో నా సాక్షిదె,
"యేసు నా కోస మీల్గెను."

Count Zinzendorf.

294 *If God Himself be for me.* 7. 6. D.

1. నా తట్టు దేవు డున్న
నా కడ్డ మే మగున్.
నా తండ్రి నే దలంప
నా భీతి పోవును.
నా తీర్పరైన కర్త
నా మిత్రు డైనచో
నా తీవ్రశత్రు లేమి
నన్ జేయజాలరు.

2. లోకాన నేను నమ్మ
ఏకాంశ మెయ్యది?
"నా కర్త మంచివాడు
నా తండ్రి" యంచును.
నా కీడులందు నెప్డు
నా యొద్ద నిల్చును.
నా కష్ట మర్ణ తుపాను
రాకుండ నిల్పును.

క్రైస్తవ జీవనము

3. నే నమ్ముకొన్న దేది?
నా నాథు రక్తమే.
హా! నాదు ప్రాప్తి యేది?
ఆ నిత్యభాగ్యమే.
ఔ! నాదు పుణ్యమంత
వ్యర్థంబు నిక్కము.
నా చేత పుణ్య మన్న
నా కంతె యిచ్చును.

4. నా మేలు, నా ఘనంబు,
నా కాంతి యేసువే.
నా మానసంబునందు
తా లేక దేవుని
మో మెట్లు చూడ నౌను?
హా! మైన మగ్నిలో
వే మాయమౌ విధంబు
నే మాయ మౌదును.

5. నా యేసు నాకు వచ్చు
నాశంబు బాపును.
నా యెట్టి పాపమైన
నా యేసు తీర్చును.
దాయంబు సంతసంబు
ధైర్యంబు నిచ్చును.
న్యాయంపు దీర్పుగూర్చి
యాయాస ముడ్పును.

6. దైవాత్మ నన్ను చేరి
తా జేయు వాసము.
నా వంత చింతలన్ని
దూరంబు పాపును.
తా వెల్గు నిచ్చి నన్ను
తా క్రొత్త చేయును.
దేవుండె తండ్రి యంచు
భావింప నేర్పును.

7. ఏ వేళ గాని భీతి
యేమైన గల్గినన్
దైవాత్మ యింతో ప్రీతి
దా నాదరించును.
దైవాత్మ తండ్రియొద్ద
తా వేడు నాకుగన్,
దేవుండు చూచుచుండు
నా వేడు కోర్కెలన్.

8. విశ్రాంతి గోరువారు
విశ్రాంతి దేవులో
విశ్రాంతి యాదరంబు
వేగంబ కానరా!
విశ్రాంతి మోక్షమందు
విశ్వాసులన్ సదా
విశ్రాంతుడే గ్రహించు,
విశ్రాంతి నియ్యగా.

Paul Gerhardt.

295 *Thy works, not mine, O Christ.* H. M.

1. ఓ క్రీస్తు, నీ కృతుల్
నా కీయు మోదము;
సమాప్తి చాటును,
భయంబు బాపును.
పాపంబు దీయు నాథుడా,
నీ చెంత నేను చేరదన్.

2. కుదుర్చు నీ కృతల్
నా యాత్మ నగ్గినన్;
నీ దెబ్బ రానుగా
కుదుర్చు శైలము.
పాపంబు దీయు నాథుడా,
నీ చెంత నేను చేరదన్.

3. నరావతారమా,
నీ సిల్వ మాత్రమే
యఖండ పాప భా
రముల్ భరించెను.
పాపంబు దీయు నాథుడా,
నీ చెంత నేను చేరదన్.

4. నీ చావు మాత్రమే
ఋణంబు దీర్చెను;
నా చావు వంటివి
వేలైన జాలునా?
పాపంబు దీయు నాథుడా,
నీ చెంత నేను చేరదన్.

Horatius Bonar.

TRUST.

న మ్మి క .

296 *What cheering words are these!* S. M.

1. ఈ మాట లెంతయున్
మాధుర్య మోదముల్!
సునీతి గల్గు వారికి
సుఖంబు సర్వదా.

2. సర్వత్ర క్షేమము
సంతోష నీడలో;
జీవించు వేళ సౌఖ్యము,
సుఖంబు చావులో.

3. మోదంబు పుట్టగా
దుఃఖంబు పొంగగా
శోధింప నంధకారము
ప్రభుండు క్షేమము.

4. అపార ప్రేమను
వా రారగింపగా[1]
గుండమ్ము[2] దైవ సేవకై
గెల్వంగ క్షేమము.

5. ప్రభుండు పిల్వగా
బాపంబునుండియు,
సురక్షతో విముక్తులై
జేరంగ క్షేమము.

John Kent.

297 *The God of Abram praise.* 6.6.8.4. D.

1. అబ్రాము దేవుని
స్తుతించి పాడుడి;
దయాస్వరూపి యాయనే;
స్వయంభును.
నీవే, సర్వజ్ఞుడా,
పరాత్పరుండవు;
నీ దివ్యనామ మెప్పుడు
నుతింతుము.

2. అబ్రాము దేవుని
స్తుతించి పాడుడి;
పరంబులోని సుఖము
నాశింతుము.
ఇహంబులోనివి
యావత్తు విడిచి,
మే మెల్లకాల మాయనన్
సేవింతుము.

3. అబ్రాము దేవుని
స్తుతించి పాడుడి;
కష్టంబులో మా దేవుడు
శరణ్యుడు.
మా దేవు డాయనే
నిరంతరంబుగా;
స్వమిత్రు లను బిరుదు
మా కిచ్చెను.

4. అబ్రాము దేవుని
స్తుతించి పాడుడి;
పాపంబునుండి మమ్మును
రక్షించెను.
మా కర్త సన్నిధిన్
ఎల్లప్పు డుందుము.
ఆ దివ్య ముఖకాంతిని
వీక్షింతుము.

Thomas Olivers.

[1] అనుభవింపగ, [2] తప్పుల గుంపును.

298 *Come, ye that love the Lord.*

ఛాయ: రారే యేసుని జూతాము-కోరిక దీర-రారే యేసుని జూతము.

రాగము—కాంభోజి. తా—ఆది.

రారె కీర్తన బాడుచు—క్రైస్తవులారా—రారె కీర్తనం బాడుచు—రా రె మీరు ఘన—సార స్తోత్రము జేసి—కోరిక దీర దేవుని సన్నిధికి జేర ॥ రారె ॥

1. కోరి ప్రభుని ప్రేమించు—వారలారా—కూరిమితో బాడుచు=భూరి దేవుని గద్దె—ముందు మీరలు వేగ—చేరి మధురమైన—శ్రేష్ఠ కీర్తనలో మీ—కూరిమి గనబరచుడి—ప్రభు నెరుగని—వారు పాడకపోయిన—నష్టము లేదు—మీరు పాడగ వచ్చును=కారుణ్యుడగు ప్రభుని—గాంచి మాదిరి జూపి—పారమార్థికంబు—ధాత్రి జాటుడి ॥ రారె ॥

2. మనల నందర నేలును—దివినుండి భూ—మిని నంతటను జూచును=మేను గాలి వానలన్—పెరిగెడు పైరటాలన్—పండగ జేసిన యా—ఘనదేవుడే సదా—మన దేవుడై యేలును—నిత్యము పరము—మన తండ్రియై యుండును—మన చిర జీవన ప్రేమగా జరగును=మన ప్రేమయైన పరాక్రమశాలియే—తన శక్తులను బంపి—మనలను గానిపోవు ॥ రారె ॥

3. ఏసువు గానే తెంతుము— ముఖాముఖి—నన్నగ దేవునిని జూతుము=మన మెప్పుడును పాప—మును జేయ మన్నోటు-ఘనతరమగు కృపా నదులలో ప్రవహించు—చును నుండు భాగ్యోదక—మును త్రాగుచు—మనుచునుందుము నిత్యము—ఆనందకీ—ర్తనలు పాడుచునుందుము=గనుచుందుము మీ లోక—మున కృపా మహిమల—ననుభవించెడి మానవుల సత్ఫలములు ॥ రారె ॥

4. ఆరంభ మిట జూచుచు—న్నారము ముక్తి-సార సద్గుణ ఫలములు=ధీరులు ప్రేమ నిరీక్షణ విశ్వాసా—ధారులై మోక్షపు-దారి బడిపోదురు—సారవత్తా మైదానముల్—జేరి సువర్ణ ద్వారంబులయందున—నడవక

ముందే—నోరెత్తిపాడుదుము=కారుచున్న మన—కన్నీటి ధారలన్—సారె
సారెకు దుడిచి—సంతోషించుదము ॥ రారె ॥

5. ఇమ్మగ నిది వినుడీ—గతుకుని నిత్యమ్ము స్తోత్రము జేయుడీ=ఇమ్మ
హి యెరుగని—యెన్నెన్నో వేల ఫలమ్ముల్ సియోన్ పర్వతమ్ము ప్ర
సాదించు—నమ్ముడీ యీ సత్యము—మన రాజైన యిమ్మానుయేల్ భూ
మిలో—బడి నడచుచు—సమ్మతిగా బోదము=నెమ్మదిగా పైనున్న సౌం
దర్యమగు లోకమ్మున కిక పయనమ్ము గట్టుచు వేగ ॥ రారె ॥

Isaac Watts.

299 *True peace of mind the greatest blessing.*

మనసున నిజమైన నెమ్మదే ముఖ్యభాగ్యము.

రా—సౌరాష్ట్రి. తా—ఆది.

మనసున నెమ్మది బొందుట కన్నను—మరి యే భాగ్యము గలద
న్న=అనుమానము లేక నఖిల[1] సుఖంబులు—దిన మొక గడి యొక తీరై
యుండును ॥ మనసున నెమ్మది ॥

1. దిటముగ బ్రార్థన యను ఖడ్గము గని—తిరుగు పిశాచము వెరచును
గా=పటు దీప్తులు[2] గల ప్రభు శాస్త్రోక్తులు—బహుసంశయ పంకము నిం
కించును ॥ మనసున నెమ్మది ॥

2. సాధు జనోత్తమ క్రైస్తవ సంగతి[3]—సమకూడిన మేలౌ నన్న=శోధన
లన్నిటి స్థిరముగ నోర్చెడి—శుభమతి కన్నను సుఖమే మున్నది? ॥ మన
సున నెమ్మది ॥

3. తనువున దానను వానికి[4] దురితము—దగిలెడు విధి గనవలె నన్న=ఒన
రగ గ్రీస్తుని వధ్యస్తంభము—గని విశ్వాసము గట్టిగ బెంచిన ॥ మనసున
నెమ్మది ॥

---

[1]సమస్తములైన. [2]బలముగు ప్రకాశము. [3]సహవాసము. [4]శరీరమునందుండు ఆత్మకు.

4. క్షమయును స్నేహము ప్రభు కడ నేర్చిన—శత్రువు లిక భువి శీర న్న=సమ దృష్టి. జగజ్జనుల గనుంగొను—సత్క్రైస్తవులకు సాధనములౌ నగు ॥ మనసున నెమ్మది ॥

5. వరముల నిచ్చెడి క్రీస్తుని బలమున—బాప భరంబులు, విడునన్న=పరి శుద్ధాత్మని, బంధుత్వంబున—నరమర చీకటు లన్నియు దొలగును ॥ మన సున నెమ్మది ॥

Ch. Purushottam.

300 *O for a faith that will not shrink.* **C. M.**

1. విరోధి ముందు జంకని
విశ్వాసమే ప్రీతి;
భయంబు చెందకుండును
కష్టంబు వచ్చినన్.

2. చిరాకు నొందకుండును
శిక్షింపబడ్డను
కష్టాల పాలై యుండగా
దైవంబు నానును.

3. తుపాను మీద రేగగా
జ్వలించు కాంతితో;
భయంబు నొంద దాపదన్
సందేహ మొందదు.

4. సహించు లోక నిందను
నవ్వంగ నోర్చును.
పాపాబ్ధి[1] ముంచ నేరదు.
సైతాను కోడదు.

5. ఇరుకు త్రోవ బోవును
చా వొందు దాకను
వెల్గించు చావు శయ్యను
సదా సుకాంతితో.

6. ఓ దేవ యీ విశ్వాసము
ననుగ్రహింపుమా
మే మిందె పొంద నేర్తుము
పరంపు సౌఖ్యముల్.

W. H. Bathurst.

[1] పాపమను సముద్రము.

301 *Nearer, my God, to Thee.* 6.4.6.6.4.

1. నీ చెంత, నో ప్రభో!
నే జేరెదన్;
కష్టంబు లేచినన్
నిం జేరెద.
నా పాట యెప్పుడు
నీ దాపు నుండును;
నీ చెంత నుందును,
నా రక్షకా.

2. భానుండు[1] ద్రిమ్మరి
యట్లిప్పుడు;
క్రుంకంగ నిక్కడ
నా చుట్టును.
చీకట్లు గ్రమ్మినన్,
స్వప్నంబు నందును
నీ చెంత నుందును,
నా రక్షకా.

3. ఆకాశమండల
మార్గంబును
నా కీవు చూపుమా
నీ కూర్మిచే;
నీ దివ్య దూతలు
నన్ గోరి పిల్వగా,
నీ చెంత నుందును,
నా రక్షకా.

4. నే నిద్ర లేచి, నీ
స్తోత్రంబుతో
శోకంపు రాళ్ళచే
బేతేలును[2]
నీకే నిర్మింతును,
నా దుఃఖమందున
నీ చెంత నుందును,
నా రక్షకా.

5. ఆనంద పూర్ణమా
పక్షంబులన్
నాకంబు[3] నంటుచు
నే లేచినన్,
నా పాట యంతయు
నీ దాపు నుండును;
నీ చెంత నుందును,
నా రక్షకా.

Sarah F. Adams.

[1]సూర్యుడు. [2]ఆలయము. [3]ఆకాశము.

302 *Nearer, my God, to Thee.*

దాయః యేసు నాయకుడ.

రా—మారువా. తా—ఆది.

ఓ దేవ! నేను నీ-దాపునం దుండెదన్—నీ దాపునం దుండెదన్ = నా దే
వ నను లేపుటినవి సిల్వశ్రమలైనన్—నీ దాపుననుండును—నీ సేవకుని పాట
॥ ఓ దేవ॥

1. బాటసారి లాగు-నేడు భానుడు గ్రుంకి—మేటి[1] చీకటి గ్రమ్మినన్ =
నేటి విశ్రాంతికి—జోటు బండ యైనన్—మాటిమాటికి గలలో-నూటిగా
నిను దలతు ॥ నో దేవ ॥

2. ఆకాశ మండల—మార్గంబు నెప్పుడు—నా కీవు చూపింపుమా = నీ కూ
ర్మిచే నాకు-జేకూరు[2] నంతయు-లోకేశ్వరా! దూత—లే కోరి నను బిలువ
॥ నో దేవ ॥

8. నీకు స్తోత్రముచేసి-యపుడు నా మదిలోని-ప్రాకటంబగు నెనరుతో =
భీకరంబులైన-శోకంబు లను రాళ్ళన్—నీకు నాలయంబు-నే గట్టెదను
గర్తా! ॥ ఓ దేవ ॥

4. సంతిసంపు రెక్క—లెత్తి నాకమునందు—నెంతి పైకి లేచినన్ = వింతగ
జ్యోతుల—వితతి[3] మించి నే న—త్యంత మెగసినను నీ—చెంత కేగును బాట
॥ ఓ దేవ ॥

Sarah F. Adams.

303 *My faith looks up to Thee.* 6.6.4.6.6.6.4.

1. ఓ దేవ రక్షకా, నిన్ను జూతు;
నే విశ్వాసంబుతో ఆలింపు నా మొరన్,

[1]గాఢ. [2]నెరవేరును. [3]సూర్య చంద్ర నక్షత్రముల సమూహములు.

నా పాప మాద్యమము,
నన్నింక నుంచుము నీ
యొద్దన్ సదా.

2. మూర్ఛిల్లు నాత్మకు
బలంబొసంగుము
భవత్కృపన్.
నా కోస మార్గితి,
కాబట్టి నీయెడ
జ్వలింప జేయుమి
నా ప్రేమను.

3. నే హాని నొందిన,
నన్ జింత గ్రమ్మిన,
గాపాడుము.
పో గొట్టు చీకటిన్,
కన్నీళ్లు దుఃఖము;
తొలంగనీకు నన్
నీ సన్నిధి.

4. నా యాయు వంతమై
మృత్యూగ్రబాధలు
న న్నొందుచో,
నశ్రద్ధ భీతియు
దొలంచి ప్రేమతో;
నా దేవ, యాత్మకు
మోక్షం బిడు.

Ray Palmer.

304 *Jesus, Lover of my soul.* **7s. D.**

1. యేసు, ఆత్మ రక్షకా!
నిన్ను నాశ్రయించితిన్,
ఆడగా తరంగముల్,
గాలివాన కొట్టగా,
జీవబాధ లన్నిటన్
నన్ను దాచు రక్షకా,
నన్ను నడ్పి రేవునన్
ఆత్మ జేర్పుమీ తుదన్.

2. దిక్కులేని యాత్మకు
వేరు ప్రాపు లే దికన్;
ఒంటిగాను విడ్వక
నన్ను నాదరింపుమీ;
నిన్నె నమ్మియుంటిని,
నీవె నాదు సాయము
కాపులేని నా తలన్
నీదు రెక్క గ్రమ్మనీ.

3. క్రీస్తు నేను గోరెదు
సర్వ ముండ్లు నీ కడన్;
క్రుంగు వారి నెత్తుమీ,
స్వస్థపర్చు రోగులన్;
న్యాయ శుద్ధ నామము
నీదె, నేను పాపి నే;
నేను పాపపూర్ణుడన్
నీవు ప్రేమరూపివి.

4. పాప మెల్ల గప్పగన్
నీదు ప్రేమ చాలును.
మాన్పు నీళ్ళు నా యెదన్
శుద్ధి చేయ నీయుమీ,
జీవ మిచ్చు నూటవు
త్రాగనిమ్ము నీ దరిన్,
పుట్టి నాదు స్వాత్మలో
శాశ్వతంబు నుండుమీ.

C. Wesley.

---

305 *Jesus, Lover of my soul.*

చాయ: యేసు నామమే పావనము.

రా — ఆనందభైరవి. తా — అట.

యేసు నా యాత్మ రక్షకుండ!-నన్ను—వాసిగా నీ రొమ్మున నుండ=
జేసియు జల—రాసులను నీవు-తీసివేయుము—మోసముల ద్రోసి ॥ యేసు ॥

1. జీవబాధ నే దాటుదాక—నన్ను—నీవె గాచుము నా రక్షక!=రేవునకు
నడ్పి-ప్రోవు మో యేసు-దేవ! యాత్మను—జీవమున జేర్పు ॥ యేసు ॥

2. ప్రాపులేని నా యాత్మ నీవు—నీదు—దాపునకు జేర్చి ప్రోచి కావు=
మో పరమాత్ముడా! -యోపికతో జూచి-యాపదల బాపి—యాదరింపుము
॥ యేసు ॥

3. నా నమ్మకము నీయందున్నది-నీలో-నేను గోరు సాయం బున్నది=
గాన నే ప్రాపు—లేని నా తలను—బూని రెక్కల-లోన గప్పుము ॥ యేసు ॥

4. యేసు! నీవే నాకు సర్వము—నీదు-దాస జనుల లేవనెత్తుము=నీ సుబల
మిమ్ము-యేసు! రోగులకు-వాసిగా జీవ—వారలను[1] నడ్పి ॥ యేసు ॥

---

[1] క్రుంగినవారిని.

5. నావంటి ఘోరపాపి యేడి—యేసు—నీవంటి పరిశుద్ధు డేడి?=కేవలము
సత్య—భావముతో నిండి—నీవు కృపగల—దేవుడవు స్వామి ॥ యేసు॥

6. నీదు కృపా బాహుళ్యమందు—యేసు—నాదు పాపము కప్పుకొందు=
సాదరంబగు—నీదు మాటల—మోదమున శుద్ధి—పొందుకొననిమ్ము ॥ యేసు ॥

7. నీవు నిత్యజీవపు టూటవు—నాకు—జీవజలంబు నిచ్చి కావు=పావు
రొదలో—గావగ లేచి—జీవపదవికి—ద్రోవ దీయుమా ॥ యేసు ॥

C. Wesley.

306 *I heard the voice of Jesus say.* C. M. D.

1. నే వింటి యేసు డిట్లనన్,
"నా విశ్రమింపుమీ,
నా యంకమందు నీ తలన్
ఆనించు మొప్పగా."
ఉన్నట్లు యేసు జేరితిన్
విచార మొందుచు,
నన్నాదరించి ప్రీతితో
నా వంత దీర్చెను.

2. నే వింటి యేసు డిట్లనన్,
"నే నిత్తు మొందుగా
జీవంబు నిచ్చు నీటిని
జీవింప ద్రాగుమీ."
నే నాశతోడ ద్రాగితిన్
ఆ జీవయూటలో
నే దృప్తి నొంది యేసులో
జీవించుచుంటిను.

3. నే వింటి యేసు డిట్లనన్
"నే వెల్గు జ్యోతిని
ఈ యంధకార భూమికిన్;
నే నీకు నేర్పదన్."
నా జ్యోతియైన యేసునున్
నే జూచుచుంటిని;
ఆ కాంతిలో నెల్లప్పుడు
నే సంచరింతును.

Horatius Bonar.

307 *Thou art the Way; to Thee alone.* C. M.

1. ప్రపంచ ముక్తి మార్గమా
తరింప జేయువే?
గ్రహించువాడు తండ్రి నిన్,
సుతున్ గ్రహింప నీ.

2. యథార్థ మీవ! యిచ్చు నీ
సువార్త జ్ఞానమున్,
మనంబు నీవు జేయుమా
పవిత్ర మౌ నటుల్.

3. ప్రపంచ జీవమీవ కా!
సమాధి హారకా!
ప్రభుండ, నిన్ను నమ్మగా
మృతంబు గెల్తునే!

4. ఓ సత్య జీవ మార్గమా!
పరంబు జూపి నీ
నిజంబు గాంచి జీవమున్
ఘటింప నేర్పవే!

George W. Doane.

308 *What a Friend we have in Jesus.* 8. 7. D.

1. ప్రీతిగల మన యేసు
ఎంత ప్రియ మిత్రుడు!
మేరలేని దయచేత
ఎంతగా ప్రేమించును!
క్రీస్తునొద్ద మన భార
మంత యప్పగించిన
శక్తిగల యేసు చేత
తృప్తి పొందగలను.

2. నీతిగల మన యేసు
ప్రీతిగల మిత్రుడు!
మృతిబొంది కృపతో నీ
శాంతి కలిగించెను.
భీతులైన పాపులెల్ల
చింతాక్రాంతులైనను
క్రీస్తు పాపమున్ జయించి
క్రొత్త గతి జూపెను.

3. దయగల మన యేసు
ప్రియమైన మిత్రుడు!
మాయలోకమందు దృఢా
శ్రయమై కాపాడును.
భయదుఃఖ శ్రమలాది
దయ్యము ప్రేరేపణ
జయ మొంది దివ్యకర్త
హాయి వృద్ధిచేయును.

4. ధరలోన యేసుగాక
వేరు మిత్రు డుండునా?
పరలోకమందు వేరు
తారకుండు కలఁడా?

నరజాతి నిన్ను విడ్చి
క్రూరహింస చేసినన్
గరుణించి యేసు ప్రీతి
మొర నాలకించును.

Horatius Bonar.

---

309 *Jesus the sinner's Refuge.*

యేసు పాపికి ఆశ్రయుఁడు.

రా—శంకరాభరణము. తా—అట.

పాపి కాశ్రయుఁడవు నీవే—యేసు నీవే ॥

1. ఉన్నత లోకము విడిచిన నీవే—కన్నియ గర్భమున బుట్టిన నీవే—యేసు నీవే ॥ పాపి కాశ్ర ॥

2. అజ్ఞాన నాశన ప్రజ్ఞుఁడవు[1] నీవే=విజ్ఞాన దాయక పరమగురు నీవే—యేసు నీవే ॥ పాపి కాశ్ర ॥

3. చెదరిన పాపుల వెదకెడు నీవే=చెదరిన గొర్రెల కాపరివి నీవే—యేసు నీవే ॥ పాపి కాశ్ర ॥

4. రోగిష్ఠులకు స్వస్థ ప్రదుఁడవు[2] నీవే=రోగగ్రస్తులయొక్క మొర విను నీవే—యేసు నీవే ॥ పాపి కాశ్ర ॥

5. నరపుత్రులకు నీతి గరపించు నీవే=కరము చాపి కష్టములు ద్రోయు నీవే—యేసు నీవే ॥ పాపి కాశ్ర ॥

6. శాత్రవాంతరమున మృతుఁడవు నీవే=మైత్రి జూపఁగ మృత్యుర్హతుఁడవు నీవే—యేసు నీవే ॥ పాపి కాశ్ర ॥

---

[1] సామర్థ్యుఁడు. [2] ఆరోగ్యము నిచ్చువాఁడు.

7. భవదీయ పదకంజ దాసుడ నేనే భవ మగ్నునను[1] ముక్తుఁజేయుము నీవే-యేసు నీవే ॥ పాపి కాశ్ర ॥

David Leighton.

310 *Jesus our Redeemer.*

యేసు మన విమోచకుఁడు.

రా—రేగుప్తి. తా—ఆది.

యేసుని సేవింప దయ చేసితివి-ప్రేమ స్వరూప-యేసుని సేవింప దయచేసితివి=దాసులనందర దరి జేర్చుటకును-వారికెక్క పరవాసము జేసెడి ॥ యేసుని ॥

1. ఆదియందు భూమ్యాకాశంబుల-నాది శక్తి నింపార సృజించిన ॥ యేసుని ॥
2. శత్రువులగు జనసంఖ్యను బ్రోవఁగ నిల-మిత్రుఁ డగుచు దన మేను[2] నొసంగిన ॥ యేసుని ॥
3. పాపులెల్ల దన ప్రాపు[3] గోరుకొని-కాపుగ రంపని దయచే బిల్చెడి ॥ యేసుని ॥
4. సకల శుభంబులు చక్కఁగ నిచ్చుచు-సకల దిక్కులను సమముగఁ జూచెడి ॥ యేసుని ॥
5. తన్ను నమ్మికొని యున్న దీనులకు-దన్నుగ నుండెడి సన్నుతుడగు మా ॥ యేసుని ॥
6. చక్కని గుణములు లెక్కలేక తన-చక్కని యాత్మను చిక్కఁగఁ బట్టిన ॥ యేసుని ॥
7. లోకమంతయును లోఁబడుచుండఁగ-నేక ప్రభువై యేలుచుండు మా ॥ యేసుని ॥

P Jagannadham.

---

[1] పాపములో మునిగినవాఁడను. [2] శరీరము. [3] ప్రాపుగ.

311 *Jesus our best Friend.*

యేసు మన ప్రియ బంధువుడు.

రా — ఆహిరి. తా — ఆది.

యేసువంటి ప్రియ బంధుడు నా కిక—నిహ పరములలో లేడన్న=భాసురముగ[1] నిజ భక్తుల కది యను—భవ గోచర[2] మెపు డగు నన్న ॥ యేసువంటి ॥

1. ఊరు పేరు పరువులు మురువులు[3] మరి—యూడ గొట్టబడినన్ గాని=కూరిమితో[4] క్రీస్తుడు మా కుండిన—గొదువ రాదు గొప్ప పోదు ॥ యేసువంటి ॥

2. ఆడికలు[5] తిరస్కారంబులు మా—కవమానము లున్నన్ గాని=తోడుగ క్రీస్తుడు మా కెపుడుండిన—ద్రోవ దప్పము వాడిపోము ॥ యేసువంటి ॥

3. తగ్గు పాటులును సిగ్గు పాటులును—తలమీదను వ్రాలిన గాని=దగ్గర మా పాలిట ప్రభు వుండన్—సిగ్గును బొందము తగ్గన గుందము[6] ॥ యేసువంటి ॥

4. ఎన్నెన్నో శోధన బాధలు పై—కెగిరి మనల జుట్టిన యపుడు=కన్న తండ్రివలె నోదార్చుచు దన—ఘన వాగ్బలమున[7] దునుమును[8] వానిని ॥ యేసువంటి ॥

5. మనసు కుంగి బలు చింతలచే—మట్టుబడిన[9] వేళను మాపు=దన వాగ్దత్తములను చేతుల లే—వనెత్తి యెంతో సంతస[10] మొసగును ॥ యేసువంటి ॥

6. తల్లిదండ్రులు విడిచిన గాని—తాను వదల డెప్పుడు మనల=నెల్ల వేళల విను మన ప్రార్థన—నుల్లసింప జేయు మనల ॥ యేసువంటి ॥

[1] ప్రకాశితర. [2] తెలియబడినది. [3] సొగసులు. [4] ప్రేమ. [5] అపకీర్తులు. [6] దుఃఖింతుము. [7] మాట బలముచేత. [8] ఖండించును. [9] అణపబడిన. [10] సంతోషము.

7. అతి సుందరని పరమండలము మది—యకన్నుర కగపడదు=క్షితి[1] నా తడు మా మలిని వసించిన—నతుల్య[2] సౌఖ్యం బదియే మోక్షము ॥ యేసు వంటి ॥

Ch Purushottam.

312 *Christ owned and sought.*

క్రీస్తు విశ్వాసికి ప్రియము.

రా—హుసేని. తా—ఝాంప.

నన్ను గన్నయ్యా—రావే నా యేసు—నన్ను గన్నయ్యా—రావే నా ప్రభువా ॥ నన్ను గన్నయ్య ॥

1. ముందు నీ పాదారవిందము[3]—లందు నిశ్చల భక్తి ప్రేమను=బొందిక గా జేయ రావే నా—డెంద మానంద మనంతమై[4] యుప్పొంగ ॥ నన్ను గన్నయ్య ॥

2. హద్దు లేనట్టి దురాశల—నవివేకినై కూడి యాడితి=మొద్దులతో నింక కూటమి—వద్దయ్య వద్దయ్య వద్దయ్య తండ్రి ॥ నన్ను గన్నయ్య ॥

3. కాలము పెక్కు గతించెను—గర్వాదు లెడదెగ వాయెను=ఈ లోక మాయ సుఖేచ్ఛలు—చాలును చాలును చాలు నో తండ్రి ॥ నన్ను గన్నయ్య ॥

4. దారుణ[5] సంసార వారిధి[6]—దరి జూపి బ్రోవ నీ కన్నను=గారణ గురువు[7] లింకెవ్వరు—లేరయ్య లేరయ్య లేరయ్య తండ్రి ॥ నన్ను గన్నయ్య ॥

---

[1] భూమి. [2] అసమానమైన. [3] పద్మములవంటి పాదములు. [4] సంతోషము ఎడతెగనిదై. [5] భయంకరమైన. [6] సముద్రము. [7] హృదయతాపమును మాన్పు గురువులు.

5. నా వంటి దుష్కర్మ జీవుని—కేవలముగ నీదు పేర్మిని[1]=దీవించి రక్షింప నిప్పుడే=రావయ్య రావయ్య రావయ్య తండ్రి ॥ నన్ను గన్న య్యా ॥

Ch Purushottam.

313 *Christ's presence sufficient.*

క్రీస్తు తోడై యున్న జాలును.

రా - బిలహరి. తా—ఆది.

నీవు తోడై యున్న జాలు—యేసు—నిత్యము నాకది మేలు=నీవు నరుల కందు—నీచ పాపుల నెల్ల—గావ ప్రేమ వచ్చి—ఘన ప్రాణ మిడి నట్టి ॥ నీవు ॥

1. నిను బోలు రక్షకుం డేడీ?—క్రీస్తు—నను బోలు పాతకుం డేడీ?=నిను నమ్మువారలకు—నీ వొసగుచుండువు—దనర పాతకము—దయచేత నిలలోన ॥ నీవు ॥

2. నీ పాటి బలవంతు డేడీ?—ప్రభు—నా పాటి దుర్బలు డేడీ?=కాపాడు చుందువు—కల కాలమును నీవు—నీ పాద సేవకుల—నీ సేర్పు రంజిల్ల ॥ నీవు ॥

3. నీ వంటి యుపకారి యేడీ?—కర్త. నా వంటి కఠిన దీను డేడీ?=జీవులకును నెల్లు—జీవంబు లిచ్చుచు—జీవాధారము లౌచు—జీవుల బ్రోచెడి ॥ నీవు ॥

4. నీ వంటి ధనవంతు డేడీ?—యేసు—నా వంటి ధనహీను డేడీ?=ప్రోవులై[1] యున్నవి—యీవులు నీ యందు—నీవు వాని నొసంగి—నిరతంబు నను గావు ॥ నీవు ॥

P Jagannadham

---

1. ప్రేమచేత 1. రాసులై

314 *Trusting in Christ.*

క్రీస్తును ఆశ్రయించుట.

రా—శహానా. తా—[illegible]

నీ చరణములే—నమ్మితి నమ్మితి నమ్మితి=నీ పాదములే—పట్టితి బట్టి
తి బట్టితి ॥ నీ చరణములే ॥

1. దిక్కిక నీవే—చక్కగ గావే=మిక్కిలి—మ్రొక్కుదు మ్రొక్కుదు
మ్రొక్కుదు ॥ నీ చరణములే ॥

2. ఐహిక[1] సుఖము—నరసితి[2] నిత్య=మహహా—ద్రోహిని ద్రోహిని ద్రో
హిని ॥ నీ చరణములే ॥

3. న్యాయము గాని—నా క్రియలన్ని=రోయుచు—ద్రోయుము ద్రోయుము
ద్రోయుము ॥ నీ చరణములే ॥

4. భావము మార్చి—నా వెత[3] దీర్చి=దేవర—బ్రోవవె బ్రోవవె బ్రోవ
వె[4] ॥ నీ చరణములే ॥

5. చంచల బుద్ధి—వంచన యొద్ది=యుంచక—ద్రుంచవె ద్రుంచవె ద్రుం
చవె ॥ నీ చరణములే ॥

6. చుట్టుకొని యున్న—శోధన లున్న=పట్టు విడ—గొట్టవె కొట్టవె కొ
ట్టవె ॥ నీ చరణములే ॥

7. నాచు[5] పిశాచి—నరకపుట గాచి=కాచుకొ—దాచవె దాచవె దాచవె
॥ నీ చరణములే ॥

8. బల మెడలేని—పాపుడ నని=పిలచెద—పల్కవె పల్కవె పల్కవె
॥ నీ చరణములే ॥

9. నీరసుడ నంచు—నీ దయ నుంచు=దరికి—జేరితి జేరితి జేరితి ॥ నీ చ
రణములే ॥

---

[1] ఇహసంబంధమైన. [2] పరిశీలించి [3] దుఃఖము. [4] రక్షించవె. [5] మైలగు.

10. కరుణ దలంచి—శిర మిదె వంచి=శరణని—దూరితి దూరితి దూరితి ॥ నీ చరణములే ॥

11. నేరము బాప—గూరిమి జూప=సారెకు—గోరితి గోరితి గోరితి ॥ నీ చరణములే ॥

12. నీచుల బిల్చి—నిర్భయ మిచ్చు=నీ చెయి—దాచకు దాచకు దాచకు ॥ నీ చరణములే ॥

13. వాడుక నున్న—వర కృప యున్న=నే డది—చూపవె చూపవె చూపవె ॥ నీ చరణములే ॥

14. యేసుని తోటి—యెవ్వరు సాటి?=దోసము—బాపును బాపును బాపును ॥ నీ చరణములే ॥

15. నిస్తుల[1] ప్రేమ—క్రీస్తుని నామ=సంస్తుతి—సేయరె చేయరె చేయరె ॥ నీ చరణములే ॥

Ch Purushottam.

315 *Taking Refuge in Christ.*

క్రీస్తుకు ఆశ్రయించుట.

రా—మధ్యమావతి. తా—ఆది.

యేసు కరుణ—దాసుల శరణ—యేసు కరుణ=యేసుని కరుణ—యిదె నాకు శరణని—యాసతో వచ్చితి—యేసు కడ కిపుడు ॥ యేసు కరుణ ॥

1. పాప భారముచేత—బాధింపబడు వాడ—నీ పాదమును బట్టి—నిజముగ వచ్చితి ॥ యేసు కరుణ ॥

[1] సమానము లేని.

2. ఉన్న పాటున వచ్చు-చున్న వాడను నన్ను-మన్నింప నీ కంటెన్ మరి యెవర్వు లేరే ॥ యేసు కరుణ ॥

3. వీక[1] జెడి నమ్ముచు-చీకాకు నొందుచు-నేకాకి నైతిని-నా కీవే శరణు ॥ యేసు కరుణ ॥

4. ముష్కరుడన్[2] పాప-మోహాంధకారుడన్-దుష్కగ చిత్తుడన్-ద్రోహుడ నాహా ॥ యేసు కరుణ ॥

5. కల్లోలమును బోలి-తల్లడిల్లెడు నాదు-నుల్లములో భీతి-నెల్ల హరింపు ॥ యేసు కరుణ ॥

6. మరణకరమౌ ఝంఝా-మారుతమున[3] జిక్కి-కరుణాబ్ధి! నేను నీ-కడకు వచ్చితిని ॥ యేసు కరుణ ॥

Mikkili Samuel.

316 *Christ will never leave nor forsake.*

క్రీస్తు ఎన్నటికి విడిచిపెట్టువాడు కాడు.

రా—సావేరి. తా—ఆది.

ఎందుకె చింతించెదవు నా—డెందమా నీ కందము?=ఇందాక రక్షించెడు వాడు—ఇకను నిన్ను విడువబోడు ॥ ఎందుకె ॥

1. తొల్లి నీ వొనరించినట్టి—దోష మెంతో యరసి చూడు—చెల్ల చెదరై[4] పరచు తరిని[5]—చెయ్యి చాపి పట్టినాడు—అల్లుకొనిన నీ దుర్గుణము—లణగ ద్రొక్కి వేసినాడు—తల్లడిల్ల జేయు నీ శత్రువుల దరిమి ద్రోచినాడు=నల్ల గాదన్నాడా నేడు—వద్దు సందేహములు నీకు ॥ఎందుకె॥

2. వెల యొసగరాని చోట—గతుల[6] నిచ్చి నిలిపినాడు—పలుమారు నీ యక్కరలు—తెలిసి నీ కందించినాడు—బలహీనమప్పుడు నీకు ని—ర్భయ మి

[1] ధైర్యము. [2] మూర్ఖుడను. [3] గాలివాన. [4] పలుదిక్కుల చెదరు. [5] పారిపోవు సమయమున. [6] శాంతులు.

య్య వచ్చెడు వాడు—పలువిధంబులైన బాధల — బారద్రోలి వేసినాడు=
నెళ విప్పుడు లేదన్నాడా—నీతో నిక సరి యన్నాడే ॥ ఎందుకె ॥

3. ఒక్క నీ తలవెండ్రుకయైన—నూడి పడదని చెప్పెడు వాడు—దిక్కు
నీ కిక నేనే యని తన—దివ్య వాక్కుల వెలిచెడు వాడు—చిక్కులను బె
ట్టెడు పగవారి—చేత నిను జిక్కింపని వాడు—ఇక్కట్టు మెట్టుల దా
టించుట—కిదిగో యని చెయి యిచ్చెడు వాడు=హక్కు లేదన్నాడ
నేను—అతడు నిను వెలివేయబోడు ॥ ఎందుకె ॥

4. యేసు తన రక్తముతో నిన్ను—నెంచి ముందె కొనుకొన్నాడు—దోస
ములు వెడలించు విమలా—త్ముండు నీ సాక్షిగ నున్నాడు—ఆసతో
నీవు గోరెడు పంక్తి—యంతటను కాపై యున్నాడు—నీ సురక్షగ జే
యు వారు—నిన్ను జుట్టి యున్నారపుడు=భాసుర పరలోకానందము—
బాగుగా గనపడుచు నున్నది ॥ ఎందుకె ॥

Ch. Purushottam.

317 *God being ours we shall not want.*

దేవుడు మనవాడై యుండగ మనకు కొదువ లేదు.

రా—నవరోజు. తా—ఆది.

యెహోవా మా తండ్రి గాడే—యేసుడు మా యన్న గాడే=మహిమ
గల శుద్ధాత్మ యిట్టి—వరుస లెక్కింగద మాగోడే ॥ యెహోవా ॥

1. మోక్ష నగరి మా పుట్టినిల్లు—ముఖ్య భాగ్యత మా స్నేహితులు=సా
క్షాత్కారమై[1] యున్న పుణ్య—లక్ష్మి మిహ ఫలములకు ॥ యెహోవా ॥

2. అబ్రాహాము దావీదు మొదలై—నట్టి వరభక్తాగ్రేసరులే[2]=యబ్రాము
గళ[3] మా చుట్టాలెన్న—హా మిక మాకేమి కొదువ ॥ యెహోవా ॥

---

[1]కంటికి నగుపడు. [2]భక్తులలో శ్రేష్ఠులే. [3]అగ్రగణ్యులుగ.

3. పేతురాది సకలాపోస్తలుల్—పేర్మిగల మా నిజ కూటస్థుల్[1]=ఖ్యాత సభలో మేమున్నప్పుడు—సుజనాళిక మా కేమి వెలితి ॥ యెహోవా ॥

4. తనువు నొసగ మా సోదరుడు—తప్పు లీడనొప్పెను మా తండ్రి=మనసులో సాక్ష్య మిచ్చున్న—మనుజు లెట్లన్నను మాకేమి ॥ యెహోవా ॥

5. పరమ విభు జీవ గ్రంథములో—ప్రభుని రక్తాక్షర ముద్రితమై=చిరముగా నుండు మా పేరు—చెరుప నెవ్వరు వారించరు ॥ యెహోవా ॥

6. కరములతో[2] నంటరాని—కన్నులకు గోచరము గాని=పరమ ఫలము మాకున్నప్పుడు—సరకు గొనము[3] మిక్కుడి లేములకు ॥ యెహోవా ॥

Ch. Purushottam.

318 *Christ's name our Refuge.*

క్రీస్తు నామమే శరణము.

రా—శ్రీ. తా—అట.

వర[4] నామమే శరణము[5] శరణము క్రీస్తు—వర నామమే శరణము శరణము ॥ వర నామమే ॥

1. పరమ పాతక వ్రాత[6]—దురిత సంఘాత[7]దు=స్తర వన జాత[8] భీ—కర కీలి[9]యౌ క్రీస్తు ॥ వర నామమే ॥

2. సారహీన సం—సార పారావార[10]=తారణ[11] కారణ—తరణివైన[12] క్రీస్తు ॥ వర నామమే ॥

3. యూదా దేశమునందు—నుండు బేత్లెహేమున=యూదులను జనులలో పాదుకొన్న క్రీస్తు ॥ వర నామమే ॥

---

[1]స్వంతమైన సంఘస్థులు. [2]చేతులు. [3]లక్ష్యపెట్టము. [4]శ్రేష్ఠమైన. [5]రక్షకము. [6]సమూహముయొక్క. [7]సమూహమనెడు. [8]దాటశక్యముకాని అడవుల సమూహమునకు. [9]భయంకరమైన అగ్ని. [10]సముద్రము. [11]దాటుటకు. [12]ఓడ.

4. విత్తాదులను[1] జాలుమత్తిల్లి[2] జ్ఞాన సం=పత్తి[3]లేని నరకా—యత్తుల
కును[4] క్రీస్తు ॥ వర నామమే ॥

5. ఇలలో బాపపు మానవులనెల్ల మోక్ష సం=కలితుల[5] జేయగ—సి
లువ నొందిన క్రీస్తు ॥ వర నామమే ॥

6. ఏచి[6] యున్నట్టి పి—శాచ భారపు కాడి=జూచి దుఃఖించెను—నీ
చులకును క్రీస్తు ॥ వర నామమే ॥

7. క్రూరమైన దేవ—తా రాజి[7] గొల్చి దు=ర్వార[8] దుఃఖపడంబు—
జేయు వారికి క్రీస్తు ॥ వర నామమే ॥

8. కొల్లగాను[9] బాప—మెల్ల జేసి దాని=కుల్లములో దల్ల—డిల్లు వారికి
క్రీస్తు ॥ వర నామమే ॥

9. కపట సేవకులకు—నుపయోగింపనిదై ని=ష్కపట భక్తులకెల్ల—నపవర్గ
మిడు[10] క్రీస్తు ॥ వర నామమే ॥

10. ఎక్కడ జూచిన—దక్కువ గానట్టి=చక్కని గుణముల—నిక్కమైన
క్రీస్తు ॥ వర నామమే ॥

Dawson.

319 *So nimm denn meine Haende.*

1. నే మోక్ష మొందు దాక
ఓ రక్షకా!
చేపట్టి పోక రాక
నడ్పింపుమా.
లేదా యంచైన నేను
బోజాలను;
నన్ గొంచుపొమ్ము తోడ
నే వత్తును.

[1]ధనము మొదలైన వాటివలన. [2]మత్తుపొంది. [3]సంపద. [4]నరకమునకు సిద్ధమైనవారికి. [5]కూడుకొన్నవారిని. [6]బాధపెట్టి. [7]సమూహము. [8]నివారించ నశక్యమైన. [9]విస్తారముగాను. [10]మోక్షము.

2. నా దుర్బలాత్మ దాచు
నీ ప్రక్కలో;
నా రోగు బాగు గాచు
నీ ప్రీతితో.
నీ క్షేమ మీ, ప్రభుండ,
నీ బిడ్డకు;
నే నింద జూడకుండ
నిన్ నమ్ముదున్.

3. నీ తోడు గానకుండ
నే నుంటినా,
నే దాటి పోతు నొంద
నన్నడ్పుమా.
కాగాను జన్మదాక,
ఓ ప్రభు యేసు!
చేపట్టి శోక రాక
నడిపింపుమా.

Julia Hausmann.

320 *The Lord my Shepherd is.* S. M.

1. యెహోవ కాపరి;
నా కేమి? నే దరీ
యుండన్ మదీయు డాయన;
ఇ కేమి గావలె?

2. దివ్యంపు మేపును,
జీవంపు నీరును
సురక్ష గల్గు చోటికి
నన్నడ్పు నాతడు.

3. నే దప్పిపోయిన
నన్వొండి తైకొను,
స్వశుద్ధ నామ కీర్తికై
నన్నడ్పు మంచిలో.

4. నా సాయ మాయను
నే భీతి నొందను;
చావన్న లోయ జొచ్చిన,
నన్గాచు గాపరి.

5. నా కిందు దోడు త
త్కృపోపకారముల్;
యెహోవ మందిరంబులో
నెల్లప్పు డుండెద.

Watts.

321 *The Lord my pasture shall prepare.* L. M. 6 lines.

1. యెహోవ నాదు కాపరి,
నా కెట్టి లేమి కల్గదు;
నే గోరు దాని నిచ్చుచు,
నన్నడ్పి యాదరించును;
రేయింబగళ్ళు నా కడన్
నిల్చుండి నన్ను గాచును.

2. తీవ్రంబైనట్టి యెండలో
గాసిల జేయు రాళ్ళలో
తత్ఛాయలో నన్నుంచుచు,
పచ్చిక చోట్ల ద్రిప్పుచు,
శీతోదకంబు ద్రావను
చూపించు మంచి యేళ్ళను.

3. మార్గం బాయాసమైనను,
అరణ్య మధ్య వచ్చినన్,
తత్సన్నిధి ప్రకాశము
నా పాట్ల నెల్లం దీర్చును;
నుద్యాన వనముల్గగన్
నా దారి నాకు మార్చును.

4. మరణ ఛ్ఛాయ లోయలో
నే నడ్చి వెళ్ళు వేళలో,
కీడన్న భీతి జెందను.
నీ దండము న న్నేలుటన్:
ఓ దేవ, నన్ను బ్రోచుచు
సురక్షితున్గ జేయుదు.

Joseph Addison.

322 *O Help us, Lora! each hour of need* C. M.

1. ప్రభుండ! నీదు దివ్యమౌ
సహాయ మీయుమా;
ఒసంగు మాదు నక్కరల్
మా కాలమంతటన్.

2. మా వాక్కులన్ దలంపులన్
మా కర్మలందును
నీ సాయ మిమ్ము భూమిపై
మే ముండు కాలము.

3. సంతాప బాధల్ కల్గినన్
సహాయ మీయుమా;
సంతాప వృద్ధి లేనిచో
మరింత యీయుమా.

4. విశ్వాస ప్రార్థనంబుచే
నిన్ నమ్మ నీయుమా;
ముం దొంది యున్న దాసుడు
మరింత నొందుగా!

5. పైనుండి సాయ మీయుమా
నీ కన్న లే దిలన్;
మోక్షాగ్ర జీవ మృత్యువుల్
మా కిమ్ము, రక్షకా!

Henry H. Milman.

LOVE TO GOD AND TO CHRIST.

దేవుని యెడలను క్రీస్తు నెడలను ప్రేమ.

323 *O Morning Star! so pure, so bright.*

1. ఓ యెష్షయి వృక్షమూలమా!
ప్రభాతపు నక్షత్రమా!
నీ వెలు గెంత కాంతి.
దావీదుయొక్క పుత్రుడా!
నా రాజా! నాదు ప్రియుడా!
నా కిచ్చినావు ప్రీతి.
ప్రేమాకారా!
అన్ని కృపాబహుమతు
లిచ్చు నాథా!
నీకు నుండు మహిమంత.

2. నా ముత్యమా! కిరీటమా!
ఓ దైవ సత్యపుత్రుడా!
మరియ ముద్దుపట్టీ!
ఓ రాజవంశ భూపతీ!
నా యాత్మ పుష్పరత్నమా!
నీ వార్త పాలు జుంటి
తేనె సెక్కరె
తీపు కాదా! హోసియన్న
దైవ మన్న
తిన్చు నిన్ స్తుతింతు, గన్నా!

3. ఆముష్మిక మాణిక్యమా!
నీ ప్రేమ జ్వాల లోతుగ
నాలోన గుమ్మరింపు.
భవత్ సభన్ సదా మను
దివ్యాంగయువ పాసటుల్
నన్నేసి యాదరింపు,
కారుణ్యుండా!
నాదు నాత్మ నిన్ను దద్దు
లాడుచుండు
నిన్ను నేను గోరుచుండు.

4. నీ మంచి మోముచేతను
నన్ జూడ, దైవానందపు
తేజంబు జూడనౌను.
ఓ యేసూ! నీ శరీరము
రక్తంబు వాక్య మాత్మయు
నన్నాదరించుచుండు.
నీవు నన్ను
కౌగిలింపు నీదు కృప
జూపుచుండు
వాక్యద్వార వచ్చుచుండు.

5. ఓ తండ్రి యాదినుండియు
నీ పుత్రునందు నిత్యము
స్నేహించినావు నన్ను.
కాబట్టి నన్ను పుత్రుడు
ప్రధానునింగ జేసెను.
నా కీర్తి సంతసంబు
నాదు సర్వ
మంగళంబు అందు నిత్య
జీవ మిచ్చు.
ఎప్పటెన్న నే నుతింతు.

6. నే నెప్పు ప్రేమ కట్టుచే
నా యేసునందు నుందును
దీనింగురించి రండు
ఇంపైన సంగీతంబును
మనోహరంపు గానము
కీర్తించుచుండు మెప్పు.
పాడి యాడి
సంతోషించి యేసునకు
నిమ్మగాను
స్తోత్రమును చేయుచుండు.

7. నా యేసు ఆదియంతము
నై యున్నాడన్న వాక్యము
నా కెంత సంతసంబు.
తద్వార స్వర్గంబు చొప్పున
పరదైసులోనన్ జేర్చునే
నా చేతు బట్టుచుండు.
ఆమేన్ ఆమేన్
నాదు క్షేమకోటీరంబా
శీఘ్ర రమ్ము.
నీదు వైపు జూచుచుండు.

Philip Nicolai.

324 *My God, I love Thee; not because.*

1. నా దేవ నిన్ను ప్రేమింతు;
రక్షింపగా కాదు,
నిత్యాగ్ని భీతిచే గాదు
నిన్ను ప్రేమించుట.

2. నా యేసు, సిల్వమీదను
నన్ గౌగిలించితివి;
హా! మేకు, ఈటె, హేళన,
నాకై పొందితివి;

3. విచార ఘోరబాధలు
రక్తంపు జెమట,
యివన్ని నీ శత్రుండనై
నాకోస మొందితివి.

4. నిన్నేల, యేసు నాథుడా!
ప్రేమింప గూడదా?
మోక్షంబు నారకంబును
దలంచి కాదయ్యా.

5. వరంబు, మేళ్ళ నొందను
ప్రేమింప నోదేవా!
దయానిధి ముందే నన్ను
ప్రేమించినావుగా.

6. నిన్ను ప్రేమింతు నెప్పుడు;
నిన్ను స్తుతింతును.
నా జీవె దేవుండవంచు
గావించును.

Frances Xavier

325 *O God, I love Thee; not that my poor love.* **10s.**

1. ఓ దేవ నేను నిన్ను ప్రేమింతు,
నా యల్ప ప్రేమచేతి గల్గెడు
మోక్షంబటంచు గాదు; కానిచో
నిత్యశ్రమాలి భీతిచే గాదు.

2. నా వాడ వీవు యేసు, నే నౌదు
నీ వాడ; నిన్ను గౌగిలింతును.
బల్లెంపు పోటు, సిల్వ మేకులు
నాకై సహించినావు గేళులన్.

3. నీ బాధ, వంత, ఘోర వేదనన్
నీ చావు నెన్న శక్య మేరికి?
నిర్దోష దేవ గొర్రె! పాపి నా
నాకై యిదంత పొందినావుగా.

4. ప్రేమింపకుండ, యేసు, నిన్
జీవింప నేర్తునా? ప్రియాధిపా!
సురక్ష నారకాలు తప్పినన్
ప్రేమింతు దేవ, యింక నేను నిన్.

5. లాభంబు కోరి కాదు రక్షకా,
ప్రేమించితీ వటంచు నేను నిన్
ప్రేమింతు నెప్డు, నా కృపాలకా
ప్రేమింతు, దేవ, నేను నిన్సదా.

Francis Xavier.

326 *Jesus, Thy boundless love to me.*

ఛాయ: ఈలాటిదా యేసు ప్రేమ.

రా—ఆనందభైరవి. తా—అట.

యేసూ, నాయెడ నీవు చూపు—ప్రేమ—నెవరు గ్రహింతురు? ఎవ రెంచ గలరు? ॥ యేసు ॥

1. నా మానసమున నే నెనరు—గల్గి—వేమారు నిను దలప—నిశ్వాస మిమ్ము=నా మానసమునందె నీవె—యేలు—మే మాత్ర మితరుల—కెడము లేకుండ ॥ యేసూ ॥

2. నీ వాడనే పూర్ణముగను—నాకు—నీవే వేడిమి నిచ్చి—నిరతంబు కావు=దేవా, నీ కిరణం బదెంత—హర్ష—జీవంబు లిచ్చును—నీ వారి కెపుడు ॥ యేసూ ॥

3. నీ సన్నిధిని బాధలన్ని—యింక—నిలువంగ నేరవు—నిశ్చయ మరుగున్=శ్రీ సౌఖ్యకరమా నీ కరము[1]—లున్న—చింత వంతలు చెల్లా—చెదరై పోవునుగా ॥ యేసూ ॥

4. నే నిన్ను గాక యన్యముల—యందు—నిలుపకుందును మనసు—నిన్నే వరియింతు=మానకుండగ వెంబడింతు—శ్రేష్ఠ—మైన దానమ నిన్ను—మరి మరి కోరి ॥ యేసూ ॥

5. ఆసక్తితోడ నీ శుద్ధ—జ్వాల—నన్వేషింపగ నాకు—ననుదిన మిమ్ము=నీ సన్నిధిని జేరి నిరత—మచట—నివసింప యత్నంబు—నే జేయ నిడుము ॥ యేసూ ॥

Paul Gerhardt.

---

[1] కిరణము.

327 *O draw me, Saviour, after Thee.*

నా ము: బిందు పరమందు.

రా— యమున కల్యాణి. తా— ఝంప.

యేసూ! నీ తట్టు ఆకర్షించుకొమ్ము నన్ను=నీ సన్నిధికి పరుగిడ ప్రయాసము కాదు నాకు ॥ యేసూ ॥

1. నీ దయా రస వాక్యములతో—నాదరింపుమీ=ఆదుకొను నిరీక్షవు ను—ఆశవు నీవె కమ్ము ॥ యేసూ ॥

2. భారములు తొలంచి స్వేచ్ఛా—పరుని జేయుము=నేరమైన భీతియై న జేర నేర నీ వున్న ॥ యేసూ ॥

3. ఎన్నడైన మారకుండె—నున్న ప్రేమతో=న న్నానాడినుండి చూచి—యున్న వాడవో ప్రభూ ॥ యేసూ ॥

4. నేను ధరకు రాకముందె—నీ కృపావళుల్=నా నిమిత్త మమరి యు—న్నవి గదా దయామణీ ॥ యేసూ ॥

5. అవి వసించుచుండు గాక—అనిశము నాతో=అవనిలోనన్ జుట్టు గాక—అన్ని ప్రక్కలన్ రాజా ॥ యేసూ ॥

6. వాసిగా నీ ప్రేమ యింక—పథము జూపనా=చేసె నీదు ప్రేమ యెంత—చిత్రాద్భుతములన్ నాకై ॥ యేసూ ॥

7. నేను తప్పిపోవకుండ—నీవె నడుపుమీ=పూని పనుల జేయ దలం—పులను రేపుమీ నాలో ॥ యేసూ ॥

8. నేను తప్పిపోవు నెడల—నీ స్వరము విని=నీ నిరంతరమగు ప్రేమ—నిలుచుట జూతున్ ప్రక్కన్ ॥ యేసూ ॥

9. భారములలో నీదు ప్రేమ—పరమశాంతిమై=నీరసంపు వేళలో నది—నిత్య శక్తియౌ నాకు ॥ యేసూ ॥

10. ధరణి జీవితపు తుపానుల్—తిరలిపోవగ=మరణ మొందవలసినపుడు—మార్గదర్శివి కమ్ము ॥ యేసూ ॥

11. చావు సమయమునను నీదు—సాయ మెక్కువ=కావలయును మృత్యుంజయుండ!—కావుమీ నన్ను ॥ యేసూ ॥

Paul Gerhardt.

328 *Thee will I love, my Strength.*

1. ప్రేమింతు నిన్ను, యేసు కర్త!
నా భూషణంబ వీవెగా.
పూర్ణాత్మతో, నా సంతసంబ!
ప్రేమింతు నిన్ను సర్వదా.
నా ప్రాణ ముండు దాకను
ప్రేమించుచుందు నే నినున్.

2. నా జీవమా, నినున్ స్మరింతు,
వరుండ నిన్ను గోరెదన్;
నీ కాంతియందు నే వసింతు,
నినున్ ఘనంబు చేసెదన్.
నా యాత్మ యేక వాంఛితా,
వసించుచుందు నిన్ సదా.

3. స్తుతింప దగ్గ యేసు దేవ!
నిన్ నేను లక్ష్యపెట్టక,
సదా సుఖంబు లిచ్చు వాడ,
నా వాడ వంచు జెప్పక,
ప్రేమింపకుండి నందున
దుఃఖించుచున్న వాడను.

4. లోకంపు డంబమున్ దలంచి
నే గ్రుడ్డివాడ నైతిని.
నీ ప్రీతి నే దిరస్కరించి
విశ్రాంతి గాన నైతిని.
హా యిప్పు చేరగాను నిన్
గడించితిన్ విశ్రాంతిని.

5. ఓ సత్యసూర్య, నిన్ స్తుతింతు,
నా కైతి వీవు తేజము.
ఓ మోక్షసౌఖ్యమా, నుతింతున్,
ఎంతో మనోహరంబవు.
బంగారు నోర! నిన్ను కన్
స్తోత్రించుదున్ సర్వత్రను.

6. నీ జాడ దప్పిపోవకుండ
నీ మార్గమందు నడ్పుము.

తొట్రిల్లకుండ, నో ప్రభుండ,
సాయంబు నాకు జేయుము.
ఓ మోక్షలోక తేజమా,
వెలుంగ జేయుమీ నను.

7. నా కంటి కింపు నీళ్ళ నిచ్చి
నా యాత్మ కిమ్ము ప్రేమను.
ఈ ప్రేమ వృద్ధిలోకి దెచ్చి
నీ ప్రేమ బోల జేయుము
నా బుద్ధి జిత్త మెప్పుడు
నీ తట్టు నిల్వ జేయుమీ.

8. కిరీటమా, నినున్ వరింతు,
దేవుండ! నిన్ వరించెదన్.
సుకాలమందు నిన్ భజింతు,
దుష్కాలమందు వేడెదన్.
పరంపు దేవ! యెప్పుడు
నిన్నే వాంఛించుచుందును.

John Scheffler.

FOLLOWING CHRIST.

క్రీస్తును వెంబడించుట.

329 *Jesus, still lead on.* **5.5.8.8.5.5.**

1. యేసూ, జీవపు
దారి జూపుము.
నీవు ముందు మాకు నేగ
మేము వచ్చెదము వేగ,
తండ్రి యింటికే
నడిపింప వే.

2. హింస కల్గెనా
యోర్పొసంగుమా.
మమ్ము గష్టకాలమందు
నాదరింపు లోకమందు;
మోక్ష మార్గము
చాల నిరుకు.

3. స్వంత వేదనన్
జింత గల్గినన్,
బరశ్రమ బట్టియైన
మాకు వంత ప్రాప్తమైన,

• నంత్య ఫలము
జ్ఞప్తి నుంచుము.
4. మా ప్రవర్తన
చక్క జేయుము.
మాకు నెట్టి శ్రమలైన
గోడు చూపుచుండి పైన,
మమ్ము దుదకు
ముక్తి జేర్పుము.

Count Zinzendorf.

330 *Feeble, helpless, how shall I?* 7s.

1. నీరసుండ, పాపిని,
దేవ, లోక యాత్రలో
నడ్పు, నీదు బిడ్డను
మింటి కేరు చేరుదు!

2. గొప్పతండ్రివై శుద్ధ
పుత్రు నంపినాడవు.
తూలకుండ నాయన
కాంతి నిచ్చి బ్రోచును.

3. ధాత్రిబాట చీకటి,
క్రీస్తు రొమ్ము నాన నీ.
ఆజ్ఞలన్ విని, ప్రీతిన్
క్రీస్తు వెంబడింప నీ.

4. నీరసంబునందు మ
నోవాక్కాయ కర్మలన్
క్రీస్తు చెంత నుండి జీ
వించి, మింట కెక్కుదన్.

W'm H. Furness.

331 *Lamb of God, I look to Thee.* 7s.

1. దేవు గొర్రెపిల్ల! నీ
బాల్య సాధు దీనతల్
మాకు మంచి మాదురుల్;
అందుచే నిం జూడ నీ.

2. నిన్ను పోలియుండ, వి
ధేయతన్ పఠింప నీ.
జాలి ప్రేమ జూపు నిన్
బోలి యుండ నీయుమీ.

3. ప్రేమమైన రక్షకా!
నేను నీదు బిడ్డను,
నేను నిన్ను బోలను
నాలో నీవు నుండవా?

4. అయైన నా కాలమం
త నిన్నే భజించి స్తు
తించి నిన్ నాలో క్రీస్తా,
జూప గల్గ జేతువు.

C. Wesley.

332 *Jesus, and shall it ever be?* L. M.

1. శ్రీ యేసూ! నిన్ను గూర్చియు
ఏ వాడు సిగ్గునొందును?
నీ నామ కీర్తి యంతటన్
వ్యాపించుచుండును గదా.

2. శ్రీ యేసూ! నిన్ను గూర్చియు
నే సిగ్గునొందజాలను;
నీ దివ్య ముఖకాంతిని
వీక్షించినాను, ప్రభువా.

3. శ్రీ యేసూ! నిన్ను గూర్చియు
నే సిగ్గు నొందజాలను;
నా యంధకార మంతయు
పోగొట్టినావు నిజమే.

4. శ్రీ యేసూ! నిన్ను గూర్చియు
నే సిగ్గు నొందజాలను,
సుమిత్రుడా, నీ నామము
నే ఘనపర్చుచుందును.

5. శ్రీ యేసూ! నిన్ను గూర్చియు
నే సిగ్గునొందజాలను;
నా పాపభార మంతయు
నీవే వహించువాడవు.

6. నే సిగ్గుపడ నెన్నడు;
నీ నామము కీర్తింతును.
నా యందలి నీ ప్రేమయు
నా కెప్పుడు నాశ్చర్యము.

Benjamin Francis.

333 *I will leave my Jesus never!*

ధాటు: ఏది నా విశ్రాంతి.

రా— శుద్ధకాంభోజి. తా— జంపె.

నేను విడువగలేను—నా యేసు నెప్పుడు—నా నిమిత్తము శిలువపైన మృతి బొందె=వాని ప్రేమయె నన్ను—వడిగ లాగుచు నుండు—నే నిల్తు తత్సన్నిధిని వెల్గు కలుగ ॥ నేను విడువగ ॥

1. ధరణిపై నే నుండు—తరుణ మందున వాని—పరనామమున నిల్తు—నిర పరాధినిగన్=మరి నే నొసగుదాని—దెః నంము; నా నాటి—వరకు దన సేవ నా—పరమ యత్నంబు ॥ నేను విడువగ ॥

2. యేసు సన్నిధి నేన—వాసంబు సేసెద—భాసురంబుగ జూతు—బా సిల్లు ముఖము=వానిగను మహిమలో—యేసుతో నెప్డుండు—లే సర్వ భాగ్యమా—లిక నేమి లేదు ॥ నేను విడువగ ॥

3. భూలోక ధనమెల్ల—భోగంబులన్నియు—నా లోని యాత్మకు—నా నె సంతుష్టి?=పైలోక సంతోష—భాగ్యంబె కోరక—వేలకు న్నా యాత్మ—వెదకు రక్షకుని ॥ నేను విడువగ ॥

4. నిత్యంబు ద్రావుచు—నిండు జీవ జలంబు—ప్రత్యహంబును[1] యేసు—ప్రక్క—నే నడుతు=సత్యంబు నను గాచు;—ఝరి[2] నేను దాటంగ—నిత్యంబు పాడుదును—నిపుణంపు పాటన్ ॥ నేను విడువగ ॥

Christian Keymann.

[1]అనుదినము. [2]నది.

334 *O Thou, to Whose all-searching sight.* L. M.

1. దేవా, నీ దివ్య దృష్టికి
నిరుల్ వెలుంగు లౌను గా!
నా హృద్వి గోరు నెళ్ళు నిన్
నం జూచి శుద్ధ జేయుమా.

2. నా పాప మూడ్చి రక్షకా
నా కిమ్ము నిల్వ ప్రేమను
పవిత్రపర్చు భావముల్,
నన్ శుద్ధు జేయుము నీవలె.

3. ఘోరాటవిన్ నే దప్పగా
నా వెల్లు మార్గ మగుమా;
నీ వుండ, దేవ, నా దరిన్
నే జంక నెట్టి వైరికిన్.

4. నా యాత్మ ముంచగా నదుల్,
దుఃఖాబ్ధి గ్రుంగ నా రొద,
నీ సాయ మిమ్ము, రక్షకా,
తలెత్తి, మోద మొంద నీ.

5. కర్తా, ని న్నెందు జూచిన
నే వత్తు భీతి నొందక;
చే యూత నిచ్చి నడ్పుమా
నీ శుద్ధమైనకొండకు.

6. మార్గాన గల్గ గష్టముల్,
ప్రయాస కాక మోదమే
నే నొందు చోటు చేరను
నా కిమ్ము చాలు శక్తిని.

Count Zinzendorf.

---

335 *Saviour, blessed Saviour.* 6. 5. D.

1. రాజవైన నిన్ను
చిత్త శుద్ధిగా
మేము వేడినప్పు
డాలకింపుము.
దివ్య రక్షకుండ!
మా శరీరము,
ప్రాణ మాత్మ, యన్ని
నీ యధీనము,

2. మోకరించి శాంత
నిన్ భజించుచు
డాయుచుంటి మయ్యా
యేసు రక్షక!
మాదు ముక్తి కోస
మీవు చావను
వచ్చి యున్న వాధ
నీ జగానకు.

3. ఈ జగంబునందు
జాలి లా జగ
మందు నీ మహత్తు
లెప్డు సత్యముల్,
కష్ట దుఃఖ బాధ
లేమి లేవట.
నీడు గద్దె జుట్టు
ప్రన్య బ్యాందముల్.

4. అస్తమించు ప్రొద్దు
దర్శనీయుడై
నేటి మా క్రియాళి
కిచ్చు రాగిలి
గాల మేగు వేగ
బాధ లారును.
నూర టంతమందు
మాకు కల్గును.

5. మాకు ముందు దేవు
నొద్ద కేగిన
శుద్ధ సంఘ మార్గ
మందు బోవుచు
సర్వముం దృజించి
సత్ప్రసాదన
మొందు దాక వెన్క
జూడ కుందుము.

6. ఐహికార్తి వీడి
మింటి కేగిన
యుక్తమైన యాత్మ
కెంత సౌఖ్యము!
అందు హర్ష మెచ్చు
దూత శుద్ధులు
పాడుచుండ్రు రేని
శ్రాంతి నొందక.

Godfrey Thring.

---

336 *Resolution to serve Christ.*

క్రీస్తు సేవకు తీర్మానించుట.

రా—జేవాశీగ్. తా—రూపకము.

యేసు భక్తవరులతో ని—వాసము జేతమ—యేసు—దాసుల మగుచు ॥ యేసు భక్త.॥

1. దోషములను తీగలన్ని—గోసి వేతమ—మిగుల—మోస పుచ్చు నాస లెల్ల—రోసి వేతము—యేసు—దాసుల మగుచు ॥ యేసు భక్త ॥

2. దోసి లొగ్గి ప్రభుని వేడ—గాసి పడుదమ—వాసిగాను యేసు మీ
ద—నాస పడుదమ—యేసు—దాసుల మగుచు ॥ యేసు భక్త ॥

3. జార చోర దుష్కృతములు—పార వేతమ—సత్య—సార మొరుగ బ
రము గురుని—జేరుకొందమ—యిక—గోరుకొందమ ॥ యేసు భక్త ॥

4. ప్రాపు లేని వారికెల్ల—దాపు నుండును—యేసు—పాపరాసులన్ని తా
నే—మోసికొనియెను—దండ్రి—దాపు నుండును ॥ యేసు భక్త ॥

5. శరణు జొచ్చు నందరకును—దురిత మెంచక—ఘోర—మరణ బాధ
లెల్ల దీర్చి—పరము నొసగుగా—స్థిర—వరము లిచ్చుగా ॥ యేసు భక్త ॥

6. లోక భోగముల మదిన్ని—రాకరింతమ—ప్రభు—రాక కెదురు జూడ
గ మన—మేకమౌదమ—ప్రభువె—నాక[1] మొసగును ॥ యేసు భక్త ॥

David Leighton.

337 *Christian experience and practice.*

క్రైస్తవానుభవాభ్యాసములు.

రా—శంకరాభరణము. తా—అట.

యేసు నామంబెత్తి—పాడుదమ=క్రీస్తు—దాసులతో బొత్తు గూడు
దమ ॥ యేసు నామం ॥

1. ఇహ సంబంధుల పొందు—జాలింతమ=మహా—మహుడౌ[2] దేవుని
యాజ్ఞ—బాలింతమ ॥ యేసు నామం ॥

2. శుభవార్తాగములన్ని—శోధింతమ=యేసు—విభు సత్య మిలలోన—ను
భవింతమ ॥ యేసు నామం ॥

3. దోషములను కైట—బెట్టుదమ=కపట—వేషభాషల గుంగ—బట్టుదమ
॥ యేసు నామం ॥

[1] స్వర్గము. [2] గొప్ప తేజస్సుగలవాడు.

4. మన రక్షకుని పాట్లు—మది నెంతమ=మన—మనసులోపలి గర్వ—మణుపుదమ ॥ యేసు నామం ॥

5. జనుల నిందలకెల్ల—నోర్చెదమ=బోధ—కనిపెట్టి ప్రభు చెంత—నేర్చెదమ ॥ యేసు నామం ॥

6. మానావ మానముల్—భరియింతమ=యోర్వ—లేని గుణముల వేరు—పెరుకుదమ ॥ యేసు నామం ॥

7. పరిశుద్ధాత్మను బొంద—నడుగుదమ=బుద్ధి—పరమానందము జూడ—నడుపుదమ ॥ యేసు నామం ॥

8. సకల మానవు లాత్మ—సరి జూతమ=యింక—మొక మిచ్చకపు మా—టవిడిచెదమ ॥ యేసు నామం ॥

9. దినము ప్రార్థన జేయ—గురి యుంతమ=చెడ్డ—మనసు బద్ధకముపై—నెదిరింతమ ॥ యేసు నామం ॥

10. గురు బోధ స్థలికి బిర—బిర బోదమ=బుద్ధి—తిరముంచి[1] వాక్యార్థ—మెరుగుదమ ॥ యేసు నామం ॥

11. మనసు లొక్కటి జేసి—ప్రార్థింతమ=తండ్రి—కనికరమును భాగ్య—మర్థింతమ ॥ యేసు నామం ॥

12. ఒకరి తప్పొకరు—క్షమించుదమ=చిత్త—మకలంకముగను[2] ప్రే—మించెదమ ॥ యేసు నామం ॥

13. ఎపుడితరుల మేలు—భావింతమ=మనల—శపియించు పగవారి—దీవింతమ ॥ యేసు నామం ॥

14. ఇతరుల మన పోల్కె—స్నేహింతమ=క్రీస్తు—మతసార మిది యని—యూహింతమ ॥ యేసు నామం ॥

[1]దృఢము. [2]నిర్మలముగా.

15. ఘనుడైన దేవుని—వలచెదము॥మనము—మనసార ప్రేమను—సలుపు-
దము ॥ యేసు నామం ॥

16. మంచి మానస సాక్ష్య—మాశింతము॥దాని—బెంచి భక్తులలో ప్ర-
కాశింతము ॥ యేసు నామం ॥

17. దిటమైన విశ్వాస—మున నిల్తము॥వహ్ని[1]—బుటము పెట్టిన స్థైర్య-
మతి దాల్తము ॥ యేసు నామం ॥

18. ధరనున్న నాళ్ళు నె—మ్మది గొందము॥మన—మరణ కాలము క్రీస్తు-
దరి నుందము ॥ యేసు నామం ॥

Ch. Purushottam.

338 *Good Advice.*

మంచి బోధ.

రా—ముఖారి. తా—ఝాప్.

వద్దు మనస—బుద్ధి కురచ—పెద్దలకు పెద్ద పరి—శుద్ధుడగు క్రీస్తు తా-
దిద్దు నిను ప్రేమ సరి—హద్దులను మీర బో ॥ వద్దు మనస ॥

1. చెడ్డ తలపు—లడ్డి[2] నిలుపు—మొడ్డలకు[3] నెడ్డెయగు—గడ్డు[4] సైతానుని
కి—మొడ్డుకొని దొడ్డ ప్రభు—బిడ్డవలె నడువు మిక ॥ వద్దు మనస ॥

2. నింద పాలు—బొంద మేల—పొందు గను మందముగ—ముందు నీ
యందు వెలు—గొందు ప్రభు సుందర ని—బంధనలు మరచి పో ॥వద్దుమనస॥

3. ఆసపెట్టు—యేసు తట్టు—దోసములు వాసి చన—జేసి నిను మోసి
కొను—యేసు నిజ దాసులను—బాసి యుండకు మిక ॥ వద్దు మనస ॥

4. బెండు పడకు[5]—నిండు విడకు—దండి గల తండ్రి యొడ—యుండు యే-
సుండు నీ—యండ నుండగ నీ—గుండె దిగు లేల యిక ॥ వద్దు మనస ॥

[1]అగ్నియందు. [2]అటంకము. [3]మూర్ఖులకు. [4]బలమైన. [5]అధైర్యపడకు.

5. పట్టు విడవక దిట్ట పడకు—నెట్టుకొని యుట్టడిగ—జుట్టుకొను కష్టము లెన్నిట్టు[1] విడగొట్టు ప్రభు—తిట్టు కనిపెట్టు మిక ॥ వద్దు మనస ॥

6. మంచి గుణము—లెంచికొనుము—వంచనల మించి గ—ర్వించు నీ దుర్భావము—ద్రుంచు ప్రభునొద్ద గురి—యుంచి ప్రార్థించు మిక ॥ వద్దు మనసు ॥

Ch Purushottam.

339 *Christian Comfort.*

క్రైస్తవాదరణ.

రా—ముఖారి. తా—ఝాప్.

భయము నొందకుము—క్రైస్తవ సోదర యింక—భయము నొందకుము = భయము నొందకుము హృ—దయ వాసుడగు క్రీస్తు—దయ నీ తలపులెల్ల—రయముగ[2] నెరవేర్చు ॥ భయము ॥

1. దీవింపబడెదు—జగమున కిరుకా—త్రోవ జనునప్పుడు—భావ జ్ఞానము వీడ—భయపు జీకటి గ్రాకు—గావున మది యేసు—భావింప గతి జేర్చు ॥ భయము ॥

2. నీ యాత్మ జూచి—కయ్యము[3] జేయ—డాయు[4] పిశాచి—యా యుద్ధమున బ్రత్య—యమ్మొనెడు డా ల్బట్టి—నాయొద క్రీస్తు స—హాయుడై గెల్పించు ॥ భయము ॥

3. జగము నిష్ఫలత్రి—వెన్కకు నీడ్చి—పగ దీర గట్టి—యొగతాళి గావించు—వెరిగి క్రీస్తుని సిల్వ—దగ బట్టు[6] మపుడు నీ—వగ మాన్పి[7] విడిపించు ॥ భయము ॥

4. కలుష జాలంబు[8]—మాయా కీట—కముల జాలంబు—గల బావి నీ

[1] దృఢము. [2] శీఘ్రముగ. [3] యుద్ధము. [4] సమీపించు. [5] విశ్వాసము. [6] గట్టిగా పట్టుము. [7] దుఃఖము మాన్పి. [8] పాపసమూహము.

యాత్మ—గలియయుండగ యేసు—దలపు మప్పుడు నిం జే—తం బట్టి గా పాడు ॥ భయము ॥

5. శ్రమ దండనముల—శిశు శిక్షించు—జనకు విధముల—సమకూర్చు నీ దేవు—డమిత ప్రేమను గాంచి—యమలవరా[1] మతి నోర్చు—మపుడు మే లిడు నీకు ॥ భయము ॥

6. కన నీదు పటుల[2]—దుఃఖాదు లెట్లను వీడునటుల—గొన దినమున న్యాయ—మును దీర్పగా క్రీస్తు—చనుదెంచి నిత్య జీ—వన కిరీటము నిచ్చు ॥ భయము ॥

Dawson.

340 Christian Warfare.

క్రైస్తవ యుద్ధము

రా—శహాన. తా—త్రిపుట.

సిలువ సైనికులారా—నిలువుండి వడి లేచి—బలుడు యేసు క్రీస్తు—ప్రభు దయ జయమరా ॥ సిలువ ॥

1. రాగాజు పంపున—రణము సేయగ బూని—ధీరులై నిలుడి యీ—దిన ము శత్రుల గెల్వ ॥ సిలువ ॥

2. అతడు నిజ ధ్వజ—మత్యున్నతిని నొంద—బ్రతి వీరుల గెల్చు—వరకు సేనల నడుపు ॥ సిలువ ॥

3. మీ స్వీయ బలమున—మీము మీ గానుకొనక—మీ స్వామి బలము ను—మీరు నమ్మి గెలుప ॥ సిలువ ॥

4. శత సహస్రములైన—శత్రుల నెదిరించి—సతతము ప్రభు సేవ—సల్పి స్థైర్యము నొంది ॥ సిలువ ॥

---

[1] నిర్మలమైన. [2] దళదళమైన.

5. దేవుడొసగినట్టి—దివ్య కవచము దాల్చి—భావ ప్రార్థనాసి[1]—బట్టి యుద్ధము సేయ ॥ సిలువ ॥

6. ఈ యుద్ధ మల్ప కాల—మీ యుద్ధ ధ్వని యిపుడే—పాయని జయ ధ్వనియై—పరగును జనులకు ॥ సిలువ ॥

7. జయ శీలురగు వారు—చారు కిరీట మంది—జయశాలి క్రీస్తు దయ—జనె దరు సద్గతికి ॥ సిలువ ॥

G. Muniswami.

341 *Forsaking the World.*

లోకమును త్యజించుట.

రా—బిళహరి. తా—త్రిపుట.

పో పొమ్మ ఓ. లోకమ—చాలిక చాలు—నీ పొందు మే మొల్లము—
పాపేచ్ఛ లున్నంత—సేపు నోపగ రాని—వే పాట్లు పెట్టితి—వీ పట్ల నను
వీడి ॥ పో పొమ్మ ॥

1. సకలేంద్రియ వ్యాప్తులు—నీ సేవ బా—యక[2] చేయు దివసములు[3]—
ఇక దీరి పోయె భ్రా—మికము జూపకు మిపుడు—ప్రకటముగా క్రీస్తు—
పద భక్తి మా కబ్బె ॥ పో పొమ్మ ॥

2. నీ రాజ బహుమానము—గంటిమి భూరి—నార కాగ్ని తీరము—
దారి దొలగి నిన్ను—జేరి దుఃఖముల వే—సారి తిప్పుడు[5] క్రీస్తు—సదయు
డై నను ఓర్చె ॥ పో పొమ్మ ॥

3. ఎర జూపి బలు మీనము—బట్టెడు వాని—కరణి[6] వస్తుల రూపము—

[1]ఖడ్గము, [2]విడువక, [3]దినములయొక్క సమూహములు, [4]సముద్రము, [5]కనికరించి, [6]విధము.

బోరి[1] జూపి లోభము–బుట్టించి నను బట్టి–పరిమార్చితివి[2] యింక–మరి
యేమున్నది చాలు ॥ పో పొమ్ము ॥

4. ఎండమావుల తేటలు–నీ విచ్చెడు–దండైన యిహ సుఖములు–కండ గర్వముచే[3] నీ–యండ జేరితి గాని–నిండు నెమ్మది దయా–నిధి క్రీస్తు డిపు డిచ్చు ॥ పో పొమ్ము ॥

Ch. Purushottam.

WATCHFULNESS AND HOLINESS.

మెలకువయు పరిశుద్ధతయు.

342 *Stand up, my soul, shake off thy fears.* L. M.

1. నా యాత్మ! భీతి వీడి, లే;
సువార్త దట్టి గట్టుమా:
నే నేగ నిత్య మోదమౌ
ద్వారంబు నొద్ద కేగుమా.

2. నీ పాప నారకంబులు
నీ కడ్డు; అవ్వి యోడెను:
శ్రీ యేసు వీని సిల్వకు
గొట్టి గెల్చి పాడెను.

3. ఆత్మా! సాగించి మోక్షపు
ద్వారంబు నొద్ద కేగుమా:
సంతోష శాంతు లేలును
ఘనంబు గెల్చు వెల్వగా.

4. ఆకాశ నక్ష మకుటము
నా కర్త కృప బోధగా,
ప్రకాశమౌ కిరీటము
ధరించి యుల్లసింతును.

Isaac Watts

[1] విస్తారముగా, [2] చంపితివి, [3] మదముచే.

343 *Teach me, O teach me, Lord, Thy way.*

119 వ దావీదు కీర్తన.

ఛాయ: పరమ రాజ్యమునకు నరులు.

రా—శంకరాభరణము. తా—ఆది.

ఘన **యెహోవ**! నీదు విధుల—ననయ మనుసరించి నడుచు—కొనగ
నేర్పు మనఘ నీకు—వినయ స్తోత్రముల్ ॥ ఘన ॥

1. పాపరహిత **శాసనముల**—బరగి మోక్ష పదవి కేగ—పాపినైన నా పద
ములు—పదిలపరుచుము ॥ ఘన ॥

2. దయను నేర్పు నీదు శాస్త్ర—నిర్ణయములను; గొలుతు పూర్ణ[1]—హృదయ
ము భక్తి గలిగి నా **హృ**—దయముతోడను ॥ ఘన ॥

3. దివ్య జ్ఞాన మొదను గల్గి—తీవ్ర నమ్రత పొడమంగ—సత్యముగను
నీదు భజన—సల్పుచుందును ॥ ఘన ॥

4. నీ యపారకరుణ చిత్త—మే **యెడలను** నాదు మహిమ—నీ యుపదే
శంబు హర్ష—మీయ యెప్పుడున్ ॥ ఘన ॥

5. ఉన్నతాత్మ వడసి నే స—ర్వోన్న తోపకారము నీ—సన్నిధాన
మందె పొంద—సరగ **నేర్పుము** ॥ ఘన ॥

6. వ్యర్థ ప్రమేయములనుండి—వ్యవహితముగ మనసు త్రిప్పి—సార్థక
మగు దివ్యబలము—సంతరింపుము ॥ ఘన ॥

7. కడుదయన్ వాగ్దత్త మిడిన—కర్త యర్పణంబు సేయ—బడిన యాత్మ
కభయ మిచ్చి—నడుపు మీ భువిన్ ॥ ఘన ॥

James Merrick.

344 *My soul, be on thy guard.*

నా మది యేసు క్రీస్తుని గొల్వరన్న.

రాగము—ఆహిరి. తా—ఆది.

నా యాత్మ! లెమ్ము! సిద్ధము కమ్ము—నా రాజి[1] బూని—పోయక
బోరగలేను నిజమ్ము—వేయి శరంబుల[2]—నేయుచు శత్రువ—మీయుత[3]
నిను పడ—ద్రోయ దెగించెను ॥ నా యాత్మ ॥

1. వేచి,[4] ప్రార్థించి యుద్ధము సలుపు—పరాక్రమతో[5] బోరుము—వేజయము
కలుగునని యెంచకుము—ఏమరు[6] ప్రతిదిన—మేసటి[7] బోరుము—యాచిం
చి[8] గూరు సహాయము బొందుము ॥ నా యాత్మ ॥

2. జయము నొందితినని తలపకుము—సౌఖ్యమునకై సమయ మపే
క్షించి[9] నిద్రించకుము—నియమిత మకుటము[10]—నీ వొందువరకు—నిర్వి
ర యుద్ధము—నిలువదు నమ్మము ॥ నా యాత్మ ॥

3. పోరు పోరాడు నిన్ను మరణము—నీ రేవు నొద్ద—జేరుచు దనుక వీ
డకు గాము—శ్రీ కమ్మని—వ్యారామంబు[11]న—జేర సుఖింపగ—జేకొను[12]
ను నిను పిను ॥ నా యాత్మ ॥

George Heath

345 *O Thou Who all things canst control.* L. M.

1. సమస్త మేలు నాగుడా,
బదకింబు శాపుమీ
అజ్ఞానుష్ఠాన హర్గము,
భయంబు ప్రేమ నీయుమీ.

2. నీ కాంతి జీగ పంపుమీ,
ర నీడ తోలివేయుమీ,
నా రొమ్ము వేడి చేయుమీ,
ఆవేశమున్ ఘటింపుమీ.

[1]ఖడ్గము. [2]బాణములతో. [3]మిక్కిలి పటుత్వములో. [4]కనిపెట్టుకొని యుండి. [5]శూరత్వముతో. [6]అతిశయించుచు. [7]ఆసక్తితో. [8]వేసుకొని. [9]కోరి. [10]కిరీటము. [11]దివ్యమైన తోట. [12]తిరికొనును.

3. తొట్రిల్లకుండ నీ మహా
పథాన బోవ జేయుమీ;
నన్ నిద్ర తూల జేయఁగా
నీ శక్తితో మేల్కొల్పుమీ.

4. ఒకే మన స్సొసంగుమీ,
నా యేక వాంఛ నీవెగా,
నా భక్తి కుండు నడ్డమున్
వాక్యంబునున్ తొలంచుమీ.

Sigmund C. Gmelin.

346 *O for a heart to praise my God.* C. M.

1. నిన్నే నుతించు లాగున
ఈ నీచ పాపికి
శ్రీ యేసు శుద్ధి చేసిన
మనస్సు నియ్యుమీ.

2. పవిత్ర మాన సీయుమీ
ఇదే నా కోరికె;
పాపరహితమైనది
శ్రీ యేసు మనస్సే.

3. నీ దివ్య చిత్తమునకు
లోబడియుండిన
విధేయతా స్వభావమున్
నా కిమ్ము ప్రభువా.

4. నీ ప్రేమతోను నిండిన
మనస్సు నీయుమీ;
శ్రీ యేసునందు [illegible]
ఆ దివ్య మనస్సే.

5. నీ పేరు ప్రేమ మూర్తి; నీ
పవిత్ర ప్రీతియే
నా భావమందు వ్రాయుమీ,
నీ దివ్య నామమే.

C. Wesley.

347 *Who, O Lord, when life is o'er?* 7s.

1. జీవ మంత మొందగా,
మోక్ష గేహమందున
దేవ! శుద్ధస్థానము
నెవ్వ డుండు నట్టమై?

2. నీదు ప్రేమ పూర్ణుడే,
నీ యనుజ్ఞ సల్పుచు,
నిష్కళంక జీవియై,
మాట నిల్పు వాతడే.

3. పాపి మార్గ మొప్పక,
ప్రేమ జూచి శత్రులన్,
సత్యమౌ నిరీక్షణన్
ద్రోవ బోవు వాతడే.

4. తన్ను నమ్మి యుండక,
క్రీస్తు నాను వాతడే:
దేవ! వాని గావుమా;
ఇమ్ము మెండు దీవెనల్.

James Merrick.

348 *Take my life, and let it be.* 7s.

1. నాథుడా! నీ సేవలో
నన్ను స్వీకరింపుమీ.
నాకు నున్న సర్వము
నీ వశంబు చేయుదము.

2. నాదు హస్త పాదముల్
నీకు నప్పగింతును,
వాని నీదు సేవలో
నుపయోగపర్చుము.

3. రాజ! నిన్నుతింపనై
నా స్వరంబు నిత్తును.
నీదు దివ్య వార్త నా
నోరు ప్రకటింప నీ.

4 నాదు వెండి బంగరుల్
నావి కావు నీవియే.
నాదు బుద్ధి శక్తులన్
వాడు నీదు సేవకే.

5. నా స్వచిత్త మింకను
నాది కాదు ప్రభువా!
నాదు చిత్త మెప్పుడు
నీకు రాజగద్దియా.

6. దేవ నాదు ప్రేమను
నీకు నప్పగింతును,
నిన్సదా సేవింపను
ప్రతిష్ఠించుకొందును.

Frances R. Havergal.

349 *Take my life and let it be.*

"నాదు నేను పాలుకొను-ఏ వేళను నీ-దాసుని నేలుమయ్యా."

రా—యదుకుల కాంభోజి. తా—ఆది.

తను విదిగో పుచ్చు-కొనుమీ దేవా ప్రభువా నీ-సేవకై ప్రతిష్ఠింపు
మీ=దినములు క్షణములు-దీసికొని యవి నీదు-నినుతిని ప్రవహింప
జే-యను శక్తి నీయుమీ ॥ తను విదిగో ॥

1. ఘనమైన నీ ప్రేమ-కారణంబున నీకై-పనిచేయు చేతు లివిగో=అన
యంబు నీ విషయ-మై సొగసుగా చురుకు-దనముతో నడచు-నిన
యపాదము లివిగో ॥ తను విదిగో ॥

2. స్వర మిదిగో కొనుమీ-సదగా నిను గూర్చి-నిరతమ్ము పాడని
మ్ము=మరియు నా నో రిదిగో-మహనీయమైన నీ-సందేశ వార్తతో-
పరిపూర్ణముగ నింపు ॥ తను విదిగో ॥

3. వెండి పసిడి యివిగో-కొంచమైనను నాకై-యుంచుకొనని కోరను=నిం
డైన నీ యిష్ట-నియమంబు చొప్పున-మొందుగా వాడ బుద్ధి-మతియుతా
జ్ఞానం బిదిగో ॥ తను విదిగో ॥

4. నా యిష్ట మిదిగో యిక-నీ యిష్టముగ చేయు-నా యిష్ట మిక నా
దగ=నా యిచ్ఛ యున్నట్టి-నా హృదయ మిదిగో నీ-కై యిష్టమగు
రాజ-కీయ సింహాసనముగా ॥ తను విదిగో ॥

5. ఉన్న నా ప్రేమ నీ-సన్నిధానమున నే-నెన్నగు ధార బోయన్=
నన్ను నీ వానిగ-నాకొరకు గొను మపుడు-చెన్నుగ నీ వశమై-స్థిర
ముగ నుండెద ॥ తను విదిగో ॥

Frances R. Havergal.

350 *I have a friend so patient, kind, forbearing.*

వాడుక: "వారు భాగ్యవంతులు గాదురు."

రా— తోడి. తా— ఆది.

నాకు స్నేహితుఁ డొకఁడు గలఁడు—ఆ మిత్రవరుఁడు—నా యెడ నోరిమిగలవాఁడు=నాకు దయను జూపువాఁడు—నను సహించుకొనెడు వాఁడు—నాకు గల స్నేహితులలో—నను మిగుల ప్రేమించువాఁడు ॥నాకు॥

1. నేను నీరసుండ నైతిని—పాపములతో—నిండియున్న వాఁడనైతిని=గాని యతని ప్రేమను, కృప—గాంచి వాని యనుభవించి—దాని మూలముగనె నిత్య—ధన్యుఁడనై పరగుచుందు ॥ నాకు ॥

2. ఆయన నా యాత్మ నాథుఁడు—నా ప్రాణహితుఁడు—అధికుఁడై యున్నట్టి సోదరుఁడు=ఆయన నామంబె గదా—యన్ని నామములను మించు—ఆయనే యేసు క్రీస్తు—ఆ పేరె ప్రతికగము ॥ నాకు ॥

3. ఎవరి జూపు ప్రేమకన్నను—నా మిత్ర ప్రభువు—ధన్యమైన ప్రేమ జూపును=ఎల్ల ధనముకన్నను—ఈ ప్రపంచ ఘనము కన్న—ఎల్లని ప్రభువునను, వి—శ్రాంతి నొంద శ్రేష్ఠ మౌను ॥ నాకు ॥

4. చరిత ధరలమైన యాత్మను—ఈ కష్ట లోక—కరుణ బెట్టి యీనకు నొనియేసు=నిరసి ముందు నిత్య నాకు—నోరలకుండ నన్ను గాచి—మరణమైన నరకమైన—దరికి రాకుండ జేసె ॥ నాకు ॥

5. క్రూరుడైన పాత శత్రువున్—సంపూర్ణముగ—కూల జేసె క్రీస్తు నయముతోన్=ఘనవంతుడైన విభుని—దివ్యకార్యములను బట్టి—గాగవించి పంతముగ—గానము చేతుము మనసా ॥ నాకు ॥

6\. యేసు నా విముక్తి దెచ్చెను—ఇక ధర్మశాస్త్రి—మేమి చేయ జాలు
ను నన్ను?=దోసముల కన్న ప్రభుని—దొడ్డ రక్తమే బలంబు—యేసు పుణ్య
మే నా—యెల్ల నేరములను గప్పు ॥ నాకు ॥

7\. ఈ నిజ వృత్తాంత మెల్లను—నే జెప్పుకొందు—నెపుడు హల్లెలూయ
లతోను=పైని పరిశుద్ధ వంతు—లైన వారి తోడ గూడి—గానముతో ప్ర
భు నుతింతు—గద్దె యెదుట నిలువబడుచు ॥ నాకు ॥

Carl O. Rosenius.

351 *Let me be Thine forever.* 7. 6. D.

1\. కృపాలుడా నా దేవ,
నీ వాడనే సదా;
నం బాయనీకు నీదు
వాక్యంబు సన్నిధిన్.
దోష విశ్వాస హీన
తల్ బాపి ప్రోవుము;
నే గూడి భక్తపాళి
సదా నిం బాడుదు.

2\. దివ్యంపు జీవరాయి!
యేసూ నా ప్రాణమా;
నా కాత్మ నిచ్చినావు
నీకే యర్పింతును.
నీ రక్త వేదనలన్
నన్గొంటి ప్రేమచే:
నన్బట్టి తెచ్చినావు
నా కిమ్ము రతుగా.

3\. నా యాత్మ మళ్ళ జేసి
శాంతంబు నిచ్చెదు,
శుద్ధాత్మ నీదు కృప
నం బాయనీకుము.
నే నమ్మియున్న వాని
సాక్ష్యంబు నీయగా,
నీ నిత్య దీవ.నిమ్మ
నీ వాని జేయుము.

Composite.

THE HEAVENLY SPIRIT.

పరలోక వాంఛ.

352 *A pilgrim and a stranger.* 7. 6. D.

1. నే యాత్రికుండ నిందు
నా యాత్ర సల్పుదున్;
నే బోవు దేశ మిల్లు
హా! చాల దూరము;
ప్రయాస బాధ లూడు
విశేష మిచ్చెరా,
విశ్రాంతి నాకు నిచ్చు
నా దేవు డచ్చెరా.

2. నా కర్తయే తలంపు;
అం దుండ గోరుదున్,
నీ భాగ్యమందు జేర
నీ నాకుఁ బిల్వుము.
తొలంచు నా ప్రయాసల్
నా యాత్ర దీర్పుము;
ఏకాంత వాస మాపి
నన్నింటఁ జేర్చుము.

3. నీ నల్ల చేసి గొన్న
భక్తాళి గూడి నేన్
సదా విశ్రాంతి నొంది
సుఖాన నుందును.
నా యాత్ర బాధ మర్తున్,
పోరాట ముండదు.
భూ చింత నెన్న నుండదు
నింకాను హర్షమే.

Paul Gerhardt.

353 *A pilgrim and a stranger.*

రాగము మహిమ మహిమ మహిమ యనునను.

రా — ఆనంద భైరవి. తా — ఆది.

నేను యాత్రపరుడ నిచటను—నాకు లేదు—నిత్యమైన తావు వసుధ
ను= నేను పోవు దేశ మింక—నెందు దూరమందు గలదు—నా నివేశ మిం
క దవ్వు—నా నేత్రి—మునకు—గానంగ—నానదు ॥ నేను ॥

1. ఇచట నాకు బాధ లుండును—తరుచుగాను నిదురలేక యలసి యుండును—అచట నాదు దేవు డొసగు—నవల నిత్యశాంతి నాకు—నుచితముగను ముక్తి గల్గు—నందు ప్రభుండు నా—యండను—మెండుగ ॥ నేను ॥

2. అందె యుండ నేను గోరుద—నాదు తలంపు—లచటనే చరించు చుండును—సుందరుండ! ప్రభుండ! నీదు—నేరమింపనైన నన్ను—నంది కేగ కిల్వ గమ్యం—పొందునట్టి—నందు నా—నంది మే—నోరంగ ॥ నేను ॥

3. నాదు కష్టమంత పోవు—[illegible]—నాదు [illegible] మొదలగు = నీదు ముడిల[1] నియ్యుక్త మయ్యె—నేను నీదయందె నిల్వ—నీదు కృపను నన్ను దీర్చి—మోద సమాధాన—శ్రీ ధారా—నంగ గాచు ॥ నేను ॥

4. [illegible] జేరి యుగయుగాంతాలు—నే వసింతు—నన్నెరిగెను నాకే స్నేహితో = సుచిరమౌ విశ్రాంతియందు—స్తోత్రము నీవు నొసగు—సుఖ యమందు గూడి నేను—సుంత [illegible]—[illegible]—[illegible]

॥ నేను ॥

5. నేను మరసు యాత్ర బాధలన్—ఇకను నాకు—మారిపోవు యాత్ర యుద్ధముల్ = నేను పడును భూమి చార—నిరహమంత వెనుక, [illegible]—పోని నిత్యసంతసంబు—ముందు నే—[illegible]—సంగయ—మొందెను ॥ నేను ॥

Paul Gerhardt.

354 *Heavenward still our pathway tends.* 7.8.7.7.

1. మింటికి నేగు చుండును,
మా పథంబు[2] నతనితోడ,
బాధ లన్ని దాటుచు,

మోక్ష మందు మమ్ము జేర్చు:
పృథ్వి[3] యాత్ర స్థానమే,
మా గృహంబు నింగియే.

---

[1]అక్ష. [2]మార్గము. [3]భూమి.

2. మింటి కాంత్మ! యెరూష్లేమా,
నిన్ను దైవమే సృజించె;
నీవు కోరు వానిని
లోక మిత్యుగ చేర దీయు;
వెక్కు నొందు బుద్ధియే
[illegible]

3. మింటి దైవ పల్లున,
దేవ వాక్య మెప్ప నన్ను:
నేను కోరు మింటిని
వాక్యమంది జూచుచుంద;
కల్లు వాక్య మొక్కనన్,
మార్గ మొక్క నాకమున్.

4. మింటి కాంత్మ యేగను,
నమ్మి నే ముఖోప జూచి;
దాటి నింగి నేగుచుండు.
వాని హీన తేజమున్
మోక్ష కాంతి మించును.

5. మింటి నా స్పృహాంబునన్
చేర నన్ను జావు నద్దు;
నేవు డిచ్చు దీవెనల్,
మెఖ మేను వెల్గుచుండ;
క్రీస్తు లోక జూచెను,
అంది బోవ శ్రీసహో.

6. మింటి కేగ మన్నను
నేను గాచుకొంది నెపు;
నాది వాక్య నింపను,
మింటి సంతసంబునొంద;
చేసు నాకు మోక్షమున్
నే వలంగు నెప్పుడు.

Benjamin Schmolck

355 *Heavenward still our pathway tends.*

[illegible]

రా—నాదీ. తా—ఆది.

మా పథము మింటి కేగును—ఆపదలు దాటి—కాపురాలలో బోవు న
[illegible]—ఆ ఘనంబు [illegible] నొందవచ్చును సాగు—నీ పాదము
మా యాత్ర [illegible] ము—మా పవిత్ర పరంధామయే ॥ మా పథంబు ॥

ప్రయాణము. పవిత్రులు. మార్గము.

1. నీవు మింటికి కన్న మాత్మ! నిన్ను—దైవము సృజించె—జీవకోటి యం
దు నుంటివి = నీవు కోరువాని బొందలేవు లోకమందు నెప్పుడు—దేవు
డిచ్చు వెలుగు కలుగు—భాగ్యమే¹ యా నావు నసును ॥ మా పక్షంబు ॥

2. నేను మింట జేరులాగున—నా నెప్పుడు పిల్చు—మానకుండ వాక్యమం
దున = దానిలోన జూచుచుందు—నేను కోరు నింటి జాడ—గాన పిలుపు
నాత్మ విని—బూని త్రోవ నింగి కేగు ॥ మా పక్షంబు ॥

3. చేరు నాదు నాత్మ మింట నే—కాంక్షతోని దినిని—దారి జూచు నమ్మ
కంబుతో = గోరి యాత్మ సూర్య చంద్ర—తారలన్ని² దాటిపోవు—సూరి
యుండు మింటి వెలుగు—భూమిలోన మొక్కచుండ ॥ మా పక్షంబు ॥

4. నేను నాదు హృదయము చేరగ—మేలు చింత—జానగా³ నష్టించు
మృత్యువే = నేను సుఖములను తెల్ప—గా నోకంగ దీనులను—మానగా⁴
నీ యేసు త్రోవ—లోన పోదు మోక్షమున ॥ మా పక్షంబు ॥

5. పరమ ప్రకాశ తోవ్ర మనసు—చిరకాలంబు నేన—మానకుండు నా ప
క్షంబును = పరమ సంతోషంబుతో—నిరము నిండు నాదు నాత్మ—పరగ
నా తలంపు లెప్పుడు—దొరకునట్లు మోక్షమున ॥ మా పక్షంబు ॥

Benjamin Schmolk

356 *Let me go, let me go.*

1. వెళ్లనిందు, వెళ్లనిందు,
నన్ను యేసు జాడనిందు,
యేసు నేను గౌగిలింప
నిత్య మాయనన్ స్తుతింప
న్నట!

2. రమ్యకాంతి! రమ్యకాంతి!
మబ్బు లేల్ని సూర్య కాంతి!
భక్తులైన వారి చేర
నీ ముఖంబు నేను గాంచ
చూచు భాగ్య మెప్పుడో!

¹మనసు. ²నక్షత్రములు. ³శరీరము. ⁴దక్క—.

8. ఎంత యింపు! ఎంత యింపు!
మాతపాట లెంత సొంపు!
లెక్క లున్న పక్షులందు
నేడె నేను నీ గానమందు
ఆహా! చేరియుందును.

4. ఏమి కాంతు! నేమి కందు!
శౌరి చూపు సాగరమందు
హా! సుఖసంపత్తులంబు
నందు నుండు సంభ్రమంబు
నెవ్వ డెంచ గల్గును?

5. పొంగడైసు! పొంగడైసు!
ఎంత యింపు నీ సొగసు
జీవవృక్ష ఛాయయందు
స్వస్థశీతి నుండు, నందు;
నాకే, నన్ను చేర్చుకో.

Gustav Knak.

357 *Wo findet die Seele* P. M.

1. నా యాత్మకు నెమ్మది నొసగె
   కర్తెడ?
దాని నేర చేరు నిత్యాశగా
ఈ లోకము క్షేమము నా కి
   చ్చునా?
పాపంబు నా చేరని చోటు లేదా?
॥ లేదు లేదు ఇందు లేదే!
నా యాత్మకు నెమ్మది కై వె
   లునే. ॥

2. స్వర్గ మెంతయో మనోహ
   రము,
కీర్తించియు నేయుచు లోక
   మును
పైమందు, బంగారు యెరుష
   లేమా!
నా యాత్మకు నెమ్మది నిచ్చె
   దవా?
॥ కాదు కాదు కాదనియే,
నా యాత్మకు నెమ్మది స్వర్గ
   ము. ॥

8. శ్రీ యేసు విశ్రాంతి నా కీ
   డము,
మృత్యు బాధ చింతవు లే ముం
   దవు,
మనోహరవీణ నాదంబులును
నా యాత్మకు నిచ్చు నుల్లాస
   మును
॥ సౌఖ్య సౌఖ్య ముందునందు
నే వెళ్ళును యేసుని సొమ్ము
   నకే. ॥

Unknown.

358 *World not to be compared to Christ.*

లోకము క్రీస్తుకు సాటి గాదు.

రా—మాయవా. తా—ఆది.

లోకపు వారెల్ల—లోకువ జూచి—లోకము నీ కేమి [illegible] ప్రాపించును
ని క్రీస్తు—పతితపావన మూర్తి—నీ కోసమై ముక్తి—నిలయము[1] [illegible]
॥ లోకపు వారెల్ల ॥

1. దరి లేని మరి [illegible] సంసారము[2]—దాటించు వారెవ్వరు—
భీకరమైన—నరకాగ్ని బెట్టు [illegible] కోపాగ్ని—మరలించు వా
రెవ్వరు—[illegible] బుద్ధి—స్థిరపరచి పరమార్గ—మెరిగించి చిర ముక్తి—గూర్చు
వెలుగు వారెవ్వరు—[illegible] లోకమున [illegible] నీ—కోర్కె [illegible]
మిచ్చు—కరుణార్ద్రియగు క్రీస్తు—నాథుడే యుండెను ॥లోకపు వారెల్ల॥

2. మాటిమాటికి పాప—మార్గమున [illegible] ద్రొబ్బు వారెవ్వరు—
దైవాజ్ఞని—దాటించి మరి వాని—కెటించి [illegible] హాసము నిచ్చు
వారెవ్వరు—మృత్యువు ముల్లు—విరిచి సుఖ మార్గ—[illegible]
కోర్కె—చాటించు వారెవ్వరు—యొరుపతేము [illegible]
మేము నిచ్చిన—మేటి క్రీస్తుని నామా—మృతము నీ [illegible] ॥లోకపు
వారెల్ల॥

3. హృదయ సంతాప [illegible]—ఘనతరంబముగ చింత—త్యాగించు వారెవ్వ
రు—దివ్య[illegible] నిచ్చి—పరలమున[illegible] మోక్ష—పద మిదిగో [illegible]—పాపమున
వారెవ్వరు—[illegible] నిచ్చు—[illegible] చేయగలము—మృతి [illegible]

1 ఇల్లు. 2 వారధు. 3 దాట శక్యముగాని. 4 సముద్రము. 5 [illegible] 6 [illegible]

దెల్పి-ముద మిచ్చు వారెవ్వరు-ఇంకొక నాథు=సదయుఁడై క్రీస్తుఁడు-
ననుదెంచి నీను ముక్తి-సదనస్థునిగ[1] జేయు-శాస్త్రోక్త మిట్లుండ ॥లో
కపు వార్తల॥

Ch. Purushottam.

359 *The Cross of Christ our Glory.*

రా—ఆసావేరి. తా—ఝంపె.

సిలువ [illegible] గాక-[illegible] నాకేల-[illegible] తలఁతున్=
[illegible] మహిమ [illegible]-[illegible] సిలువ-సదయుఁ డున్నట్టి వే-
[illegible] ముఖ్యము [illegible] ॥ సిలువె ॥

1. [illegible] నా [illegible]-[illegible] [illegible] [illegible]-గాక మది యందు [illegible]=
[illegible] [illegible]-[illegible] స్తువు[illegible]-ప్రభుని [illegible]-[illegible]
[illegible] ॥ సిలువె ॥

2. నాథు [illegible]-పాదములవల్ల [illegible]-[illegible] [illegible] గలసి=
పార[10] ప్రవహించుచు-న్న [illegible] మెప్పు [illegible]-దారి[11] లేదా ముళ్ళ-
[illegible] ॥ సిలువె ॥

3. నాని [illegible]-[illegible] సిలువ-[illegible] నిన్ను[12] [illegible]=
[illegible] నీ లోక-మంతటికి [illegible]-నాకు నీకు లోక-మంత [illegible]
[illegible] ॥ సిలువె ॥

Dawson.

[1] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [10] [illegible] [11] [illegible] [12] [illegible]

BENEVOLENCE: HARVEST.

ధార్మికము: కోత పండుగ.

360 *We give Thee but Thine own.* S. M.

1. మే మిచ్చు కానుకల్
నీవే మా కిచ్చితి
మా శక్తి యంతా, ప్రభువా;
నీ దానమే కదా.

2. నీ వుచితంబుగా
మా కిచ్చువాడవు;
అన్యుల కుచితంబుగా
మే మిచ్చుచుందుము.

3. సర్వత్ర దీనులు
అన్నంబు నొందిరు;
కన్నీళ్ళు గార్చు ప్రజలు
అనేకు లుందురు.

4. ఈలాటివారికి
సహాయ మిచ్చుట
నూతిలు చేయు సేవకు
సమాన మవును.

5. పోషించి దీనులన్,
రక్షించి పాపులన్,
ఆదరించి సంరక్షించుట,
శ్రీ యేసు కార్యమే.

6. నా దీనవారికి
నీ విచ్చు దానము
నా కిచ్చు నను వాక్యము
శ్రీ యేసు చెప్పెను.

Wm. W. How.

361 *O Lord of heaven and earth and sea.* 8.8.8.4.

1. భూ మ్యాకాశాబ్ధుల కర్తా,
నీకే ఘనంబు స్తోత్రముల్!
మా ప్రేమ జూప కాలము,
సుదాయకా!

2. సూర్యుని కాంతి, వాయువున్,
నీ ప్రేమ జూపు పండ్లు, పూల్,
నీ వుంచిన పంట చోట్లను
సుదాయకా.

3. సుకాల శాంత, గేహముల్,
ఈ భూమి యిచ్చు దానముల్,
మే మొంది నిన్ స్తుతింతుము,
సుదాయకా!

4. ఈ పాపలోకమునకున్
నీ పుత్రు నిచ్చినావుగా
మా కిచ్చి తీవు వానితో
సమస్తము.

5. జీవంబు ప్రేమ శక్తియు
కల్గించు వాత్మ నిచ్చితి;
సప్త గుణ కృపల్ మాకై
గూర్పించితి.

6. పాపాత్ముల విమోచన,
కృపా నిరీక్షణాలకై,
తండ్రీ, నీ కే మర్పింతుము
సుదాయకా!

7. మా కర్పు మాకు నష్టమే;
నీకై యొసర్పు వ్యయమే
మా నిత్య యాస్తి, రక్షకా!
సుదాయకా!

8. నీకై వ్యయంబు జేసిన
ధనంబు వేయి రెట్లుగా
మా కబ్బు; గాన నిష్టము,
సుదాయకా!

9. మా జీవమున్ వరంబులన్
సుదాన శక్తి నిచ్చితి;
సదా నీతో వసింప నీ,
సుదాయకా!

Christopher Wordsworth

362 *O Lord of heaven and earth and sea.*

రాయ: బిరుదెల్ల వృథగార్.

రా—అసావేరి. తా—జంపె.

స్తుతియు మహిమయు నీకె—తిలికిన్ దివికిన్ నీటి—వితతికిన్ కర్త
వై—వెలయు మా దేవా! ప్రతి వస్తువును మాకు—బహుమతిగా నిచ్చు—
హితుడా! మా ప్రేమ నీ—కెట్లు చూపుదుము? ॥ స్తుతియు ॥

1. పసిడి వర్ణపు యెండ–భాగ్య ధారలవాన–విసరు మంచి గాలి–విరి
యయు పుష్పములు=రసమెల్ల–పండ్లు నీ–రమ్య ప్రేమను చాటున్–
ప్రసరించు కోతలో–పల నుండు నీవు ॥ స్తుతియు ॥

2. నెమ్మదిగల యిండ్లు–నిజసౌఖ్య కాలములు–ఇమ్మహి ఫలియించు–
నైశ్వర్యాదికముల్=ఇమ్ముగ గలిగిన–హృదయులమై వందనమ్ములు
బూనపడియున్నాము నీకు ॥ స్తుతియు ॥

3. దుఃఖంబు లాదరించి–దౌర్భాగ్య స్థితి నున్న–నరజాతికి నీ పుత్రున్–
ధర్మంబు జేసి=నరులకీ ధర్మమున–శోకతి దీర్చను సర్వ–వరము లమ
ర్చిన–పరమోపకారీ! ॥ స్తుతియు ॥

4. జీవంబు ప్రేమను–జీవను గల్గించెను–పావనాత్మను మాకై–పంపి
తివి=దీవన లేదు కొ–ల్లావరింపను మమ్ము–నీ విమలాత్మ వా–నిని గు
మ్మరించు ॥ స్తుతియు ॥

5. నరులకు విమోచ–నము గల్గె; పాపంబుల్–పరిహార మాయె; కృ–
పాపావనములు=దొరకె; మోక్షాంశంబు–స్థిరమాయె; మేము నీ–కొర
కేమి తేగలము?–పరిపూర్ణ రక్షకా! ॥ స్తుతియు ॥

6. మాకై వాడుకొనెడి–రూకల్ స్వర్గంబుగను–నీకై యుప్పగ నిచ్చు–
నిఖిల వస్తువులు=ప్రేకరంబగు నిత్య–శ్రేష్ఠ నిధియై నై–లోకంబుసం
దుండు–లోపంబు లేక ॥ స్తుతియు ॥

7. జీవంబు, వస్తువులు,–శ్రేయస్సు, దాన స్వ–భావంబు, శక్తియు,–
భాగ్యంబులు=నీవలననే లభించె–మా కొసగుము ప్ర–నీ వాసమే మా
కు–నిత్యానందంబు ॥ స్తుతియు ॥

Christopher Wordsworth.

363 Christian Giving.

క్రైస్తవ దాతృత్వము.

రా—సౌరాష్ట్రి. తా—ఆది.

సంతోషముతో నిచ్చెడి వారి—నెంతో దేవుడు ప్రేమించున్=వింతగ వలసిన[1] దంతయు నొసగను—వినయ మనసుగల—విశ్వాసులకును ॥ సంతోషముతో ॥

1. ఆత్మాసక్తితో నధిక ప్రేమతో—నంధకార[2] జనులందరకు=సత్య సువార్తను చాటించుటకై—సతతము దిక్కౌను సద్భక్తులకు ॥ సంతోషముతో ॥

2 ఆదిమ[3] వాక్యము వేరు వేరు గ్రామముల నుండెడి బాలురకు=సాదులుగా సతతము నేర్పెడి—సజ్జన క్రైస్తవోపాధ్యాయులకు ॥ సంతోషముతో ॥

3. దిక్కెవ్వరు లేకుండెడి దీనుల—తిక్కవలన్నిటి నిచ్చుటకై=నిక్కపు[4] రక్షణ నీ ధరలో నలు—ప్రక్కలలో ప్రకటించుట కొరకై ॥ సంతోషముతో ॥

4. ఇయ్యండి మీ కియ్యబడునని—ఇయ్యంగల ప్రభు యేసనెను=ఇయ్యెడ మరువక యిది మది నిడికొని—యిచ్చ్యాదరెను మన యీవుల నికను ॥ సంతోషముతో ॥

5. భక్తి గలిగి ప్రభు పని కిచ్చుట బహు—యుక్తమటంచు మనోగతితో=శక్తి కొలది మన భుక్తినుండి యా—సక్తితో నిరత మొసంగవలెన్ ॥ సంతోషముతో ॥

M. Raghaviah.

---

[1] కావలసిన. [2] చీకటిలోనున్న. [3] మొదటి. [4] నిజమైన.

364 *Sing to the Lord of Harvest.* 7. 6. D.

1. పాడుండి స్తోత్రగీతి
మీ పంట కర్తకు,
ఎత్తుండి హాల్లెలూయా
ఆనందమౌ హృదిన్:
ప్రభుండు నడ్పుచుండు
మీ పంట కాలముల్,
పాడుండి ప్రేమతోడ
మీ పంట కర్తకు.

2. ప్రభుండు మేఘ మిచ్చు
నెడారి పండును,
ఉప్పొంగు కొండలన్ని,
కీర్తించు లోయలు:
ప్రభుండు పూర్తితోడ
సర్వంబు నింపును,
సమృద్ధి కాంతు లిచ్చి
దీవించు నేటిని.[1]

3. మీ కర్త బల్లయొద్ద
మీ పంట మోపులన్,
రక్షింప బడ్డ యాత్మ
నియ్యుండి కానుకల్:
చేయుండి మీ మనంబు
లా పాద సన్నిధిన్;
ప్రాణంబు బెట్టె మీకై,
పూరింపు డాయనన్.

4. తా బాగుగా సృజించి,
మ మేళ్లు తండ్రికి;
స్వరక్త మిచ్చి ప్రోచు
శ్రీ యేసు స్వామికి;
దివ్యంపు మంచు బోసి,
ప్రకాశ మిచ్చెడు
శుద్ధాత్మ కుండు గాక
నిత్యంబు స్తోత్రము.

J S B. Monsell

365 *Sing to the Lord of Harvest.*

రాయ: గీతములు పాడుడి.

రా—మారువా. తా—మిశ్రచాపు.

పాడుడీ గీతముల్—పంటల నాథున్—నేడు నుతియింపుడీ—పాడుడీ

[1]సంవత్సరమును.

మీ కర్తను గొని-యాడుడీ మీ స్వరము లెత్తి వేడు కలరగ హల్లెలూ-
యల-గోడ స్తోత్రము సేయుచుండుడి ॥ పాడుడీ ॥

1. దేవుడే నదన్నను-దీవెన లొసగి-పోవుకాలంబులన్=గావలయు ఫ
లంబు లిచ్చి-గ్రోవలో దాద్రిప్పుచుండును-గావునన్ మీ పంట కర్తను-
భావ శుద్ధిని బాడుచుండుడి ॥ పాడుడీ ॥

2. ఆయనే పల్కగా-నాకాశములో-వేయు మేఘంబులు=శ్రేయ మొ
ప్ప నెడారి నందును లోయ లన్నియు బాడుచుండును-హాయిగా పర
లోని కొండలు-వేయుచుండును గంతు లెప్పుడు ॥ పాడుడీ ॥

3. ఇంపుగా సర్వము-నిలలో దండ్రి-నింపుచు నుండును=బంపు నా
యన వత్సరములో-సొంపుగా దన దీవనలను-బెంపుగా సమృద్ధి కాం
తుల-దెంపు లేక యొసంగు చుండును ॥ పాడుడీ ॥

4. దానముల నిచ్చెడు-దాతకు మీరు-కానుకల నియ్యుడి=తాను రక్త
ము నిచ్చి ప్రోచిన-మానవుల యాత్మలను దెచ్చి-పూనుకొని మీ పంట
మోపులు-మానుగా నర్పింపు డిచట ॥ పాడుడీ ॥

5. మీర లర్పింపుడీ-మీ మనముల-గోరి ప్రభు సన్నిధిన్=చారు క్రీస్తుని
పాదముల కడ-జేర నియ్యుడి వాని నిరతము-భూరి ప్రేమను దనదు
ప్రాణము-ధార బోసిన వాని గొల్వుడీ ॥ పాడుడీ ॥

6. మేము కడు బాగుగా-నీ మహి నుండ-ప్రేమ నిడు తండ్రికి=బామ
రుల రక్షింప రక్తము-భూమి కొసగిన యేసు స్వామికి-క్షేమ మిచ్చెడు
నిర్మ లాత్మకు-నేమమున స్తోత్రంబు గల్గును ॥ పాడుడీ ॥

J. S. B Monsell.

---

366 *Lord of the Harvest! once again.* L. M. 6 lines.

1. ఓ కోత కర్త! వెండియున్ నీ దాసు లొంద మోదము
నీ రేటి పంటకై నుతుల్ ఫలించె పంట లెస్సగా

గల్గించు శుభ యోచనల్
ఈ విత్తు, కోత కాలముల్.

2. శరదృతువున్ నాటిన
ధాన్యంబు లేచు పచ్చగా
రారాజు శక్తి చేత సం
కురించు ధాత్రి నుండి వే;
నీ యందు నిద్రపోవువా
రి కాను కాంతి దేహముల్.

3. ఈ కోత కార్యమందు నీ
సువాక్య బోధ నందుము;
దూతాళి వచ్చి గురుగుల్
దహించి, నీతిమంతులన్
ప్రయాసలన్ని మాన్పి, వా
రి తండ్రి యింట జేర్చును.

4. ప్రభుండ, నీదు నేర్పుచే
దినాన్న మొంద వేడ నీ
శరీర భుక్తియే కాక,
మా కిమ్మాత్మభోగ మాత్మను;
జీవంపు రొట్టె! నీవె యీ
మా భుక్తి, ప్రాపు, నెప్పుడున్.

Joseph Anstice.

367 *Lord of the Harvest! once again.*

వరుస: యేసు నాథ కథ సుధారస మిదిగో పానము సేయరే

రా— బిళహరి. తా— త్రిపుట.

కోత యజమానుడ, స్తోత్రము—కూర్మితో నొసరింతుము—ప్రీతి మీ
రగ మా పొలములు—పెరిగి పండెను గావున ॥ కోత ॥

1. నీదు సేవకులైన వారలు—నిందు మోదము నొందుచు—నీ దయను
బొక రోటి గ్రాసము—నీ దినంబున గాంతురు ॥ కోత ॥

2. విత్తు కాలము కోతకాలము—విమలమైన తలంపులు—చిత్తమున బుట్టిం
చి మా కతి—క్షేమ మొసగితి రక్షకా ॥ కోత ॥

3. వేసవిని భువి మేము నాటిన—విత్తనంబది రమ్యమై—భాసురంబగు ప
చ్చ మొక్కయి—బయలుపడె నిది చిత్రము ॥ కోత ॥

4. జల సమాధిని వెడలి చక్కగ—బలముతో నీ గింజలు=బలుడు దేవు
ని శక్తి చేతను—బాగుగను ఫలియించెను ॥ కోత ॥

5. ఆ ప్రకారమె నీదు నామము—నందు కాలము చేసిన=యా ప్రజల
దేహములు మహిమను—నంద జేయుము రక్షకా ॥ కోత ॥

6. కోరి కార్యములన్ని గూడను—కూర్మిచే నీ బిడ్డలు=నీతులను నేర్చు
కొన జేయుము—ప్రీతిగల మా రక్షకా ॥ కోత ॥

7. దూతలంత్య దినంబునందున—కోత కోయుదు రంతటన్=ఆ తరుణ
మున గురుగు లన్నియు—నగ్నిలో బడవైతురు ॥ కోత ॥

8. లోకమందలి గాలి వానల—లోన మేమిక నుండక=నాకమందున
తండ్రి కొట్లను—నేకముగ జేరగలము ॥ కోత ॥

9. నీవు నేర్పిన యట్లె మేమిల—నిన్ను ప్రతిదినము మము=జీవనోపాధియ
గు భుక్తిని—దేవ, వేడగ జేయుమా ॥ కోత ॥

10. మేనినే పోషింపు నన్న—పానములనే వేడక=జానుగను నాత్మలకు
నా భోజనము వేడను నీయుము ॥ కోత ॥

11. వసుధ నిను ప్రార్థించు జన జీ—వంపు కొట్టువు నీవెగా=అసువు నా
దరణంబు భుక్తిని—యగుము మా కిల నెప్పుడున్ ॥ కోత ॥

Joseph Anstice.

368 *What our Father does is well.*

1. నీ చేయు నవ్వి యెల్లను
నా మేలుకె ప్రభుండ,
నీ చిత్త మెట్లు ఉన్నను
నే నొప్పు కొనగల్గుండ.

ఇష్టంబులన్,
నా దేవ, నన్
కాపాడి సాయ మిచ్చు,
నే నిన్నె యేల నిత్తు.

2. నీ చేయూ నన్ను రొల్లను
నా మేలుకే, ప్రభుండ,
నీ క్రోడలంచు ప్రీతిగా
నడ్పింతు తొల్గకుండ.
నీ ప్రేమ నన్
నౌదార్యగన్
నా కీడు లెల్ల బాపు
రక్షింప జేయు నాపు.

3. నీ చేయూ నన్ను రొల్లను
నా మేలుకే, ప్రభుండ.
నన్ స్వస్థపర్చు వాడవు
కాబట్టి భీతి నొంద.
నీ వెంచు నా
మందిమ్మగయూ,
నే నిన్ను నమ్ముచుండు.
నీ వేళ గాచియుండు.

4. నీ చేయూ నన్ను రొల్లను
నా మేలుకే, ప్రభుండ.
నా జీవకాంతి వాడవు,
ఏ హాని యంటకుండ
సౌఖ్యంబులో
దుఃఖంబులో
నన్నాదరింప రమ్ము,
వారించు సంకటమ్ము.

5. నీ చేయూ నన్ను రొల్లను
నా మేలుకే, ప్రభుండ,
నీ గిన్నె చేదుదైనను
నే బోను ద్రాగకుండ.
అట్లాయెనా
అంతాన నా
డెందంబు సంతసించు,
ఆయాస మంతరించు.

6. నీ చేయూ నన్ను రొల్లను
నా మేలుకే, ప్రభుండ.
ఇక్కట్లు చావు కూడను
నాపై బడంగ నుండ
ఆ వేళను
నా యాత్మను
నీ చెంత జేర నెత్తు,
నే నిన్నె రోలనిత్తు.

Benjamin Schmolk.

---

369 ***To Thee, O Lord, our hearts we raise.*** **8. 7. D.**

1. ఓ దేవ, స్తోత్ర గీతముల్
నీకే దొలనరు హేము!
స్తోత్రంపు గాక్ర దెత్తుము
హృన్తాన గంఠయెత్తి.

బంగారు బట్ట నొప్పు చేల్,
హర్షించు గొండలెల్ల;
లోవల్ ధాన్యాలచే నిండి
నుతించుచున్నవి నిన్.

2. ఈ పండుగ దినంబున
నీ ప్రేమ నెన్నుకొంచు
నీ దీవెన తోల్పంటను
నీ బల్లపై నుంతుము.
మర్త్యాళి యాత్మ లొందును
నీ యీవులచే దృప్తి;
దినాహారం బిచ్చు దేవ,
జీవాహారమ్ము నిమ్ము.

3. దిన ప్రయాస సైతుము,
కష్టంబు భీకరంబౌ;
దినాంతమందు విశ్రాంతి
వే దయ్యు వారి కాను.
దూతాళి కోత గోయగన్
బంగారు పనలమై
మే మొప్పి యేసు కొట్లను
జేరంగ జేయుము సదా.

4. భక్తాళి నిత్య ముండెడు
తా వెంతో ధన్యంబుగా!
బంగారుచే లొప్పు నందు,
బంగారపు చేయందు;
పైవారి పాటలో నేడు
మా గానంబుల్ గలియు;
అనంత మా కోత పాట
ధన్యంబు మమ్మాటికిన్.

Wm. C. Dix.

370 *To Thee, O Lord, our hearts we raise.*

దాయ: పరమరక్షక యేసు ప్రభువా నే నీ పాల.

రా—అసావేరి. తా—త్రిపుట.

ప్రభువా, మా హృదయములు—పైకెత్తి నీవైపు—ప్రణుతుల్ సల్పుదు మెంతయు ॥ పథ వెలుంగ\ పొలము లన్నియు—పసిడి బట్టలు దాల్చి యున్నవి—శుభము శుభమని కొండ లన్నియు—సొంపు మీరగ మ్రోగుచున్నవి ॥ ప్రభువా ॥

1. పల్లంపు భూములు—పంట మెండుగ బండి—పాట ల్పాడుచు నున్నవి= ఎల్లరము కడు నుల్లసముగల—యుల్లములతో కంఠమెత్తుచు—బెల్లుగను స్తోత్రంబు లనియెడు—ప్రేమగల కాన్కలను దెత్తుము ॥ ప్రభువా ॥

2. నే డీ పండుగనాడు—నీ ప్రేమగల చేతి—నిండును గణియింతుము= పాడుచును నుంచెదము ప్రథమ—ఫలములను నీ బల్లమీదను—వేడుకను వానిని గ్రహింపుము—ప్రేమగల మా పరమ జనకా ॥ ప్రభువా ॥

3. మనుజాత్మలకు నీడు—మహితంబుగా వరముల్—మరి మరి యిడుదు వీవు=ఘనముగల నీ పరమ వరముల—మనుపుచుందువు మానవాళిని—దిన దినాహారంబు పెట్టెడు—ఘనుడ, మా కిడు నిత్యభుక్తిని ॥ ప్రభువా ॥

4. ఇల గష్టములు వచ్చు—బలుకీతులను, గాని—తొలగు, నెమ్మది కలుగును=ఇలను మాతల కోత ముగియగ—నిలచి మేము పరాన క్రీస్తుని—యలరు బంగరు పనలమై నై—వేలయెదుము గా—దెలను పతతము ॥ ప్రభువా ॥

5. పరలోక మది యెంతో—వరరాజ్య మందుండు—భక్తు లెంతయు ధన్యులు=కరము విరివియు—గాంచ సొంపును—గరిమ గలిగిన ఫలము లుండును—నిరతమును బ్రవహించు కనకపు—టేరు నందును బరము నందున ॥ ప్రభువా ॥

6. పరలోక సైన్యంపు—పాటలతో మాదు—పాటలు నేడు కలియును= చిరము నిలుచును—చివర లేకయు—హర్షమునందున బాడబడియెడి—యరుదు కోతపాట యది మా—మ్మరు శుభంబగు—దరతరాలను ॥ ప్రభువా ॥

Wm. C. Dix.

THE FAMILY.

కుటుంబము.

371 Lord, who at Cana's wedding feast. C. M. D.

వివాహము.

1. కానాను పెండ్లి విందునన్
యాతిథివై దేవా,
నీ వైతి కాతిథి కన్నన్
ప్రీతి, నీ వుం డిటన్:
శుద్ధంబుగా కల్పించితి
వివాహ బంధమున్;
నీ శుద్ధ సంఘ ప్రేమగా
చాటించినాడవు.

2. నర సుఖపక్ష మిదే;
జీవంపు దారమే;
ఎవ్వారు త్రెంపలేరుగా
దంపతులన్ గట్టున్;
నీ యాశీర్వాద మొందినన్
చెడంగ నేరదు;
చింత పీడన్ దినములన్
రెట్టించు మోదమున్.

3. నీ ప్రోల మోకరించు వా
రిని దీవింపుమీ;
అన్యోన్య శ్రద్ధతో సదా
నిన్ను ప్రేమింప నీ;
నెమ్మదిగా జీవింప నీ
స్వచ్ఛంపు ప్రేమలో;
లోకంబు విడ్చి పొంద నీ
జీవ కిరీటమున్.

Adelaide Thrupp. v. 2 Godfrey Thring.

372 Wedding Hymn. 5.5.8.8.5.5.

వివాహము.

1. కాన యూరిలో
పెండ్లినాడిదో,
భక్తిగాను పెండ్లివారు
యేసు సామి బిల్చినారు;
దీవనం బహో,
ఇయ్య వచ్చెదా.

2. భార్య భర్తయున్
పొంద భాగ్యమున్
యేసు ప్రీతి చేటపర్చి
మేలు వారికే యొనర్చి,
లేమి బాపగన్
మాన్పి చింతలన్.

3. యేసు మాటచే
నిట్టు లారెనే.
అందు నుండు మంచినీరు
మారవారె ద్రాక్ష తీరు.
తుష్టి తోషమే
కల్గె దానిచే.

4. యేసు ప్రభువా,
జీవనాథుడా!
నేటి పెండ్లి కీవు రమ్ము
ఇమ్ము నీదు దీవనమ్ము;
ఈ కుటుంబమే
వృద్ధి చేయవే.

5. నీదు జీవమున్
నీటి ధారనున్
భార్య భర్త ద్రాగ నిమ్ము,
నీ వరంబు వారి కిమ్ము
వీరి యైక్యమున్
పెంచు మెన్నడున్.

6. మంచి సమ్మకన్
వారి కిమ్ములన్
భయభక్తి గల్గి యుండ,
వారు ప్రేమ దప్పకుండ,
చచ్చుదాక నే
వారి బ్రోవవే.

Union Hymn Book.

---

373 *Christ invited to a wedding.*

పెండ్లికి క్రీస్తుని పిలుచుట.

రా—సురటి. తా—ఆది.

కోరికొని యున్నాము—యేసు ప్రభూ—కోరికొని యున్నాము—పా
ర[1] కల్యాణ గుణమణి—సన్నిధి నీ సన్నిధిని ॥ కోరికొని ॥

---

[1] ఓ శ్రేష్ఠమైన.

1. చారు[1] వివాహో—త్సవము ఘనముగ జేయ—గోరి దర్శన మిచ్చితివి,
గనుక=కూరిమితో నిది—గో యీ పెండ్లికి మాకు—గారాపు చుట్టము—
గా నిన్ను యేసూ ॥ కోరికొని ॥

2. కరములను జోడించి—పరస్పర ప్రమాణ—భరము[2] మోసిన యీ దం
పతుల మీద=వర దయా సదైక్యతకు భ—వ[3]దను గ్రహ కిరీట—ము ర
చించి తద్బంధ[4]—మును నీవే దీవింప ॥ గోరికొని ॥

3. ఘను వొప్ప వారు క్రై—స్తవ జాగరూకత—లను తమ తమ వంతు లను
భరించి=మొనసి[5] సంసార భార—మును జాలకన పర్చు—కొను తదాత్మల
మే—ళన[6] నీవు దయచేయ ॥ గోరికొని ॥

4. ఘన విశ్వాస ప్రా—ర్థన కోరికలందు—దనర నొకరి కొకరు దయ
జూపుచు=నొనర కుటుంబంపు—నురువు నొందింపంగ—మనసార తత్సం
త—తిని గాన దయచేయ ॥ గోరికొని ॥

5. మును నీసాకు రిబెక—యను వారి కారుణ్య—మునను బాతివ్రత్యము
నను మచ్చు=కనుపర్చి యున్నట్లు—గా నీ దంపతుల—ననుసృత[7] జీవము—
లను ప్రేమ జతపర్చ ॥ గోరికొని ॥

6. పన్నుగ నిందున్న—ప్రతి యాత్మ మీద నీ—కన్ను ముఖము ప్రకా
శింప జేయు=నెన్న సకలమా—నన్న పానాదులకింకై—నున్నత భవద్దయ
మా—యుల్లముల సేద దీర్ప ॥ గోరికొని ॥

Dawson.

---

374 *Prayer for Christ's blessing on Marriage.*

వైవాహికాశీర్వాద ప్రార్థన.

రా—ఆనంద భైరవి. తా—ఏక.

కానాను పురములో—నదు వింతగా నీరు—జానుగా ద్రాక్షార—సము

---

1 సౌందర్యము. 2 భారము. 3 మీదు. 4 దాని కట్టుట. 5 సిద్ధపడి. 6 ఐక్యము. 7 అనుసరించిన.

ను జేసి-పానముగ బెండ్లిలో-బాగుగా నిచ్చిన-దీన రక్షక పెండ్లి-దీ
వింపుమీ ॥ కానాను ॥

1. గావయ్య పెండ్లికి-రయముగా[1] నో యేసు-ఈవు లియ్యగ వచ్చు-
హితుని బోలి-కావుమీ ద్వంద్వమును-ఘనమైన కృపచేత-భావ మాలి
న్యంబు-బాసి యిప్పుడు ॥ కానాను ॥

2. దయ నుంచుమయ్య యీ-దంపతుల మీద స-దయుడవై కాపాడు-
తండ్రి వలెను-నియమంబుగా వీరు-నీ నిత్తమును జరిపి-భయము లేకుం
డంగ-బ్రతుక నిమ్ము ॥ కానాను ॥

3. ఒప్పు మీరగ జేయు-నొప్పందమును వీర-లెప్పుడును మదిలోన-
నిడికొనుచును-దప్పకుండగ దాని-నిప్పుడమిలో నెపుడు-గొప్పగా
నెరవేర్ప-గూడ నందు ॥ కానాను ॥

4. భాసురంబుగ గద్దె-పైని గూర్చుండిన-యేసునాథుడ కరుణ-నెపు
డు జూపి-వారికొక్కన భక్తి-నసుపమై గనుపరచ-నోసంబులకు నెల్ల-
దూర పరచు ॥ కానాను ॥

5. చక్కగా నెగడింప[2]-సంసార భారంబు-నెక్కువగు నీ యాత్మ-
నిపు డొసంగి-నిక్కమగు సరణిలో-నెక్కువుగ నడిపించి-గ్రక్కునను
దీవింపు-కరుణా నిధీ ॥ కానాను ॥

6. పిల్లలను నీ వొసగ-బ్రియముతో నో దేవ-పెల్లుగా[3] బోధింప-వెర
వు జూపు-మెల్ల వేళలలోన-నిరుకు మార్గమునందు-జల్లగా నడిపింప-
శక్తి నిమ్ము ॥ కానాను ॥

P. Jagannadham.

[1] శీఘ్రముగా. [2] నెరవేర్ప. [3] మిక్కిలి.

375 *Marriage Hymn.*

వైవాహి కైక్యత.

రా—జంఝూటి. తా—అట.

మానవుల మేలుకొరకు—జ్ఞానమైన దేవుడు—మానుగ కళ్యాణ పద్ధతి
మహిని నిర్ణయించెగా ॥ మానవుల ॥

1. కానాను ఊరిలో మన—కర్త జూచె పెండ్లిని—బానముగను ద్రాక్షర
సము—దాన మొసగె బ్రీతిని ॥ మానవుల ॥

2. యేసూ వీరిద్దరిని—నేకముగ జేయుమీ—దాసులగను జేసి వీరి—దోస
ము లెడబాపుమీ ॥ మానవుల ॥

3. కర్తా వీరిద్దరికి—భార్యాభర్త స్నేహము—బూర్తిగ నీ విచ్చి వీరి—బొం
దుగాను నడుపుమీ ॥ మానవుల ॥

4. భక్తియు విశ్వాస ప్రేమలు—భాగముగను వ్రాయుమీ—ముక్తి త్రోవ
వెదుక వీరి—భక్తి మిగుల జేయుమీ ॥ మానవుల ॥

Anonymous.

376 *Wedding Hymn.*

పరిశుద్ధమైన సంసారమార్గమే ధన్యమైన గృహము.

రాయ: కూచిగాని యున్నాము-సంపు బ్రభో.

రా—సురటు. తా—ఆది.

ఆత్మ ప్రియ స్నేహితుడు — క్రీస్తుడు నీ — యాత్మ ప్రియస్నేహి
తుడు—హితముగ నంగీకరించు—భక్తిగల సౌభాగ్య గృహమా ॥ఆత్మ॥

1. నీ యిల్లు క్రీస్తుతో-గట్టుకున్నట్టైన-మాయ యగు; నిసుకపై గట్టి
నట్టే=భయంకరమగు క్రోధ-నలు తుపానులవలె-రయముగ రాగ నది-
పడిపోవు నిజముగ ॥ఆత్మ॥

2. యేసు క్రీస్తే యీ పెం-డ్లిని జేయింపని యెడల-వాసియౌ మీ ప్రే
మ-పట్టెదిరౌ=భాసుర మగు మీ-పనులు నాలోచనలు-మోసమౌ గాని
యా-శీర్వాద ముండదు ॥ఆత్మ॥

3. దండిగ తనకు ద-గిన భార్య నిమ్మని-మించి నరుండు దే-వుని నడి
గిన=నిండుగ సంతోషా-దరణ సుఖములు నిండి-యుండు తన యింట
నా-శీర్వాదములు మెండు ॥ఆత్మ॥

4. దేవుడు నీ యిల్లు-కాయకున్న నన్ని-చావు దొంగలు పాడుజేయు
దురు = కావున సంసార - జీవనంబు జేయ - బోవునప్పుడు విం
దు-నకు బిలువు నీ ప్రభుని ॥ఆత్మ॥

5. ఆరయ శరీరప్రే-మలు గావుగా సర్వ-నరుల యాత్మలు రక్ష-
ణను బొందను=గురుతుగా భార్యాభ-ర్తలు నిద్ద రేకమై-సరిగా వర్తిం
చు చే-పరిపూర్ణమగు ప్రేమ ॥ఆత్మ॥

6. భార్యాభర్తల జీవ-నములో గలిగిన మార్పు-పరమ రక్షకు నాశ్రయిం
చుటయే=పూర్ణ విశ్వాసములో-నిండిన నిజ ప్రేమ-వారల సుఖ దుఃఖ
ములలోన నడుపును ॥ఆత్మ॥

7. ఏ నరుడు పెండ్లి నే-ర్పాటు జేయనులేదు-గాని దేవుడే యాది-నేర్ప
రచెను-గనుక దంపతు లాయ-నను హత్తుకొనవలెను-జనని ప్రేమ కన్న-
ప్రభు ప్రేమ గొప్పది ॥ఆత్మ॥

8. పాప దుఃఖములు గ-ండములు నాపదలు న-పాయము జేయను రావు
గాని=పాపుల పాలిట-పరమ జనకునియొద్ద-పాపక్షమను నొంద బో
ధించునవి తనకు ॥ఆత్మ॥

9. అకలంక మగు పెండ్లి—స్థితియే సంఘమునకు—ముఖ్యమా; భార్య.
భ—ర్తలు బిడ్డలన్=ఒకరి నొకరు సహిం—చుచు ప్రార్థనలతోడ—భక్తితో
పెంచుట—కిది దేవు బడి యిల్లు ॥ ఆత్మ ॥

Unknown.

---

377 *Lord of Life and King of Glory.*

ఛాయ: ఇంత చిక్కింతగ నున్నావేమి.

రా—మారువా. తా—ఆది.

జీవ కర్తవైన యెహోవ!—మహిమగల రాజా!—దేవ! బిడ్డవై పుట్టి
నావు!=నీవు మాత రొమ్మున పెరిగితివి—దీవెనతో నొడి నాసీనుడవై—
కావ బిడ్డలను మా కిచ్చితివి=కావున మమ్మును—నీ వడుగుదు వది ॥ జీవ ॥

1. లోక పాపము దీయు రక్షక—నిను దల్లి మోసె—బాకలో గన్న నాటి
దాక=లోకములో నగివగకు నుండని—ప్రాకట ధన్యత దల్లుల కిడితివి—
పీకతోడ నది పొందునట్లుగ=మా కొసగుము నీ—మేలగు సాయము ॥జీవ॥

2. ఇమ్ము పరిశుద్ధతగల హృదయమ్ము—ఓపికతో నింపి—మమ్ము నడిపిం
పు మనుదినమ్ము=ఇమ్ముగ మా కిల గల్గిన బిడ్డలు—నెమ్మదితో మా య
డుగు జాడ సు—ఖమ్ముగ గైకొన నీ కృప నిమ్మట=నమ్మి యిరుకు
మా—ర్గమ్మున బోవ ॥ జీవ ॥

3. మాదు పుత్రాదులు భూమిమీద—వెలుగుచు నుండంగ—నీదు కృప లే
కున్న బనిగాదు=పాదుకొనంగను దివ్య దృష్టిని—మోదముతో నూతనా
ర్పణంబును—నీ దరి నడపగ విశ్వాసంబును=సాదర ప్రేమను—ప్రోదిగ[1]
నింపుము ॥ జీవ ॥

4. దాగు లేమియు లేకుండులాగు—పరిశు ద్ధాహ్వానము[2]—రాగ గైకొన
నేర్పింపుము వేగ=బాగుగ బని యంతయును ముగించి—జాగు లేక భార

---

[1]చక్కగ. [2]పిలుపు.

ము బడవేయగ—నా గడియను మా బిడ్డల మోదము—ప్రోగుసట్టులను—
రాగము నిడుమా ॥ జీవ ॥

Christian Burke.

378 *O holy Lord, content to fill.* L. M.

1. ఓ శుద్ధదేవ దీనమౌ
చోటైన నీకు తృప్తియా;
బాల్యాన తల్లి చిత్తము
నొనర్చి తీవు స్వమతన్.

2. నీ నామ మున్న పిల్లలు
జీవించి శుద్ధి నీవలె
పాపంపు భీతి నొందుచు
విధేయ బుద్ధి నొంద నీ.

3. నీ గొఱ్ఱెపిల్ల లందరన్
నీ రొమ్ము జేర్చి కాయుము,
ఏ హాని గల్గనీకుము,
విశ్రాంతి నీయు మచ్చట.

4. నీ వెటు వృద్ధి కాలమం
వసించివాడవో యటన్
ఈ ధాత్రి నుండు పిల్లలు
నిం తోలి యుండనీయుమీ.

5. వయస్సులో సుబుద్ధిలో
శ్రీదేవ ప్రాపకంబున
మర్త్యాళి ప్రేమయందును
సదా పెంపార జేయుము.

Wm. W. How.

379 *O blessed house that cheerfully receiveth.* 11. 10.

1. యేసూ! ప్రియుండ, నిన్ను
జేర్చుకొన్న
ఆ యిల్లె ధన్యమైన యిల్లగు.
అతిథ్య లట్టి యింట నెందరున్న
అతిథ్య ముఖ్య డీవె యౌదువు.
ఏ యింట నీదు మాట తుష్టితోను
ఆలించి నీదు దివ్య చిత్తము
ఈ డేర్ప నెల్ల వారు రాకగాను,
ఆ యిల్లె ధన్యమైన యిల్లగు.

2. హా! భార్య భర్త లెందు సంతతంబు
నీ ప్రేమయందు నుండి మేలగు
విశ్వాసమందు నిల్తురో, నిజంబు
ఆ యిల్లె ధన్యమైన యిల్లగు.
ఒకే మనస్కులై సుఖంబునందు
దుఃఖంబునందు నెందు గట్టిగా
నీ చెంత నుందు రెల్ల కాలమందు
ఆ యిల్లె ధన్యమైన యిల్లహా!

3. నాథుండ! నీదు ప్రేమ మానసంబు
నాయంగ నెందు బిడ్డ లందరు
చే మోడ్చి చూచుచుందు రా పరంబు
ఆ యిల్లె ధన్యమైన యిల్లగు.
నీ బిడ్డ లట్లు వారి బెంచి నాథ!
నీయందె యొప్ప సంతసింపను
ఏ యింట నేర్పుచుంద్రు నీ సుబోధ
ఆ యిల్లె ధన్యమైన యిల్లగు.

4. నీ తండ్రి నిన్ను నెందునుండి పంపు
ఈ భూమి వారు విడ్చు కాలము
ఆ మంచి దొడ్డ యందమౌ పరంపు
పైతండ్రి యిల్లు చేరుమట్టుకు
నిన్ మర్త్యుకుండ నెల్ల విందులందు
మిత్రుండుగా, సదా కుటుంబపు
వైద్యుండు గాను బిల్చుచుందు రెందు
ఆ యిల్లె ధన్యమైన యిల్లగు.

C. J. P. Spitta.

380 *Blest is the house where Jesus is.*

ధాటి: రండి, యేసుని యొద్దకు.

రా—సారంగ. తా—ఆది.

ఎంతో యాశీర్వాదంబు కలుగు—యేసున్న యింటి—కెంతో యాశీర్వాదంబు కలుగు—చెంత వసించెడు—శ్రీ ప్రభు ప్రేమయౌ—సంతసు నామము—సతతము పాడిన ॥ ఎంతో ॥

1. దేవా, నీవలన నేర్పాటయిన—యెల్ల కుటుంబములు—నీ వరాళి నొంది జీవింప—నీ విడి, సుత జన—నీజనకులు నీ—పావన ప్రేమను—బడ యగ జేయుము ॥ ఎంతో ॥

2. బాల మిత్రుండ, ధన్య దేవ—పిల్లల నందరను—చాల కరుణించి కావు దేవ = మే లిడు నిను వా—రలు సేవింపను—చాలగ రక్షణ—పాలొంద నొసగు ॥ ఎంతో ॥

3. మాదు గృహములపైన నీ కృపను—నిలువంగనిమ్ము—పాదుకొననిమ్ము ప్రేమానీతుల్ = నీదు వాక్యమును—నిండుగ గైకొని—మోదము శాంతియు నీ దయ గన నీ ॥ ఎంతో ॥

4. భూమియందుండు గృహములన్ని — దీవనల కిరవై—నీ మహిమను గాంచుచు నివసించు = స్తోమముగల యల—సుందర భవనము—కే మాదిరి నుం—డునో యటు చేయుము ॥ ఎంతో ॥

Jos. A. Sciss.

VARIOUS OCCASIONS.

ఆయా సమయములు.

NATIONAL.

దేశీయ కీర్తనలు.

381 *God bless our native land.* 6.6.4.6.6.6.4.

1. మా జన్మదేశము
దీవించు దేవుడు.
దృఢం బగుచ్
విపత్తులందది
మరుత్తరంగపా!
కాపాడు మా భువి
రా ముప్పెనల్.

2. మే మీకునందుకై
ప్రార్థింతు మాయనన్
సేవింతుము.
ధాపె సదా మము
పాలించుదేవ! నిన్
మా నేల గావనే
యటందుము.

Charles F. Brooks.

382 *O God, our country bless.* 6.6.4.6.6.6.4

1. దేవా, మా దేశము
నాశీర్వదింపుము;
నీ ప్రేమతో.
సుఖంబు క్షేమము
నీ ప్రజలందరి
కనుగ్రహింపుము,
ఓ ప్రభువా.

2. మామీద క్షామమున్
రాకుండ జేయుము,
దయాళుడా!
నీ వీచ్చు వర్షమున్
మాపైన పూర్తిగా
వర్షింపజేయుము,
మా దేవుడా.

3. ఈ దేశప్రజలన్
నీవే రక్షింపుమీ
యేసూ ప్రభో!
సువార్త వెలుగు
పాపాంధకారమున్
పోగొట్టజేయుమీ,
ఓ రక్షకా.

Unknown.

383 *God save our gracious King.* 6.6.4.6.6.6.4.

1. ఓ దేవ, రాజును
చిరాయువున్ సదా
యొసంగుమీ.
జయప్రకాశమున్
విశేష సౌఖ్యమున్
మహాప్రభుత్వమున్
ఒసంగుమీ.

2. ప్రభుండ, దైవమా
మా రాజు శత్రులన్
అడంచుమీ.
విరోధి తంత్రమున్
హరింపజేయుము.
ఇహాన క్షేమము
నొసంగుమీ.

3. ఘనంపు దానముల్
నిత్యంబు వారికి
నొసంగుమీ.
సునీతి వర్తనన్
సుకీర్తి నొందగాన్
సంగీత స్తోత్రము
నొసంగుమీ.

Unknown.

384. *Come, Divine Emmanuel, come.*

దాయ: స్తోత్రము సేయరె సోదరులారా!

రా—శంకరాభరణము. తా—ఆది.

రమ్మిపు డిమ్మానుయేలా! నీ గృహమ్మును గైకొనుమా=ఇమ్ముగ
రెక్కల జాచుచు మా దేశమ్మును గావు కృపన్ ॥రమ్మిపు॥

1. భూదిగంతముల నెల్ల జయించి—నీ దయతో నేలు=ప్రోదిగ నీ వా
రల గాపాడుము—నీదగు కృపతోడన్ ॥రమ్మిపు॥

2. నీవు నీదు రక్తముతో మమ్మును—బ్రోవగ గొంటి విలన్=గావున వ
ద్దింపుము మన్నించెదు—దేవుని కడ కిపుడు ॥ రమ్మిపు ॥

3. మా కొసగుము మా దివసము జూడన్—ప్రాకటముగ గనులన్=నీశ
సువార్తను విన వీనుల సది—గైకొను వాక్కు నిడు ॥ రమ్మిపు ॥

4. పాపము నంతయు మించును నీ కృప—పాపికి క్షమ నిచ్చున్=ఈ పు
డమి సమాధానము నొందును—ఆ పరమున ముదమే ॥ రమ్మిపు ॥

5. అన్ని యాత్మలును నిన్నిట గొల్చుచు—నున్న నదియు మేలు=చెన్ను
గ నీలో నిత్య జీవమును—గన్న నదియు జాలు ॥ రమ్మిపు ॥

Charles Wesley.

MORNING.

ఉదయము.

385 *My Father, for another night.* C. M.

1. తండ్రీ మరొక్క రాత్రిలో
సుశాంతి నిద్రకై,
ప్రొద్దుటి ప్రీతి కాంతికై;
నీ పేరు వర్ధిల్లు.

2. క్రొత్త దినంబుతో నన్నే
యర్పింతు నీకు; నేన్
జీవింతు నీ చిత్తంబునన్,
నీ చిత్తమే యుండున్.

3. నా యన్ని కార్యములలో,
నా మాట లన్నిటన్,
నన్ గోర నీ నీ మహిమన్,
క్రీ యేసు పేరిటన్.

4. ఆయనకొరకై, తండ్రీ!
నన్ను దీవింపుమీ;
నన్నడ్డు నేడు నీ కృపన్
సునీతి దారిలో.

Henry W. Baker.

386 *Awake, my soul, and with the sun.* L. M.

1. నా యాత్మ, లెమ్ము సూర్యుతో
దినంపు యాత్ర చేయను.
విదల్చు బద్ధకంబు, మో
ద మొంది ప్రొద్దుకాన్క లీ.

2. నా యాత్మ, లేచి దేవునిన్
బోధమంత మానకు.
స్తుతించు దూత పాళితో
నీ పాట కూడ బాడుమీ.

3. నే నిద్రపోవ గాచితి
నా సేద దీర; స్తోత్రముల్!
నే చావునుండి లేవగా
కాపాడ నిల్పు రక్షకా.

4. నా నోము వెండి సల్పుదున్
ప్రాతఃకాలాన గన్పడు
మంచటు నాదు పాపముల్
హరించివేయుము రక్షకా.

5. నాకీ దినానముందుగ
జనించునట్టి యోచనల్
నా కోర్కెలన్ని యేలుమా,
నీ తోవ నన్ను నింపుమా.

6. తలంపులందు మాటలన్
కార్యాల నన్ను నడ్పుమా!
నీ గొప్పకే నా శక్తులన్
నే నేడు వాడ నీయుమా.

Thos. Ken.

387 *Awake, my soul, and with the sun.*

వ్రాయు: పెల్లవారిన శే.

రా—కాంభోజి. తా—ఆది.

నిద్ర మేల్కొను మాత్మ—నీవు సూర్యునితోడ—నేటి నీ యాత్ర జరుపుమో నా యాత్మ—నేటి నీ యాత్ర జరుపు—నిద్ర మేల్కొను మాత్మ=భద్రముగ నిను గాచె—ప్రభువు రాతిరి గాన—నిద్ర బద్ధకి మింక—నిలిపి స్తోత్రము లిమ్మ ॥ నిద్ర ॥

1. మేలుకో నా యాత్మ—మింట రాత్రం బంత—మెందుగా ఘనస్తోత్రముల్=కాలమంతయు నుందు—ఘనరాజునకు సల్పు—వేలు దూతల గలిసి—మిగుల స్తోత్రించు ॥ నిద్ర ॥

2. వందనంబులు నీకు—ప్రభువ, రాతిరి నన్ను—భద్రముగ బ్రోచి బలము=నొందజేసితి వల్లె—రారా దేవ, మృతిమండి—యందముగ నను లేపి—యలపోతు మిమ్ము ॥ నిద్ర ॥

3. దేవ, నా నోము లీ—దినము నూతనపరచు—దీయపాపంపుటబ్బుల్=కావు నేడు జనించు—కాంక్షలను దలపులన్—నీవె నా జీవమును—నింపుమో ప్రభువా ॥ నిద్ర ॥

4. నా తలంపుల మాటలను నాదు కార్యముల్—నడిపింపు మీ దినము నన్—ఖ్యాతిగల నీ నామ—ఘనత కొఱకె నాదు—ప్రీతి శక్తుల నెల్ల—వినియోగ పరుపు ॥ నిద్ర ॥

388 A *Morning Song.*

ప్రాత స్తవము.

గా—బిళహరి. తా—అట.

సకల జగజ్జాల[1] కర్త—శిక్ష—సంఘ హృదయ—తాప హర్తా[2]—అకలంక గుణమణి—నికర[3] పేటీ కృత[4]—ప్రకట సద్హృదయ—పరమ దయాలయ ॥ సకల ॥

1. నాదు నెమ్మది కలగిం—చుచు బ్రతి—నాదు లీ మెయి[5] నెంతో—పాదు కొన్నారు—బాధ లేదేమియు—పాపుల బ్రోవ న—నాది యైనట్టి నీ—వా ధారమై యుండ ॥ సకల ॥

2. దిన కృత్యముల కష్టమంతా—చీక—టిని నే నీ కడ భక్తి—మనవి జేయ—వినుచు నా కష్టము—వెస నష్టముగ జేయ—ఘనముగ నా యందు—కరుణ జేసితివి ॥ సకల ॥

3. తమి[6] కృప నన్ను గాపా—డగ నే ను—త్తమ నిద్ర బొందితి—తనివి దీర—కొమరొప్ప[7] మేల్కొ—న్న—కూలిన మృత్యు భ—యము బొంద నా డెంద—మందు నెల్లప్పుడు ॥ సకల ॥

4. రాతిరి సుఖ నిద్ర నొంద—జేసి—రక్షింప నను—నీకె చెల్లు—బ్రాత స్తుతుల్ జేయ—నగలు జూచు తెల్వి—ఖ్యాతంబుగా నాకు—కలుగ జేసితివి ॥ సకల ॥

Dawson.

[1]లోకములయొక్క సమూహము. [2]విచారమును హరించువాడా. [3]గుణములు అనెడు మణి సమూహమునకు. [4]పెట్టెగా చేయబడిన. [5]ఈ విధముగా. [6]రాత్రియందు. [7]చక్కగా.

389 A Morning Hymn.

ప్రాతఃస్తవము.

రా—కాంభోజి. తా—జంపె.

తెల్లవారిన వేళ—తెలివొందె మన క్రీస్తు—దివ్య నామము బాడరే—
ఓ ప్రియులార—దివస రక్షుని వేడరే—తల్లి రొమ్మున దాచు—పిల్లకీ
తిని మనల—జల్లదనముగ రాతి—రెల్ల గాచిన విభుని ॥ తెల్లవారిన వేళ ॥

1. నిద్ర బోయిన వేళ—నిఖిలాపదల బాపి—నిశలన్ని[1] గడుపు విభు
నిన్[2]—భద్రముగ వినుతించి—భయ భక్తితో మనము—ముద్రి తాత్మలు[3]
కేలు[4]—మోడ్చి[5] మ్రొక్కుచును ॥ తెల్లవారిన వేళ ॥

2. భానుఁ[6] డుదయం బయ్యె—పద్మములు వికసిల్లె—గానములు జేసె
పక్షుల్—మానసాబ్జము[7] లలర—మనము కిల్వారి మెట్ట—నై నమ్ము—వినుతు[8]
నెడ—ప్రభు జూచి వేడన్ ॥ తెల్లవారిన వేళ ॥

3. దిట్టముగ మానసేం—ద్రియ కాయ శోధనలు—పట్టుకొని యుండు నా
దినమున్—దిట్టముగ మన వాల్గు—పెట్ట యేసుని కరుణ—జుట్టుకొని రక్షిం
చు—శుభి మనుగుకొనుచున్ ॥ తెల్లవారిన వేళ ॥

4. పాప భారము మనము—ప్రభువు పై నిడి గురుని—పాదముల చెంత
నొరగి—కాపు కర్త కరాల—కిరము మాటున డాగి—యాపదలు దొలగిం
చుమని వేడుకొనుచున్ ॥ తెల్లవారిన వేళ ॥

Ch Purushotham

---

390 A Morning Hymn.

ప్రాతఃకాలపు కీర్తన.

రా—ఓశహాని. తా—త్రిపుట.

మేలుకొనరే—మీ మనంబున—మేలుకొనరే—మేలుకొనరే మీ మ

[1]రాత్రులు. [2]ప్రభుని. [3]ముద్రించిన స్వాస్థ్యములతో. [4]హస్తము. [5]ముకుళించి. [6]సూర్యుఁడు. [7]మనస్సు అను పద్మములు. [8]సూర్యుడు.

నంబున—మేలిమిగ మీ మేర దప్పక—యేలికగు మన కృపాళుని—పాద
ములు సేవింప, గ్రక్కున ॥ మేలుకొనరే ॥

1. దిక్కు—లెల్లను తేజరిల్లె—దినకరుం[1] డుదయింప నయ్యెను—మొక్కు
లకు ప్రతిఫలము నిచ్చెడు—మూల కర్తకు కొలువు సేయగ ॥ మేలు
కొనరే ॥

2. పక్షులెల్లను గిలకిలంచును—ప్రభుని మహిమలు బల్కు చొనగెను—ర
క్షకుని సకలోపకృతులును—రమ్యముగ నుతియించి పాడగ ॥ మేలుకొ
నరె

3. నిదుర బోయిన వేళ మిమ్ముల—నిఖిలాపదములను హరించుచు—బది
లముగ రక్షించి వానిని—ప్రస్తుతించుటకుగ ముదంబున ॥ మేలుకొనరే ॥

4. మేటి నూతన హృదయాసనములలో—మీ కృతజ్ఞతా భావగంధములు—నే
టుగా హోమించుకొని యిటు—నిర్మలాత్ముని పూజ సేయగ ॥ మేలు
కొనరే ॥

5. వెల్గు వారక నేఁడియు మీ మన—సెలిపి నిల మానవ సమాజము—యు
ల్లసిల్లుచు నీతి భాస్కరు[3]—డుదయ మయ్యెను హృదయములపై
॥ మేలుకొనరే ॥

Mikkili Samuel.

391 *Morning Hymn.* L. M.

1. నే బెండిలాడ లేవగా,
నే రాత్రిలో పరుండగా,
నా కన్ను నిన్ను జూచెడున్;
నా యేసు, నిన్ను గోరుదున్.

2. నీ పావనంపు గాయముల్
నే నాశ్రయించు స్థానముల్;
నా దేహ, యాత్మ లందునన్
నవీన క్షేమ మొందుదున్.

[1] సూర్యుడు. [2] శ్రేష్ఠమైన. [3] రవి సూర్యుడు.

3\. నే నిట్టులాట రే లనన్
నీ పిల్వనుండి పెందుగన్
నీ కార్చు నెత్రు పాపమున్
నిర్మ్మూలపర్చు నెన్నడున్.

4\. నీ దూత లెల్లకాలము
నం'దుండి నన్ను గాచెదున్.
ఈ కాపు నాకు నుండగా
నే శత్రులన్ మలింతునా?

5\. నే నెక్కడెక్క డుండినన్
నీ వుందు నాకు దోడుగన్;
నా యోగుబాగులందునన్
నా కబ్బు నీదు ప్రేమము.

6\. జీవించియున్న జచ్చినన్
సిద్ధంబు నీ యధీనుడన్;
నా యంతమైన వేళలో,
నా కర్త, నన్ను జేర్చుకో.

Unknown.

392 *The morning bright, with rosy light.* 4.4.6.4.4.6.

1\. గులాబిరం
గు ప్రొద్దదో!
నా నిద్ర లేచెను;
నీ ప్రేమ నే
తలంతును
తండ్రీ, నన్గావుము.

2\. నా కాపరీ!
నా మార్గమా!
యేసూ, నీ ప్రక్క నే
జీవింపను
నా పాపముల్
హరించివేయుము.

3\. శుద్ధాత్మ, నీ
విశ్రాంతి నీ
నిం బోలు నట్లుగా
నం జేయుము
నే నప్పుడు
నీ మోము జూతును.

4\. పిండ్రీ, కుమా
ర, యాత్మడా,
నా గొప్ప దేవుడా,
నీకె తగున్
స్తోత్రంబులు
ఇప్డ న్నికెప్పుడున్.

Thos. O. Summers.

EVENING.

సాయంత్రము.

393 *Now hushed are woods and waters.' 7.7.6.7.7.8.*

1. సమస్త జంతు కోట్లు
వసించు నెల్ల చోట్లు
నిద్రించుచున్నవి.
నా యింద్రియంబులార
సర్వేశు ప్రేమ మీర
స్తుతింపగా గడంగుడీ.

2. వెలుంగుచుండె డైన
సూర్యా! దివారిద్యున
రే నిన్ను దోలెను.
నా యేసు నా సుఖంబు
మేల్కొన్న నా మనంబు
లోనన్ వెలుంగుచుండెను.

3. పగ ల్గతించె హీర
సమానకాంతి మీర
దారాళి దోచెను.
కష్టంపులోవ దాటి
దైవాజ్ఞ నేగు నాటి
నా యున్కి యట్లు లుండును.

4. విశ్రాంతి పొందువేళ
దేహంబు వీడు జేల
బంచత్వ చిహ్నగా.
నా యేసు నాకు స్వీయ
మహాత్మ్య వస్త్ర మీయ
ధరింతు నింక జక్కగా.

5. కృత్యాళి మానినాను;
దేహంబు హాయిగాను
సుఖించు నింకను.
నా యాత్మ! నీవు గూడ
బాపాది బంధ మూడ
విశ్రాంతి గల్గి యుందువు.

6. శ్రాంతాంగకంబులార!
యాయాస మెల్ల జార
దల్పంబు జేరుడీ.
కాలాంతరంబునందు
మీ శయ్య భూమియందు
సిద్ధం బటంచు నమ్ముడీ.

7. నా రెప్ప నిల్వలేను,
నిమేషమైన నేను;
దేహాత్మ లేమగు?
నో నిర్నిమేష! వాని
కే కష్టమైన గాని
రాకుండ గరుణింపుము.

8. నీ రెక్కక్రింద జేర్చి
నీ పిల్ల నేద దేర్చి
నా యేసూ! ప్రోవుము.
సైతాను రేగనేని
యీ పిల్ల హాని లేని
దౌనట్లు దూత నంపుము.

9. ఈ రేయి కీడు మూడ
కుండన్ హితాళి గూడ
నిద్రింప దూతలు
దైవాజ్ఞ నుజ్జ్వలాసి
ధరించి శయ్య డాసి
పరిరక్షణం బొనర్తురు.

Paul Gerhardt

394 *Abide with me, fast falls the eventide.* 10s.

1. రాత్రియయ్యె నన్నెడబాయకు;
ధాత్రిపై జీకట్లు గ్రమ్మెను;
సహాయ మేమి లేనివారికి
సహాయుడా, నన్బాసి పోకుమీ.

2. ఈ కీర్తి నే జీవాంతమయ్యెడున్
ధరిత్రిలోని భోగంబారుచు
నే నెట్టు చూచినను మార్పులే.
నిత్యా! అనిత్య నన్ను బాయకు.

3. ఏ కాలంబైనా నీ సహాయము
లేక పిశాచిన్ గెల్వజాలను;
నీకంటె దిక్కు వాడు లేడుగా.
లోకప్రకాశుడా, నన్బాయకు.

4. నా చెంత నీవు చేరియుండగ
నే చింతయేల నన్ను సోకునా?
ఏ శత్రువైన నన్ను గెల్చునా?
నా శైలమా, నన్బాసిపోకుమా.

5. సమృద్ధుడు సహాయుడాయెనా
ఓ మృత్యువా నీ ముల్లు గెల్చునా?
సమాధి నీ జయంబు కల్గునా?
మా పక్షమున్ సర్వేశ, బాయకు.

6. దేవు నే జేరబోవు వేళలోన్
కావుమయ్యా నీ దీప్తి జూపుమున్
చావు జీవంబులందు గూడనున్
నీవు తోడై నన్బాసిపోకుము.

Henry F. Lyte.

395 *Sun of my soul, Thou Saviour dear.* L.M.

1. నా యాత్మ సూర్యుడా! గావే;
నీవున్న రాత్రి యుండదు.
నీ కాంతిన్ దాచు పాపపు
మేఘంబు లేకనీయుము.

2. మోక్షాన నీదు రొమ్మున
సదా విశ్రాంతి గల్గునన్
తలంపుతో నే హాయిగా
పరుండు నేటు చేరకన్.

3. పగల్ నా తోడ నుండుము;
లేకున్న నేను మొందను.
రాత్రుల్ నా తోడ నుండుము,
లేకున్న చావు కీడగు.

4. విరోధులైన నీ జనుల్
నీ మాట త్రుంచివేసిన,
కృపా కృత్యంబు జూపుము:
పాపాన నుండ నీకుము.

5. పరామర్శించు రోగులన్,
పోషించు పేదవారిని,
దుఃఖాత్మ కిమ్ము నిద్రను,
సౌఖ్యంబు గల్గజేయుచు.

6. కృపార్యాలు దాటి పూర్ణమే
లేవగ నే దీవించుము
మోక్షాన శాశ్వతంబగు
నీ ప్రేమ నొందు దాకను.

John Keble

396 *Sun of my soul, Thou Saviour dear.*

రాగము ... రాగము. ... —అట.

నా యాత్మ సూర్యుండా! రమ్ము—నా ప్రాణ రక్షకా! రమ్ము—నా యొద్ద నున్నట్టియున నీవు—నా కన్నడైన—రేయి లేకుండ జేసెదవు ॥ నా యాత్మ ॥

1. నీ కాంతి నే జూడకుండ—నిన్ను నాకు మరుగు జేయు—నాకిక మేఘము రానీకుము—ఓ నీతి సూర్యా—నీ కిరణంబుల్ నాలో పడనిమ్ము ॥ నా యాత్మ ॥

పరలోకమున ప్రభుని రొమ్ము—పైని హాయిగా నుండెదనన్—స్మరణతో పరుండ వెళ్లెదను—ఈ రాత్రి యదియే—మధురమైన చివరి తలంపౌను ॥ నా యాత్మ ॥

3. పగలు నీవు ప్రక్క నున్న—బ్రతుక గలను భయము పడక—పగలు పోగ రాత్రియు నాకు—జతయున్న యెడల—దిగులు పడను చావు తలంపునకు ॥ నా యాత్మ ॥

4. తిరుగులాడు నీ వారు నీ—స్వరము నాలకింపకున్న—కరుణగల నీ పనిని చేయుము—పాపములో నల్లి—కొరగలుచుండకుండ లేపుము ॥ నా యాత్మ ॥

5. ఆదరించు మీ రోగులను—పేదవారిన్ పోషించుమీ—ఏ దుఃఖంబైన నున్నవారు—పసివారివలెనే—యెపుడు సుఖ నిద్ర నొందనిమ్ము ॥ నా యాత్మ ॥

6. ఉదయమున లేవంగానే మా—మనకి పనులు రాకముందె—సదయుడా! గమ్ము దీవించుటకు—మోక్షమున నీదు—శాశ్వత ప్రేమ నొందు నరకు ॥ నా యాత్మ ॥

John Keble.

397 *All praise to Thee, my God, this night.* L. M.

1. ప్రభూ, నుతింతు, నేటి ని
దినంపు మేళ్ళకై నినున్.
ప్రభుండ కావు, కావు నన్
మహాబలంపు రెక్కలన్.

2. ప్రభూ, ప్రియంపుపుత్రుకై
క్షమించు నేటి పాపముల్,
ఇహానకున్, పరానకున్
హితుండవై పరుండ నీ.

3. సమాధి నెంచి పాన్పుగా
నటింప నేర్పు తిన్నగా.
భయంబులేక తీర్పుకై
నిల్వంగ, చావ నేర్పుమా.

4. మదాత్మ యాశ్రయించి నిన్
సుఖంపు నిద్ర జెందు నీ.
ప్రభున్ మరింత గొల్వ నే,
బలంబు నొంద నిద్రచే.

5. ఒకప్పు నిద్ర రానిచో
పరంపు చింత కల్గ నీ!
కలల్ పిశాచముల్ ననున్
కలవరుండ జేయకుమా!

Thomas Ken.

398 *All praise to Thee, my God, this night.*

దేవా! నిన్ను నేను కొనియాడుదు.

రా—మధ్యమావతి. తా—ఆది.

దేవ! నీకు స్తోత్రము—ఈ రాత్రిలో—నీ వెలుగు దివ్యమై=కావుము
నన్ను ప్రేమ—రాజుల రాజా!—నీవు రెక్కల నీడలో ॥ దేవ ॥

1. ఘోరని యేసుని శేషముల్—మన్నించుము—కాని పనులను జేసినన్=నే
ను నడువలేకయే—ముందే సమాధాన మిమ్ము నాకు ॥ దేవ ॥

2. చావు నొందుటకు నేర్చు నే—భీతిలేక—జీవింప నేర్పింపుము=జీవ ఘన
మున్నానము—లో మహిమను—లేప మరియు నన్ను ॥ దేవ ॥

3. దేవా నీకు స్తుతి—నోయుచు ఎపు—లేని దినంబునందు=మానవుం
డెన్ని నాళ్లకు—నిండ చేయు—గాన మెప్పుడు గల్గునో! ॥ దేవ ॥

Thomas Ken.

399 *The day is past and over.* 7.6.7.6.8.8.

1. నా క్రియలెట్లు, కర్త,
ఈ నాడు గడచెను;
ఈ రాత్రి యే పాపంబు
లేకుండ జేయుము.
శ్రీ యేసూ, నన్ను జూచుచు,
ఈ రాత్రి యంత కావుము.

2. నీ కృపచేత దీరెన్
ఈనాటి సుఖము;
ఈ రాత్రి యే దుఃఖంబు
రాకుండ జేయుము.
శ్రీ యేసూ, నన్ను జూచుచు,
ఈ రాత్రి యంత కావుము.

3. నీ కృపచేత దాటెన్
ఈ నాటి కష్టము;
ఈ రాత్రి సుఖ నిద్ర
విశ్రాంతి నియ్యుము.
శ్రీ యేసూ, నన్ను జూచుచు,
ఈ రాత్రి యంత కావుము.

4. నా చుట్టు నుండ నేక
తాపత్రయంబులు
నే బోవు మార్గమందు
విశేష కష్టము;
ఓ ప్రేమ మూర్తీ, రక్షకా,
నన్ను గప్పించి కావుమా.

Anatolius

400 *God that madest earth and heaven.* 8.4.8.4.8.8.8.4.

1. భూమి నింగి వెల్గు నిర్మ
సృష్టి కర్తా,
శాంతి కష్టముల కిచ్చి
తి రేబగల్.
దూతల్ సాయ మిమ్ము మాకు,
దయన్ బంపు మాకు నిద్ర,
ఇమ్ము మాకు సుస్వప్నంబు
ఈ రాత్రిలో.

R. Heber.

2. యాత్ర గడ్వ ప్రొద్దు మమ్ము
మళ్ళి పిల్వన్,
నీ చిత్తంబె మాకు నెల్ల
నే మయినన్.
కీడునుండి కావు మమ్ము,
నడ్పు మిరుళ్లైన త్రోవన్,
మాకు జూపు నీదు నవ్వు
పగలంత.

W Mercer

3. కావు నిద్ర మెలకువల్;
చా వొందగా,
మమ్ము నీదు నీడ నుంచు
నెమ్మదితో.

అంత్యమందు బూర లేప
శ్రేయకరము మిమ్ము, దేవ,
పైని నీతో నేల గీర్తి
నిమ్ము మాకు.

Whately.

401 *Saviour, breathe an evening blessing.* **8. 7.**

1. మేము నిద్రపోక ముందు,
రక్షకా, దీవింపుమీ;
పాప మొప్పుకొను మాకు
క్షమ దయచేయుమీ.

2. కీడు మమ్ము చుట్టు లేని,
మృత్యు దూత వచ్చినన్,
మాకు భయ మేమి లేదు:
నీవు మాతో నుందువు

3. మాకు రాత్రి కమ్మగాను
నీకు మబ్బు లేదుగా!
ఆయాసంబు లేక, నీవు
మమ్ము కాచుచుందువు.

4. మృత్యు దూత రాత్రిలోన
వచ్చి మమ్ము పిల్చిన,
ఉదయంబున్ పరమందు
లేచి సంతోషింతుము.

5. తండ్రీ! నీకు స్తోత్ర ముండు;
నీకు కూడ పుత్రుడా!
పవిత్రాత్మా! నీకు నుండు
నిత్యము ప్రభావము.

James Edmeston.

402 *Saviour, breathe an evening blessing.*

ధాటు: ఏది నా విశ్రాంతి.

రా—శుద్ధకాంభోజి. తా—

ఘనదేవ సంధ్య దీ—వనలు సెలవీయుమీ—మనదు దేహము నిద్ర—
గనక పూర్వంబె—వినయాత్ములన్ స్వస్థు—లను చేసి రక్షింతు—వని లోప
ముల నొప్పు—కొనుచు నున్నాము ॥ ఘనదేవ ॥

1. మా చుట్టు నాశనము—వేచియున్నను గాని—చాచిన బాణముల—జడియున్న గాని=కాచెదవు మాత మా—కడెనుండు; నీవు మము—దాచువాడవు గనుక—స్థైర్య మొందుదుము ॥ ఘనదేవ ॥

2. రాత్రి చీకటి భీక—రంబుగ నున్నంతె—మాత్రమున నిక నిన్ను—మరుగు చేయవు గా=స్తోత్రార్హుడా! నీవు—సొంత జనమును గాచు—పాత్రుడవు; కలసట—బడని కాపరివి ॥ ఘనదేవ ॥

3. మాపటికి మా కక—స్మాత్తు మరణము వచ్చి—మా పరుపె మొదటి స—మాధియగు నెడల=ఆ పరలోకోద—యము మమ్ము లేపగా—పాపమరణము లేని—పట్టు లభియించు ॥ ఘనదేవ ॥

James Edmeston.

403 *Evening Sacrifice.*

సాయంతన స్తవము.

రా—ఆంగాశౌష్ఠి. తా—ఆది.

వినవే నా వినుతి నివేదన[1] గయిా—కొనవయా నో ప్రభువా=నిను శర ణొందితి నను కుశలంబున—మనుపవే[2] నో ప్రభువా ॥ వినవే ॥

1. నిర్మల గతి[3] సంధ్యా కాలంబున—నీ స్తవముగ ప్రభువా—ధర్మ దీప్తి[4] నా కొసగి కేయు దీ—పవంశుని[5] నన్ను ॥ వినవే ॥

2. నీ మహదాశ్రయ మొసగి దుర్గతిని—నే బడకుండగను=నా మది శ త్వాది[6] సమస్తములో—నను గావవె ప్రభువా ॥ వినవే ॥

3. ఎన్ని దినంబులు జగతి నున్న నీ—కన్న వేరు గలదా=పన్నగ మది నీ పద సంగతమై[7]—యున్నది లేబగలు ॥ వినవే ॥

[1]అర్పణము. [2]రక్షించు. [3]పరిశుద్ధము—. [4]పరిశుద్ధమైన వెలుగు. [5]వెలుగుగలవానిగా. [6]శత్రువులు మొదలైన. [7]పాదములతో కూడుకొనినది.

4. పాపకరుండను నేను సుకృతా—పాది[1] కర్మ[2] మెరుగ=నీ పాద సరో
జము[3] నా శరణగ్యము—నాకై నీ కృప జెల్గ ॥ వినవే॥

5. నీ కొరకై నా మనసు దృష్టంబా—గాక యేసు ప్రభువా=నాకు పి
శాచముచే భ్రమ జన్మము—గాకుండగ నేలు ॥ వినవే॥

Dawson.

CHILDREN.

పిల్లలు.

404 *Shepherd of tender youth.* 6.6.4.6.6.6.4.

1. పిల్లల కాపరి
ప్రేమా సత్యాలతో
నడ్పించుము.
క్రీస్తు మా యారాజా!
నిన్ బాడ సంఘము;
చెల్లింతు మే మిట
స్తోత్రార్పణల్.

2. మాను ప్రభుండవు,
అన్ని గెల్చు వాక్యా,
శాంతి కర్తా.
పాపంపు సిగ్గునుం
డి తప్పించి జీవం
బిచ్చుటకై, తగ్గి
మకొంటివి.

3. మా గొప్ప యాజకా,
నీ ప్రేమ నిజమై
ప్రత్యక్షతి.
నా పొందుచున్నను,
సాయంబు జేసిన,
నీ స్నేహ పిల్తురు
స్తోత్రించుగా!

4. మా యొద్ద నుండుమీ;
నడ్పించు, కాపరి,
మా యాత్రవు.

[1]సత్కార్యములను పుణ్యము. [2]ఇంత్యము. [3]పద్మము.

శిశు యేసు దైవమా,
నీ దారిలో నడ్పి,
మాదౌ విశ్వాసము
గట్టిపర్చు.
5. మా ప్రాపువరకు
నిన్ గీర్తించెదము
ముదంబునన్.
నీ సంఘస్థులగు
శుద్ధాత్ములందరే
కస్మై మా రాజా క్రీ
స్తు బాడ నీ.

Clement of Alexandria.

405 *Seeing I am Jesus' lamb.* 7s. 6 lines.

1. యేసు గొఱ్ఱె పిల్లను,
గాన సంతసింతును.
అతఁ డెల్ల వేళలందు
నన్ను మేప మేలు గందు.
నన్ను నాదు పేరితో
బిల్చు, బ్రేమ యొట్టిదో.
2. తత్కరస్థకండము
నమ్మి సంచరింతును.
అందుచే బుభుక్షు[1]యింతి
లేక యుందు బాసి చింత.
డప్పిగొన్న యప్పుడు
నాకు వాగు జూపును.
3. అంత సౌఖ్య మొందెడు
గొఱ్ఱె పిల్ల నేనెటు
లుల్ల సిల్ల కుందువాడ!
నీ దినంబులైనవాడ
బ్రేనియక్కు[2] జేరుదు.
నామెన్ నాకు హర్షము.

Henrietta Louisa von Hayn.

406 *Around the throne of God in Heaven.*

1. యెహోవ గద్దె చుట్టి వే
హృతాఘులై[3] సుఖాత్ములై
సర్వోన్నతుండగు

[1]ఆకలి. [2]రొమ్ము. [3]పాపము కొట్టివేయబడిన వారై.

దేవు డొందు స్తోత్ర
మంచు బాడుచుందురు.

2. ధరించి నిష్కళంక శు
భ్రవస్త్రముల్ స్థిర
సుఖప్రకాశవాసులై
సర్వోన్నతుండగు
దేవు డొందు స్తోత్ర
మంచు బాడుచుందురు.

3. సుఖంబు శాంతి ప్రేమము
వహించు దివ్యభూ
పైలోక మెటు పొందిరో
సర్వోన్నతుండగు
దేవు డొందు స్తోత్ర
మంచు బాడుచుందురు.

4. పాపాపహారి రక్షక
రక్తాఘుమగ్నత
పవిత్రులౌట వారలు
సర్వోన్నతుండగు
దేవు డొందు స్తోత్ర
మంచు బాడుచుందురు.

5. ఇహేన గొల్చి రక్షకు
ని స్థాయనం గని
యా గొర్రెపిల్ల ప్రేమలను
సర్వోన్నతుండగు
దేవు డొందు స్తోత్ర
మంచు బాడుచుందురు.

Anna Houlditch.

407 *Around the throne of God in Heaven.*

బాలురయొక్క మోక్ష కాలక్షేపము.

రా—ఆనంద భైరవి. తా—ఆది.

మహిమ మహిమ మహిమ యనుచును—శిశులు స—మ్మతి[1] వినోద[2] ధ్వనుల నిలుతురు=అహాహ మా యఘంబు[3] లెల్ల—నణచె వీని నామ మ నుచు—బహు విధంబులైన పాట—ల్పాడుచు నాడుచు వేడుచు గూడు చు ॥ మహిమ ॥

---

[1]ఏకాగ్రమైనమనస్సుతో. [2]ఇంపైన. [3]పాపములు.

1. శత సహస్ర[1] సంఖ్య మించిన—బాల సం—చయము[2] ప్రభువు సద్దె
చుట్టిన—నతులితంబులైన[3] కాంతి—గతుల నమర మింట బాడ—నీ తీరు
నెవరు దెచ్చిరటంచ—కే గతిని గూడి ప్రోగై సాగిరి ॥ మహిమ ॥

2. విమలమైన మతుల[4] జేయగా—నెవడు తానదు—విలువలేని నల్ల[5] జల్ల
గానమగాని[6] యఘుంబులట్టి—జనకుడైన ప్రభువు నెదుట—నమల కోమ
లంబులైన[7]—యాటల పాటల మీటుచు[8] జాటుచు ॥ మహిమ ॥

3. తాము ప్రభువు కృపను మిగులను—జూచి యతని—దయను లోకమం
దు వేద్యమును—ప్రేమ కెంగి యిపుడు గొర్రె—పిల్లయైన ప్రభువు నెదుట—
దాము మోడ్పు మలర[9] నిలిచి—వేమారు[10] దా మెల్ల నా మోము ప్రేమించి
మహిమ ॥

Anna Houlditch

408 *Jesus, when He left the sky.* 7.7.7.5.

1. యేసు పాపికోసము
చావ వచ్చినప్పుడు,
దాటి పోవడాయె నా
వంటి పిల్లలన్.

2. బోధ చోట్ల పిల్లలు
యేసు, గాంచ వెళ్ళుచు,
గొంచుపోయినారు నా
వంటి పిల్లలన్.

3. వద్దించు చెప్పెనా?
వారి గాంచి ప్రేమతో
ఆశీ నెట్టడాయె నా
వంటి పిల్లలన్.

4. జీవ మిచ్చు వారికి,
యేసు శక్తిమంతుడు
చావునుండి కావ నా
వంటి పిల్లలన్.

---

[1]నూరు వేలు. [2]సమూహము. [3]పోల్చ శక్యము గాని [4]మనస్సు గలవారినిగా. [5]గర్వము. [6]వాకిన మాయను. [7]ముద్దులు [8]వాద్యములు వాయించి. [9]సంతోషము వికసించినట్టుగా. [10]అనేక సార్లు

5. కాన ప్రేమతో ప్రభు
చిత్త మాచరింపుచు,
సంస్తుతించుచుంద్రు నా
వంటి పిలలు.

Mrs. M. Ramsey.

409 *Thou art my Father.*

నీవు నాకు తండ్రివి.

రా—ఆనందభైరవి. తా—ఆది.

గొప్ప దేవ నాకు దండ్రివి—యాకాశమందు—గొప్ప దేవ నాకు దండ్రివి=తప్పకుండ వత్తు నీ—దరికి యేసు నామమందు—గొప్ప కరుణచేత న—న్నిప్పుడు తగ జేర్చికొనుము ॥ గొప్ప దేవ ॥

1. నీవు మిగుల గొప్ప వాడవు—నా సృష్టి కర్త—యీవు లెప్పుడు నిచ్చు వాడవు=భావమందు నన్ను దలచి—పావనాత్మ నాకు నిచ్చి—జీవ మార్గమందు నిలిపి—కావు మనుచు వేడికొందు ॥ గొప్ప దేవ ॥

2. చిన్న వాని వంగి ప్రార్థన—నీ లోకమందు—మున్న దయను విన్న వాడవు=సన్నుతుడగు యేసు నీ—సన్నిధి నున్నాడు గాన—నన్ను గనికరింపు మనుచు—నిన్ను నమ్మి వత్తు నిప్పుడు ॥ గొప్ప దేవ ॥

3. పిలువ గల్గు నీదు నాజ్ఞలు—నా హృదయమందు—పలు విధముల దలచుచుందు నా=బలుకులందు పనులయందు—బలము జూపి నిన్ను గొలిచి—యిలను నిన్ను ప్రీతిపరతు—నలయక నీ కరుణ మెయిని ॥ గొప్ప దేవ ॥

4. మీది రాజ్యమందు జేర్చుము—కరుణా సముద్ర—బీదనైన నన్ను గరుణచే=సోదరులను గూడికొనుచు—మోద మొప్ప నీదు సేవ—బాదుకొనుచునుందు నీ—పాద పద్మములను బట్టి ॥ గొప్ప దేవ ॥

P. Jagannadham.

---

410 *A Child's Prayer.*

పిల్లయొక్క ప్రార్థన.

రా—ముఖారి. తా—ఝాప్.

పిల్లనైన నన్ను జూడుమీ—ప్రియమైన యేసు—పిల్లనైన నన్ను జూడుమీ=చల్లని రక్షకుడ వనుచు—సత్య వార్త దెలుపుచుండ—నుల్లమందు నిన్ను నమ్మి—కల్లలేక వేడుకొందు ॥ పిల్లనైన ॥

1. నేను తెలివి లేని వాడను—నా రక్షకుండ—జ్ఞాన మిమ్ము సరగ నిప్పుడు=దీన జనుడనైన నన్ను—దినదినంబు దీవించి—నాన[1] ఒడక నిన్ను జేరి—నయము మీర బ్రతుకునట్లు ॥ పిల్లనైన ॥

2. నిన్ను నమ్మియున్నాడను—ఘన దేవ తనయ—నన్ను దాచు నీ నీడను=తిన్నని హృదయంబు నాకు—జెన్నుగా నొసంగి యిప్పుడు—సన్నుతింప నిమ్ము నన్ను—సాధువైన నిన్ను దలచి ॥ పిల్లనైన ॥

3. ప్రేమచేత నొప్పుచుంటివి—ప్రేమా స్వరూప—ప్రేమలోన నడుచుచుంటివి=ప్రేమ లేని నన్ను బ్రోవ—ప్రేమచేత బ్రాణ మిచ్చి—ప్రేమ జూపు మనుచు నన్ను—ప్రీతిచేత బోధింప ॥ పిల్లనైన ॥

4. పరమ జనకు చిత్త మెప్పుడు—పరమేశ పుత్ర—బిరబిరగను జేయ నిమ్ము=కరుణ మీర నాత్మచేత—వరవరంబు లొసగి నాకు—నరులలోన నిన్ను గొలువ—ధరణిమీద నన్ను నిలుప ॥ పిల్లనైన ॥

5. బలము మీర నన్ను నిలుపుము—తుల లేని వాడ—బలము గల్గు నీ చేతుల=నిలను నీకు ఫలము లిచ్చు—యెలమి నిన్ను గొప్ప జేయ—సలలితముగ నడువ నియ్యు—జక్కని నీ మార్గమందు ॥ పిల్లనైన ॥

P. Jagannadham.

[1] సిగ్గు.

411 The Glory of Christ.

క్రీస్తుయొక్క మహిమ.

రా— మధ్యమావతి. తా— అట.

లాలి లాలి లాలి లాలమ్మ లాలీ—లాలనుచు పాడరే బాల యేసునకు
॥ లాలి ॥

1. పరలోక దేవ తనయుం డో యమ్మా—పుడమిపై బాలుడుఁ బుట్టెనో
యమ్మా ॥ లాలి ॥

2. ఇహ పరాదుల కర్త యితఁడో యమ్మా—మహి పాలనము జేయు మ
హితుఁడో యమ్మా ॥ లాలి ॥

3. ఆది యంతము లేని దేవ తనయుం డో యమ్మా—ఆదాము
మున కడ్డుపడెనమ్మా ॥ లాలి ॥

4. యూదులకు రాజుగా బుట్టెనో యమ్మా—యూదు లాతనితోడ
వాదించిరమ్మా ॥ లాలి ॥

5. నర గొఱ్ఱెల మంద కాపరో యమ్మా—గొఱ్ఱెలకు నందంబు క్రీస్తు
తానమ్మా ॥ లాలి ॥

T. Stephen.

412 In the vineyard of our Father. 8.7. 6 lines.

1. తండ్రి ద్రాక్షతోటలోన
నిచ్చ లుండెడుం బనుల్;
చిన్నవారమైన జేయ
వచ్చు జిన్న కార్యముల్.
॥ కొట్లు నింప ॥
గుత్తులున్ సహాయమా.

2. లేచి ప్రొద్దుటన్ నిమేష
మొక్కటైన బోసీక,
చిన్న గొప్ప వృత్తులైన
మన దారి బోదుము.
॥ సూర్యుకొంచు ॥
నూరె కిచ్చు కాన్కలన్.

3. భూమి కంతటన్ సువార్త
పంపుచుందు మేము మా
సొంతలాభ మెంచి కాదు;
కాదు పట్టివానికి;
॥ యేసు జన్మ ॥
మెల్లతో వచింతుము.

4. చావు నోరు మూయు దాక
క్రీస్తు రాక చేలను
బాప మీంగుదాక, తత్కు-
మారులెల్ల మోక్షము
॥ చేరుదాక, ॥
వృత్తిమీద నుందుము.

5. మింటితండ్రి! మాదు ప్రాణ్క-
లందు మేము సర్వదా
నిశ్చలంబుగాను నిల్వ
నిన్ను సంస్తుతింతుము;
॥ హాల్లెలూయ ॥
యొప్పు పాడుచుందుము.

Thomas Mackellar.

DEATH: PREPARATION FOR IT.

మరణము: దానికి సిద్ధపడుట.

---

413 *With years opprest, with sorrow worn.*

రాయు: ఉన్న వాటున వచ్చుచున్నాను.

రా—అసావేరి. తా—ఝాఫ్.

ఎంతో కాలము లీవి—చింతాక్రాంతుడనై నీ—చెంత జేరితి రక్షకా= వంత లడుమగ—వ్యాధి కలుగగ—వడలి పోయిన హస్తములతో—చింత నిండిన నేత్రములతో—చెంత జేరితి జేర్చుకొనుమయా॥ ఎంతో ॥

1. దయతోడ నా చిన్న—తనమందు నా మొరల—రయముగ వినియుం
టివి=ప్రియ జనని కన్—న్నను నధికముగ—ప్రేమతో నను బెంచి నాడవు—
వయసులో నుండగను నీ భయ—భక్తులను నన్నుంచి నాడవు ॥ ఎంతో ॥

2. ఘనుడా, వెయ్యేం డ్లొక్క—దినము వంటివి నీకు—గనబడు నిన్నటి
వలెనే=దినము లిట్లు తరి—గినను నీవును—ఘనముగల నీ కృపయు దరుగు
ట—విన గనంగను గాదు ప్రభువా—నీకన్నతి మది నీయందు లేదు॥ఎంతో॥

3. బలహీనమైన నా—స్వరమెత్తి నే నింత—వరకు ననుభవించిన=వేల
యుపకారముల—ప్రేమ బాడుదు—నలయ కుండగ నుడువను మాటల—కల స్వ
రంబులతోడ నా నుతి—కలియు పర్యంతంబు బాడుదు ॥ ఎంతో ॥

4. నేను వృద్ధుడనై లేని—పోని చింతలు గలుగ—నీ నామ బలమే నాకు=
పూనికయు బల—మును నొసంగును—మోకరింపను శక్తి యిచ్చును—నీ
మిత్రము పాట బాడుదు—నిశ్చయంబుగ సంతసముతో ॥ ఎంతో ॥

Sir Robert Grant.

414 *A few more years shall roll.* S. M. D.

1. నా కింక కొంచెము
కాలంబై నప్పుడు
సమాధిలోని వారిలో
నేనున్ నిద్రింతును;
ఆ సౌఖ్య నిద్రకు
నన్ సిద్ధపర్చుమీ;
నీ రక్త ధారయందు నన్
పవిత్రపర్చుమీ.

2. నా కింక కొంచెము
భూలోక కష్టము;
ఐనప్పు డేను నిత్యము
మోక్షంబు నొందుదున్;
ఆ దివ్య క్రాంతికి
నన్ సిద్ధపర్చుమీ;
నీ రక్త ధారయందు నన్
పవిత్రపర్చుమీ.

3. నే నింక కొంచెము
దుఃఖించువాడను;
అనంతరంబు నెన్నడు
కన్నీళ్ళు గార్చను;
ఆ హర్షమునకు
నన్ సిద్ధపర్చుమీ;
నీ రక్త ధారయందు నన్
పవిత్రపర్చుమీ.

4. కొన్నాళ్ళు పోవనీ;
శ్రీ యేసు తిరిగి
ఏతెంచి శాశ్వతంబుగ
పాలించుచుండును;
ఆ జీవమునకు
నన్ సిద్ధపర్చుమీ;
నీ రక్త ధారయందు నన్
పవిత్రపర్చుమీ.

Horatius Bonar.

415 *A few more years shal' roll.*

బా. క.: యేసు శిష్యులకు సమాజ జీవిన.

రా— ఆనందభైరవి. తా— ఆది.

ధరలోపల జరుగున్—మరికొన్ని వత్సరముల్—మరికొన్ని ఋతువులును=మరియు నటు పిమ్మట—నరయ సమాధిని నిదురపోవు వారితో—సరిగా జేరెద మటన్ ॥ ధరలో ॥

1. నాదు నాత్మ నిలలో—నా దినంబుకొరకు—బ్రోది సిద్ధము చేయుమా=నీదు రక్తములోన—బీద పాపిని గడిగి—నాదు పాపము దీయుమో—మా దయగల ప్రభో ॥ ధరలో ॥

2. గట్టిగా నీ దరిని—గొట్టు తుపానులు—పుట్టును మరికొన్ని=ఇట్టి తరంగముల్—ముట్టని తావులో—నెట్టి బాధ లేక—దిట్టతో నుందుము ॥ ధరలో ॥

3. మరికొన్ని పోరాటముల్—మరికొన్ని రోడబాటుల్—మరికొన్ని

శ్రమ లుండున్ = మరికొంత కన్నీరు—దొరలిన వెంటనే—మరల దుఃఖము
నశు—మరి యేడ్పు చోటు లేదు ॥ ధరలో ॥

4. మరికొంత కాలములో—మరల వచ్చును ప్రభు—మరి తడవుండ ది
కన్ = వరదుండు మృతి నొందె—కరుణతోడను మనకై—నిరత మ్మాయన
తో మనము—పరిపాలింప జీవించున్ ॥ ధరలో ॥

Horatius Bonar.

416 *I would not live alway.*

దాయ: పో పాపు ఓ లోకమా.

రా—కేదారి. తా—ఆది.

ఇల నే నెప్పుడు బ్రతుకుట—యిష్టము లేదు—ఫలములే దది కోరుట =
పలుబాధ లిట గల్గు—నిల కొన్ని దినములే—కలిగించు సంతోష—కష్టా
లు మెండుగ ॥ ఇల ॥

1. ఇల జీవ మేమి ఫలము?—పాపం బనేకము—గొలుసు బంధించ నన్ను =
వెలపటి శోధన—కలుషంబు లోపట—పలుమారు నా కింతు—కలుగుచుం
డగ నింక ॥ ఇల ॥

2. క్షమ గల్గెనను మోదము—స్తోత్రం బిచట—నాకి సంతోష భయము
తో = క్రమముగ నే జేయు—ఘనవందనములైన—కడు శాంతమును దెల్పు—
కన్నీళ్ళతో నుండు ॥ ఇల ॥

3. ఇల జీవ మేమి ఫలము?—సమాధియే—కలిగించు నిక శాంతము = బలు
జేసు దానిలో—పల బండె, నే దాని—లోనికి పోసంబు—భయ మొంద
కుండును ॥ ఇల ॥

4. ఘన మహిమతోడ ప్రభువు—పుడమికి వచ్చి—నను లేపి తన్ను బా
డ = తన యాజ్ఞ యిను వరను—తనివితోడను సమా—ధిని విశ్రమించుచుం—
దును భీతిలేమండ ॥ ఇల ॥

5. ఎవరీ ధరణియందున—తమ ప్రభు వీడి—నివసింప దలతు రెపుడు?—రవి కాంతి మరపించి—గమ్యంబుగా నుండు—దివి గృహము చేరక—దిరుగ నెవ్వరి కోరిక—? ॥ ఇల ॥

6. పరిశుద్ధు లెదురుకొంద్రు—తమ రక్షకుడు—భ్రాతృ వర్గము రావగ— మరి ముక్తి పాటలకు—తెరపే యుండదు; ప్రభుని—చిరునవ్వే భక్తాళి— పరమ విందగు నచట ॥ ఇల ॥

Wm. A. Muhlenberg.

417 *Who knows how near my end may be.* L. M. 6 lines.

1. నా యంత మెంత దగ్గరౌనో!
సామీప్యమౌను మృత్యువు.
ఆకస్మికంబుగా పడున్ నా
మృత్యూగ్ర బాధ లెల్లను!
దేవా! శ్రీ యేసు నెత్తుచే
ఒసంగుమీ దివ్యాంతము.

2. ఓ తండ్రీ! యేసు నీతితోను
నా తప్పులెల్ల గప్పుము;
ఈ వస్త్రమున్ సుభక్తితోను
నే దాల్చి శాంతి బొందుదు.
దేవా! శ్రీ యేసు నెత్తుచే
ఒసంగుమీ దివ్యాంతము.

3. నా చావు నేడో రేపో రాగ,
నే చింత లేదు; ధన్యుడన్.
నీ రక్త భూషితుండనైన,
సురక్షితుండ నౌదును.
దేవా! శ్రీ యేసు నెత్తుచే
ఒసంగుమీ దివ్యాంతము.

4. ఈ లోగ హాయిగా జీవింతున్;
నిశ్చింతగా నిద్రింతును;
దైవాజ్ఞ నా సంతుష్టి యౌను.
కృపాళితో శ్రీ యేసుని
రక్తంబుతో నా చావును
దీవించు నం చెరుంగుదు.

Countess Emilia Juliana.

418 *Lord Jesus Christ, true Man and God.* L.M. 6 lines.

1. యథార్థ దేవ మానవా!
నీ తండ్రి సత్యప్రపాళిని
నా కియ్య వచ్చినాడవు.
శ్రమాపహాస్యముల్ మృతిన్
సహించినావు; వానిలో
నా కీవు చూపుమీ కృపన్.

2. మృతిన్ సంధించునప్పుడు,
నా కన్ను వాడునప్పుడు,
నా జిహ్వ వాలునప్పుడు,
మందంబు కాగ కర్ణము,
నా గుండె చీలునప్పుడు,
నా కీవు చూపుమీ కృపన్.

3. చీకట్లు నన్ను క్రమ్మగా,
మర్త్యాళి సాయ మూడగా,
అగత్య కాలమందున
యేసూ, సాయంబు చేయుము
ప్రాప్యంబు చేయుమీ మృతి
శమల్: లోవన్ దాటించుమీ.

4. ముదంబుతోనె రేచెదన్:
నా పక్షమై వాదింతువు,
నా పాప రాశి చూడవు,
లభించు నాకు జీవము.
నీ వాగ్దానంబుబట్టి నిన్
సంపూర్తిగానె నమ్మెదన్.

5. క్షమింపుమీ మమున్, ప్రభూ;
పై కీవు పిల్చు చిత్తము,
నాశించు శ్రద్ధనున్, మృతిన్
జయించు నమ్మికన్, భవత్
వాక్యంబు నాను భక్తిని,
అనుగ్రహించుమీ సదా.

Paul Eber.

419 *It is not death to die.*

స్వా: మేము వెళ్లి చూచితాము.

రా—ముఖారి. తా—ఆది.

మరణము కా దీ బాధ—మార్గము విడి చనిపోవ—పరమ భక్తులకు—మర
ణము కానే కాదు ॥ మర ॥

1. పరిశుద్ధుల సహ—వాసము పట్టి దేవ-పురి కేగుట—మరణము కానే రదు ॥ మరణ ॥

2. తరుచుగ కన్నీళ్ళుండు—తడి కన్నులు మూసి—తెరచుటపైన—మర ణము కాజాలదు ॥ మరణ ॥

3. నిరతము మేల్కొని యుండి—నిజమహిమ విశ్రాంతి—నిరివిగ నొంద— మరణము కాదు కాదు ॥ మరణ ॥

4. పాపపు త్రాళ్ళు తెంపి—బాధల దీర్చు చావు—మా పయి బడుట— మరణముగా నుండదు ॥ మరణ ॥

5. పరలోకమున స్వేచ్ఛన్—దిరుగుటకై కొనిపోయె—మరణము రా గ—మరణముగా చెల్లదు ॥ మరణ ॥

6. దురిత శరీరమైన—ధూళి విదల్చి నీతి—పరులను జేర—మరణముగా మారదు ॥ మరణ ॥

7. చిర జీవాధికారీ—శ్రీ యేసు! నియమిత—నరులకు నిత్య—మరణము లేనె లేదు ॥ మరణ ॥

8. స్థిరముగ నీతో నేల..సంశోధన నీవలెనె—ధర గెల్చెదరు—మరణమె కావరాదు ॥ మరణ ॥

Caesar Mahan

420 *Vanity of Vanities.*

లోకము మాయ యనుట.

రా—ధయదుకులకాంభోజి. తా—ఆది.

మాయలోని మాయ సర్వము—మాయ లోక మాయె—కాయము సదు పాయము వా—దాయ మెల మాయగ ॥ మాయలోని ॥

1. మంటిలో సర్వంబు పుట్టి—మంటి గలసి పోవుగ=ఒంటిగా వచ్చెడి యాత్మ—యొంటిగానె పోవుగ ॥ మాయలోని ॥

2. పుట్టుచుండు నొకఁడు—మృతి—బొందుచుండు నొకఁడుగ=ఇట్టి మార్పులు గల్గుచుండు—నెల్ల వేళల నిజముగ ॥ మాయలోని ॥

3. ఎంత సంపద[1] భోగము కా—సంతలోనే పీడుగ=సంత గొల్లు దీరి నట్లు—సర్వ ముడిగిపోవుగ ॥ మాయలోని ॥

4. పాపులు శిక్షింప[3] కంటికి—చూపు తృప్తి లేదుగ=మాపు రేపు లేని చోటు—జూపు జూపే చూడుము ॥ మాయలోని ॥

5. డెంద మానందంబు నిండు—బొంద దీ జగమందున=అందముగను క్రీస్తు పాద—మందు భక్తి నిల్పుమి ॥ మాయలోని ॥

6. ఆసలెల్ల గాలి మూట—లట్లు గాకె మచ్చెనా=యేసు నామామృతము గ్రోలు[4]—మింతియే సారంబుగ ॥ మాయలోని ॥

Ch Purushottam

421 *Christ's love before everything.*

క్రీస్తు ప్రేమ యెదుట సర్వము తుచ్ఛమైనది.

రా—మారువా. తా—అట.

ఏమి లేదు సుమీ జగములో యేసుని—ప్రేమ సారము కన్నను—సోదరులార—ప్రేమ సారము కన్నను—పామరం[5] బేటికి వృథా కను—దామరలు[6]. మాయగనె చీకటి—యూ మనంబున నెల్ల సత్యము—గామి గని సర్వంబు విడువు ॥ ఏమి లేదు ॥

---

[1]కలిమి. [2]కొంచెము కాలములోనే. [3]పాపము. [4]త్రాగుము. [5]అజ్ఞానము. [6]పద్మములవంటి కన్నులు.

1. దార[1] పుత్రాది బంధు శ్రేణిపై[2] మమ—కార భావము జెందుచు— దద్విషయమై—కోరి దుఃఖము లొందుచు—భ్రమ గుందుచు=భూరి మా యా జాల బంధా—కార మిది[3] యని తెలియ కీ సం—సారమంతయు నాది నాదని—యూరకే చెడిపోవ నేటికి ॥ నేమి లేదు ॥

2. ఈ దేహమునకు బ్రాణమునకు సంబంధ—మించుకైన గలదా—దేహా త్మలకు—భేదము గన వలదా—బుద్ధి గొన వలదా=ఆదినే దేహమున నా త్మ స—మాదరంబున[4] నుండు నాతను—నీ ధర్మైని విడిచి చనునప్పు—డే దయామృతవార్ధి[5] దిక్కు—గు ॥ నేమి లేదు ॥

3. జాయ[6] పుత్రోద్యాన గృహ విత్తాట్టాలక[7]—సకల వస్తు జాలము— ప్రతిష్టాను—భూతి[8] విధేయములు—నఖిల సంపదలు=నీ యవని లోపల సమర్పణ—జేయగా బడు గాని యించుక—తోయమును[9] గొని పోవ శ క్యము—లే యహో భ్రమ నొంద నేటికి ॥ నేమి లేదు ॥

Dawson.

422 *The Believer's Old Age.*

భక్తుని వృద్ధాప్యము.

రా—కాంభోజి. తా—జంపె.

సకలేంద్రియములారా—చాల మీ పని దీరె—నిక నన్ను విడి పోవు టకు వేళ యయ్యెన్=చకిత[10] మృగ శాబకము[11] పోలిక—నకట మీచే జిక్కితిని మీ—రిక దొలంగుడు యేసు నా ర—క్షకుడు వచ్చెను నన్ను గావను ॥ సకలేంద్రియము ॥

[1]భార్య. [2]సమూహము. [3]వలతొక్కటంటిది. [4]మిగుల నాదరణమందు. [5]దయారసమునకు సము ద్రమువంటివాడు. [6]భార్య. [7]కోటవాకిటమిది యిల్లు. [8]అనుభవమునకు. [9]జలమును. [10]భయపడిన. [11]లేడిపిల్ల.

1. పంచేంద్రియములారా—చల మశిగ మీ కిపుడు—వంచన సేయ మీ వశముగా దిక్కను—మించి మీ కెదిరింప లేరు ద—లంచి చూడుడు దేవ కృపలో—నుంచి నను గదిలింప మీ కరి—కొంచెమగు పని కాదు సుండి ॥ సకలేంద్రియము ॥

2. శ్రవణేంద్రియమా నీదు—శక్తి తగ్గుచు వచ్చె—వివిధ వార్తలు దగిలి వినుచుంటి వెంతో—చెవుడు నీ కిపు డనుసరించెను—దేవ దరిగాను జేరి ప్రామిశ్రక—సవినయంబుగ నేను క్రీస్తుని—శబ్ద మాలించెదను సుఖ మని ॥ సకలేంద్రియము ॥

3. కనులారా మీ వెల్గు—క్రమముగా క్షీణించె—మును జూచు చూడ్కిలో ముసుగయ్యె నికను—ఘనము గల దేవుని కుమారుడు—తన కృపాసన మిపుడు జూపను—మనసు లోపలి కన్ను దిప్పెడి—దినము లివె చనుదెంచె చూడుడు ॥ సకలేంద్రియము ॥

4. రసనేంద్రియమా నీ నీ—రసకాల మిదె వచ్చె—విసుకని మాటలను వెద జల్లినావు—పస దరిగి ముదిపైతి విపుడో—రసనమా యిక దీర నీ పని—వెసను నే నిదె యేసు కరుణా—రసము గ్రోలుచు ప్రొద్దు బుచ్చెద ॥ సకలేంద్రియము ॥

5. తను వాద్యంతము మూయు—దగిన త్వగింద్రియమా—నిను సోకునట్టి వన్నియు గ్రహించితివి—మునుపు గల నీ జిగి బిగియు నణ—గెను గదా వ్రేలాడె తిత్తులు—చనుము నీ వెంతైన నే యే—సుని స్వరూపము దాల్చ బోయెద ॥ సకలేంద్రియము ॥

6. ఘ్రాణేంద్రియమా నీవు—కడు వాసనల దగిలి—ప్రాణానిలము చేత ప్రబలితి వికను—నాశమైనవి విడును దుర్గం—ధముల పాల్పడ బోదు వికనా—త్రాణ పతియగు[1] క్రీస్తు చేతను—ప్రాణ మర్పింతును సుఖింతును ॥ సకలేంద్రియము ॥

[1] రక్షణాధికారి.

7. కడు దవ్వు[1] పయనంబు–నడిచి వచ్చితి నింక–నిశావు లేదా త్రోవ నికటమై వచ్చెన్=నడుమ నడుమను నష్టపడియుండి–నిడుమ లన్నియు గడచి పోయెను=జడుతునా మృతి నదికి నా ర–క్షకుడు వచ్చెను నన్ను గావను ॥ సకలేంద్రియము ॥

8. వెనుక దీరిన మార్గ–మును కింతైన ముందుండే–కనుపించు నా త్రోవ కంతమై యుండు=ఘన తరంగ ధ్వనులను వి–కిన మరణ నది పారు చున్నది–దినము మాత్రమె దాని పరి యా–రైనకి నావలి యొడ్డు జేరను ॥ సకలేంద్రియము ॥

9. ఈ సంసారంబునం–దేమి సౌఖ్యము లేదు–ఆశ మాత్రమె గాని యది చిరము గాదు=యేసు క్రీస్తుడు పంక్తి దేవుడు–భాసురంబగు నిర్మలాత్మయు–దాసులకు దమ దివ్యమగు కృప–చేత నిత్య నివాస మిత్తురు ॥ సకలేంద్రియము ॥

Ch Purushottam.

423 *The Believer's Life Journey.*

విశ్వాసియొక్క జీవిత ప్రయాణము

రా—ముఖారి. తా—ఆది.

పైనమైయున్నానయ్యా నీ–పాదాంబుజముల సన్నిధికి–ప్రభు యేసు నాతో నుండవే నీవు=దీనుడ భక్త దాసుండ నను కృపతో నడిపించు మెదుట నది సింహ–ధ్వానముతో మృతి వచ్చుచున్నది–దాని ఘోరా త్పాతము దొలగింపవె ॥ పైనమై ॥

1. సరణిలో నే బోవునపుడు–శ్రమ లెన్నో నను దెంచి నా–పరుగు కడ్డముగా నిలుచును ఏమో=మరణపు ముండ్లను పిరుచుటకును తి–ద్దు రవ

[1]దూరము.

స్థలు వెస దొలగించుటకును—కరుణానిధి నా సరస నుండుమీ—శరణాగ
తునకు మరి దిక్కెవ్వరు ॥ సైన్యమై ॥

2. దేవా నీ దక్షిణ హస్తముతో—దీనులను బట్టెద వెరవకుడను—నీ వా
గ్దత్తంబున కిది సమయంబు—ఆ వచనము నా జీవాధారము—దైవము తల్లి
యుం దండ్రియును దాతవు—నీవే సర్వము నిను నమ్మితి నా—త్రోవ ప్రయా
ణము తుదముట్టించుము ॥ సైన్యమై ॥

3 పొందుగా నీ భక్తియందు—డెందమానందించు నపుడు—సందియము లె
స్నేన్నే వసుదెంచి—తొందర గను నా ప్రాణము తప్పా—ధాంధత
మిశ్రము లణగించుటకై—సుందరమగు కిరణంబుల నా—ముందట న
డుచనలె ముదమున ప్రభువా ॥

4. కాలంబయ్యెన్ రా రమ్మనుచు—నీ మేఘాకృతితో వచ్చి—కాలదం
డము జిగ జిర ద్రిప్పుచు—చాల కళీలన్ మృత్యువు—మ్రోల న్నిలిచిన వే
ళను తాలిమి—దూలి చనుం గాబోలు భవతాప—ము—జాలింగని సుఖస్వర్గ
నొసగవె ॥ సైన్యమై ॥

5. నీ దివ్య రూపధ్యానంబు—నిర్మలాత్మానందకర సౌఖ్యంబు—నా దేవుని
ప్రేమామృత సారంబు—నీ దాసుని కిపు డిరవై మొసంగుచు—నా దారిని
గల సేదలు దీర్పను—నాదయ మశ్యము నంతము లేని వు—నాదములు గల నీ
సౌఖ్యము జేర్పవే ॥ సైన్యమై ॥

6. ఎండమావుల క్రీడైనట్టి—ఇహ సౌఖ్యములు త్వరగా బోవు నీ—నిండు
దరగని నిత్యానందంబు—దండిగ నీయం దుండిన ప్రాప్తిక—ఖండామృత
సౌఖ్యము లిచ్చెదవటు—తండ్రి నీ ప్రియమగు వారికి నీ—వుండిన చోట నె
యుంచుము చాలును ॥ సైన్యమై ॥

Ch. Purushottam.

424 *Thy way, not mine, O Lord.* 6s. D.

1. నీ త్రోవ మాత్రమే
ఆశింతు నో ప్రభో,
చేపట్టి నడ్పుమీ;
నిన్ వెంబడింతును.
ఆ త్రోవ కష్టమో,
సుక్షేమకరమో,
నీ తోడు కల్గగా
నా కద్ది యుక్తము.

2. నా గతి, దేవుడా,
నీవే వరించుము,
నాయొక్క మేలు నే
వరింప నేరను.
నా మేలుకీడులు,
సంతోషబాధలు,
సర్వజ్ఞ దేవుడా,
నీవే వరించుమీ.

3. నా రోగారోగ్యముల్
మిత్రులన్ శత్రులన్,
కలిమి, లేమిడి,
నీవే వరించుమీ;
నీవే దిగ్దర్శివి,
నా త్రాణ కర్తవు.
నీవే సమస్తము
నాకై వరించుమీ.

Horatius Bonar.

BURIAL.

భూస్థాపనము.

425 *Asleep in Jesus! blessed sleep.* L. M.

1. శ్రీ యేసునందు నిద్దుర!
ఆ యెంత హాయి! యేడ్పింపన్
నన్నెవ్వరైన లేపరు;
చావైన నడ్డ ముండదు,

2. శ్రీ యేసునందు నిద్దుర!
మాధుర్యమే; విషంబుతో
నా చావు ముల్లు పోయె నన్
పదంబుతో నెదుర్కొందున్.

3. శ్రీ యేసునందు నిద్దుర!
విశ్రాంతి; యేసు శక్తిని
చూపించు వేళ భీతియు
దుఃఖంబు నుండ నేరవు.

4. శ్రీ యేసునందు నిద్దుర!
ఇదే నా కాశ్రయంబగు;
దైవాజ్ఞ వచ్చు దాకను
నా ధూళి వేచి యుండును.

Margaret Mackay.

426 *Let no tears to-day be shed.*

శిశువుల భూస్థాపన.

1. బాష్పములు రాల్పకు;
పువ్వు పూచె నూరకె.
హల్లెలూయా.

2. చావు జీవమునకు
పోవు ద్వార మవును.
హల్లెలూయా.

3. పోవు పిల్ల లెన్నడు
త్రోవ దప్పి పోవరు.
హల్లెలూయా.

4. సంశ్రమ నొందక
పరమందు చేరిరి.
హల్లెలూయా.

5. ఘన యేసు పిల్లను
తన యొద్ద పిల్చెను.
హల్లెలూయా.

6. శ్రమ లేక పిల్లలు
అమరత్వ మబ్బెను.
హల్లెలూయా.

7. ఈ మా పిల్లలతో కూడన్
స్వామీ, మమ్ము జేర్చుమీ.
హల్లెలూయా.

8. రక్షకుండ, అందరు
మోక్ష మొంద నీయుము.
హల్లెలూయా.

Paris Missal XVIIIth Century.

427 *The precious seed of weeping.*

రాగం: సోదరులార విడిచి యాశ్చర్యం.

రా—ముఖారి. తా—ఝాప్.

శోకపు శ్రేష్ఠమైన విత్తనము—మరల—లోకమున విత్తుచున్నాము—ప్రాకటముగా యాత్ర యంతయు—వీకతోడ ముగించి యేమియు—శోక నిదురను సల్ప రూపము—మీకు నెదుట నున్న దిపుడు ॥ శోకపు ॥

1. క్షేమముగా మృత్యువు వీని దింపున్—మనకు—నేమమైన స్థలికి[1] బంపున్—స్వామి యగు మన తండ్రి శబ్దమె—ఈ మనుష్యుని బిల్చుచున్నది—ఆ మహా భాగ్యంబు గల్గును—ఈ మరణము దాని దెచ్చును ॥ శోకపు ॥

2. మానవుల కిలయందున లేని—యివ్వి—మానుగ బొందును బూని—తాను చూచును మనము నమ్మ—వాని నప్పుడు గనులతోనె—మానకుండగ బొట్టు నఘములు[2]—కానిపించవు క్లేశము[3]ండదు ॥ శోకపు ॥

3. నవ రక్షకుని కావలియందు—నెపుడు—తనరుచుండును క్షేమమందు—ఘనుడు విమోచనము నొసగెను—గనుక సమాధాన మతనికి—మనము మా శ్రమ దుఃఖ మిక్కడ—ననుభవించుచు నున్నవారము ॥ శోకపు ॥

4. జీవపు కిరీటమును ధరించు—నతడు—కేవలము జయము జయమంచు—దేవునికి పరిశుద్ధమని యట—నేక చేసెడి దూత గణమును[4]—భావ శుద్ధిని జేరి గీతము—ఆ విధంబున బాడుచుండును ॥ శోకపు ॥

5. ఆ పరమందు వానితో నేక—మగుచు—లోపలి ముద మెరుగుగాక—పాపులమౌ మన మెల్ల వేళల—శాపలోకమునందు యాత్రను—ఈ పగిది[5] జేయంగవలయును—దాపు జేరుసంతవరకును ॥ శోకపు ॥

Karl Johann Philip Spitta.

[1] ఏర్పరుచబడిన స్థలమునకు. [2] పాపములు. [3] దుఃఖము. [4] సమూహము. [5] విధముగా.

428 *Jesus Christ, my sure defence.*

రా—శంకరాభరణము. తా—అట.

యేసు క్రీస్తుండే నా రక్షకుడు—నా సత్య ప్రాపు—తా సదా జీవించు చుండును ॥

1. మరణ రాత్రి నిండు బాధ—కరములగు నాశలతోడ—జరగుచున్న వేరవ నేటికి—స్థిరముగా నిలుచు—నరయ నా విశ్వాస మెప్పుడు ॥ యేసు ॥
2. నా విమోచకుడైన యేసు—జీవముతో నుండ నేను—లేవకలయు జీవ పదవికి—వేవేగ తనదు—తావునకు నన్ను నడిపించును ॥ యేసు ॥
3. ధరణి నాకేమి భయంబు—శిరము బ్రతుకుచు నుండంగ—మరణ మొందనవయవంబులు—పరగు ధైర్యంబు—స్థిరముగా నిత్యంబు నుండును ॥ యేసు ॥
4. నా నిరీక్షణ ప్రభువునందు—నూనముగ నంటియున్నది—పూని ముక్తి శిలను బట్టెను—నా నిజ విశ్వాసము—దాని మృత్యువు పారదోలదు ॥ యేసు ॥
5. వ్యాధి దుఃఖ శ్వాసంబులతో—బాధ నొందు దాని క్రీస్తు—నాథుడే మహిమతో దెచ్చును—ఈ ఘనతకే చెందు—నీ ధాత్రి నశించు బీజము ॥ యేసు ॥
6. పరమ రీతి సమాధినుండి—మరల లేచు నా శరీరము—మరణము స్వాభావికంబిలన్—పరమందు మనకు—దొరకు నాత్మీయంపు జీవము ॥ యేసు ॥
7. హీనమైన బుద్ధి తుల్యంబులైన యానందములనుండి—మా యనురాగము హృదయంబులన్—మా నవ రక్షకుడా—దాన నీతో భాగం బీయుమీ ॥ యేసు ॥
8. భూమి నీ యడుగు జాడలన్—మేము నడుచునట్లు చేసి—స్వామి, త్రిప్పు మా డెందంబులన్—మే మరగు నింగిన్—మా మనంబు లల్ల నిల్పుమా ॥ యేసు ॥

Louisa Henrietta of Brandenburg.

RESURRECTION AND JUDGMENT.

పునరుత్థానమును, తీర్పును.

429 *My life's a shade: my days.* H. M.

1. జీవంబు నీడ; చా
వు కేగు రోజులు
ప్రభుండె ప్రాణము
నా మంటి లేపును.
సత్యంబు; నే లేచి యీ కం
ట జూతు నాదు రక్షకున్.

2. సమాధి నాటికి
నా రూప ముంచును;
నే లేచి విడ్తు నా
దు మంటి పరుపున్.
సత్యంబు; నే లేచి యీ కం
ట జూతు నాదు రక్షకున్.

3. నిర్బాధ సమాధీ
పరంబు చేర్తువు;
రక్షించు యేసు చా
వు మంటలనుండి;
సత్యంబు; నే లేచి యీ కం
ట జూతు నాదు రక్షకున్.

Samuel Crossman

430 *'Tis sweet rest in lively hope.* C. M.

1. విశ్వాస కార్య మమృతం
నా చావు వేళను;
దూతాళి యేగి యాత్మను
బరాన జేర్చును.

2. ముక్త్యాత్మ వాని గాంచగా
భజించు నెంతయున్;
స్వరూపమందు తన్వితో
దమంబు లందదు.

3. మదీయ పాపవాహన
శరీరధారిగా
గందున్; దయాగుణాఢ్యుని
వినూత్న పక్షగా.

4. విను న్మదాత్మ బాకల
యుత్సాహ, నాదముల్;
పునర్వి నిర్మితిన్ వసిం
తు, దక్షిణంబునన్.

5. మదక్షి గాంచు నా తరిన్
స్వజీవ దాయకున్;
మదాత్మ దెల్పు లేచుచున్
ఎవండు నీ వలెన్.

6. ఇహాన నిట్టి దల్పులన్
గృపం బిడంగను
బరాన యేసు సన్నిధిన్
ఏ సౌఖ్య మబ్బునో!

Isaac Watts.

431 *A Call to the Heavenly Path.*

రా—బిళహరి. తా—త్రిపుట.

రారమ్మ పోదము మనము—శ్రీ—పరలోక పురికి వేగరము=రారమ్మ పోదము—కూడి యింపుగ మనము—కారుణ్య యేసుని—కన్నుల దర్శింప ॥

1. నీతి వస్త్రములు ధరించి—యా—నీతి పాదుకలు తొడిగి=ఖ్యాతిగ మనకుల్ల—వ్రాతముగ [1]గూడి—ఖ్యాతిగ[2] యేసుని—ప్రస్తుతింపను వేగ ॥ రారమ్మ ॥

2. విశ్వాసమను బండ్ల నెక్కి—విశ్వస్తోత్ర పుష్పములు చేపట్టి=మీ స్వరక్షకుని కొరకు—వశ్యంబుగ కూడి—శాశ్వతాశ్రయుడైన[3]—యీశ్వరుని సేవింప ॥ రారమ్మ ॥

3. భక్తి ప్రేమను కానుకలను—మీ రా—సక్తితో గొని తేవలెను=ముక్తి బొందిన మీరు—ముక్తి కర్తను జూడ—సక్తితో[4] బోవలెను—క్షేమముగా రా రండి ॥ రారమ్మ ॥

---

[1]గుంపుగా. [2]దక్కగా. [3]శాపాపమువారైన. [4]ప్రేమతో.

4. పాపులు సేవింప తగరు—ఆ—కాపు కర్తను జూడలేరు—పాపములను బా
ప—నాపదలను బొంది—శాపము బాపిన యేసు—దాపు, చేరినవారే ॥రా
రమ్మ॥

5. నీతిముద్రను బొంది మనము—ఆ—ప్రీతి యేసుని జూడ ఘనము—భీతు
ల న్విడి మైల—నీతులన్నియు విడిచి—ఖ్యాతిగ సేవింప—భక్తితో మీరెల్ల
॥ రారమ్మ ॥

6. సందేహింపక నెవ్వరైన—యేసు—పొందు గోరినట్టులైన—బంధురం
బుగ[1] మమ్మ—సుందరమగు పరమ—విందుల జేయు నా—నందమున నమ్మి
నన్ ॥ రారమ్మ ॥

7. ఎరిగింప దరము గానట్టు—లా—వర క్రీస్తును జూచి కరము—ముదముగ[2]
యేసుని—వర చరణంబులు—తిరముగ[3] సేవించి—పరవాసుల మోదము ॥రా
రమ్మ॥

8. శృంగారమైన యీ పురిని—మిగుల—రంగుగ వెలసియున్నట్టి—యంగద[4]
లేప బాప—నింగి నుండి[5] యిలకు—పొంగుచు వచ్చిన—శృంగార ప్రభు జూడ
॥ రారమ్మ ॥

American Baptist Hymnal.

432 *Great God what do I see and hear!* 8.7.8.7.8.8.7.

1. మహాత్మ! యే మికంతయున్?
ప్రపంచ మంతమయ్యె?
విమర్శ మబ్బుమీదుగా
గనంబడెన్ నిజంబు.
ధ్వనింప బూరమృతులన్
సమాధు లప్పగింపవే
మదాత్మ! సిద్ధపడు.

2. అంత్యాన బాక మ్రోయగా
భక్తాళి ముందు లేచి,
స్వకర్త నావరింపుచున్

[1]దిట్టముగ. [2]సంతోషముగ. [3]గట్టిగ. [4]అవిటిలు. [5]ఆకాశమునుండి.

మిన్నొంది యుండు నందు!
కలంకు భీతిలేక, యా
యెదుర్కొను ప్రజాళికిన్
ప్రభుండే, తేజమూను.

3. భయంబు నిండి, పాపు లా
దహించు కోప మొంది,
ఆ కేడ్చుచుంద్రు, వారిపై
నిట్టూర్పు లుత్తమంచు,
కృపాదినంబు పోయెపో!
వడంకుచుంద్రు గద్దెమున్
ఎదుర్కొనంగ లేక.

Composite.

433 *Es ist gewisslich an der Zeit.* 8.7.8.7.8.8.7.

1. కుమారుడైన దేవుడు
మహాత్మ్య శక్తితోడ,
విమర్శ చేయ వచ్చును
జనంబులెల్ల జూడ.
ఆ నాడు నిప్పు చే యిల
నాశంబునొందు, లోకుల
నవ్వుల్ అణంగిపోవు.

2. అంత్యంపు బూరనాదము
మ్రోగంగ నా క్షణమ్మె
ఆ చచ్చినట్టి వారలు
జీవించి లేత్రు, సుమ్మీ.
ఇం దింక బ్రతుకుచుండెడి
వారిన్ యెహోవ యప్పుడె
రూపాంతరం బొనర్చు.

3. తర్వాత ప్రాణులెల్లను
ఇం దుండునట్టి వేళ
ఒనర్చినట్టి వన్నియు
లో లో తలంపులెల్ల
ఒక్కొక్క మాట, వాక్యము
లిఖించియుండు గ్రంథము
పఠింపనౌను నాడే.

4. శ్రీ దేవు సత్యవాక్యమున్
తిరస్కరించివేసి
భూకీర్తి, ఆస్తి, డంబమున్,
సుఖమ్ము గొప్పచేసి
ఆశించు వారలెల్లను
అయ్యో! పిశాచితోడను
నిత్యాగ్నిలో నశింత్రు.

5. ఓ యేసు! నాదు పేరును
ఆ గొప్పదౌ దినమ్ము
నీ జీవగ్రంథమందును
జూపట్టునట్లు లిమ్ము.
ఏ లక్ష్య నీదు నేత్రముచే
నా నేర మెల్ల దీర్చియే
వైరిన్ జయించినావు.

6. ఆ వేళ, యేసు నాథుడా,
నీ పారదీసులోను
నే జేరి నీదు చెంతగా
జీవింప దృష్టితోను
నీ గొప్ప ప్రీతిచే, నయా,
నా పేరు గూడ బిల్వుమా,
రమ్మంచు జెప్పు, స్వామి.

John Magdeburg.

434 *The Last Day.*

అంతము నాటి తీర్పు దినము.

రా—పంతువరాళి. తా—ఆది.

అయ్యో యిది యెంత దుఃఖము—ప్రభు తీర్పు వేళ—అయ్యో యిది యెంత దుఃఖము=సర్వోన్నత యెహోవా సింహాసనము చుట్టు వచ్చి[1] మందు—అయ్యో పాపాత్ములకు దుర్గమ్యులకు నిత్య ఖేద ॥ అయ్యో యిది ॥

1. తల్లి పిల్లలు గూడుదురు కలసి—తండ్రి తాత లంతా కలియుదురు=తల్లి కాల మందుల నుండి—విడబడి మరి యెప్పుడు చూడరు ॥ అయ్యో యిది ॥

2. అన్నదమ్ములంతా గూడుదురు—అక్క చెల్లెలు అందరు కలియుదురు=తమ్ముడు మరి చూడరు గాని—యెప్పుడు కల స్థలమునకు పోరు ॥ అయ్యో యిది ॥

3. భార్య భర్తలు గూడుదురు కలసి—బంధు మిత్రులు కలియుదురు అందు=గాఢ ఖేదము కలిగి సర్వ—కాలము మరి చూడ జాల ॥ అయ్యో యిది ॥

[1] అన్న.

4. క్రీస్తు మత ప్రబోధకులు స—మస్త శిష్యులూ కూడుదు రచట=వాస్తవ స్థితు లెరుగఁబడిన—వల్లనె విడబడుదు రంద ॥ రయ్యో యిది ॥

5. శిష్టులు[1] దుష్టులు కూడుదు రచట—స్నేహవంతు లందు గలియుదు=రిష్టము గాని భిన్ను లగుచు—నిక మరి యెన్నటికి గూడ ॥ రయ్యోయిది ॥

6. అల పిశాచి పాపులందరు—నపుడు కర్తకు భిన్ను లగుచు=ఘలుఁగోరు కుల నిత్య నరక—బాధల పాలు బడక పోరు ॥ అయ్యో యిది ॥

7. సాధు సజ్జనంబులెల్ల—సకిల దూతలతోడ గూడి=మోదముతో ప్రభుని వెంట—ముక్తి కేగి నిత్యులగుదు ॥ రాహా యిది యెంత విజయము—ప్రభు తీర్పువేళ—నాహా యిది యెంత విజయము ॥

Ch. Purushottam.

435 *Christ's glorious Advent.*

క్రీస్తుయొక్క ప్రకాశమైన రాకడ.

రా—ముఖారి. తా—ఆది.

నాడు వచ్చినట్లు గాదు—నేడు వచ్చుట=నేరి—చూడరాదు క్రీస్తు నింక—జోతు మెచ్చట ॥ నాడు ॥

1. మొన్నటు గొర్రెపిల్ల రీతి—నొదిగి వచ్చెఁ=నిపుడు—కోపమ సింహ మయ్యె మనకు—గుండె దిగులుఁ ॥ నాడు ॥

2. దాసునివలెను దోల్లి—జూచినాముఁ=ఇపుడు—దోసము లెంచి దండింపఁ—నరుగుచు నాడుఁ ॥ నాడు ॥

3. ఏ తిట్టు బోయిన మనకు—నెదురు వచ్చెఁ=పిడుగు—రీతి వాని యుగ్రమైన—దృష్టి హెచ్చెఁ ॥ నాడు ॥

---

[1] నాగరికులు.

4. కొండ వండ[1]లందు దాగి—యుండలేముగ=వాని—యందునుండి[2] మం
దు నగ్ని—యదిగో వచ్చెగ ॥ నాదు ॥

5. దిక్కు—గా నున్నట్లు నితర—దేవతలను నమ్మి=నట్టి—పుక్కిటి పురాణ
ములను—బోయి చెడితిమి ॥ నాదు ॥

6. విధుల బోధించు వారి—వినక పోతిమి=ఇప్పుడు—బాధ పొందె నర
కాగ్నిలో—బడ బాలైతిమి ॥ నాదు ॥

Ch. Purushottam.

436 *Jesus coming in glory.*

యేసు మహిమతో వేంచేయుట.

రా—ఘంటా. తా—ఝాంప.

మహిమతో మన యేసు—ఇలాముసకు వేంచేయును=సహోదరులారా
మన మా—మహిమలో వెలుగుదుము ॥ మహిమతో ॥

1. మంటి పురుగుల మమ్ము—కొంటివి నీ రక్తముతో=నంటు నా మహి
మలో—నంటి నుతియించెదము ॥ మహిమతో ॥

2. మోములు వంచి యేసు—నామము నుతియించి=పామరులమైన మన
ల—ప్రేమతో గప్పవాడే ॥ మహిమతో ॥

3. పాత్రులమా మేము—శత్రులమే కాదా=మిత్రులను జేసిన ఈ—చిత్ర
ము తెలియలేము ॥ మహిమతో ॥

4. శిరములపైన జీవ—కిరీటములతోను=పరమ దేవుని వరములు—మురి
యుచు[3] మరువలేము ॥ మహిమతో ॥

---

[1]గుహలు. [2]ఒద్దనుండి. [3]సంతోషించుచు.

5. వీణెలతో మనము—నానాజ్ఞామైన పాట=ఋణము చెల్లింపలేమని—య
ణగి మణిగి పాడుదము ॥ మహిమతో ॥

G Nathanael.

HEAVEN.

మోక్షము.

---

437 *Forever with the Lord!* S. M. D.

1. మా దేవు సన్నిధిన్
సదా వసించుట
యాత్మీయ జీవంబదే,
మోక్షంబు నొందుట.
శరీర మాత్మయు
దేహంబు వదలిన;
మా స్థిరవాసస్థానము
కైవల్యవాసము.

2. నా తండ్రి గృహము
విశాలమైనది.
నే మిమ్ము జేర్చుకొందు నం
మ యేసు చెప్పెను.
ఆ దివ్యవాక్యము
ధ్యానంబు చేయుచు,
నానాటికిన్ సమీపము
నేతెంచువారము.

3. మా తండ్రి గృహము
మా కెంత ప్రియము!
అందుండు సఖీలాపుతో
నాశించువారము;
సువర్ణ వీధులు
ముత్యాల ద్వారముల్
మా యంతరంగదృష్టితో
వీక్షింపగలము.

4. మా దేవు సన్నిధిన్
వసింపబోవుచు,
జయోత్సవంబు చేయుచు,
నీలాగు నందుము:—
మృతీ! నీ కిప్పుడు
సర్వపరాజయము.
మాకున్ జయంబు యేసుకు
మహా ప్రభావము.

James Montgomery.

438 *Jerusalem the golden.* 7. 6. D.

1. ఓహో, యెరూషలేము,
సువర్ణస్థానమా!
నీయందు దుష్టి క్షేమ
మింపార నుండుగా
సజీవ మిచ్చు నన్ను
పానాదు లెంతగా
మోక్షంపు దివ్యమన్న
నీలోన తిందుము.

2. సియోను కొండపైన
శుద్ధాత్ములే సదా
హింసా నిరోధమైన[1]
సంతోష మొందగా
నుత్సాహ ఘోషచేతి
శ్రీ రక్తసాక్షులున్
మా ప్రీతి గల్గు నేతన్
స్తోత్రింతు రెన్నడున్.

3. దావీదు గొప్ప గద్దె
పైనున్న యేసాహో!
గెల్పున్న సంతసంబు
ప్రాప్తించువారిదే
కీర్తించు పాట వించు
దానే ప్రసన్నుడై
ఈ యెల్లరన్ వరించు
సౌభాగ్య మిచ్చునై.

4. ఓ దివ్యపట్టణంబ!
విశ్రాంతిస్థానమా!
నిన్ చేరగా సుఖంబ
యాశింతు నెంతగా
ఓ యేసు నన్ను గూడ
నీయొద్ద చేర్చుమా!
ఆ భాగ్యమేను జూడ
సంతుష్టుడన్ భళా!

Bernard de Morlaix.

439 *Jerusalem, my happy home.* C. M.

1. సుఖాలయమ్ యెరూషలేమ్!
ప్రియంబు నా కదే.
శ్రమల్ ముగించి యెప్పుడు
ముదంబు కిర్గనో.

2. పరంపు గోడ గమ్మముల్,
బలంపు దుర్గముల్,
సువర్ణవీధు లెప్పు డీ
కనుల్ కనుంగొనున్.

[1] శాంతనము.

8. మదీయ దేవుపట్నమా!
ఇకెప్పు జూతు నిన్?
సమాప్తి నొందు నే యటన్
సబ్బాతు సంఘముల్.

4 ప్రవక్తసాక్షి ప్రేషితుల్
వసింప యేసుతోన్
ఇహానమందు నా ప్రియుల్
వసింత్రు వారితోన్.

5. సుఖాలయం జెరూషలేమ్!
మదాత్మ కోరు నిన్
కనంగ నీ ముదంబునున్
ముగించు నా శ్రమల్.

Composite.

440 *There is a land of pure delight.* C. M.

1. అమర్త్యగా సుభక్తులు
హర్షించుచుండెదరు
విముక్తి కల్గు లోకము
వెలుంగుచుండెడున్.

2. ఆ రమ్య పుష్పరాజితం
బౌ రాజ్యశ్రేష్ఠము
దూరంబు కాదు, మృత్యువే
ఛేదించు దానిని.

3. పూర్వంబునందు యూదులు
యొర్దాను దాటినన్
పురంబు కాన జూచిరి,
మే మట్టివారము.

4. యొర్దాను దాటినంతనే
యా దివ్య కాననున్
దుర్దశ పోయి శాశ్వతిన్
సుఖింతు మెప్పుడు.

Watts.

441 *I'm but a stranger here.* 6.4.6.4.6.6.6.4.

1. విదేశి నిచ్చట:
ముక్తే యిల్లు
అరణ్య మీ భువి:
ముక్తే యిల్లు.

విపత్తు దుఃఖము
నాచుట్టు నుండును;
ముక్తే స్వదేశము,
ముక్తే యిల్లా.

2. తుపాను రేగనీ
ముక్తే యిల్లా.
నా యాత్ర కొంచెమె
ముక్తే యిల్లా.
వేదించు కష్టముల్
తొలంగు వేగమే
నా యిల్లు చేరదన్
ముక్తే యిల్లా.

3. నా యేసు చెంతను
వసింతును
మహోన్నత స్థితిన్
ముక్తే యిల్లా.
సద్భక్తులున్ నను
ప్రేమించు వారును
నచ్చోట నుందురు;
నన్ జేర్పును.

4. చిరాకు బుద్ధిని
హరింపుము;
హీనుండనైనను
ముక్తే యిల్లా.
జీవాంత మందున
స్వదేశగామిడి
ప్రభ్వా నన్ బిల్వుమీ
ముక్తే యిల్లా.

Thomas R. Taylor.

---

442 *I'm but a stranger here.*

బాధ ఆనందముగు ముక్తే నా మందిరము.

రా—సురటు. తా—ఆది.

పరలోకమే నాదు—స్థిరమైన గృహము—ధరమీద వసియింతు పర
దేశి వలెనే ॥ పర ॥

1. ఘోర భీకరంబౌ నె—డారియై యుండి—వేపు జేసిడి వెలిం—కిరవై
యున్నదిగా॥ పరలోక రాజ్యంబో—బహుగ నా స్వంత—పురము నా
తండ్రి—భూమియై వెలయు ॥ పర ॥

2. ఇల నెన్ని గాలి వానలు చుట్టుకొన్నన్—కొలది కాలమె యాత్ర గలదు; భయమేమి?=పలు కష్టములు వేగ—తొలగి నా యిల్లు—కొలది కాలములోనే—వెలయ జేరుదును ॥ పర ॥

3. పరమందు రక్షకుని—ప్రక్క—నే నిలచి—కర మహిమ నొందుదును—గలిసి భక్తులను=పర రక్షకా, నేను—పరగృహము జేర—నిరతం బా ప్రియములతో—నిలుకడగ నిమ్ము ॥ పర ॥

4. క్షితినైన నే నెట్టి—స్థితియందు నున్న—వేరేది సంతుష్టి—మతి నిచ్చి కావు=కుటిలంబు విడ నీదు—కుడి చేతి ప్రక్క—నతిమోద మిమ్ము నా—నాతివైన యేసూ ॥ పర ॥

Thomas R. Taylor.

443 *The Journey of Life.*

జీవన యాత్ర.

రా. ముఖారి. తా—ఆది.

పరదేశులమో—ప్రియులారా మన=పురమిదిగా దెవుడు—నిజముగ ॥ పరదేశుల ॥

1. చిత్ర వస్తువులు—చెరాడి యొక వి=చిత్రమైన సంత యీ—లోకము ॥ పరదేశుల ॥

2. సంత గొల్లు తమ—సడలిన చందం=బంతయు సద్దణగున్—నిజముగ ॥ పరదేశుల ॥

3. మాయ లోక మిది—ఛాయను బోలును=మాయ మాయ మాయ—యంత్రయు ॥ పరదేశుల ॥

4. స్థిరమని నమ్మకు—స్థిర మెవ్వరికిని=పరలోకమే స్థిరము—నిజముగ ॥ పరదేశుల ॥

5. మేడలు మిద్దెలు—మేలగు సరుకులు=పాడై కనబడవే—నిజముగ ॥ పరదేశుల ॥

6 ధన ధాన్యంబులు—నరునకు మానవు=పస పాటులు మాయ—నిజముగ ॥ పరదేశుల ॥

7. పరువు ప్రతిష్ఠలు—పలు శాస్త్రంబులు=పిరపిర నశియించున్—నిజముగ ॥ పరదేశుల ॥

8. ఆటలు పాటలు—హాస్యంబులు నొక=నాటను బోవు గదా—నిజముగ ॥ పరదేశుల ॥

9. కలిమి లేములు—కాపటి కుండలు=వెలయుంగా మాయ—నిజముగ ॥ పరదేశుల ॥

10. తిన్నది తినవలె—కన్నది కనవలె=విన్నది వినవలెగా—నిజముగ ॥ పరదేశుల ॥

11. ఎన్ని నాళ్ళు మన—మిలలో బ్రతికిన=మన్నై పోవునుగా—దేహము ॥ పరదేశుల ॥

12. వచ్చితి మిపటికి—వట్టి హస్తముల=తెచ్చిన దెద్దియు—లేదు గదా ॥ పరదేశుల ॥

13. ఎట్లు వచ్చితిమి—యీ లోకమునకు=నట్లు వెళ్ళవలయున్—మింటికి ॥ పరదేశుల ॥

14. యేసు నందు వి—శ్వాసం బుంచిన=వాసిగ నిను జేర్చున్—పరమున ॥ పరదేశుల ॥

15. యేసే మార్గము—యేసే సత్యము=యేసే జీవముగా—నిజముగ ॥ పరదేశుల ॥

16. క్రీస్తువుండ లే–యేసు జేరుమా=క్రీస్తే మోక్షంబు–స్థిరముగ ॥ పర
దేశుల ॥

M. Sadhuvu.

This is not our rest.

444 ఈ లోకము విశ్రాంతి లేనిది.

రా—శుద్ధకాంభోజి. తా—జంపె.

ఏది నా విశ్రాంతి–యీ లోకమందు=నే నెక్కడ గనుగొన్న–లేదు సుఖ మెచట ॥ నేది నా విశ్రాంతి–యీ లోకమందు ॥ మేదురా[1] మోద[2] ని–త్యోన్నదగ్ర[3] మోక్ష పుర=భేదనము[4] చేరకున్న–లేదు సుఖ మెచట ॥ నేది. నా విశ్రాంతి ॥

1. బహు భయంకర సింహ–పటు గర్జనములతో–విహరించి సైతాను–వీరుడై నిలువ=సహా మృగ శాబకము[5]–లట్లు సద్భక్తు లా–యహితుతో[6] నెదిరించి–యుని[7] సేయ వలయు ॥ నేది నా విశ్రాంతి ॥

2. నా కోరికలు క్రింది–లోక సౌఖ్యములపై–బోకుండ మది నిల్పి–పోరాడ వలయు=నాకాశ రాజ్యంబు–హస్త కృత భవనంబు–చేకూరు దనుక నని–సేయు పని యుండు ॥ నేది నా విశ్రాంతి ॥

3. కష్టములు తెరలెరలు–గా వచ్చిన మదాత్మ–దృష్టి దప్పక యోర్చి–తిరమంద వలయున్=స్పష్టమగు నా త్రోవ–పయనంబు తుద ముట్ట–నిష్టమగు నా యింటి–కేగు నందాక ॥ నేది నా విశ్రాంతి ॥

4. కోరింద పొద చుట్టు–కొని యుండ నిమ్ము నే–గోర నిచట గులా

[1] దట్టమైన. [2] సంతోషముచేత. [3] గొప్పదియైన. [4] పట్టణము. [5] పిల్లలు. [6] శత్రువునితో. [7] యుద్ధము.

ఓ–కుసుమ[1] శయనంబు=నే రీతిపైన నా–యేసు రొమ్మును జేరి–భూరి సుఖ మొందెద వి–చార మిక నేల ॥ నేది నా విశ్రాంతి ॥

5. యేసు ప్రియ మించుకే–నెఱిగి గన్గొను వేళ–నా సంతసము నిండు–భాసి చను వెతలు=వాసరాదిని మంచు–పగిది తళతళలాడ–భాసిల్లు కన్నీళ్ళు–పదు నికి పోవు ॥ నేది నా విశ్రాంతి ॥

6. ఉండునే సందియము–లుండునే దుఃఖములు–గండములు డీయను చూపి–పైకి గాగలవే=మెండుగా మధురమై–యుండు నా తండ్రితో–దండిగా గడియ నే–పుండినను జాలు ॥ నేది నా విశ్రాంతి ॥

7. నడుముపై నొక సంచి–బడి కఱ్ఱ చేతిలో–నిడికొనుచు శత్రువుల–పుడమి వే గడుతున్=నడు దారి కరుకు నె–న్నగ వేగ రక్షింప–బడు దునని పాడి చని–పరమ సుఖి నాదు ॥ నేది నా విశ్రాంతి ॥

Ch. Purushottam.

445 *Looking Heavenwards.*

పరమ భాగ్యము కనిపెట్టుట.

రా–శ్రీ. తా–అట.

యేసును జూచుట యెన్నటికో–పరవాసుడ నగుట యెన్నటికో=భాసురముగ నా పరమ జనకు సిం–హాసనమున దూతాదుల మధ్యను ॥ యేసును జూచుట ॥

1. బలితంబగు పైశాచిక బంధన–పాశము వదలుట యెన్నటికో=సలలితముగ[3] నా సద్గురు పాద–స్థలమున నెరగుట యెన్నటికో. ॥ యేసును జూచుట ॥

[1]పన్నీరు పుష్పము. [2]ఎదురుగాని. [3]చక్కగా.

2. ధాత్రి కష్ట దుఃఖాబ్ధిని మన మిక—ధాటిగ దాటుట యెన్నటికో= మైత్రితోడ పరమాత్ముని చేరను—మనసు తీర మను[1] టెన్నటికో ॥ యేసును జూచుట ॥

3. కాంచన మకుటము[2] కనకపు వీణయు—ఘనముగ దాల్చుట యెన్నటికో= అంచితముగ[3] హల్లెలూయా పాటల—నానందించుట యెన్నటికో ॥ యేసును జూచుట ॥

4. శోధన బాధల నీ ధర బొందక—శోకము గెల్చుట యెన్నటికో= సాధూత్తమ జన సాంగత్యమ్మున—సంతస మొందుట యెన్నటికో ॥ యేసును జూచుట ॥

5. నీతి రహిత పైశాచిక భట గణ[4]—నిందలు బాయుట యెన్నటికో= ఖ్యాతిగ శ్రీ పరమాత్ముని కొలువున—గట్టిగ కుదురుట యెన్నటికో ॥ యేసును జూచుట ॥

6. జరయు[5] వ్యాధి సంశోక మరణములు—జొరని చోట నుండుట యెన్నటికో= పరిశుద్ధతయును బరమానందము—ప్రజలు పదము జేరు టెన్నటికో ॥ యేసును జూచుట ॥

7. భూనభః ప్రభు విచ్చెడి ఫలములు—బొంగి భుజించుట యెన్నటికో= జానుగ నిత్యము జీవ జలమ్మున—సంతుష్టుడ నగు టెన్నటికో ॥ యేసును జూచుట ॥

Anon.

[1] బ్రతుకుట. [2] బంగారు కిరీటము. [3] ఆశ్చర్యముగా. [4] బంటులసమూహము. [5] ముదిమి.

446 *Heaven is my home.*

మోక్షము విశ్వాసుని గృహము.

రా—సురటు. తా—అట.

ఆనందమగు ముక్తి—యే నా మందిరము=జ్ఞాని మానుగ జూచు—దా
ని సుందరము ॥ ఆనంద ॥

1. పరదేశివలె దేహ—వరణమం దుందున్—ధరణి కాననముగా[1] దర్శింపు
చుందున్—నెరి[2] దుఃఖ సుఖములు—సరిగా భావింతున్=పరిశుద్ధాత్ముని
వేడి—పరి తృప్తి నుందు ॥ నానంద ॥

2. బహు శోధనలు నాపై-బడి వచ్చునపుడు—నహితాంధతమము[3] న
న్నడ్డుకొన్నపుడు—నిహ బాధలన్ని—నన్నెదిరించినపుడు=నహహ యేసుని
వల్ల—నమృతుడ నెపుడు ॥ నానంద ॥

3. ముందు నా మనసు దే—వుని కప్పగింతు—నందరి నస్మత్తుల్యముగా[4]
ప్రేమింతున్—సందేహ రాహిత్య[5]—సరణిలో[6] నిల్తుం=బొంద బోయెడి
ముక్తి—భువియందె గాంతు ॥ నానంద ॥

Ch. Purushottam.

447 *God shall wipe away all tears from our eyes.*

నీతిమంతుల ప్రకాశము.

రా—మారువా. తా—త్రిపుట.

పరిశుద్ధ పరిశుద్ధ—పరిశుద్ధ యని విన—బడు పుర మదిగో—పద పదరె
ప్రియులారా=పరమేశ్వరునిచేత—బరిపాలనము గల్గి—చిరమై భాసురమై
సు—స్థిరమై సుందరమైన ॥ పరిశుద్ధ ॥

[1]అడవిగా. [2]విస్తారమైన. [3]చీకటి. [4]నాతో సమానముగా. [5]లేని. [6]మార్గము.

1. రవి[1]తోను కుముదబాం—ధవు[2]తోను మరి దీప—చ్ఛవి[3]తోను దాని—
కవసర మింత లేదు=అవిరతమున[4] క్రీస్తు—డందుండు ప్రభతో[5] సం—స్తవ
మై[6] వైభవమై యు—త్సవమై వెల్గుచు నుండు ॥ పరిశుద్ధి ॥

2. గొదరైన[7] మరి యే యా—పదరైన[8]—మొదలే లేకుండు న—ప్పుర
వాసులందు=మృదు జీవోదకము—లర్మిలి[9] నిరంతర మిచ్చు—గుదురుగ నె
దురుగ—గూర్చుండి యువరాజు ॥ పరిశుద్ధి ॥

3. ప్రభు కృపాసనము లో—పలి నుండి ప్రవహించి—శుభమైన నది
యుండి—సుఖ మిచ్చు నచట=నుభయ తీరములందు—నుండు వృక్షములు
సౌ—రభ[10] దీప్తి శుభములై—రక్షా ఫలము లిచ్చు ॥ పరిశుద్ధి ॥

4. జననంబు మరణంబు—సంసార సుఖ బాధ—లనుభవించుట గల్గ—దా
పురమునందు=మును నీతికొరకు కాప—దను బొందు తన వారి—కను నీళ్లం
తయు దుడుచు—మని దేవుడందుండి ॥ పరిశుద్ధి ॥

5. వెలకందరాని ని—ర్మలమైన ఘన జీవ—విలస[11]త్కి—రీటము—ల్గల వప్పు
రమున=బిలిచినప్పుడె విభుని—పెండ్లి విందున కేగు—కుల బంధువులకు
ని—చ్చల నిచ్చు దేవుండు ॥ పరిశుద్ధి ॥

Ch. Purushottam.

448 *Blessedness of the heavenly state.*

పరలోక భాగ్యము.

రా—నాట. తా—ఛాప్.

పరములోన—బరములోన—బాప మేమి లేదుగా—నరయ దాని—గోరు
వారి—కాళ్ళ యిందు లేదుగా ॥ బరములోన ॥

1సూర్యుడు. 2చంద్రుడు. 3కాంతి. 4శాశ్వతముగా. 5కాంతి. 6స్తోత్రములతో నిండినది.
7ఆకలి. 8దప్పిక. 9ప్రేమ. 10పరిమళము. 11ప్రకాశమైన.

1. వృద్ధ సర్ప మనెడు వాని—సుద్దులందు లేవుగా—సద్దులేని చోట నె
ప్పుడు—స్వామి సేవ గల్గుగా ॥ పరములోన ॥

2. ఎల్ల రోగ శ్రమలు మాకు—నీ స్థలంబు లోనెగా—గల్ల గాదు క్రీస్తు
మనకు—గంటి నీళ్ళు దుడుచుగా ॥ పరములోన ॥

3. అంధకారమైన కార్యము—లా స్థలాన లేవుగా—సందె వెలుగు వెలు
గునట్లు—స్వామి సన్నిధి యుండుగా ॥ పరములోన ॥

4. దొంగవాని వలన మనకు—దోపు లేమి లేవుగా—నంగలార్పు దీర్చి
క్రీస్తు—ఆశ్రయముగ నిల్చుగా ॥ పరములోన ॥

5. అన్న పానములందు నీకు—నాశ యేమి లేదుగా—గన్న తండ్రి కన్న
మిగుల—ఘనుని ప్రేమ గల్గుగా ॥ పరములోన ॥

G Nathanael.

449 *The Heavenly Jerusalem.*

పరమ యెరూషలేము.

రా—బంగాళాఝురి. తా—ఆది.

పరమ దేశ మిదిగో—నూతన—యెరూషలే మదిగో — సోదర—తిర
మగు పుర మది—దివ్య సుందరము—తరము గాదు త—ద్దయు వర్ణింపగ
॥ పరమ దేశ ॥

1. ద్వాదశ రత్నము లా—ప్రోలు[1] పు—నాదులుగా నుండు—సోదర—
యాదట దీరగ—నాణి మౌక్తిక[2] వి—నోద ద్వారముల—నూనయి వెల
యు ॥ పరమ దేశ ॥

2. శుద్ధ సువర్ణమున—నెంతో—శుద్ధిమార్గ ముండు—సోదర—శుద్ధు లెల్ల
పరి—శుద్ధ గానముల—శుద్ధుని నెప్పుడు—స్తుతి యొనరింతురు ॥పరమ దేశ॥

[1] పట్టణము. [2] ముత్యము.

3. పరమ జనకు సముఖం—బచ్చుట—నరులతోడ నుండున్—సోదర—నరులు దేవుని—నరులై యుందురు—పరమాత్ముడు దన—వార్తలతో నుండును ॥ బరమ దేశ ॥

4. కన్నీ రుండదుగా—దేవుడు—గన్నుల దుడుచునుగా—సోదర—యొన్నగ మరణం—భీక నుండదు మరి—చెన్నుగ ఖేదము—శీఘ్రము దొలగును ॥ పరమ దేశ ॥

5. పరమ పురమునందు—దేవుని—కిర వొక టుండదుగా — సోదర—పరమ జనకుడును—గొర్రెపిల్లయును—మురువుగ నొక మం—దిరమై యుందురు ॥ పరమ దేశ ॥

6. రవి చంద్రుల తోడన్—నిజముగ—నవసర ముండదుగా—సోదర—యవిరతముగ యేసు వెంఘున తర వై—భవమై ప్రభతో—బరగుచు నుండును ॥ బరమ దేశ ॥

7. సతతం బిచ్చోట—సాధులు—స్తుతి సేతురు దేవున్—సోదర—యతులితంబుగా—హర్ష మతుటమును—సతతము దాల్తురు—స్వామి సన్నిధిని ॥ బరమ దేశ ॥

8. ఆకలి యుండదుగా—నిజముగ—నాతల ముండదుగా—సోదర—ప్రాకటముగ జీ—వ జలం బచ్చుట—నీకు నొసంగును—నిరతము వరదుడు ॥ పరమ దేశ ॥

9. ప్రభు సన్నిధినుండి—పారును—శుభ నది సుఖ మియ్యన్—సోదర—యుభయ తీరముల—నుండు తరులు సౌ—రభ[1] దీప్తిని శుభ—రక్షణ ఫల మిడు ॥ పరమ దేశ ॥

M. Sadhuvu.

[1] పరిమళము.

450 *Lift up your heads, O ye gates.*

మోక్ష ప్రవేశము.

రా—ముఖారి. తా—ఆది.

ఎంతో - శృంగారమైనది - యేసుని చరిత - మిది యెంతో వేడ్కా - యున్నది - మోక్ష ప్రవేశము = అంతట తేజో - వంతుడు క్రీస్తుడు - చెంతను దూతా - శ్రిత జన పఙ్క్తులు - వింతగ నడువగ - సంతత నవ్యవ - సంతము[1] గల్గి య - నంత జీవ రస - కాంత ఫలోప వ - నాంతర విమల ద - ప్రాంతంబున గల - పరమ పురమునకు = సంతసమున జనె - జయ శబ్దముతో ॥ ఎంతో శృంగార ॥

1. తెరిచి - ముయ్యంగ రానట్టి - ద్వారములార మీ - శిరము లెత్తుకొని యుండుండి - అనాదిగ నుండు - వర కవాటములారా మీర - లెత్తంగ బడుడీ = సురుచిర[2] మహిమ - స్ఫురణలు[3] గల బం - ధురతర[4] పంక్తు - ధ్వని కరులగు[5] భీ - కర దురితాత్ముల - దురమున[6] జదిపి[7] య - పరిమిత బల జయ - వీరుదాంకితుడై[8] - చిరముగ నూతన - యెరూషలేము పుర - పరిపాలన త - త్పరుడై యిదిగో = నెరవుగ వచ్చెను - నిజ భక్తులతో ॥ ఎంతో శృంగార ॥

2. సుందర - మందా నిలమందు[9] - జీవ సంజీవా[10] - నంద సౌఖ్య ప్రదమై యుండ - రేబగ లంటని - మందిర వాసు లప్పుడు - జయ జయ శబ్దము లొందుగ క్రీస్తుని - బొగడుచు బాడుచు - సంధ్వని పరమా - నందంబున మీ - రందుచు సందరి - కిందగు రాజాగ - ఘన వందనములు - వరుస నొనర్చుచు - నందముగా ప్రభు - జెందిన భక్తుల - బృందము[11]లగు

[1]నూతనమైన వసంతఋతువు. [2]సుందరమైన. [3]కాంతి [4]మిగుల దట్టమైన. [5]శత్రుతుల్యులైన. [6]యుద్ధమునందు. [7]సంహరించి. [8]నామముచేత ప్రకాశించువాడు. [9]చల్లగాలి. [10]జీవము కలిగినట్టువంటిని జీవము ఇచ్చునట్టువంటిని. [11]సమూహము,

దగు - విందు లొనర్చిరి—పొందిక కలిగెను - భూమికి ముక్తికి ॥ నెంతో శృంగార ॥

3. వెలకం - దరానట్టిపసిడి - కిరీటములు - చెలిమిన్[1] బరిశుద్ధవంతుల - శిరముల పై బెట్టి - కళలీను[2] ధవళ వస్త్రములు - గట్టంగ నిచ్చి—చెలువుగ మరి వా - రల చేతుల లో - పల విజయాంకిత - పర్ణము లొసగి స - కల దూతలు భ - క్తులతో గూడి వి - మల పీఠము ముం - దట నిలువంబడి - పొలుపుగ[3] దమ దే - వునకును క్రీస్తుని - కెలమిని[4] స్తోత్రము - బల ఘన మనిశము[5]=గలుగును గాకని - పలికి నుతించిరి ॥ ఎంతో శృంగార ॥

4. పరిశు - ద్ధవంతు లప్పుడు - శాశ్వతానంద - భరితులై వీణలు ధరియించి - పాటలు బాడుచును - గురు రాయడైన తను ప్రభుని - గుణములు వర్ణించి—కరుణను నీ ర - క్తముచే మము నం - దరి ధరణిం గల - నర వంశస్థుల - తరములలోనుం - డి రహిన్[6] దేవుని - కొరకు గదామము - కొని యుంటివి మరి - మురువుగ[7] నిక దే - వుని సముఖంబున - దొరలను అర్చక - వరుల జేసితివి—ధర యేలుదు మిక - సరియని మ్రొక్కిరి ॥ ఎంతో శృంగార ॥

Ch. Purushottam.

PROCESSIONALS.

ఆగమన కీర్తనలు.

451 *Onward, Christian soldiers!* **6. 5. D.**

1. క్రీస్తు యోధులార!
యుద్ధ మాడుడీ;
క్రీస్తు సిల్వ మీరు
పట్టి గెల్వుడీ.

[1]దక్కగా. [2]కాంతినిచ్చు. [3]చక్కగా. [4]తెప్పగా. [5]నిత్యము. [6]ప్రియముగా. [7]చక్కగా.

మన రాజా క్రీస్తు
దండు నడ్పును.
చూడుము మాకు ముందు
క్రీస్తు ధ్వజము.
॥ క్రీస్తు వీరులార!
యుద్ధ మాడుడీ;
క్రీస్తు ధ్వజ మెత్తి
జయ మొందుడీ ॥

2. ఇహ రాజ్యకీర్తి
వాడిపోవును;
క్రీస్తు రాజ్యమైన
నిత్య ముండును.
సాతా నాధిపత్య
మాగిపోవును;
క్రీస్తు దివ్యసభ
లోక మొందును.
॥ క్రీస్తు వీరులార! ॥

3. ఓ జనంబులార!
వచ్చి చేరుడీ;
జయకీర్తనంబు
నెత్తి పాడుడీ;
కీర్తి, స్తుతి, ఘన
మెన్న డుండును;
మన క్రీస్తు రాజా
నిత్య మేలును.
॥ క్రీస్తు వీరులార! ॥

S. Baring-Gould.

452 *We march, we march to victory.* P. M.

1. పదండి గెల్వ పొందను,
అదిగో! ప్రభు సిల్వ ముందు;
పైనుండి చూచు కృపాతు మి
టుల్
ప్రభు చావె, సత్కారంబు
వెలుంగు విధుం డిడె శక్తిని
ఎదుర్కొనుండు యేసున్
దిన పుత్రు లొంద దత్ప్రభుని
చన గొట్టుడి రేయి సేనన్;

2. సదాత్మ యోగ ఖడ్గము;
మన రక్షణయే శిరస్త్రా
ణము; యేసు సిల్వయే సత్ధ్వ
జము;
అవతారమె విలాసమ్ ॥ ప ॥

3. పదండి దైవ శక్తితో
సైతాను భయంబు లేదు
ప్రభు వుండి పార్శ్వమునన్ మ
నతో
సభ గీడు నుండి కాచు ॥ ప ॥

4. పదండి యీయుద్ధాలతో
పైకెత్తుడి బావుటాను
మనల నిర్భయుండు గన్ కృపతో
ప్రభు చాపె సత్కారంబు ॥ ప ॥

G. Moultrie.

453 *Stand up, stand up for Jesus.* 7.6.D.

1. ఓ యేసు భక్తులార,
మీ రాజధ్వజము
గ్రహించి సాహసించి
పోరాడి గెల్వుడీ;
విశ్వాసులార, రండి,
మీ రక్షణార్థమై
ప్రయాసపడ్డ యేసు
విజయ మిచ్చును.

2. మీయం దసూయబట్టి
మీ యాత్మ నాశము
నెన్నడు గోరునట్టి
యనేకు లుందురు;
మీ కెల్ల యేసు పేరు
వచించి యీయనే
సర్వాధికారి యంచు,
సేవింపవలెను.

3. ప్రచండమైన దండు
పోరాడ లేచినన్,
విరోధి శక్తికొద్ది:
మరీ తెగించుడీ;
స్వకీయ శక్తిగాక
శ్రీ యేసు నామమున్
స్మరించి వానియందు
విశ్వాస ముంచుడీ.

Horatius Bonar.

454 *Forward be our watchword.* 6. 5. 12 lines.

1. శిరసా వహించి
దేవు నాజ్ఞను,
దండురీతి ముందు
సాగుచుందము.
పూర్వస్థితికైన
లక్ష్య పెట్టము;
క్రీస్తు నడుపుచుండ
భయ ముండునా?
రణరంగమందు
యుద్ధమాడుచు,
జయ మొందుదాక
ముందు పోదము.

2. బాల్యదశలోను
యౌవనంబున
వ్యవహారదశన్
ముందు పోదము;
జీవకాలమంత
ముందు సాగుచు,
వెన్న డేని వెన్క
చూడకుందము.
శక్తిలేక యేమి?
శక్తి నొందుచు
వెడ తెగకుండ
ముందు పోదము.

3. భూజనంబులందు
వార్త చాటుచు
క్రీస్తు ధ్వజ మెత్తి
ముందు పోదము;
జ్ఞానదీప్తి నిచ్చి
ఆత్మ రోగమున్
అంధకారస్థితిన్
తొలగింతుము.
సర్వ దుర్నయంబు
గొట్టివేయుచు
సత్య న్యాయనీతుల్
స్థిరపర్తుము.

4. యేసు ప్రీతిపర్చు
భక్తులందరు
వెన్న లేని సౌఖ్య
మొంద యోగ్యులు;
ఇట్టి కండ్లు దాని
కాన నేరవు;
ఇట్టి చెవులైన
విన నేరవు;
అంతరంగదృష్టిన్
యేసు జూచుచు
స్థిరచిత్త మొదిం
ముందు పోదము.

5. అంతరంగదృష్టిన్
మేము తేటగా
దేవపట్టణంబు
జూడగలము.
సర్వత్రన్ సువర్ణ
వీధు లున్నవి;
నా కిళ్లన్ని ముత్య
మయమైనవి.
అందు సంతసంబు
నిత్య ముండును,
మోక్షమందు జేర
ముందు పోదము.

6. ఇహమందు దుఃఖ
మందు సుఖము.
ఇహమందు పాప
మందు మోక్షము.
ఇందు భవరోగ
మందు క్షేమము.
ఇందు మరణంబు
నందు జీవము.
ఆలస్యంబులేక
వేగిరించుచు,
మోక్ష మొందుదాక
ముందు పోదము.

H. Alford.

455 *Praise the Lord of Heaven.* 6.5.6.5. D.

1. మింటి దేవు నిందు
సంస్తుతింపుడీ,
దూతలార! చుక్క
లార!. తేజమా!
వాయు డాజ్ఞ నియ్య
బైన లేచెడు
మేఘమా! జలంబ!
పాడుచుండుడీ.

2. అబ్ధి యూటలార!
కొండలార! యో
దేవదారు వాద
వృక్ష వర్గమా!.
ఆవిరీ! హిమంబ!
అగ్ని! వాయువా!
దేవు నిచ్ఛ సల్పి,
ప్రస్తుతింపుడీ.

8. జీవకోటి! సృష్టి!
రాజ సంఘమా!
మర్త్యులార! కర్త
పేరు శ్రేష్ఠము;
గద్ద మిన్ను, పాద
పీఠ మీ భువి;
ఉన్నతిన్ స్తవంబు
సేయుచుండుడీ.

T. B. Brown.

456 *Soldiers of Christ, arise.* S. M. D.

1. క్రీస్తు యోధులారా!
జిరా[1]ను దాల్చుడీ;
దేవుడు తన కొడుకు
ద్వారా నిచ్చు శక్తిన్;
సేనల దేవుని
శక్తితో నుండుడీ;
యేసున్ నమ్మువాడే జయ
శాలి కన్న గొప్ప.

2. వాని శక్తితో వా
ని నానుకొనుడీ;
దేవుని యాయుధంబులు
ధరించుకొనుడీ;
అన్ని పనులు యు
ద్ధముల్ గతింపగా,
గెల్తురు, పూర్తిగా కడన్
శ్రీ యేసు చేతనే.

3. పట్టింపుతో పోరా
డుచు ప్రార్థింపుడీ;
చీకటి శక్తులన్ ద్రొక్కి,
దినంబు గెల్వుడీ;
'రమ్ము' అని యాత్మ
భటుల రేప నీ,
క్రీస్తు జయించువారి ని
ల్లు జేర్చువరకు.

Charles Wesley.

[1] కవచము.

DOXOLOGIES.

స్తుతివచనములు.

C. M.

స్తోత్రంబు తండ్రి కెన్నడు,
ఘనంబు పుత్రకున్,
స్తవంబు పావనాత్మకున్
నిత్యంబు జేయుడీ.

C. M. D.

నుతింత్రు శుద్ధ దూతలు
పిత్రాత్మ జాత్మలన్
ఆ ముగ్గురైన నొక్కరిన్
ఆ యొక్క ముగ్గురిన్
ఆరాధితుండ! త్రైకుడా
మహాత్ము నీ కగున్
పూర్వం బట్లిప్పుడున్ సదా
కాల క్షయంబున.

3 S. M.

స్తోత్రంబు తండ్రికిన్,
ఘనంబు పుత్రకున్,
స్తవంబు పావనాత్మకు
నొసర్పు డెల్లరు.

4 S. M. D.

దేవా, నీ కా నుతుల్:
యుగాల నెట్టులో
పరంబునందు నెట్టులో
యట్లే సదా యగున్;
దూతాళియున్ భువిన్
భక్తాళి పాడగ,
పిత్రాత్మ జాత్మ లొందును
స్తోత్రంబు లెప్పుడు.

5 L. M.

మేళ్ళన్ని యిచ్చు దేవునిన్
నుతించు సర్వసృష్టియున్,
నుతించు మింటి సైన్యముల్
పిత్రాత్మ జాత్మలన్ పయిన్.

6 L. M.

పితా, సుతా, పరాత్మక!
త్రియేక దేవ నామక!
నిరంతరంబు స్తోత్రము
ఘనంబు నీకె పాత్రము.

7 L. M. 6 lines.

పితా! సుతా! వరాత్ముఁడా!
ప్రత్యేకుండవైన దేవుఁడా!
ఔన్నత్యమైన స్తోత్రము
ఇహంబులో బరంబులో
బూర్వంబు నిప్పు డెప్పుడు
నున్నట్లు నీకు గల్గుతన్.

8 H. M.

పితా సుతాత్మల
కనంత స్తోత్రముల్;
నిత్యంబు నుండెడు
ఏక త్రయానకు
పూర్వంబు బోలె నిప్పుడు
సదా సుకీర్తి గల్గుత.

5. 5. 8. 8. 5. 5.

నీకె స్తోత్రము,
ప్రత్యేక దేవుఁడా,
తండ్రి! పుత్ర! పావనాత్మ!
యేసు గొప్ప ప్రేమచేత.
ఏక దేవుఁడా,
దివ్య త్రిత్వమా.

10 6. 6. 4. 6. 6. 6. 4.

శ్రీ ప్రత్యేక దేవుని;
తండ్రిన్ గుమారుని
శుద్ధాత్ముని
భువిం దివి సదా
కీర్తింపు చుండుఁడీ,
అర్పింపుఁడీ హృదుల్
స్తోత్రంబుతో.

11 5. 6.

తండ్రికిం గుమార
పావనాత్మల
కెల్లకాల ముండు
గాక స్తోత్రము.

12 7s.

ఒక్కఁడైన ముగ్గురా
శుద్ధవంతుఁడా పితా!
పుత్ర! ఆత్మ! పూర్వము
బోలె నిత్యమున్ నుతుల్.

13 7s. 6 lines.

దేవు గొప్ప నామము
భూమి! సంస్తుతింపుము;
తండ్రి నాత్మ జాత్మలన్
నాకసేన! పాడుమా;
ఆదినుండి యెట్లులో
యట్లె వారికా స్తుతుల్.

---

14 7s. D.

జ్ఞానదీప్తి శక్తులు
గల్గినట్టి మా పితా!
ధాత్రిలో వసింపను
పుట్టినట్టి పుత్రుడా!
ఆదరించి శాంతిని
ఇచ్చు పావనాత్ముడా!
నీకు నిత్య స్తోత్రము
శుద్ధ, శుద్ధ, శుద్ధుడా!

---

15 7. 6.

త్రయాన నొక్కడైన
పితాత్మ జాత్మలా
అనంతు డాది బోలె
సదా స్తుతిన్ బడున్.

16 7. 6. D.

తండ్రి కుమారులకు
పరిశుద్ధాత్మకు
అనంత కాంతి నొప్పు
త్రైయేక దేవునకు;
ఇహాపరాలు మ్రొక్కు
మా రక్షకునికి
మహిమ కీర్తు లిప్డు
ని కెప్డు గల్గును.

---

17 8. 7.

భూమి! ఆకసంబ! తండ్రిన్
పుత్రునిన్ వరాత్మను
ఇప్పు డెప్పు డుండునట్లు
నిత్యమున్ స్తుతింపుడీ.

---

18 8. 7.

నిత్యమౌ యుగాల నెప్డు
నేకతత్త్వ నిత్యులై
ముగ్గురయ్యు నొక్కరైన
తండ్రి బొందు గౌరవాల్
పుత్రు డొందు గౌరవాలు.
ఆత్మ పొందు గౌరవాల్.

19 8. 7. D.

స్తోత్రింపుడి సృష్టికర్తన్
తండ్రి గొప్ప ప్రేమను,

మన యాగమైన 'క్రీస్తున్
నైన రాజు యాజకున్,
ముక్తి యూటయైన వాని
జీవకర్తయౌ దేవున్,
ఏక దేవుడౌ యెహోవన్
పాడు డేకమౌ హృదిన్.

---

20 8. 7. 4. 7.

నిత్యమైన గద్దె నుండు
ఓ యెహోవ, మా పితా!
పుత్ర దేవ! పావనాత్మ!
సేవ జేయుచుందుము;
నిత్యస్తోత్ర
ముండు నీకు త్రైకుడా!

---

21 10s.

సదా త్రియేక నొక్కరా పితా
సుతాత్మలైన దేవు డొందును
స్తుతుల్ ధరిత్రిలో మోక్షంబులో
పూర్వంబు బోలె నిప్డు నెప్డును.

---

22 11s.

సర్వశక్తుడా, పితా! కుమారుడా!
పావనాత్మ! త్రైకుడా! యనాదిని
ఇప్పు డెప్పు డుండు నట్లుగా నగున్
భూనభంబులందు నీకు సంస్తుతుల్.

సమాప్తము.

ఎడమ ప్రక్కనున్న సంఖ్యలు క్రొత్త పుస్తకములోనివి;

కుడి ప్రక్కనున్న సంఖ్యలు "తెలుగు కీర్తనలు"

అను పుస్తకములోనివి.

10	4	130	39	235	228	341	181
11	5	131	42	261	25	358	112
12	6	132	47	262	34	359	45
16	11	133	48	263	36	363	232
18	221	134	50	264	60	373	234
19	212	135	170	265	115	374	235
22	214	147	52	274	116	375	236
23	219	153	53	275	119	388	253
24	240	161	18	276	121	389	254
25	224	162	17	277	131	390	256
30	206	163	56	278	136	403	259
31	208	164	77	279	137	407	267
37	207	175	91	280	138	409	264
43	19	176	90	281	164	410	265
45	271	177	93	285	141	411	269
50	14	186	9	299	156	420	179
59	15	197	241	309	72	421	180
64	12	208	97	310	74	422	195
65	54	209	100	311	76	434	84
84	27	210	106	312	150	435	86
85	28	211	109	313	169	436	88
86	32	212	111	314	142	443	188
91	31	213	144	315	148	444	189
93	66	214	124	316	64	445	192
94	67	215	133	317	155	446	193
95	70	216	244	318	71	447	199
96	262	217	248	336	135	448	200
97	216	226	37	337	162	449	203
99	130	227	102	338	165	450	205
114	38	228	101	339	166		
115	59	234	229	340	176		

INDEX OF FIRST LINES.

కీర్తనల ప్రారంభ వాక్యములు.

బ, భ.

మ.



THE BRAUN INDUSTRIAL MISSION PRINTERY, RAJAHMUNDRY.

10973